Vol. V

13th September, 1985.
Friday
22 Bhadra, 1907 S.E.

Book. 5

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral Answers To Questions.	... 511
2.	Short Notice Questions and Answers.	... 540
3.	Business of the House	 551
4.	Adjournment Motion : re : Judgment of the High Court in respect of Order issued against Vice-Chairman, A. P. Mining Corporation. (disallowed)	 553
5.	Ruling From the Chair	... 561
6.	Matter Under Rule 304 : re : Huge haul of illicit arms and amunition (guns) at Balijapalli near Bakarapet, Chittoor District.	... 563
7.	Announcement : re : Expunction of certain words.	 565
8.	Matters under Rule 304 : re : Huge haul of illicit arms and amunition (guns) at Balijapalli near Bakarapet of Chittoor District. (Contd.)	 565
	re : Drying up of the Standing Crops due to non-availability of Water for Agricultural lands under Old Anicut of Manjira River at Ghanpur of Medak District	 571

[Continued on 3rd Cover]

Printed by the Director of Printing, Govt., of A.P. Hyderabad
at Haranath Printing Works, on behalf of M/s. The N.P.A., Nellore.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Twenty third Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday the 13th September, 1985

The House met at Half-past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS

Arrest of Ryots in Kambarigam Village

221—

*1343—D—Q. — Sarvasri Ch. Rajeswara Rao (Sirieilla), U. Ramachandra Raju (Vijayawada West) and K. Yerram Naidu (Harischandrapuram) .— Will the Minister for Home be pleased to state :

(a) whether it is a fact that the tenants numbering 90 of Kambarigam village whose possession on their agricultural lands were certified and recorded by the Tahsildar of Palasa Mandal in Srikakulam district are being prevented from cultivation by the local police by promulgating Section 144, since 7th July, 1985;

(b) whether it is also a fact that the tenants and other ryots of that area are being arrested every day on the ground of breaking Section 144; and

(c) if so, the reasons therefor?

హోం శాఖా మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :— (ఎ) అవునండీ.

(బి), (సి) మొకాసాదార్లు దాఖలు చేసుకున్న దరఖాస్తు మీద పలాసా ముససబు మేజిస్ట్రేటు కోర్టు, రిసీవర్లను నియమించింది. ఆ భూముల్లోకి మొకాసాదార్లు, కౌలుదార్లు ప్రవేశించకుండా నిషేధించడం జరిగింది. 7-7-1985 తేదీన భూముల్లోకి ప్రవేశించ దలచిన కౌలుదార్ల మీద తగు చర్య తీసుకోవలసినదిగా కోరుతూ కోర్టు రిసీవర్లు, 6-7-1985 తేదీన పలాసా రెవిన్యూ మండల అధికారి వద్ద, కాశిబుగ్గ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసరువద్ద దరఖాస్తు దాఖలు చేశారు. అందువల్ల ముందు జాగ్రత్త చర్యగా పలాసా

*An asterisk before the name indicates confirmation by the Member.

రెవిన్యూ మండల అధికారి ఆ ప్రాంతంలో క్రిమినల్ ప్రొసీజరు కోడ్ 144 సెక్షను ఉత్తర్వులను జారీచేశారు. ఈ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా భూముల్లోకి బలవంతముగా ప్రవేశించిన వారిని 7-7-1985 నుండి 3-8-1985 వరకు అరెస్టు చేసి వారిని జామీనుమీద విడిచిపెట్టడం జరిగింది.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు :— ఎన్యూ ఈ మొకాసాదార్లు దాదాపు గత 50 సంవత్సరాలుగా అక్కడి కౌలుదార్లను చాపచెడుతున్నారు. అనేక ఇకరైన లిటిగేషన్స్‌లో వారిని ఏడిపిస్తోంటే కొన్ని కేసులలో కోర్టు రిసీవర్లను ఏర్పాటు చేసిన విషయం వాస్తవం. దాదాపు 4, 5 వందల ఎకరాలమీద తగాదా వుంది. దాదాపు 114 ఎకరాల భూమి 90 మంది కౌలుదార్ల పొసెషన్‌లో వుందని కోర్టుయొక్క ఉత్తర్వుస్రైన తహసిల్దారు నిర్ధారణ చేశారు. ఆ నిర్ధారణను కలెక్టరుగారు కూడా ధృవపరిచారు. ఈ భూమి చేరు, ఈ చుట్టుపక్కల మొత్తం 400 ఎకరాల భూముల వ్యవహారంతో ముడిపెట్టి అన్యాయంగా మొకాసాదార్లు ఏడిపిస్తున్నారని తహసిల్దారు, కలెక్టరుతో సహా ప్రజలంతా కౌలుదార్ల తరపున వుంటే-అక్కడ శాంతిభద్రతలకు ఏమాత్రం భంగం కలిగే పరిస్థితి లేనప్పటికి వేజిస్ట్రేటుద్వారా అక్కడ 144వ సెక్షను పెట్టించి పోలీసులు టూస్వాములకు ఆ భూములు దక్కే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. మొదటినుంచీ మా విమర్శ ఏమిటంటే అనవసరంగా పోలీసులు సివిల్ లిటిగేషన్‌లో జోక్యం చేసుకొని టూస్వాముల పక్షన నిలబడి కౌలుదార్లకు వ్యతిరేకంగా పని చేస్తున్నారు. సివిల్ లిటిగేషన్ వుంటే కౌలుదార్లు, ప్రజలే చూసుకొంటారు. అందుకప్పుడు అందులో పోలీసుల జోక్యం లేకుండా చేస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఏ. పి. హైకోర్టు నియమించిన రిసీవర్లు ఆ భూముల్లోకి యెవరూ ప్రవేశించకుండా చూడాలని పోలీసు అధికారులనూ, రెవిన్యూ అధికారులనూ కోరిన మీదట యీ చర్య తీసుకోవడం జరిగింది. ఏమైనప్పటికీ గౌరవ సభ్యులు కోరిన మీదట నేను పోలీసు అధికారుల నుంచి రిగిన సమాచారం తెప్పించుకొని వెంటనే ఉత్తర్వులు జారీ చేయిస్తాను.

శ్రీ పి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూరు) :— ఆ భూమి 90 మంది కౌలుదార్ల స్వాధీనంలో వుందని తహసిల్దారుగారు, కలెక్టరుగారు ధృవపరచిన తరువాత 144వ సెక్షన్ పెట్టవలసిన అవసరం ఏమిటి? పోలీసులు కౌలుదార్లకు సహాయం చేయాలి కదా? అందువల్ల వెంటనే నిషేధాజ్ఞలను తొలగించడానికి చర్య తీసుకొంటారా?

శ్రీ కె. ఎర్రంనాయుడు :— కేదారపల్లి, ఈదురావల్లి గ్రామాలకు చెందిన సుమారు 90 మంది రైతులు గత 50 సంవత్సరాలుగా 150 ఎకరాల భూమిని దున్నుకొంటున్న మాట వాస్తవం. స్థానిక మండలాధికారి ఆ విషయాన్ని ఆడంగులలో వ్రాయమని ఆదేశాలు జారీ చేసిన విషయం కూడా వాస్తవమే. 1948 జమీందారీ చట్టాన్నిగానీ, ఇతర చట్టాలనుగానీ అధిగమించి అనేక మంది మొకాసాదార్లు భూములను తమ స్వాధీనంలో వుంచుకొన్నారు కాబట్టి తెలుగుదేశం పార్టీ అని కాకుండా అన్ని

పార్టీలవారూ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో వున్నారు. అయితే ఆ రోజు అక్కడ శాంతిభద్రతల పరిస్థితికి భంగం కలుగుతుందని ముందుగానే ఊహించి 144వ సెక్షను విధించడం జరిగింది. అలా చేయకపోతే శాంతిభద్రతలకు భంగం కలిగే పరిస్థితి వచ్చేది. శాంతిభద్రతలకు భంగం కలుగకుండా వుండడానికి జూన్ 6, 7 మరియు 8వ తేదీలలో 144వ సెక్షన్ పెట్టారు. అప్పుడు మేము ఆ జిల్లాలో వున్నాము కాబట్టి మాకు తెలుసు. అక్కడ నుంచి పోలీసులను ఏత్‌డ్రా చేసుకొంటే మాకు లభ్యంలేదం లేదు, కాని శాంతిభద్రతల పరిస్థితికి భంగం వాటిల్లకుండా చూడాలని హోం మినిష్టరు గారిని కోరుతున్నాను.

(శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి :— పోలీసులు కౌలుదార్లకు రక్షణ ఇవ్వాలి.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్) :— ఇందులో రెండు రకాల భూమి వుంది. మొకాసాదార్లు కోర్టుకు పోయిన భూమి వేరు, ఈ కౌలుదార్ల క్రింద వున్న భూమి వేరు. జమీందారీ అబాలిషన్ ఆక్టు ప్రకారం కౌలుదార్ల స్వాధీనంలో వున్న భూమికి సంబంధించి వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వవలసి వుండింది. కాని కౌలుదార్ల స్వాధీనంలో వున్న భూమినీ, వేరే భూమినీ కలిపి మండల రెవెన్యూ అధికారిని ఇన్‌ప్లుయన్స్ చేసి కౌలుదార్ల స్వాధీనంలో వున్న భూమిలోకే వారిని పోకుండా చేస్తున్నారు. అందువల్ల పోలీసువారు కౌలుదార్ల తెరువు పోకుండా ఆదేశాలు ఇస్తారా?

(శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్ష, 1946 లో పరశురామ్ చౌదరిగారు 210 ఎకరాల భూమిని ఒక అగ్రహారీకుడి నుంచి కొనడం జరిగింది. తరువాత అక్కడ అవిభక్త కమ్యూనిస్టు పార్టీ పోరాటం ప్రారంభించింది, రైతాంగ ఉద్యమం జరిగింది. అయితే యీ భూమి ఎస్టేట్స్ ఎబాలిషన్ ఆక్టు క్రిందికి వస్తుందని 1951లో మద్రాసు ప్రభుత్వం కోర్టులో పెటిషన్ పెడితే కోర్టు కాదని చెప్పిన తరువాత కొద్ది కాలానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైకోర్టుకు పోయింది, అక్కడ కూడా కొట్టి వేయడం జరిగింది. ఆ తరువాత మొకాసాదార్లు సెషన్స్ కోర్టుకు వెళ్ళడం జరిగింది. అయితే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 1984 లో డాక్టర్ ఎన్.టి. రామారావుగారు శ్రీకాకుళం వెళ్ళినప్పుడు రైతు ఉద్యమ నాయకులు ముఖ్యమంత్రిగారిని కలిస్తే ముఖ్య మంత్రిగారు రెవ్యూ కమిటీలో ఏళ్ళ తరబడి ఆ భూములను సాగు చేసుకొంటున్న పేద రైతులకు పట్టాలు ఇవ్వకపోవడంలో ఔచిత్యం లేదు కాబట్టి కోర్టు లిటిగేషన్ లేకుండా వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని కలెక్టరుగారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా 1946 నుంచి తేలని సమస్యను ఈ ప్రభుత్వం పరిష్కరించింది, 90 మందికి 1984లో పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే ఈ లోపల 1980లో ఈయన ఇద్దరు రిసీవర్లను పెట్టుకోవడం జరిగింది. పట్టాలు వచ్చిన కౌలుదార్లు గానీ, ఇనాందార్లు గానీ భూమిలో ప్రవేశించకుండా భూమిని ప్రభుత్వ ఆధీనంలో వుంచండి అని హైకోర్టువారు రిసీవర్ల ద్వారా ఆదేశాలు యివ్వడం జరిగింది. ఈ రిసీవర్లు అక్కడ వున్నటువంటి

తాసిల్దారు దగ్గరకు వెళ్ళి ఒత్తిడి చేసినారు. తాసిల్దారు 144వ సెక్షను పెట్టి పోలీసులకు ఆదేశాలు యిచ్చారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— హైకోర్టు ఇచ్చింది కరెక్టు కాదు. హైకోర్టు చెప్పింది వేరు. ఇపుడు మీరు కౌలుదారులకు పట్టాలు ఇచ్చామని చెప్పుకోవడం, వారిని వెళ్ళకుండా పోలీసును పెట్టడం యెట్లా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— పట్టాలు యిచ్చింది యీ ప్రభుత్వం. ఈ ప్రభుత్వం కౌలుదారులను కాని, పేద ప్రజలను రక్షించడంలో గాని వెనుకబడే క్వశ్చన్ లేదు. రిసీవర్ల రిక్వెస్ట్ మీద తాసిల్దారు యిచ్చిన దానిమీద యివ్వాలని, వెంటనే అక్కడ పోలీసులందరినీ ఉపసంహరించుకొని వెంటనే పట్టాలు యీ ప్రభుత్వం యిచ్చింది. ఆ పట్టాలు చెల్లదానికి సకల చర్యలు తీసుకోవడానికి పరిశీలిస్తామని, ప్రయత్నం చేస్తామని నేను యోచన చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నేను పోలీసులను కౌలుదారులపై ఉపయోగించకుండా యీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అని సూటిగా అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం పట్టాలు యిచ్చింది. ఈ ప్రభుత్వమే వెళ్ళకుండా చేస్తున్నది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ ప్రభుత్వం లను యిచ్చిన పట్టాలు నిల బెట్టుకోడానికి గట్టిగా కృషి చేస్తుంది. ఈ యేర్పాటు చేస్తామని హామీ యిస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. పోలీసుల సహాయంతో భూస్వామికి రక్షణ జరగదు. కౌలుదారులకు రక్షణ అన్నారు. మంత్రి గారు పట్టా అంటున్నారు. పట్టా రాలేదు. కౌలుదారుగా గుర్తించడం జరిగింది. పట్టా దారుగా మార్చండి. పట్టాదారు అని సంపూర్ణంగా యివ్వవలసి వుంటుంది. ఏ పరిస్థితిలో భూస్వాములకు సహాయం చేయకుండా సుస్పష్టమైన ఆజ్ఞలు పంపించండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— పలాస తాసిల్దారుగారు డి.ఫారాలు యివ్వడం జరిగింది. నేను హామీ ఇస్తున్నాను. కనుక పేద ప్రజలకు వ్యతిరేకంగా యీ పోలీసు లను ఉపయోగించే ప్రశ్న ఉత్పన్నం కాదని నేను హామి ఇస్తున్నాను. ఏది ఏమైనా యీ పట్టాలు ఎవరికయితే యిచ్చామో వారి రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలి (నుజాతానగర్) :— వారు ప్రకటించినందుకు చాలా సంతోషమే కాని రైతులు సంఘటితపడి భూమిలేని నిరుపేదలు పోరాటం చేస్తున్నారు. అది యథార్థం. ఎడ్మిట్ చేసుకోవడం లేదు. ఆ క్రెడిట్ యెందుకు పోవాలని చాలా పెద్ద తాపత్రయంతో యీ యొక్క ప్రకటన చేసినందుకు చాలా సంతోషం.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— 90 మంది మీద క్రిమినల్ కేసులు పెట్టారు. ఆ కేసెస్ విత్‌డ్రా చేస్తారా అండి. మీరు చెప్పినందుకు కృతజ్ఞతలు.

శ్రీ పి. వెంకటపతి (నత్తెనపల్లి):— పట్టా కాదండి. అక్రమంగా డి. ఫారమ్ పట్టా యిచ్చినప్పటికి కూడా అది పూర్తి పట్టా కాదు అండి. రెవెన్యూ మినిష్టరు నలహా తీసుకుని పట్టాయో కాదో తెలుసుకోమనండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్ష. డి. ఫారమ్ నాకు తెలుసు. డి ఫారమ్ పోరాటం చేసినవాణ్ణి. నాకు తెలుసు. పోరాటం చేయించిన వాణ్ణి. పట్టాలు కూడా పలాస తాసిల్దారుగారు మాత్రం యివ్వడం జరిగింది. నేను తెలుసుకొని చెపుతున్నాను. ఆ పేద ప్రజలకు చేసుకోవడానికి అవకాశం కలిగించే వరకు యీ ప్రభుత్వం, ఎన్. టి. రామారావు ప్రభుత్వం వెనుకాడదని చెపుతున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— పట్టా వుందా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ పి. ఆప్పలనాయుడు (పరవాడ) :— ఇపుడు 90 మందికి యీ తెలుగు దేశం ప్రభుత్వం ఇచ్చిన వారికి హక్కుల భంగం లేకుండా చెప్పారు చాలా సంతోషం. అయితే 6వ తేదీన యిపుడు పోరాటం జరిగేవరకు భూమి ముఖ్యంగా మొకాసాదారులు గాని పట్టాలు ఇచ్చిన కౌలుదారులు కాని వెళ్ళడానికి వీలు లేదని యేదయినా కోర్టు ఆర్డర్ స్పెసిఫిక్‌గా వుందా అని అడుగుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— కోర్టు ఆర్డరు యిపుడు లేదు. కాని, స్పెషల్ కోర్టు, ఎప్పుడో కోర్టు నియమించిన రిసీవర్స్ తాసిల్దార్లకు దరఖాస్తులు పెట్టుకుని ఉన్నది. ఆటువంటి దానిపై విషయాలు పరిశీలించి నేను వెంటనే రక్షణ కలుగచేయడానికి బాధ్యత తీసుకుంటాను.

ప్రశ్న :— 222 - పోస్ట్ పోన్డ్.

ప్రశ్న :— 223 - పోస్ట్ పోన్డ్.

Staff of Medical College Hospitals

224—

*904-Q.—Sarvasri M. Baga Reddy (Zaheerabad), R. Chenga Reddy (Nagari) and M. Rami Reddy (Tirupathi) :— Will the Minister for Health and Medical be pleased to state;

(a) whether it is a fact that all the employees born on the hostel establishments attached to Government Medical Colleges in the State are not Government servants;

(b) whether it is also a fact that employees born on the hostel establishments of other professional colleges and Government colleges in the State are either Government servants or employees of Universities;

(c) whether it is also a fact that the workers serving in Kakatiya Medical College Hostel are getting very meagre salaries and are not entitled to service benefits;

(d) whether there were any representations in the past to treat the Medical College Hostels as Government establishments; and

(e) if so, the action taken by the Governmet thereon ?

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి (దా॥ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు) :—

(ఎ) కాదండీ. కొంతమంది ఉద్యోగులు మాత్రమే ప్రభుర్వ సిబ్బందిగా వున్నారు.

(బి) ఈ సమాచారం ప్రస్తుతం లభ్యంగా లేదు.

(సి) అవునండీ. వారు ఏకీకృత మొత్తంలో జీతం పొందుతున్నారు.

(డి) అవునండీ.

(ఇ) అవి పరిశీలనలో వున్నాయి.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇప్పుడు ఎంతవరకు నిర్ణయం కావచ్చును? వేరే వారికి యిచ్చే జీతాలు వీరికి కూడా యివ్వడానికి ఎన్ని రోజులలో నిర్ణయం తీసుకోబడుతుంది?

దా॥ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— అధ్యక్షె, యీ హాస్టల్ విద్యార్థులు చాలాసార్లు నాతో చర్చించడం జరిగింది. టూరు మీద వెళ్ళినపుడు కాలేజీ వారు చర్చించడం జరిగింది. ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జి యించడాకా లవుతుందని మొదటి ప్రశ్న - మరి ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జి ఇంత లవడానికి వీలులేదు. దానికి హాస్టల్ నిర్వహణ అంతా కూడా విద్యార్థి సంఘాలే నిర్వహిస్తున్నాయి. అయినపుడు ఎస్టాబ్లిష్‌మెంటు అని కాకుండా ముందుగా మిగతా కాలేజీలకు వున్నటువంటి పెసిలిటీస్ యీ గుంటూరు, కాకతీయ మెడికల్ కాలేజీలకు ఎక్స్‌టెండు చేయాలనే ఉద్దేశంతో పరిశీలన జరుగుతోంది. అసలు ముందు దీన్ని సమగ్రంగా ఎగ్జామిన్ చేయించి అసలు ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జెస్ మినిమైజ్ చేయడానికి తరువాత దాంట్లో జరిగేటటువంటి దుర్వినియోగం లేకుండా చూడ దానికి పరిశీలన జరుపుతున్నాము. అధ్యక్షె, యిది అంతా జరిగిన తరువాత మిగతా కాలేజీల లాగా ఆ పెసిలిటీస్ ఎక్స్‌టెండు చేసే ప్రయత్నం చేస్తాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— ఈ హాస్టల్ వర్కర్స్‌కు కవీసం అక్కడ భూవసతి కల్పించి యిల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పిస్తారా?

దా॥ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— హాస్టల్ వర్కర్స్‌ను విద్యార్థి సంఘాలు కన్‌సాలిడేట్ పే మీద పెట్టుకున్నారు. కాలేజీలో భూవసతి కల్పించడం సాధ్యం కాదు.

శ్రీ జె. వెంకయ్య (అల్లూరు) :— అధ్యక్షె, ఈ హాస్టల్‌లో పనిచేసేటటువంటి యీ పని వారికి విద్యార్థులకు యిచ్చేటటువంటి స్కాలర్‌షిప్పు లోంచి జీతాలు చెల్లించే మాట నిజమేనా? ఇది ఎందుకని యీ విధంగా చెల్లిస్తున్నారు? ప్రభుత్వమే హాస్టల్ ఉద్యోగులకు జీతాలు చెల్లించే బాధ్యత ఎందుకు తీసుకోవడం లేదు.

డా॥ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :— ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ మొదటి నుంచి కూడా విద్యార్థులు చెల్లించుకోవడం జరుగుతున్నది. కావలసిన ఫెసిలిటీస్ యీ కాలేజి మేనేజిమెంటు కానివ్వండి, ప్రభుత్వం కానివ్వండి యేర్పాట్లు చేస్తున్నాయి. కొన్ని కాలేజిల్లో కొన్ని పోస్టులు కూడా ప్రభుత్వం ఛరిస్తుంది అధ్యక్ష.

శ్రీ జె. వెంకయ్య :— మీరు యిచ్చేటటువంటి స్కాలర్‌షిప్‌తో వీరి జీతాలు యిస్తారు కాబట్టి యీ పద్ధ తగ్గించారు కదా, వారి భోజనానికి చాలనపుడు జీతాలు ఎట్లా యివ్వగలుగుతారు? పరిస్థితి యేమిటి? అందుకు ప్రభుత్వం తీసుకునే ఆలోచన వుందా?

డా॥ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :— అందుకే చెప్పాను అధ్యక్ష. యీ ఎక్స్‌ట్రాసిటీ ఛార్జెస్ కానివ్వండి, ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జెస్ మనం ఊహించనంతగా పెరిగాయి. అయినా వారు మేనేజ్ చేసుకుంటున్నారు. చక్కగా నిర్వహించే బాధ్యత తీసుకున్నప్పుడు ప్రభుత్వం దాంట్లో జోక్యం చేసుకునే అవకాశం లేదు. ఏమి అయినప్పటికీ దాన్ని ఎకనమైజు చేసి ప్రభుత్వం సహాయం చేయడానికి ఆలోచిస్తుంది.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— మెస్ నడుపుకుని వారికి జీతాలు చెల్లించే బాధ్యత మెడికల్ కాలేజీ లున్నటువంటి హాస్టల్సులో పని చేసేవారు. దాదాపు 15 నుంచి 20 సంవత్సరాల నుంచి పని చేస్తుంటే, కాలేజీ మొత్తం వ్యవస్థ అంతా ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి దాంట్లో ఉద్యోగుల విషయంలో కేవలం కన్‌సాలిడేటెడ్ పే మీద నడిపిస్తే సమంజసంగా వుంటుంది. మిగతాఉస్మానియా యూనివర్శిటీ కొన్ని హాస్టల్స్‌లో నెలసరి జీతాలు యిస్తున్నారు. అదేవిధంగా నిర్ణయంచేసి వారందరికి కూడా, కార్మికులకు నెలసరి జీతాలు ఫిక్స్ చేస్తారా?

డా॥ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :— అసలు హాస్టలు నిర్వహణ, ఎంప్లాయీస్‌ను కూడా వారే పెట్టుకున్నారు. గవర్నమెంటు సర్వీసు క్రింద రారు. కొన్ని కాలేజీల్లో మాత్రము ఆక్కడ వున్నటువంటి యెంప్లాయీస్‌కు మాత్రం యివ్వడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :— ఇదివరకు అలవాటు ఏమి వున్నప్పటికి వచ్చినటువంటి యిబ్బందులను దృష్టిలో పెట్టుకుని గుంటూరు మెడికల్ కాలేజీ హాస్టల్ (గర్ల్స్ హాస్టల్) సంవత్సర కాలంగా అసలు జరగడంలేదు. ఆక్కడ వండేవారు లేక పదార్థాలు చేసేవారులేరనే విషయం మంత్రిగారి దృష్టికి తెచ్చాను; విద్యార్థులు ప్రత్యేకంగా తెచ్చారు. ఆ డబ్బు ఎవరిది అయినా ప్రభుత్యం ప్రత్యేకమైన బాధ్యత తీసుకుని సిబ్బందిని పెట్టి నడిపించినట్లయితే బాగుంటుంది. మధ్య మధ్య యివి మానేస్తే, ఆడపిల్లలు హోటల్సుకు పోలేక క్యారేజీలను తెప్పించుకోలేని పరిస్థితుల పలన చదువు మానవలసిన పరిస్థితి యేర్పడింది. దానికి రెమెడి యేమిటో మంత్రిగారు యేమైనా ఆలోచించారా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— నేను మంత్రిని అయింది నాలుగు, ఐదు మాసాల క్రి-మే. నిర్వహణ విషయంలో కన్‌సాలిడేటెడ్ పే వారు ఇస్తున్నప్పటికీ, వర్కర్స్ మధ్య, మధ్యలో ఇస్తున్నటువంటి కన్‌సాలిడేటెడ్ పే చాలదు, పెంచాలని స్ట్రయిక్ చేయడం జరుగుతోంది. అటువంటప్పుడు ఇటువంటి ఇబ్బంది ఏర్పడుతుంది. దీనిలో మొత్తం వృధా ఖర్చు కాకుండా ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ మినిమైజ్ చేయడానికి ఆలోచిస్తున్నాము. విద్యార్థి సంఘాలవారు ప్రభుత్వం స్వాధీనపరచకుండా మేము నడుపుకోలేమని అనకుండా, వాళ్ళు మేమే నడుపుకుంటాము, స్టాఫ్‌ను ఇవ్వండని అంటున్నారు. పరిశీలన చేసి సమగ్రమైన రిపోర్టు తీసుకున్న తరువాత కాని చర్య తీసుకొనుటకు వీలు కాదు.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, దీనిలో పెద్దగా అడగవలసింది ఏమీ లేదు. ఏ రూల్స్ వచ్చినప్పటికీ మన ప్రభుత్వం కొన్ని జనరల్ ప్రిన్సిపుల్స్ పెట్టవలసి వుంటుంది. ఒక యూనివర్శిటీ హాస్టల్‌లో ఒక రూల్, ఇంకొక దానిలో మరొక రూల్ కాకుండా వరంగల్ మెడికల్ కాలేజీ హాస్టల్ మొదలగు వాటిలో ఏ రూల్సు ప్రకారం నడుపుతున్నారో, అవే రూల్సు యిక్కడ కూడా అప్లయ్ చేస్తే బాగుంటుంది. దాని గురించి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— పెద్దలు చెప్పినట్లుగా గవర్నమెంట్ ఆసిస్టెన్స్ యిచ్చే కాలేజెస్‌కు కూడా కొన్ని కోట్ల రూపాయల ధనాన్ని తగ్గకుండా యివ్వడం జరిగింది. కానీ యూనిఫార్మిటీ రాలేదు. స్టేట్‌వైడ్ యూనిఫార్మిటీని తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నాము.

డా॥ కొడాలి వీరయ్య (వేమూరు) :— ఇది చాలా సునిశితమైన ప్రశ్న. ఎందుకంటే ఫైమ్ స్కేల్ పే పెట్టకుండా ఫిక్స్‌డ్ పే పెట్టడం అన్యాయం. ఫైమ్ స్కేల్ పే పెడితే ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ పెరిగే మాట వాస్తవం. కేవలం వైద్య కళాశాలలో మాత్రమే కాదు, మామూలు కళాశాలలో కూడా ఈ సమస్య వున్నది. ఫైమ్ స్కేల్ పే పెట్టి జీతభత్యాల విషయంలో తగు ప్రొటెక్షన్ యిస్తూ, ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ పెరగకుండా దీని విషయంలో ప్రభుత్వం సబ్సిడయిజ్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— ఈ విషయాన్ని పరిశీలనలోకి తీసుకొని పరీక్షిస్తాము.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఏమి చెబుతున్నారంటే విద్యార్థులే పెట్టుకుంటారని చెబుతున్నారు. ఇప్పుడు కాలేజీ హాస్టల్సులో విద్యార్థులు తమ స్కాలర్‌షిప్స్ నుండే పెట్టుకుంటున్నప్పుడు, కాలేజీ యొక్క యాజమాన్యం వీరిపైన ఆధిపత్యం వహిస్తే సరిపోతుంది. మిగతా ప్రొఫెషనల్ కాలేజెస్ హాస్టల్స్‌లో విధంగా దీనిలో చేయడానికి ప్రభుత్వమునకు ఎందుకు అభ్యంతరం? ఎందుకు విఫలము అవుతున్నారు?

మిస్టర్ స్పీకర్ :— పరిశీలించడం జరుగుతుందని మంత్రిగారు చెప్పివున్నారు.

(శ్రీ పి. జనార్దన్‌రెడ్డి (ఖైరతాబాద్) :— గాంధీ మెడికల్ కాలేజీ హాస్టల్లు గురించి లేడీ హైదర్ క్లబ్ భూమిని ప్రభుత్వం గాంధీ మెడికల్ కాలేజీ వారికి యిచ్చిం దని చెబుతున్నారు, అది నిజమేనా?

(శ్రీ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— అది వేరే ప్రశ్న. హాస్టల్సుకు, దానికీ సంబంధం లేదు.

(శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు) :— మంత్రిగారు చెప్పినట్లు ఈ మెడి కల్ కాలేజీ హాస్టల్సు లన్నీ కూడా స్టూడెంట్స్ మేనేజ్ చేస్తున్నారు. మెస్ ఛార్జెస్ విపరీతంగా పెరుగుతున్న విషయం కూడా వుంది. ఎంప్లాయీస్‌కు యెక్కువ జీతాలు యివ్వడం అనేది కూడా న్యాయమైన విషయం. మీ ద్వారా మంత్రిగారికి సూచించేది యేమంటే యీ హాస్టల్సుకు సప్లయ్ చేసే ఆహారపదార్థాలు అన్నీ కూడా సబ్సిడయిజ్ చేసి వారికి సప్లయ్ చేస్తే మెస్ ఛార్జెస్ తగ్గించడానికి అవకాశం వుంటుంది. అందువల్ల వీరికి కూడా జీతాలు పెంచడానికి అవకాశం వుంటుంది. నూటికి 80 శాతం హాస్టల్సులో వుండే విద్యార్థులు స్కాలర్‌షిప్స్ మీద ఆధారపడి వున్నారు. అందువల్ల ప్రభుత్వం వారు యిచ్చే స్కాలర్‌షిప్స్ చాలడం లేదు. మెస్ బిల్సు 400 రూపాయల నుండి 600 రూపాయల వరకు అయ్యే సందర్భాలు వున్నాయి. కనుక వారి హాస్టల్సుకు దయ చేసి ఆహార పదార్థములను సబ్సిడీ ధరలకు సప్లయి చేయడానికి ప్రయత్నం చేస్తారా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— అధ్యక్షా, నిత్యావసర వస్తువులు, ముడిసరుకులు మొదలైనవి ఆల్ రెడీ నిత్యావసర వస్తువుల దుకాణం నుండి తీసుకోవడం వున్నది. నిర్వహణలోనే మొత్తంమీద వూహించనంత ఎక్కువ చార్జెస్ అవుతున్నాయి.

Registration of Private Nursing Homes

225—

*640—Q.—Sarvasri V. Narayana Rao (Sirpur) and N. Amarnadha Reddy (Vayalpad).—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that the Government propose to introduce a system of Registration of all the Private Nursing Homes and Clinics in the State;

(b) whether it is also a fact that the Government propose to constitute a Committee for assessing the standard of Medical Services and award Grades prescribed Linked Tax on them; and

(c) if so, a copy of the scheme be placed on the Table of the House?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా॥ యం.యస్.యస్ కోటేశ్వరరావు) :—

(ఎ) రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు నర్సింగు హోములను, క్లినిక్కులను రిజిస్ట్రేషను చేసే పద్ధతిని గురించి పరిశీలించడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఆ సంఘం నివేదిక రావలసి వుంది.

(బి) సంఘం నివేదిక అందిన తర్వాత, ప్రభుత్వం వాటికి గ్రేడులను యిచ్చే విషయం గూర్చి, వైద్య సేవల ప్రమాణాలను పుదింపు చేసే విషయం గూర్చి ఒక నిర్ణయం తీసుకుంటుంది. వాటి గ్రేడుల ప్రకారం విధించే రిజిస్ట్రేషను రుసుమును కూడా నిర్దేశిస్తుంది.

(సి) ఆ పథకాన్ని యింకా ఖరారు చేయనందువల్ల దానిని సభా సమక్షంలో ఉంచడం వీలుకాదు.

శ్రీ వి. నారాయణరావు :— అధ్యక్షా, ప్రయివేట్ వారు నర్సింగు హోమ్స్, క్లినిక్కు, దవాఖానాల విషయంలో ప్రభుత్వం ఒక కమిటీ చేసింది అంటున్నారు. ఈ ప్రయివేట్ నర్సింగు హోమ్స్, క్లినిక్కు యెన్ని వున్నాయి? రెండవ నిషయం, యీ వైద్య సేవలను అభివృద్ధి చేయడానికి గ్రేడ్‌లను నిర్ణయించవలసిన అవసరం వుంది. ఆ కమిటీ యింకా తేల్చలేదని చెప్పినారు. కాని, మన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడానికి గ్రేడ్ ప్రకారం చేస్తే యెంత డబ్బు వాళ్ళ ద్వారా రాబట్టగలుగుతాము? మంత్రిగారు దయచేసి తెలుపగలరా?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు : మన రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులతోబాటు ప్రయివేట్ ఆసుపత్రులు కూడా నడుస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో 27 వేల పడకలు వుంటే ప్రయివేట్ రంగంలో 20 వేల దాకా వుంటాయని అంచనా వేయడం జరిగింది. అయితే ప్రయివేట్ రంగంలో ఎన్ని పడకలు వున్నాయి? ఎన్ని నర్సింగ్ హోమ్స్ వున్నాయి? ఆ నర్సింగ్ హోమ్స్‌లో యే విధమైన వైద్యం చేస్తున్నారు, యే విధమైన స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేస్తున్నారు? హాస్పిటల్స్‌లోని జనన మరణాల సంఖ్య, వారికి వచ్చే జబ్బులు మొదలయిన వాటి గురించి యే విధమైన సమాచారం ప్రభుత్వానికి అందేటటువంటి పరిస్థితి లేదు. అందువల్ల అక్కడ జరిగేటటువంటి విషయాలను తెలుసుకోవడానికి, ఆక్కడ జరిగే వైద్య రీతులను తెలుసుకోవడానికి, వాటికి ఒక విధమైన స్టాండర్డైజేషన్ తీసుకురావడానికి, రెగ్యులరైజ్ చేయాలనీ, అందుకు అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టాలని ఆలోచించడం జరిగింది. ఈ కమిటీ సమగ్రమైన రిపోర్టును సమర్పించిన తరువాత ఆ బిల్లును అసెంబ్లీకి తీసుకురావడం జరుగుతుంది. అప్పుడు తమరు చెప్పినట్లుగా గ్రేడ్‌లను నిర్ణయించే పద్ధతి, ఏ గ్రేడ్‌కు ఎంత రిజిస్ట్రేషన్ ఫీజ్ పెట్టాలనే విషయం మొత్తం సభ ముందు వుంచడం జరుగుతుంది. మొత్తం సమాచారం సభకు అందించడం జరుగుతుంది.

శ్రీ వి. నారాయణరావు :— ఆ కమిటీ ఎన్ని రోజులలో రిపోర్టు ఇవ్వగలదు? 2 నెలలు, 3 నెలలు, 6 నెలలు ఎంత కాల పరిమితిలో ఇవ్వగలదు? ఆర్థికంగా మన

రాష్ట్రం అభివృద్ధి కావడానికి యెక్కువ వనరులు వున్నాయి. ఈ పడకల మీద చార్జ్ చేసే అవకాశం వుంది. ప్రయివేట్ క్లినిక్సు, హాస్పిటల్స్ నడుపుతున్నవారు చాలా పెద్ద ఎత్తున పేద ప్రజల నుండి డబ్బు వసూలు చేస్తున్నారు. అందువలన కనీసం 2 నెలలా, 3 నెలలా, 6 నెలలా ఎప్పుడు కమిటీ రిపోర్టు ఇస్తుంది? ఆ కమిటీ రిపోర్టు తెప్పించి ఎప్పుడు మా ముందు పెడతారు? మంత్రిగారిని చెప్పమనండి?

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— అధ్యక్షా, ఆ కమిటీలో ప్రభుత్వ అధికారులు, ఐ.ఎన్ ఎం. మెంబర్స్ వున్నారు. వారు మూడు ప్రాంతాలకూ వెళ్ళి ఆ యా నర్సింగ్ హోమ్స్, ఆ ప్రాంతాలలో వున్న యిబ్బంది సబ్బందులు సమగ్ర పరిశీలన చేసి రిపోర్టు సబ్‌మిట్ చేస్తారు. వారికి ఇచ్చిన టైమ్ ప్రకారం వారు మూడు మాసాంలో రిపోర్టు సబ్‌మిట్ చేయాలి.

శ్రీ ఏ. రామనారాయణరెడ్డి (రాజాం) :— అధ్యక్షా, ఈ ప్రశ్న ఆడగడంలో మావుద్దేశ్యం ప్రయివేట్ నర్సింగ్ హోమ్సులోవున్న పడకలమీద టాక్స్ విధించినట్లయితే దానివల్ల ప్రభుత్వానికి కొంత ఆదాయం వస్తుందనేది ముఖ్యాంశం. కానీ ప్రయివేట్ నర్సింగ్ హోమ్స్‌లో వున్న డాక్టర్సు యెక్కువగా ప్రభుత్వోద్యోగులే. ప్రభుత్వంలో డాక్టర్సుగా వుంటూ ప్రయివేట్ నర్సింగ్ హోమ్సులో వారికి ఫీజు, డబ్బు దెల్లిస్తే తప్ప ప్రభుత్వ ఆసుపత్రులలో పడకలు కూడా ఇవ్వడం లేదు. అందువల్ల ప్రభుత్వ ఉద్యోగాలలో వున్న డాక్టర్లను ప్రయివేట్ నర్సింగ్ హోమ్సుకు రాకుండా ఉద్యోగాలలో లేని డాక్టర్సును ప్రయివేట్ నర్సింగ్ హోమ్స్ మెయిన్ టెయిన్ చేయడానికి అవకాశం కల్పించాలి. రేనాడు యీ కమిటీ యెన్ని మాస్తాలలో రిపోర్టు ఇస్తుంది, ప్రయివేట్ ప్రాక్టీస్ బ్యాన్ చేసే విధానం గురించి మంత్రిగారు వివరంగా తెలియజేయాలి.

డా॥ యం.యస్.యస్. కోటేశ్వరరావు :— ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేట్ 9-00 a.m. 1.
ప్రాక్టీసును నిషేధించే విషయం కోర్టులో వుంది. ప్రయివేటు నర్సింగ్ హోమ్సువారు కూడా సమాజంలో చాలా ఉన్నతమైన సేవ చేస్తున్నారు. స్పెషలిస్టులతో క్వాలిటీ వర్క్ చేసే నర్సింగ్ హోమ్సు వున్నాయి. అన్‌క్వాలిపైడ్ పీపుల్‌తో నర్సింగ్ హోమ్సు పెట్టుకొన్న విషయం వుంది. ప్రయివేట్ నర్సింగ్ హోమ్సు ప్రభుత్వాలు యెట్లా వున్నాయి, అక్కడ జరిగే వైద్య సేవలు తెలుసుకొనేదానికి ఒక విధమైన బిల్లు తీసుకు వచ్చి రెగ్యులేట్ చేస్తే బాగుంటుందని ఆ విధంగా చేయడం జరుగుతుంది. పడకపైన పన్ను వేసి వారి నుంచి ఆదాయాన్ని రాబట్టాలని కాదు. రిజిస్ట్రేషన్ ఫీజు అంటూ వుంటుంది. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటు కోసము పెట్టినవారు వున్నారు, వ్యాపారం కోసం పెట్టినవారు వున్నారు. అందరికి ఒకే విధంగా నిర్ణయించడం సమంజసం కాదు. వారు కట్టలేని రిజిస్ట్రేషన్ ఫీజు పెట్టడం జరుగదు. నామినల్‌గా పెడతాము.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— హాస్పిటల్‌లో అడ్మిషన్ కోసం డాక్టరును ముందు కన్సల్ట్ చేయాలి. ఆ డాక్టరు ఫీజు తీసుకొని ఆ డాక్టరుకు ఓ.పి. డ్యూటీ వున్న

రోజున రమ్మనమని చెప్పి అడ్మిషన్ ఇస్తున్నారు. అందువల్ల ఒ.పి. డ్యూటీ ఎవరికి వేస్తారో ముందుగా తెలియకుండా వుండే చర్యలు తీసుకొంటారా?

డా॥ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :— ప్రైవేట్ ప్రాక్టీసు పైన బ్యాన్‌కు సంబంధించిన విషయం కోర్టులో వుంది. గౌరవ సభ్యులు కన్సల్టేటివ్ కమిటీలో సభ్యులుగా వున్నారు ఆ విషయాన్ని అక్కడ చర్చించి ఏ రోజున ఏ డాక్టరు ఒ.పి.లో వుంటారో తెలియకుండా వుండే పద్ధతి గురించి ఆలోచిద్దాము. ప్రభుత్వ హాస్పిటల్స్ నిర్వహణను మెరుగు పరచడం గురించి పరిశీలన జరుగుతోంది. చాలా చర్యలు తీసుకొనవలసిన అవసరం వుంది.

శ్రీ కె వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— కొంతమంది ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ పెట్టి సేవ చేస్తున్న మాట నిజము. కొన్ని నర్సింగ్ హోమ్స్‌లో ఆపరేషన్ తరువాత కూడా సరియైన శ్రద్ధ తీసుకోకుండా ఎక్కడో ఒక చోట పడుకోబెట్టడం జరుగుతోంది. ఆపరేషన్ థియేటర్‌లో సరియైన వసతులు లేవు. పేద ప్రజానీకం వాటిపైన రిపోర్టు చేయలేని పరిస్థితిలో వున్నారు. ప్రమాదాలు యేర్పాటు చేయడానికి గట్టి చర్యలు తీసుకొంటారా?

డా॥ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :— ప్రమాదాలు కమిటీ నిర్ణయిస్తుంది. పెల్ఫ్ ఎంప్లాయిమెంటు కోసం పెట్టుకొన్న వారికి ఆర్థిక సహాయం చేసే విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది. వారు యాక్సెప్ట్ చేసినట్లు తెలుస్తున్నది. వారికి సహాయం దొరికినపుడు ఇబ్బంది వుండదు.

శ్రీ పి. చంద్రశేఖర్ :— స్కానింగ్ చేయడానికి అవసరమైన పరికరాలు గాంధీ హాస్పిటల్‌లో యేర్పాటు చేసినపుడు డాక్టరు బయట హాస్పిటల్స్‌కి రికమెండ్ చేస్తే వారిపైన చర్య తీసుకొనడానికి ఇబ్బంది లేదు కదా.

డా॥ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— స్కానింగ్ ప్రభుత్వ హాస్పిటల్‌లో లేదు. ప్రభుత్వం యేర్పాటు చేయడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నది. త్వరలో యేర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ ఆర్. ఓవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్) :— నర్సింగ్ హోమ్స్ పట్టణాలలో పెట్టి లక్షలు ఆర్జిస్తున్నారు. పడకలపైన టాక్స్ వేసే విధానం గురించి ఆలోచిస్తారా? గ్రామ ప్రాంతాలలో 2, 3 బెడ్స్ పెట్టుకొని నర్సింగ్ హోమ్స్ నడిపిస్తున్నారు. చాలా నర్సింగు హోమ్స్‌లో ఎక్స్‌రే ప్లాంట్సు లేవు. వారికి బ్యాంక్సు నుంచి సహాయం రావడం లేదు. వారికి ప్రభుత్వం వైపు నుంచి సహాయం యేమైనా చేస్తారా?

డా॥ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— హాస్పిటల్స్‌ని ఒక పరిశ్రమగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన రికమెండేషన్ కేంద్రప్రభుత్వ పరిశీలనలో వుంది. వారు ఆమోదించినట్లు తెలుస్తున్నది. తరువాత బ్యాంక్సు నుంచి ఆర్థిక సహాయం వచ్చే దానికి ఇబ్బంది వుండదు. క్రమ పద్ధతి తీసుకురావడానికి రిజిస్ట్రేషన్ ఫీజు వేయడం జరుగుతుంది.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— విదేశాల నుంచి యిక్కడకు వచ్చి ప్రయివేట్ నర్సింగు హోమ్స్ పెట్టదలచుకున్నవారు కొందరు వున్నారు. వారు ఆక్కడ నుంచి ఎక్విప్‌మెంట్ తీసుకురాదలిచారు. ప్రభుత్వం వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కలుగచేస్తే వారు ఎక్విప్‌మెంట్ తీసుకువస్తారు. వారికి తగిన సహాయం చేస్తారా? ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రయివేట్ నర్సింగు హోమ్స్ సమంగా వున్నట్లు చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్స్ సక్రమంగా పని చేయకపోవుట వల్ల ప్రయివేట్ నర్సింగు హోమ్స్‌కి ఆంత ప్రాధాన్యత వస్తున్నది. పడకల పైన ఛార్జి వేస్తే రోగుల నుంచి వారు వసూలు చేస్తారు. ప్రజల మీద భారం పడకుండా రెగ్యులేట్ చేసి సక్రమంగా నడిపించే యేర్పాటు చేస్తారా?

డా॥ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :— ప్రజల నుంచి వసూలు చేసేటంత భారంగా వుండదు. రెగ్యులరైజేషన్, డిస్పెన్సిన్ తీసుకురావడానికి రిజిస్ట్రేషన్ ఫీజును యేర్పాటు చేస్తున్నాం అది అక్కడున్న హాస్పిటల్స్‌ని డెవలప్ చేయడానికి, మెడికల్ ప్రాక్టీషనర్స్ మెడికల్ ఎడ్యుకేషన్‌ని డెవలప్ చేస్తూ, ఫ్రెయినింగు ప్రోగ్రామ్‌కు ఉపయోగ పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది.

Allotments to Vizag Steel Plant

226—

*216—Q — Sarvasri N. Indrasena Reddy (Malakpet), Ch. Vidyasagara Rao (Metpalli), A Narendra (Himayatnagar) and Baddam Bal Reddy (Karwan) :— Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Centre has alloted only 215 crores of rupees to Visakhapatnam Steel Plant for the year 1985-86 thoug'i the Planning Commission has recommended for 1476 crores of rupees; and

(b) if so, the action taken by the State Government?

Sri S. Ramachandra Reddy :— (a) It is a fact that an amount of Rs. 215 crores is allotted for the year 1985-86. Additional funds to the tune of 485 crores are expected to be available through supplementary grants.

(b) The Chief Minister has written a Demi Official letter to the Union Minister for Steel and Mines on the first April, 1985 reiterating the State Government's serious concern at the meagre budget provision made in the Central Plan 1985-86, to the Visakhapatnam Steel Project.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— 1971లో అప్పుడు వున్న ప్రధానమంత్రి పునాది రాయి వేశారు. 1979 లో ఆమోదించారు. 1982 లో నిర్మాణం ప్రారంభమైనది. 1986 లో పూర్తి కావలసింది 1988 లో అవుతుందని అంటున్నారు. రెండవ దశ

నిర్మాణం 1992 లో అవుతుందంటున్నారు. ఒక్క రోజు ఆలస్యం అయితే ఒక కోటి నుండి రూ. 3 కోట్లు వరకూ నష్టం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకున్న తరువాత దానిని పోరాడి, సాధించి తెచ్చుకున్నాము. ఇంతకాలం అయినా ఇది ఒక కొలిక్కి రాలేదంటే కేంద్రం యేవో సాకు చూపి మొండి యెత్తు యేదో వేస్తున్నట్లు అనుమానం కలుగుతున్నది. కేంద్ర ప్రభుత్వంలో వున్న స్టీల్ అథారిటి వారు స్టేట్ గవర్నమెంటు ఇందుకు కావల సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ యేర్పాటు చేయలేదు, కావలసిన నీరు, డబ్బు ఇవ్వలేదు అని చెబుతున్నారు. దీనిపై సమగ్ర వివరణతో ప్రభుత్వం ఒక వైట్ పేపర్ ప్రకటించా లని కోరుతున్నాను. ఇప్పుడు యే స్టేజీలో వుంది, ఎప్పుడు పూర్తి అవుతుంది, ఏమి చర్యలు యీ ప్రభుత్వం తీసుకోబోతోంది, కేంద్రం యేమి చర్యలు తీసుకుంటుంది మొదలయిన వివరాలతో ఒక వైట్ పేపర్ సమర్పిస్తారా?

(శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఒకటవ స్టేజీ 1988-89 లోనూ, రెండవ స్టేజీ 1991-92 లోనూ పూర్తి చేయాలనే దృఢతర సంకల్పం కేంద్ర ప్రభుత్వానికి వుంది. ఇందుకు కావలసిన నిధులు కేటాయించి, ఈ పనులు పూర్తి చేయడంలో ఏ విధమైన నిర్లక్ష్యం ప్రదర్శించటానికి వీలులేదని ప్రధానమంత్రిగారికి లేఖ వ్రాయటమే కాకుండా దీనికి సంబంధించిన కేంద్ర మంత్రిగారితో ఇదివరకు చర్చించడం జరిగింది. కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నీరు, భూమి మిగిలిన సర్వ సౌకర్యాలు కార్యక్రమం నిర్విఘ్నంగా జరగటానికి సమకూర్చబడ్డాయి.

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— గత సంవత్సరం రూ. 70 కోట్ల నుండి 176 కోట్లకు రాస్ట్ పెరిగింది. కాని రూ. 23 కోట్లు కేటాయించి కేవలం 13 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం కేటాయింపు పెంచి రెండు సంవత్సరాలలో కార్య క్రమం పూర్తి చేస్తారా? నిధులు పెంచుతారా? దీని మీద వైట్ పేపర్ పబ్లిష్ చేస్తారా?

(శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అక్కడ పది మిలియన్ గ్యాలెన్స్ పర్ డే నీరు అవసరం వుంటే అవి పూర్తిగా ఇచ్చాము. కాని వారు ఉపయోగించకొంటున్నది 3 మిలియన్ గ్యాలెన్స్ పర్ డే మాత్రమే. ఈ సంవత్సరం 1985-86లో రూ. 10.55 కోట్లు కేటాయించి సత్వరం ఏలేరు ప్రాజెక్టు పూర్తి చేయాలనీ, దద్వారా నీరు సరఫరా చేయాలని ఆలోచన వుంది. అంతే కాకుండా నిధుల కొరత వల్ల స్టిప్యులేటెడ్ టైమ్‌లో పూర్తి చేయటానికి వీలులేదనే అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి వ్యక్తం చేస్తూ రీ మోడిపై చేసే సందర్భం వుంది. భూమికి సంబంధించి ఇప్పటికి 1,95 500 ఎకరాలు స్వాధీనం చేశాము. 500 ఎకరాలు కోర్టు డిస్‌ప్యూట్‌లో వుంది. అది కూడా పరిష్కారం అయిన తరువాత మొత్తం కేటాయించడం జరుగుతుంది.

(Several Members rose)

(INTERRUPTIONS)

Mr. Speaker :— All the Members cannot speak at a time. One after the other please.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— వైట్ పేపర్ పబ్లిష్ చేస్తారా?

Mr. Speaker :—Your suggestion will be taken into consideration.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఈ స్టీల్ ప్లాంటు సైజును తగ్గించాలన్న సంకల్పనకు వచ్చిన మాట వాస్తవమా? వాస్తవమయితే ఉత్పత్తి ఏమేరకు తగ్గుతుంది? ఉద్యోగ అవకాశాలు యెంత వరకూ తగ్గుతాయి?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— దాని సైజ్ తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అడిగిన మాట వాస్తవం కాదు. 3,500 కోట్ల రూపాయల ప్రాజెక్టు కార్య క్రమాన్ని చేపట్టటానికి ఆంచనా వేశారు. ఈనాటికి 1548 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. మిగిలిన మొత్తం సాధ్యమయినంత త్వరలోనే కేటాయించి పూర్తి చేయటానికి కావలసిన సర్వసన్నాహాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎం. భాగారెడ్డి :— ఇది రూ. 3,500 కోట్లు ఖర్చు అయ్యే పెద్ద ప్రాజెక్టు. దీనిని సద్వినియోగం చేసుకోవలసిన దాయిత మన మీద కూడా వుంది. మన రాష్ట్రం వాటర్ సప్లయి చేస్తామని క్లియర్ కమిట్‌మెంట్ చేసింది. 1988 నాటికి యీ ప్రాజెక్టు పూర్తి అయితే నీరు ఇవ్వవలసిన నైతిక బాధ్యత మన మీద వుంటుంది. దానికి డబ్బు ప్రొవైడ్ చేయవలసివుంది. రూ. 8 కోట్లు ఎరియర్స్ వున్నప్పుడు ఈ సంవత్సరం పది కోట్లు యిస్తే ఎరియర్స్ పోతే ఇక మిగిలేది యేమి వుంటుంది' దానిని యే విధంగా పూర్తి చేస్తారు! ఎక్కువ డబ్బు రిలీజ్ చేయండి, షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయండి. కేంద్రాన్ని గట్టిగా అడుగుదాము. కనుక అందుకు తగినట్లుగా మనం ఎక్కువ కేటాయిస్తూ! దీని ప్రోగ్రెస్ విషయం, డెవలప్‌మెంట్ విషయం, ఎంత ఖర్చు పెడుతున్న విషయం మొత్తం రాష్ట్ర ప్రజలందరకూ తెలియపరచవలసివుంది. వైట్ పేపర్ అనండి, మరొకటి అనండి, మొత్తం ఆ డీటైల్స్ అన్నీ తెలుపుతారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఏలేరు ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల కొరతవల్ల, ఆర్థిక ఇబ్బందుల వల్ల రూ. 10.5 కోట్లు కేటాయించడమే గాక కేంద్ర ప్రభుత్వాన్ని ఋణ సహాయం చేయవలసిందిని వత్తిడి చేస్తున్నాము. అంతేగాక మిగిలిన వనరుల నుండి సమీకరించి యెక్కువ నిధులు యిచ్చి పూర్తి చేయటానికి సమగ్రమైన చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ ఏ. నరేంద్ర :— రైవాడ రిజర్వాయరు నుండి ఫ్యాక్టరీకి నీరు మళ్ళిస్తున్నారు కాని రైవాడ రిజర్వాయరు నుండి విశాఖపట్నం ప్రజలకు నీరు అందించాలి. అలాగాక ఫ్యాక్టరీకి-నీరు రైవాడ నుండి అందించడం వల్ల పట్టణంలో నీటి కరువు యేర్పడుతోంది. కనుక ఫ్యాక్టరీకి నీరు ఇచ్చేది ఏలేరు రిజర్వాయరు నుండి కనుక దానికి

యెక్కువ నిధులు యిచ్చి త్వరిగా పూర్తి చేస్తారా? అది యెప్పుడు పూర్తి చేస్తారు? రైవాడ నుండి నీరు మళ్ళించడం ఆపేస్తారా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— రైవాడ ప్రాజెక్టు నుండి రాత్కాలికంగా 10 మిలియన్ గ్యాలెన్స్ పర్ డే నష్లయి చేస్తున్నాము. ఎలేరు ప్రాజెక్టు పూర్తి అయితే మొత్తం ఇండస్ట్రీకి కావలసిన వాటర్ ఏలేరు నుండి వెడుతుంది, అప్పుడు రైవాడ నుండి డిస్కంటిన్యూ అవుతుంది.

శ్రీ ఏ. నరేంద్ర :— ఏలేరు రిజర్వాయరు ఎప్పుడు పూర్తి చేస్తారు? ఎంత ఖర్చు అవుతుంది? డబ్బును కేటాయించటానికి సిద్ధంగా వున్నారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— రైవాడ ప్రాజెక్టు నుండి మంచినీరు కేటాయించ దానికి రాత్కాలికంగా 10 ఎం.జి.డి. నీటిని ఆ పరిశ్రమకు ఇస్తున్నాము. కేంద్రం నిధులు పూర్తి అయిన సత్వరం అవసరమైతే రాష్ట్రములో వున్న నిధులు అన్నిటిని కేటాయించి అయినా ఆ మంచినీటి కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వము చూస్తుంది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— దాదాపు వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. ప్రతి రోజు 3 కోట్ల పైచిలుకు రూపాయలు ఖర్చు పెట్టవలసిన యీ ఫ్యాక్టరీలో కేవలం 50 లక్షల లేబరు వరకు మాత్రమే జరుగుచున్నది. ఆది మీ దృష్టికి వచ్చిందా? అక్కడ ఏ మాత్రం పని సాగడం లేదు. కుంభకోణం జరుగు చున్నది. కనుచేర్ రిజర్వాయరు కోసం 8 కోట్ల రూపాలయతో వెచ్చించినట్లు చేసి, 32 కోట్లకు ఎస్టిమేట్స్ మార్పు చేసి బిల్లులు తయారు చేసి ప్రభుత్వాన్ని దోపిడీ చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఫేస్-ఒకటి వరకు రైవాడ, మేఘాద్రిగడ్డ రిజ ర్వాయరు నుండి నీరు సరిపోతుందన్న విషయం తమరి దృష్టిలో వుందా? ఇంత భారీ ప్రాజెక్టులో కేవలం 5 వేల లేబరుకు మాత్రమే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి వుంది. ఆటోమైజేషన్ జరుగుచున్న విషయం తమరి దృష్టికి వచ్చిందా? ఆ వివరాలు చెబుతారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఇది వరకే చెప్పాను. 10 ఎం.జి.డి. వాటర్ కావలసి వస్తే 8 ఎం.జి.డి. వాటర్ ఉపయోగించి కార్యక్రమాలు జరుపుకొంటున్నారు. 5 వేల మందికి ఉద్యోగాలు అని అన్నారు. డిస్ప్లేస్డ్ పర్సన్స్‌కు 13,337 మందికి ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం ఇచ్చే ఒడంబడిక గతములో వున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వము 5 వేల మందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చే అవకాశముందని వ్యక్తం చేశారు. ఒప్పందం ప్రకారం అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని మాగ్జిమం నిధులకొరకు ఆవేదన, ఆందోళన, వత్తిడి, వరిపిడి అన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వము వ్యక్తం చేస్తున్నది.

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) :— 1983-84 లో 1984-85 లో విశాఖపట్టణం ఉక్కు కర్మాగారానికి బడ్జెట్ కేవలం రూ. 200 కోట్ల కంటే తక్కువగా

వున్నప్పటికీ రివైజ్డ్ ఎక్స్‌పెండిచర్ మొత్తముగా ఎలొకేషన్ లెవెల్ వచ్చేసరికి దాదాపు ప్రతి సంవత్సరం 500 - 600 కోట్ల రూపాయల వరకు వున్న విషయం వాస్తవమా? ఏలేరు రిజర్వాయర్ కనీసం 1986-87 సంవత్సరానికి మొదటి దశ పూర్తి అయ్యేమేరకు మీరు ఖచ్చితంగా ఏలేరు రిజర్వాయరును పూర్తిచేసి అక్కడ నుండి నీరు తెచ్చుకొనే కార్యక్రమం ఖచ్చితంగా పరిపూర్ణంగా, సంపూర్ణంగా పూర్తి చేస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— పరిపూర్ణంగా, సంపూర్ణంగా, సత్వరంగా పూర్తి చేయటానికి ఆనక్తితో, శక్తివంచన లేకుండా, భక్తిభావంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది.

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— నేను రెండు సప్లిమెంటరీస్ అడిగాను. ఒక దానికి మాత్రమే చెప్పారు. 1983-84, 1984-85 లో బడ్జెట్ ఎలొకేషన్ ముందు తక్కువగా వున్నా, చివరిలో రివైజ్డ్ ఎలాట్‌మెంట్‌లో 500 కోట్ల చిలుకు రూపాయలకు వచ్చిన విషయం వాస్తవమేనా అంటే జవాబు రాలేదు. ఆది అవునా కాదా చెప్పమనండి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— మొదటి ఫేసులో 105.35 కోట్ల రూపాయలు, ఫేజు రెండులో 145.2 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

శ్రీమతి రజనారమణి (విశాఖపట్టణం-2) :— ఏలేరు ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వము చేపట్టాలని మొదట తీసుకొన్నారు. ఇపుడేమో కేంద్రాన్ని ఆ పథకము చేపట్టమని రాష్ట్ర ప్రభుత్వము వత్తిడి తీసుకొని వస్తున్నట్లు పేపర్లో వస్తున్న మాట నిజమేనా? ప్రాజెక్టు నిర్మాణానికి అది అనువైన స్థలం కాదనే విమర్శ కూడా కొంత వుంది. దానిని మంత్రిగారు తెలియజేస్తారా?

మిస్టర్ స్పీకర్ :— ఏ సంవత్సరంలో ఎంత ఖర్చు అయిందీ చెప్పిన తరువాత రెండవ ప్రశ్నకు సమాధాన మివ్వండి.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— ఈ సంవత్సరము ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 10.5 కోట్లు కేటాయించడం జరిగింది. గతములో ఏ ఏ సంవత్సరంలో యెంత కేటాయించారో సపరేట్‌గా ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— 1983-84, 1984-85 లో రూ. 200 కోట్ల కంటే తక్కువ నిధులు కేటాయించినా, రివైజ్డ్ ఎలొకేషన్‌లో రూ. 500 కోట్ల పైచిలుకు యిచ్చిన మాట వాస్తవమా?

(జవాబు లేదు)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ఆక్కడ రూ. 50 లక్షలు మాత్రమే లేబరుకు ఖర్చు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం ప్రాజెక్టు యెక్కడకు వస్తుందో ఆలోచన చేయండి. వారు కన్నీటి తుడుపుగా లెక్కలు చెబుతున్నారు. 8 సంవత్సరాల తరువాత వచ్చే మెషినరీకి 4-5 సంవత్సరాల తరువాత వచ్చే మెషినరీకి అడ్వాన్సు ఇస్తున్నారు.

లెక్కలు తారుమారు చేస్తున్నారు. పని జరగడం లేదు అక్కడ. నేను పోయి చూచి వచ్చాను కూడా.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు 1981-82 లో రూ. 217.70 కోట్లు, 1982-83లో రూ. 250 కోట్లు, 1983-84లో రూ. 437 కోట్లు 1984-85లో రూ. 650 కోట్లు, 1985-86లో 215 కోట్ల రూపాయలు కేటాయించినట్లు లెక్కలున్నాయి. వివరాలు కావాలంటే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మీ లెక్కల ప్రకారం గత సంవత్సరం కంటే యీ సంవత్సరం తక్కువ కేటాయించిన మాట వాస్తవమే?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఇప్పుడు వాస్తవం. తరువాత సర్దుబాటు చేస్తామని చెప్పిన మాట కూడా నిజమే.

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— ఒరిజినల్‌గా బడ్జెట్ ఎలాట్‌మెంట్ యెంత చేశారు? రివైజ్‌డ్ ఎలాట్‌మెంట్ యెంత చేశారు 1984-85లో?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— 1985-86 నకు సంబంధించిన లెక్కలు ఇది వరకే చెప్పాను. పూర్తి వివరాలు ఫస్ట్ ఎలాట్‌మెంట్ యెంత? సెకండ్ ఎలాట్‌మెంట్ యెంత అనేది సపరేట్ ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :— మన రాష్ట్ర ప్రభుత్వము ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో జాప్యం చేస్తున్నదానికి ఒక కారణం వుంది. అక్కడ పని చేస్తున్న కాంట్రాక్టరుకు ఇప్పటివరకు 8 కోట్లు రూపాయలు ఇవ్వాలి. ఆ డబ్బు ఇవ్వవందువల్ల కోర్టుకు వెళ్ళారు. ఏలేరు ప్రాజెక్టు విషయంలో రైతులకు 2 కోట్ల రూపాయలు ఇవ్వాలి. వారు కూడా కోర్టుకు వెళ్ళారు. కనీసం 10 కోట్ల రూపాయలు ఇవ్వలేని ప్రభుత్వము అంత పెద్ద ప్రాజెక్టుకు రోజుకు కోటి, రెండు కోట్లు ఖర్చు అవుతున్నదని అంటూ, మరొక ప్రక్క 10 కోట్ల రూపాయలు ఇవ్వలేకున్నారు. పని జాప్యము అవుతున్నది. రోజూ యెట్లా ఖర్చు చేస్తున్నారో అర్థం కావడం లేదు. నిజంగా చిత్తశుద్ధి వుంటే రోజూ యెంత ఖర్చు చేస్తున్నారు?

మిస్టర్ స్పీకర్ :— అది సెంట్రల్ గవర్నమెంటు ప్రాజెక్టు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :— రైతులకు రు. 2 కోట్లు ఇస్తున్నారు. కాంట్రాక్టరుకు 8 కోట్ల రూపాయలు ఇవ్వడం లేదు. ఎట్లా పని జరుగుతుంది?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ప్రభుత్వము యొక్క చిత్తశుద్ధిని శంకించవలసిన పనిలేదు. చేపట్టిన ప్రతి కార్యక్రమం బాగా జరుగుచున్నది. 50 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా రుణ సహాయం చేయమని కేంద్రాన్ని అడిగాము. అది వస్తుందనే విశ్వాసముంది. అది వచ్చినా రాకపోయినా పని ఆగకుండా పని స్తంభించకుండా పూర్తి చేయటానికి కావలసిన కార్యక్రమంపట్ల రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తుంది.

(శ్రీ బద్దం బాల్‌రెడ్డి :— ఇపుడు పని జరగడం లేదు. కోర్టుకు వెళ్ళారు కదా? పని యెట్లా జరుగుతుంది?

(శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— పని సక్రమంగా జరుగుతున్నది. పని స్తంభించే ప్రశ్న లేదు.

(శ్రీ జి. ముచ్చయ్యచౌదరి :— పని జరగడం లేదు. పని స్తంభించి పోయింది.

(శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఆయన అడుగుతున్నది ప్రాజెక్టు గురించి. వీరు అడిగేది ఫ్యాక్టరీ గురించి.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఫ్యాక్టరీ నడవడం లేదని అంటున్నారు. దయచేసి మొత్తం డిటెయిల్స్ సభ ముందు పెట్టండి. సెంట్రల్ గవర్నమెంటు ఎంత ఇచ్చింది? ప్రాజెక్టు ఏ స్టేజీలో వుంది? ప్రాజెక్టుకు ఎంతెంత ఖర్చు పెడుతున్నారు? ఆ వివరాలు పెట్టండి.

(శ్రీ ఏ. నరేంద్ర :— ఈ కర్మాగారం పట్ల యావత్ ఆంధ్రప్రదేశ్ ఆందోళన పడుతున్న యీ సందర్భంలో మంత్రిగారి జవాబు దుర్భరంగా వుంది. పరిశీలన చేస్తాము పరిపూర్ణంగా అని అంటే . తమరు శాటిస్‌ఫై అయితే నాకు అభ్యంతరము యేమీ లేదు.

Mr. Speaker :— For the present, I am satisfied.

(శ్రీ ఏ. నరేంద్ర :— క్రైమ్‌ను బట్టి మీరు తృప్తి చెందానని అనడం అది వేరే విషయం. ఆంధ్ర ప్రజలకు ఇది సంతృప్తిని చేకూరుస్తుందా?

Mr. Speaker :— I will ask him to furnish the details.

(శ్రీ ఏ. నరేంద్ర :— ముఖ్యమైన యీ ప్రాజెక్టు కుంటుబడడానికి వీలులేదు. డిటెయిల్స్ ఇవ్వమనండి. దానిమీద డిస్కస్ చేయనీయండి. రెండవ ప్రశ్న కూడా దానికి క్లబ్ చేయవచ్చు.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది, 9-00 a.m.
ముఖ్యమంత్రిగారు కూడా కేంద్ర ప్రభుత్వానికి ఎంతో ఆవేదనతో వ్రాసారని మంత్రి గారు చెప్పారు. ఏలేరు రిజర్వాయరు నుంచి నీరు అందించాలంటే వచ్చే నాలుగు సంవత్సరాలు ప్రతి సంవత్సరం 45 కోట్ల రూపాయల చొప్పున ఖర్చు పెట్టాలి. లేక పోతే నీరు అందించలేము. ఆటువంటి పరిస్థితులలో యీ సంవత్సరం బడ్జెట్‌లో ఏలేరు ప్రాజెక్టుకు 10 కోట్ల రూపాయలు మాత్రమే వుంది. అక్కడ పని చేసిన కాంట్రాక్టర్లకు 10 కోట్ల రూపాయల వరకు డ్యూ వుంది. ఈ 10 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లిస్తే 1985-86లో పనిచేయడానికి ఆస్కారం వుందా? లేదు. కాంట్రాక్టర్లు లేబరును పదలిపెడుతున్నారు. కాంట్రాక్టర్లు ఇళ్ళకు వెళితే అప్పులవారు పట్టుకొంటున్నారు. కాంట్రాక్టర్లు అధోగతిపాలై వున్నారు. అందుచేత కొన్ని రీసోర్సెస్ మొబిలైజు చేసి అయినా 1985-86వ సంవత్సరంలో ఏలేరు ప్రాజెక్టు పని జరిగేటట్లు చూస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— (ఎ) భాగమునకు సమాధానంలో చెప్పాను. కేంద్ర ప్రభుత్వాన్ని 50 కోట్ల రూపాయలు ఋణ సౌకర్యం అడిగాము. ఆ మొత్తం రావడానికి కావలసిన ప్రయత్నం చేస్తున్నాము. దాన్ని రీసోర్సెస్‌ను మొబలైజు చేసి అయినా సరి జరిగేటట్లు చూడాలని అన్నారు. దానిని గురించి ఆలోచించి సత్వరం పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— సెంట్రల్ సెక్టారు ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వాన్ని లోను అడగడం ఆంటే - ఒక రాష్ట్రానికి యివ్వడం జరిగితే దేశంలో వున్నటువంటి లన్ని రాష్ట్రాలవారు ఇటువంటిది అడుగుతారు. మనం వాటరు, పవరు మొదలైన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఇస్తాము అని మనం కమిట్ అయినాము.

శ్రీ పి. అప్పలనాయుడు :— మేము స్టీలు ప్లాంటు విషయంలో 2, 3 ప్రశ్నలు వేయడం జరిగింది, వాటిని అడ్మిట్ చేశారు, కాని అవి యింకా రాలేదు. ఈ స్టీలు ప్లాంటులో భూములు కోల్పోయినవారు సుమారు 60% వరకు నా నియోజక వర్గానికి చెందినవారు. 1967 తాలూకు రేట్సు ఫిక్స్‌చేసి యీ స్టీలు ప్లాంటులో భూములు పోయిన వారికి పేమెంటు చేయాలని అవార్డ్సు పాస్ చేశారు. కోర్టుకు పోయినవారికి 4 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని అవార్డ్సు పాస్ చేశారు.

మిస్టర్ స్పీకర్ :— మీరు కూర్చోండి, నేను మిమ్ములను ఎలా చేయడం లేదు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— అధ్యక్ష, నేను మన రాష్ట్రానికి పనికి వచ్చే సలహా ఇస్తున్నాను. ఈ ప్రాజెక్టు వచ్చినప్పుడు మన రాష్ట్ర బెనిఫిట్ కోసం అడ్వాన్సుగా ప్లానింగు చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. మనకు ఎంప్లాయిమెంటు ఎక్కువ కావాలి, వనరుల వనతులు పెరగాలి 3 సంవత్సరాల క్రితం ఎక్స్‌పర్టును దుర్గాపూరు, బిలాయ్, రూర్కెలా పంపించి అక్కడ ఏ ఏ యాన్సిలరీస్ వున్నాయి, ఇక్కడ ఏ ఏ యాన్సిలరీస్‌కు అవకాశం వుంది, దానికి కాస్ట్ యెంత, రామెటీరియల్ యేమిటి, మన రాష్ట్రంలో వున్నటువంటివారు యాన్సిలరీస్ పెట్టుకుంటే ఎంప్లాయిమెంటు యీ రాష్ట్రం వారికి దొరుకుతుంది అని ఆ రోజున రిపోర్టు తయారు చేయించడం జరిగింది. అందు చేత దీనిలో మినిస్టరుగారు ఫర్దర్‌గా యేమి యాక్షను తీసుకున్నారో చెబితే సభ్యులందరికి తెలుస్తుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఆ డీటయిల్డ్ డిస్కషను గురించి చెప్పాను కదా.

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :— రూ. 50 కోట్లు ఇస్తుందని మంత్రిగారు అంటున్నారు. దానిలో నుంచి 20 కోట్లు ఏలేరు రిజర్వాయరుకు పెడితే యీ సమస్య పరిష్కారం అవుతుందని మనవిచేస్తున్నాను. దానిని గురించి మంత్రిగారు ఆలోచించాలి. ఆ రిపోర్టు కూడా సబ్‌మిట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్ష, మీరు డైరెక్షను యేమీ ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్ :— శ్రీ నరేంద్రగారు సజెషను చేశారు కదా. As suggested, we will have discussion.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఆ ప్రాజెక్టు గురించి మేజరు ఇరిగేషను మినిస్టరు గారిని ప్రశ్నిస్తే బాగుంటుంది. అది ఎప్పటికి పూర్తి లవుతుంది అనే వివరాల గురించి.

Compensation to Land Owners of Visakhapatnam Steel Plant

227—

*796-Q.—Sri R. Chenga Reddy :— Will the Chief Minister be pleased to state :

(a) whether payment of compensation to the persons whose Lands are occupied for the construction of Steel Plant at Visakhapatnam is completed;

(b) if not, the reasons for not paying compensation to them;

(c) whether there were representations from such persons for payment of compensation; and

(d) if so, the action taken by the State Government in this regard?

లఘుపరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :—

(ఎ) అవునండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) నష్టపరిహారం చెల్లించవలసిందని కోరుతూ కొందరు వ్యక్తుల నుండి విన్నపాలు అందాయి. అయితే యాజమాన్యపు హక్కు విషయంలో వివాదాలు ఎదురై ఆ భూములకు నష్టపరిహారం క్రింద చెల్లించాల్సిన మొత్తాన్ని భూసేకరణ చట్టంలోని 31వ విభాగం క్రింద న్యాయస్థానాలలో డిపాజిట్ చేయడం జరిగింది.

(డి) ఆ విషయం న్యాయస్థానాలలో పెండింగులో వుంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. కనీసం ప్రశ్నవేసిన వారిని ఆయినా ఒక్క సప్లిమెంటరీ అడగడానికి అనుమతించాలని కోరుతున్నాను.

Mr. Speaker :— Time is over. I cannot help.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— మేము అడిగినప్పుడు యీ విధంగా చేస్తే ఎలాగ? అన్ని ప్రశ్నలకు సమానముగా టైము తీసుకోవాలి. లేకపోతే ఇప్పుడు ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక్క సప్లిమెంటరీ అయినా ఎలా చేయాలి.

Mr. Speaker :— That has to be decided by all the Opposition Leaders. Whether this question is important or not, I cannot help. I cannot allow and you cannot blame me. I will go by rules. After question hour, I am not going to allow any discussion. The question hour is over.

Sri R Chenga Reddy :— This is an important question, Sir.

Mr. Speaker :— I am sorry. I cannot help and I do not allow any supplementaries after one hour. The question hour is over.

Coach Factory at Kazipet

228—

*90 Q —Sarvasri K. Nageswara Rao (Kothagudem), N. Indrasena Reddy, Baddam Bal Reddy, A. Narendra and P. Chandra Sekar (Mahaboobnagar) :— Will the Chief Minister be pleased to state :

(a) whether the Government are aware of the fact that the Railway Coach Factory proposed to be set up at Kazipet might be located elsewhere; and

(b) if so, the action proposed to be taken by the State Government in this regard?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— (ఎ) అవునండీ.

(బి) రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కాజీపేటలో నెలకొల్పవలసిందని కోరుతూ ముఖ్యమంత్రిగారు 2-5-1985 తేదీన కేంద్ర రైల్వే శాఖ మంత్రిగారికి లేఖ వ్రాశారు. అన్ని అంశాలను పరిశీలించిన మీదట ప్రతిపాదించిన కొత్త కోచ్ ఫ్యాక్టరీని పంజాబులో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలుపుతూ రైల్వేశాఖ మంత్రిగారు ఆ లేఖకు సమాధానం పంపించారు.

ఈ కోచ్ ఫ్యాక్టరీని కాజీపేటలోనే నెలకొల్పడం సాంకేతిక, ఆర్థిక, భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా సమర్థనీయంగా వుందని, అందువల్ల ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించి ఆ ఫ్యాక్టరీని కాజీపేటలోనే నెలకొల్పవలసిందని కోరుతూ ముఖ్యమంత్రిగారు మళ్ళీ 13-7-1985 తేదీన రైల్వే శాఖ మంత్రికి లేఖ వ్రాశారు.

శ్రీ ఏ. నరేంద్ర :— అధ్యక్ష, నేను సప్లిమెంటరీ అడగడం లేదు. నేను ఒక విషయం మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— అధ్యక్ష, పాయింట్ ఆఫ్ ఆర్డర్-ఒక ప్రశ్నకు ఇంత డబ్బు ఖర్చుపెట్టి, సమాధానం తెప్పించినప్పుడు సభ్యులు కొన్ని సప్లిమెంటరీ ప్రశ్నలువేసి కొంత సమాచారం పొందాలనుకుంటారు. It is for some knowledge to the Members. మీరు కేవలం సమాధానం చదవండి అంటే ఎలా? The very purpose of the question hour is defeated.

Mr. Speaker :— I will not exceed more than one hour.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— మీకు ప్రశ్న రెండు లైనులు కనిపిస్తుంది. స్టీల్ ప్లాంట్ భూముల నష్టపరిహారం విషయం వుంటే దానికి పది సంవత్సరాల నుంచి

వారు బాధపడుతున్న సమస్య వుంటుంది. మీరు ఉపప్రశ్నలకు అవకాశం యివ్వలేను అంటే ఎలా?

(INTERRUPTIONS)

Mr. Speaker :— I cannot help. I have to go by rules.

(INTERRUPTIONS)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— రూల్స్ ఫ్లెక్సిబుల్‌గా వుండాలి — These are all man-made rules.

(INTERRUPTIONS)

Mr. Speaker :— We will discuss in the Business Advisory Committee.

(ఇంటరప్షన్స్)

శ్రీ నాయని నరసింహారెడ్డి :— బి.ఏ.సి.లో ఒప్పుకున్నమాట నిజం. ఇక్కడ కూడా చాలా మంది సభ్యులు ఒప్పుకున్నారు .....

Mr. Speaker :— In the Parliament or in any State Legislature, the question hour is not to exceed one hour. It is a statutory period.

(INTERRUPTIONS)

Mr. Speaker :— That will be decided in the Business Advisory Committee, with all the Opposition Leaders. Then, I am prepared to follow the decision. I cannot exceed one hour.

(INTERRUPTIONS)

శ్రీ ఆర్. వెంగారెడ్డి :— ఒక్క సప్లిమెంటరీకి అవకాశం ఇస్తే ఏమి పోతుంది? మీరు మొదట్లో అందరికీ అవకాశం ఇస్తారు — చివరిలో ఇవ్వడంలేదు, టైము అయి పోయిందని — There should be equal distribution of time to all the questions.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— నేను నిబంధనల ప్రకారం నడవవలసి వుంటుంది...

శ్రీ ఆర్. వెంగారెడ్డి :— మీరు వున్న ప్రశ్నలకు సహనంగా టైము యిచ్చి చేస్తే బాగుంటుంది. చివరిలో ముఖ్యమైన ప్రశ్నలు వస్తున్నాయి. మీరు ఒక సప్లిమెంటరీకి అయినా అవకాశం ఇవ్వకపోతే మేము ప్రశ్నలు అడిగి యేమి లాభం? పాముల మీద, కుక్కల మీద వున్న ప్రశ్నలకు యెక్కువ టైము యిచ్చారు. స్టీల్ ప్లాంట్ భూముల విషయంలో సమయం ఇవ్వకపోతే.... నాలుగైదు నిమిషాలు అని కాకుండా రిజిడ్‌గా వుంటే కూడా ఎలా చేయవలసి వుంటుంది — if some important question comes up .....

Mr. Speaker :— It reflects the temper of the House.

శ్రీ ఏ. నరేంద్ర ;— నా అభిప్రాయం చెప్పనివ్వండి – సప్లిమెంటరీ అడగడం లేదు – కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గురించి మీరు వేరేగా మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

Mr. Speaker :— You please give notice. We will consider it.

మిస్టర్ స్పీకర్ :— మంత్రి మళ్ళీ సమాధానం చదువుతారు.

Collapse of Electric Towers

229—

*548-Q—Sri Gangineni Venkateswara Rao (Vinukonda):- Will the Minister for Finance and Power be pleased to state :

(a) Whether it is a fact that recently in Prakasam district electric towers worth crores of rupees have been collapsed ;

(b) Whether it is also a fact that these towers were collapsed on account of thieves and un-social elements; and

(c) The action taken by the Government to curb these unlawful activities ?

ఆర్థికమంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :— (ఏ) లేదండి. ఒక విద్యుత్ టవర్ మాత్రం పడిపోయింది. దాని విలువ రు. 62 వేల వరకు ఉంటుంది.

(బి) అవునండి.

(సి) నేరస్థులను నిర్బంధించి కోర్టుకు అప్పగించడం జరిగింది. కాపలా ఏర్పాటు తీవ్రం చేయడం జరిగింది. పోయిన టవర్ బోల్ట్స్‌ను కనుక్కోడానికి చర్యలు చేపట్టడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్ష, ఈ ప్రశ్న పోస్ట్‌పోన్ చేయండి.

Mr. Speaker :— The question No. 230 is postponed at the the request of the Member.

L. A. Q. Postponed From 5—9—1985

161—

Allotment of Funds to District Planning Boards

*1166-Q.— Sri M. Gopala Krishna (Kakinada) :— Will the Chief Minister be pleased to state :

(a) Whether it is a fact that the Government is allotting one crore rupees to each District Planning Board;

(b) Whether there is any proposal to increase the said amount to bigger districts ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—

(ఏ) జిల్లా ప్రణాళిక మండలాలు తయారుచేసి, అమలుజరిపే మూలధన ఆస్తులమ సమర్థవంతంగానూ, ఎక్కువగామా ఉపయోగించడం కోసం, ముఖ్యమైన

అనావృత్త బాలెన్సింగు పెట్టుబడులకు ఆర్థిక సహాయం చేయటానికి 1984-85 సంవత్సరంలో ఒక్కొక్క జిల్లాకు రూ. 1.00 కోటి రూపాయలను ప్రభుత్వం కేటాయించింది.

(బి) ముఖ్యమైన వ్యాలెన్సింగు పెట్టుబడి పథకాలు సమర్థవంతంగా అమలు జరుగుచున్నదీ లేనిదీ సమీక్షిస్తున్నారు. ఆ సమీక్షా ఫలితాలు తెలియవచ్చేలోగా విడుదల చేయటానికిగాను 1985-86 తుది ప్రణాళికా బడ్జెటులో రూ. 805 25 లక్షలు కేటాయించడం జరిగింది.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— అధ్యక్షా, ఒక రకంగా ప్రభుత్వం యొక్క విధానంలోనే ఒక లోపం ఉందని భావిస్తున్నాను. ఎందుచేతనంటే పెన్షన్ దగ్గర నుంచి హవుసింగ్ దగ్గర నుంచి యే రకమైన కేటాయింపు అయినాసరే జిల్లాకు యింత అని కేటాయించడం జరుగుతోంది కాని అక్కడున్న పాపులేషన్‌నుబట్టి ...

శ్రీ మహమ్మద్ ఖజబ్‌ఆలీ (నుజాతానగర్) :— ఒక ప్రశ్నకు అట్లా దీనికి ఇట్లా యేమిటి ? 5, 6 మాసాలలో రూ. 2 కోట్లు నష్టం అయితే దీనికి కావలసిన సమాచారం మంత్రిగారు చెప్పవద్దు అని తమరు అడ్డుతగిలితే యెట్లా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, తమరు అనుమతి ఇస్తే సమాధానం చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు.

Mr. Speaker :— We are only following the rules. We are not preventing anybody from expressing his views. I cannot exceed one hour. మీ ప్రశ్నలు చాలా ముఖ్యమైనవి ఉన్నాయి. కాని మాకు కొన్ని నిబంధనలు ఉన్నాయనేది మీకు తెలుసు.

శ్రీ మహమ్మద్ రజబ్‌ఆలీ :— రూ. 2 కోట్లు 5, 6 మాసాలలో విద్యుచ్ఛక్తి బోర్డుకు నష్టం అవుతూ ఉంటే దీనిని ఆరికట్టడానికి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోకుండా ఉంటే యెట్లా ?

Mr. Speaker :— Every question is very important. Here-after we shall treat even the postponed questions as regular questions and only answers will be tabled. Nothing will be allowed.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— అదికాదు సార్. దీనిని సడన్‌గా మార్చివేస్తే యెట్లా ? ప్రతి జిల్లాకు అన్యాయం జరుగుతోంది....

మిస్టర్ స్పీకర్ :— నో.

(ఇంటరప్షన్)

Mr. Speaker :— Let me conduct the House properly.

శ్రీ ఏ. నరేంద్ర :— మంత్రులు ఆడగడంవల్ల ఆ ప్రశ్న పోస్ట్‌పోన్ చేసుకుంటున్నాము. కాని మేము యెందుకు పోస్ట్‌పోన్‌మెంటుకు ఒప్పుకుంటాము ?

అది పోస్ట్‌పోన్ కావడం ఒకటిక్ష. దానికి జవాబు వచ్చిన తర్వాత సప్లిమెంటరీ అడగక పోవడం పరోనేరం. మా తప్పు యేమీలేదు కదా. రేపటి నుంచి మేము ప్రశ్న పోస్టుపోన్‌మెంటుకు ఒప్పుకోము. పోస్టుపోన్‌మెంట్ ప్రశ్నకు సప్లిమెంటరీస్ అడగ డానికి తమరు అవకాశం ఇవ్వకపోతే యెట్లా ?

Mr. Speaker :— Hereafter I will not allow any Minister to get the question postponed. He will have to answer. If not, some other Minister will answer, not at the request of the Minister but at the request of the Member, we will postpone it.

(శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :— అధ్యక్షా, తమరు ఖి. ఏ. సి.లో చెప్పినట్లు అప్పటినుంచి ఒక గంట వరకు యీ ప్రశ్నలకు జవాబులు చెప్పడం అనేది నియమంగా పెట్టుకొని, ఆ తర్వాత ఈ వాయిదా ప్రశ్నలు వచ్చినప్పుడు సప్లిమెంటరీస్ ఎలాచేయడం అనేది ఈ సభలో ఒక సాంప్రదాయం పెట్టుకొని చేస్తున్నాము. ఈనాడు గౌరవ సభ్యులు అడిగిన సప్లిమెంటరీస్‌కు జవాబు చెప్పడానికిలేదని చెప్పడం దీనిని ఆలోచించాలి. తమ అధికారం గురించి చర్చించడంలేదు. ఈ పోస్టుపోన్డ్ క్వశ్చన్స్ మీద ప్రశ్నలు వేయడానికి అధికారం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— రజబాలీగారు అడిగిన ప్రశ్న, చెంగారెడ్డిగారు అడిగిన ప్రశ్న చాలా ముఖ్యమైనదే. కాదనడంలేదు. ప్లీజ్ లిజెన్ టు మి....

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :— ఎవరయినా ప్రశ్నలు అడిగితే వారు కోరిన మీదటనే పోస్టుపోన్‌మెంటు చేయడం జరుగుతోంది కాని మంత్రులు యెవరూ పోస్టుపోన్‌మెంటు చేయమని అడగడం లేదు. ఆ మంత్రి లేనప్పుడు వారి బదులు యింకొకరు చెబుతారు. ఎవరు ప్రశ్నలు అడిగినారో వారే దానిని పోస్టుపోన్ మెంట్ చేసుకుంటున్నారు. అంతేకాకుండా తమరు క్వశ్చన్ అవర్ ఒన్ అవర్ అంటే ఆ ఒన్ అవరే దానిని నిశ్చితంగా పరిగణించాలని ప్రార్థిస్తున్నాను.

(శ్రీ ఎ. నరేంద్ర :— అది సరియైనదికాదు. మంత్రులు వచ్చి మమ్ములను పోస్టుపోన్‌మెంటుకు రిక్వెస్టు చేస్తున్నారు. మేమెందుకు పోస్టుపోన్‌మెంట్ చేయాలి ? మేమే పోస్టుపోన్‌మెంట్ చేయమని అడుగుతున్నామనే ఆరోపణ మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ :— నరేంద్రగారూ, నేను చెప్పినాను కదా...

(శ్రీ ఎ. నరేంద్ర :— ముఖ్యమంత్రిగారు ఆరోపించినారు కాబట్టినేను చెబుతు న్నాను. వారి తప్పు మా మీద త్రోయడం జరుగుతోంది. ముఖ్యమంత్రిగారు ప్రకటించినారు.

మిస్టర్ స్పీకర్ :— ఏ మంత్రి అయినా పోస్టుపోన్‌మెంట్ అడగకుండా, యింకొక మంత్రిగారు....

శ్రీ ఎ. నరేంద్ర :— మేము పోస్టుపోన్‌మెంటు అడగడంలేదు. వారు మమ్ము లను పోస్టుపోన్‌మెంటుకు యెందుకు అడగాలి ?

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— ఈ ఒక్క రోజుకు మాత్రమే పాత విధానం అవలంభించండి. రేపటి నుంచి క్రొత్త విధానం అవలంభించవచ్చును.

Mr. Speaker :— Gopalakrishna garu heavens are not falling. Let us follow one procedure.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— 10 లక్షలు, 15 లక్షలు జనాభా ఉన్న జిల్లాకు, 45 లక్షల జనాభా ఉన్న జిల్లాకు ఒకే విధంగా కేటాయింపులు చేస్తే తీరనినష్టం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :— ఇది లాభమూ, నష్టమూ అనే సమస్యకాదు. ఇది ప్రైము ఎలొకేషన్ సమస్య.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ఈ ఒక్క రోజుకు అవకాశం ఇవ్వండి. రేపటి నుంచి క్రొత్త విధానం అవలంభించండి.

మిస్టర్ స్పీకర్ :— ప్రైము అంతా మీకే ఇస్తున్నాము కదా.

శ్రీ ఎ. నరేంద్ర :— ముఖ్యమంత్రిగారు ఆ తప్పును మా మీద త్రోసినారు కనుక....

మిస్టర్ స్పీకర్ :— మీ మీద త్రోయలేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— వారు ఇప్పుడు అన్నారుకదా ?

మిస్టర్ స్పీకర్ :— నరేంద్రగారూ, దానిని సీరియస్‌గా తీసికోకండి.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇంతకు ముందు సభ్యుల మీద ఆరోపణచేస్తూ మేము యెప్పుడూ పోస్టుపోన్‌మెంట్‌కు అడగలేదన్నారు. మొన్న కూడా యీ సభలో ప్రశ్న వేస్తే మంత్రిగారు సమాచారంలేదని తమఎదుటనే పోస్టుపోన్‌మెంట్ అడిగిన సందర్భం ఉంది. ముఖ్యమంత్రిగారు మామీద డైరెక్టుగా ఆరోపణ చేసినారు. మేము పోస్టుపోన్‌మెంట్ అడగలేదు.

మిస్టర్ స్పీకర్ :— ఎవరు అడిగినారో, ఎవరు అడగలేదో మాదగ్గర రికార్డ్‌లో ఉంది.

శ్రీ ఏ. నరేంద్ర :— రికార్డ్ దాకా తీసికొనిపోకండి. రిక్వెస్ట్ యెవరు చేసినా రనేది పాయింటు. మంత్రులు పోస్టుపోన్‌మెంటు అడుగుతున్నారా అనేది పాయింటు. ముఖ్యమంత్రిగారు మా మీద ఆరోపణ చేసినారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :— అధ్యక్షి, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు మంత్రులు యెప్పుడూ పోస్టుపోన్‌మెంట్‌కు అడగలేదని అన్నారు.

కాని మాదగ్గర మినిస్టరు శ్రీమతి ప్రతిభాభారతిగారు పలానా క్వశ్చన్ పోస్టుపోన్‌మెంట్ కావాలని మమ్ములను అడిగినట్లు రికార్డెడ్‌గా ఉంది. దానివిషయం యేమిటి ?

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు గోపాలకృష్ణ గారు యెవరయితే ప్రశ్న అడిగినారో వారే పోస్టుపోన్ చేసుకున్నారని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు యేమన్నారో రికార్డు చూడండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రశ్న పోస్టుపోన్ చేయమని అడిగే హక్కు సభ్యునికి ఉంది. ఆ విధంగా సభ్యుడు కోరవచ్చును. ఇది రూల్స్‌లో ఉంది. దీనికి తగాదా యెందుకు ?

శ్రీ పి. హెచ్. విద్యాసాగర్‌రావు :— యీ రోజు రెండవ ప్రశ్న మంత్రిగారు పోస్టుపోన్‌కు అడిగితే మేము పోస్టుపోన్ చేసుకున్నాము. మంత్రిగారే అడిగినారు కాబట్టి మా తప్పు లేదు. కాబట్టి దీనికి సప్లిమెంటరీ ఎలాచేయడానికి ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్ :— నరేంద్రగారూ, ప్రతిదానికి ఇక్కడ దేనివల్ల పోస్టుపోన్‌మెంట్ జరిగినదో మా దగ్గర రికార్డ్ ఉంది. దీనిలో తగవులేదు. మంత్రులు కూడా అడగడం జరిగింది....

శ్రీ ఏ. నరేంద్ర :— తమరు యీ విషయంలో తగవు లేదంటున్నారు. ముఖ్యమంత్రిగారు మంత్రులు యెవరూ పోస్టుపోన్‌మెంటు అడగడం లేదని, సభ్యులే అడుగుతున్నారని అన్నదానిమీదనే యీ సమస్య వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :— ఇప్పుడు ముఖ్యమంత్రిగారు యేదయితే చెప్పినారో, అది గోపాలకృష్ణగారు అడిగినారని, "మేము అడగలేదు" అని చెప్పినారు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. టి. రామారావు :— నేను వివరించినాను. గోపాలకృష్ణగారు పోస్టు పోన్ చేసుకున్నారని మనవిచేస్తున్నాను.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— గోపాలకృష్ణగారి బాధ్యతకాని, ఇంకొకరి బాధ్యతకాని ముఖ్యమంత్రిగారిని తీసికోమనండి. మాకు అభ్యంతరం లేదు. కాని హవుస్‌లో చాలామంది మంత్రులు మాకు రికార్డెడ్‌గా యిచ్చిన లెటర్స్ ఉన్నాయి. నేను కూడా ఒక రోజు మద్రాస్‌లో ఉంటే మినిష్టరుగారి పి. ఎ. నాకు ఫోన్‌చేసి ఫలానా క్వశ్చన్ "మీది ఉంది, దానికి ప్రాపర్ సమాచారం మాదగ్గర లేదు; దయచేసి మీరు పోస్టుపోన్ చేసుకోండి" అని అడిగితే ఆల్‌రైట్ మీరు చేసుకోండి అని చెప్పినాను. ఎందుచేతవంటే వారు యిన్ఫర్మేషన్ సరిగా ఫీడ్ చేయకపోతే, ఆది రావాలని పట్టుపడితే దానివల్ల సార్థకం ఉండదనే ఉద్దేశ్యంతో చేశాము. ఉదాహరణకు, పోయిన శుక్రవారం

రాజేశంగౌడ్‌గారిపైన ఒక ప్రశ్న వేస్తే దానికి ఎడ్యుకేషన్ మినిష్టరుగారు పోస్టుపోన్ మెంటుకు అడిగినారు. అప్పుడు తమరు చైర్‌లో లేరు. డిప్యూటీ స్పీకర్‌గారు వారం రోజుల లోపల యీ ప్రశ్నకు జవాబు తెప్పిస్తామన్నారు. ఆప్పటికీ యీ ఎస్. ఎన్. క్యూకు వారం రోజులు పైము కావాలంటే ఒప్పుకున్నాము. ఇది పోయిన శుక్రవారం కూడా జరిగింది. యీ ప్రకారం చేస్తే తప్పు యెవరిది ? తమ ద్వారా పైనల్‌గా ఆ విషయం మినిస్టరుగారు దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. వారము రోజులైనా షార్టునోటీసు క్వశ్చను రాకపోతే ఎట్లా ? రాకపోతే అడగడం మాదితప్పు అంటారా ? ఈ తప్పు చైర్‌దా ? లేక ఆఫీసుదా ?

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :— రాజేశంగౌడుగారి పేరు ఎత్త కూడదు ...

Mr. Speaker :— I will answer everybody. You please sit down. Rajasekhara Reddy garu, you are deviating from the subject. Members are agitated about the postponement of the questions. Mostly Ministers are also asking and Members are also asking for postponement. That is the point. ఇది వరకు మినిస్టరు అడిగి తీసుకోవడం జరిగింది. మినిష్టరు యింకో మినిష్టరు ద్వారా ఆన్సరు చేయించవచ్చు ఒకవేళ ఆయనసిక్ అయి ఉంటే.... 10-00 a.m

శ్రీ నాయని నర్సింహారెడ్డి :— అందులో తప్పుఏమీ లేదు. పోస్టుపోను చేయమని అడగవచ్చును.

మిస్టర్ స్పీకరు :— దీనికి సంబంధించి రూలు ఉంది. నేను చదువుతాను. In case the Minister is not equipped with sufficient information i e., asking for postponement, there is a rule specifically. "If the Speaker is of opinion that it is not possible for the Minister to answer the question at shorter notice it may be dealt with as an ordinary question for oral answer or unstarred question as the Speaker may decide". That is why that stage has not come.

Dr. Y. S. Rajasekhara Reddy :— For that particular question, last Friday the Chair has given a positive direction.

శ్రీ ఎస్. వేణుగోపాలచారి :— సభలో ఆ వ్యక్తి లేనప్పుడు ప్రస్తావన తేకూడదు. రాజేశంగౌడుగారి పేరు సభ్యులు ప్రస్తావనకు తెస్తున్నారు....

మిస్టర్ స్పీకర్ :— మీరు కూర్చోండి. సమాధానం నేను చెప్పవలసినది మీరుకాదు. You are not answering on behalf of the Minister. Please sit down. You do not hold a brief for the Speaker.

డా॥ వై. యస్. రాజశేఖర్‌రెడ్డి :— ఈ ఆగస్టు హౌస్‌లో చైర్‌కమిట్ అయినప్పుడు is it not the responsibillity of the Office to see that particular commitment is fulfilled ?

Mr. Speaker :— I will look into it as to what has happend. Now, the Short-Notice Question No. 1354.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

230—A

Grant of Licenses Without Observing Rules and Regulations in Mines Department

SNQ. 1354-R :— Sarvasri S. Venugopalachari, M. Venkateswara Rao (Dichpalli), K. Veeraiah, A Laxminarayana (Miryala guda), N. Raghava Reddy, P. Venkatapathi (Sattenapalli), B. Venkateswara Rao (Madhira), T. Seetharam (Amadalavalasa), K. Vidyadhara Rao (Chintalapudi), Ch. Vidya Sagar Rao and A. Narendra :— Will the Minister for Mines be pleased to state :

a) Whether it is a fact that the officials in the Mines Department are issuing licenses to persons of their liking without observing rules and regulations; the number of such licenses issued;

b) If so, the action taken by the Government against them;

c) Whether it is also a fact that the Government are deceived by treating valuable black stone as on ordinary stones by the officials of the Mines Department; and

d) If so, the steps taken to avoid the repetition of such things in future ?

గనులు భూగర్భ శాఖామాత్యులు (శ్రీ డి. సత్యనారాయణ) :—

(ఎ) నిబంధనలు పాటించి లీజుకు లై సెన్సు ఏక్టు ప్రకారం ఇవ్వడం జరుగుతుంది. అధికారి ఎవ్వరూ రూల్సుకు వ్యతిరేకంగా ఇవ్వడం జరగదు.

(బి) ఏక్టు ప్రకారం జరుగుతున్నది. అప్పుడు చర్యలు తీసుకునే ప్రస క్తిలేదు.

(సి) నల్లరాయిని, నల్లరాయిగా లీజుకు మైన్సు యివ్వడం జరిగింది.

(డి) పొరపాటు చేసిన వ్యక్తులను నిరోధించే విధంగా తగిన చర్యలు తీసుకొంటాము.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి :— నల్లరాయి విషయములో ప్రభుత్వాన్ని మోసము చేస్తున్నారు. అధికారుల సంబంధం లేకుండా జరుగుతున్నాయి. నా దగ్గర ప్రూఫ్స్ ఉన్నాయి.. ఇల్లీగల్ లీజెస్ ఉన్నాయి. వాటిని మీ ఎదిరకు పంపుతున్నాను. వారు అక్కడ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయి. 1979 సంవత్సరములో నల్లరాయి విషయములో ప్రయివేటు కంట్రాక్టర్సు అర్మనపల్లి, నల్లవాడ విలేజెస్ లీక్‌కు తీసుకున్నారు. మహబూబునగర్ జిల్లాలో ఇంగు ర్తి ప్రొసీడింగ్సు నెం. 105/క్యు తేది 19-4-1985, వరంగల్లు జిల్లాలో తీగలకారిలో సర్వే నెంబర్లు 187, 188, 192 తేది 13-7-1985 ప్రొసీడింగ్సు ఉన్నాయి. యీ విషయా

లపై మంత్రి విచారణ చేయిస్తారా? మినరల్ డెవలప్‌మెంటు గురించి కన్‌స్ట్రక్టివ్‌గా మంత్రిగారు పరిశీలిస్తారా?

శ్రీ డి. సత్యనారాయణ :— ఇంతకు ముందే ఏ అధికారులైనా పొరపాట్లు జరిపితే వారిమీద చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటారని చెప్పాను. అయితే సభ్యులు చెప్పినట్లు వార్తాపత్రికలలో నల్లరాళ్ల విషయములో వార్తలు వచ్చినమాట నిజమే. దానిని ఉద్దేశ్యములో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాల మేరకు యీ విషయంలో అధికారిని పంపించి ఎంక్వైరీ చేయించడం జరిగింది. సంబంధిత అధికారులు వారిపై చర్యలు తీసుకోబోతున్నారు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— ఎంక్వైరీ చేయించుతాను అని అంటున్నారు. కోట్ల కొలది రూపాయలు నష్టపోతున్నారు మీరు విచారణ జరిపించినారా? విచారణ జరిపించితే విచారణ ఫలితాలు ఏమిటి? ఇల్లిగల్‌గా అధికారులు లైసెన్సులు ఇచ్చినమాట వాస్తవం కాదా? ఆ వివరాలు చయుచేసి టేబుల్ మీద పెట్టండి.

శ్రీ డి. సత్యనారాయణ :— రూల్సుకు వ్యతిరేకంగా లీజు యిచ్చిన మాట నిజమే. దీంట్లో కోట్ల రూపాయలు నష్టము జరిగినట్లు సభ్యులు చెప్పిన విషయం వాస్తవం కాదు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— నల్లరాయి, తెల్లరాయి నాపరాయి వాళ్ల ఇష్టము వచ్చినట్లు ఇల్లిగల్ లీజులు తీసుకుని కోట్ల రూపాయలు లాభము గడిస్తున్నారు. ప్రభుత్వమే దీనిని చెక్ అప్ చేస్తే కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అంటున్నాను. మీకు వచ్చిన రిపోర్టులోని అంశాలేమిటి? ఆఫీసరు మీద చర్యలు తీసుకున్నారా?

శ్రీ డి. సత్యనారాయణ :— ఆఫీసరుమీద చర్యలు తీసుకోబోతున్నారు. వారు తప్పుచేసినట్లు రిపోర్టులో వచ్చినది.

శ్రీ యం. వెంకటేశ్వరరావు :— అటువంటివి జరుగలేదని మంత్రిగారు చెబుతున్నారు. ఎటువంటివి జరిగినవి. అటువంటివి జరగలేదని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పిఉన్నారు. లైసెన్సు కేన్సిల్‌చేసి మరల యిచ్చినవి, పొరపాటుగా రీఇస్యూ చేసిన విషయాలు మంత్రిగారి దృష్టికి వచ్చినవా? అటువంటి ఉదంతాలు గురించి నా దగ్గర సమాచారం ఉంది. దానికి సంబంధించి కోర్టు ట్రే ఆర్డరు పెట్టమంటే సభముందు పెట్టడానికి నేను సిద్ధముగా ఉన్నాను.

శ్రీ డి. సత్యనారాయణ :— ఎక్కడైతే ప్రభుత్వము లీజు యిస్తుందో అక్కడ ప్రభుత్వము నిబంధనలు పాటించి ఇస్తుంది. ఏ ప్రాంతములో ఏ అధికారులు నిబంధనలను పాటించలేదో వారిపై చర్యలు తీసుకుంటాము. మేము ఊరుకోము.

శ్రీ వి. వెంకటేశ్వరరావు :— నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు లైసెన్సులు ఇచ్చిన మాట వాస్తవమేనా? యిస్తే ఎన్ని యిచ్చారు? ఎంత మందికి

ఇచ్చారు? దానికి సమాధానం రాలేదు. ఏ జిల్లాలో ఇవ్వబడ్డాయి అనేది మంత్రిగారు చెప్పాలి? వరంగల్, ఆర్మనాపల్లి గ్రామంలో మంత్రిగారు లీజుకు వ్యతిరేకంగా ఇచ్చారని అన్నారు. ఎంత మందికి ఇచ్చారు?

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— డిపార్టుమెంటుకు, మంత్రిగారికి తెలియక పోవచ్చు. కరీంనగరులో పింక్ కలర్, వరంగల్‌లో బ్లాక్ స్టోన్ దొరుకుతున్నది. అది ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నది. అది కోట్లకు సంబంధించిన వ్యాపారం అనేది వాస్తవమా? మా దగ్గర, రిజిస్ట్రేషన్, లైసెన్సులు ఇర్రెగ్యులర్‌గా ఇచ్చినట్లు ఫోటో స్టేట్ కాపీలున్నాయి. వాటి గురించి చెప్పాలంటే 45 నిముషాలు పడుతుంది. దాని నంతటిని పరిశీలన చేయటానికి మంత్రిగారిని ఆదేశించాలని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని, అధికారులను మోసము చేసి, కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. వారి దగ్గర చాలా దురుసుతనం వుంది. ఎంతో మందికి లైసెన్సులు ఇచ్చారు. దయచేసి ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ డి. సత్యనారాయణ :— బ్లాక్ రాయి చాలా అధికంగా ధర వుంటుంది. క్వింటాల్ 10 వేలు వుంటుంది. టాక్స్ ప్రభుత్వానికి ఎచ్చేది రు. 1.25 లు మాత్రమే. అమ్ముకుంటే వారికి ఎక్కువ డబ్బు వస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— డిపార్టుమెంటును మోసంచేసి బ్లాక్‌రాయిని ఇతర దేశాలకు పంపుతున్నారు. ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :— వారు యేమి చెబుతున్నారో ఫాలో కండి.

I request the Minister to understand the question first. The Member's statement is that on account of misuse and irregular issue of licences Government is sustaining loss of crores of rupees.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— లైసెన్సు ఇవ్వడంవల్ల, కాన్సెల్ చేయడం వల్ల ప్రభుత్వానికి 8 కోట్ల రూపాయలు నష్టము వచ్చిందని మా దగ్గర డాక్యుమెంట్స్ వున్నాయి. మీ ముందు వాటిని పెడతాము. మంత్రిగారిని దాని మీద చర్య తీసుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— విద్యాసాగరరావుగారు చెప్పినట్లు ఒక కరీంనగరులోనే కాదు ఇంకా రాష్ట్రములో చాలా చోట్ల ఎక్కువగా స్టోన్ వుంది. మా దగ్గర నల్లరాయి, పాలిష్‌రాయి చాలా వుంది. ఖమ్మం నల్లరాయికి చాలా ప్రసిద్ధి. కోట్ల రూపాయలు నష్టము వస్తున్నది కాబట్టి సమగ్రమైన విచారణ జరిపించి ఇర్రెగ్యులర్ గనులను మూసివేసి, సరియైన పద్ధతిలో వాటిని నడిపించేలా చర్యలు తీసుకొంటారా?

Mr. Speaker :— If the irregularity and leakage is plugged, several crores of rupees can come to Government. Why not the

Government take action in this direction? He is not concerned with the small amount, but about crores of rupees for which irregular licences have been issued.

(శ్రీ పి. వెంకటపతి :— పన్ను రీత్యా ఎంత నష్టము వస్తున్నదో చెబుతున్నారు. పన్ను రీత్యా లాభము రావడానికి ఎక్కువ లేనపుడు మరొకటి లాభము వచ్చేటట్లుగా రూల్సులో మార్పులు చేయండి. కోట్లు ఆదాయం వచ్చే ఆవకాశం వుంది. దానిని కరెక్టు చేసుకోండి. అంతేగాని మాకు వచ్చే నష్టం రూపాయి ఏబది పైసలు మాత్రమే అని అంటున్నారు. దీనినిబట్టి బాధ్యతాయుతంగా మంత్రిగారు సమాధానం చెప్పడం లేదు. ఇదొకటే కాదు. ఇసుక రేవులలో లేదా కృష్ణానదిలోని ఇసుక రేవులలో అనేక మందికి బాగా వున్నవారికి లైసెన్సులు ఇవ్వడం వల్ల ఇసుకతో పెద్ద వ్యాపారం చేసి, లక్షలు కోట్లు సంపాదిస్తున్నారు. అందువల్ల చట్టపరమైన జాగ్రత్తలు తీసుకోవలెనని కోరుతున్నాను.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— మా దగ్గరున్న రికార్డులు మీ ముందు పెడతాము. దయచేసి పర్మిషన్ ఇవ్వండి.

(శ్రీ ఏ. నరేంద్ర :— మనకు నష్టము రావడం కాదు. ఎంక్వయిరీ చేశాము. ఎంక్వయిరీ చేసిన అధికారి మీద చర్య తీసుకొంటామని అన్నారు. ఎప్పుడు తీసుకొంటారు? ఎప్పుడు ఆ అధికారి మీద చర్య తీసుకోవలెనని ఆలోచిస్తున్నారు? తాండూరులో ఇల్లీగల్ లైసెన్సింగ్ సేల్స్‌టాక్స్ ఎగవేత వీటిని ఆరికట్టడానికి యేమి చర్యలు తీసుకొంటున్నారు? రాయల్టీ పోతున్నది. మైనింగ్ ఆపివేస్తారా?

(శ్రీ డి. సత్యనారాయణ :— ఇప్పటికి ఇప్పుడే కాదు దీని పరిష్కారం 30 సంవత్సరాల నుండి జరుగుచున్నది. ఈ దురవస్థను మార్చడానికి మా ప్రభుత్వము రూల్సును మార్చడానికి ప్రయత్నిస్తున్నది.

ఇది వరకు ఇల్లీగల్‌గా ఏదయినా జరిగినపుడు మా డిపార్టుమెంటుకు చర్య తీసుకోవడానికి గాని, సీజ్ చేయడానికి గాని అధికారం లేదు. ఇప్పుడు పూర్తిగా సీజ్‌చేసే అధికారం డిపార్టుమెంటు ప్రభుత్వ పక్షాన పెట్టుకొన్నది.

(శ్రీ ఏ. నరేంద్ర :— మంత్రిగారు చెప్పేది మరొకటి. తాండూరు ప్రాంతంలో పెద్ద పెద్ద గనులలో ఇల్లీగల్ రవాణా సేల్స్‌టాక్స్, రాయల్టీ పోతున్నది; అని చెపితే, "కాదు, దురదృష్టము యేమంటే ఇది 30 సంవత్సరాల నుండి కొనసాగుచున్నది" అని అంటే ఇప్పుడు కూడా ఆ ఇల్లీగల్ వ్యవహారాన్ని కొనసాగిస్తారా? వెంటనే యేమి చర్యలు తీసుకొంటారు? నష్టము వస్తున్నదని చెబుతున్నాము. రాయల్టీ రాకపోవడం నష్టము కాదా ప్రభుత్వానికి? ఎంక్వయిరీ ఎప్పుడు చేశారు? దానిమీద ఎందుకు చర్య తీసుకోలేదు?

శ్రీ డి. సత్యనారాయణ :— ఇల్లిగల్ ట్రాన్స్‌పోర్ట్ జరుగుచున్నదని అంటున్నారు. వారిమీద మేము మా పరిధిలో చర్య తీసుకొంటున్నాము. ఎక్కడయినా ఇల్లీగల్‌గా యేపయినా ట్రాన్స్‌పోర్ట్ జరిగిందని తెలిసికొన్నప్పుడు ఫిర్యాదు లేకున్నప్పటికీ చర్య తీసుకొంటున్నాము. రెవెన్యూవారు అంటే తహశీల్దారు గాని, ఆర్.డి.ఓ. గాని చేయాలి. మా అధికారులు తహశీల్దారు దగ్గరికి వెళ్ళేప్పటికి యీ ఇసుక లారీ వెళ్ళిపోతుంది. నేను ఆపను పో అంటాడు. మరి వాటిని పట్టుకుని వాటిమీద చర్య తీసుకునే అధికారాలు మా వాళ్ళకి ఇదివరకు లేకుండె. ఇప్పుడు మా అధికారులకు వారిపై చర్య తీసుకోవడానికి సీజ్ చేసే పవర్సు ఇవ్వాలనేది ప్రభుత్వ పరిశీలనలో వుంది.

Mr. Speaker :— This is not an answer expected from the Minister. You must give a proper answer.

శ్రీ డి. సత్యనారాయణ :— ఇల్లిసిట్ ట్రాన్స్‌పోర్టేషనుకి మేము చర్యలు తీసుకుంటాము. మా డిపార్టుమెంటు ఇబ్బందులు అర్థంచేసుకోండి. ధికారాలులేకుంటే ఇప్పుడు అధికారాలు తీసుకుంటున్నాము. దీనిలో యీ అధికారాలు వచ్చిన తరువాత ఇల్లిసిట్ ట్రాన్సుపోర్టేషను లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మొన్న మొన్ననే బ్లాకు రాయి విషయం పేపరులో వచ్చింది. నిన్ననే రిపోర్టు వచ్చింది. అధికారులు ఎవరయితే ఇల్లీగల్ లైసెన్సు యిచ్చినారో వారి మీద చర్యలు తీసుకుంటున్నాము. ఏ చర్యలు తీసుకుంటే బాగుంటుంది అని లీగల్ ఒపీనియన్‌కి పంపినాము. తొందరపడి మనం చర్య తీసుకున్నా కూడా వారు కోర్టుకు వెళ్ళి స్టే తీసుకుంటారు కాబట్టి తొందరలో ఒపీనియన్ తీసుకుని చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— చర్య తీసుకుంటున్నాము అన్నారు. ఇల్లీగల్ లైసెన్సులు ఇస్తున్నారు అన్నారు. ఎవరిమీద చర్యలు తీసుకుంటారు? వారి పేర్లు ఏమిటి?

Mr. Speaker :— You have already suggested certain steps. He will take necessary action.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మంత్రిగారిని గమనించమనేది ఏమిటంటే - అసలు ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వడం అనేది మానేసి మీ డిపార్టుమెంటు ద్వారానే యెక్కడ రాయి గనులు వున్నా బయటికి టీసి ఆ విధంగా వసూలు చేసుకోవడంలో మీకు యెక్కువ వస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. మధ్య దళారీ వాళ్ళు పోతారు. అధికారాలు అంటే మీకు సెక్రటరీ ఇస్తారా? మీకు అధికారాలు కావాలి అంటే చట్టము తీసుకురండి. పాస్ చేస్తాము.

మిష్టర్ స్పీకర్ :— రెమిడీ జబ్బుకన్న అధ్వాన్నంగా వుంది. దానివల్ల ఇంకా దుర్వినియోగం అవుతుంది. మీరు యేది చెబుతున్నారో ఆ అధికారం వారికి లేదు.

డా॥ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— అధ్యక్షా, దురదృష్టవశాత్తు గౌరవనీయ సభ్యులు చెప్పినట్టు పబ్లిక్ రంగంలో బ్లాక్ గ్రైనేట్ ఎక్స్‌ప్లోర్ చేయాలి అని పది సంవత్సరాలుగా ఏ.పి.ఎం.సి. కొంత ప్రయత్నం చేసింది. కాని దానిని ఎక్స్‌ప్లోరు చేయాలి అంటే అది సోఫిస్టికేటెడ్ మైన్ దానికి ఎక్స్‌పర్టయిజు కావాలి. దీనికి టమిళ నాడు నుంచి లేబరును తీసుకురావాలి. వారు అడ్వాన్సు తీసుకుంటారు, మళ్ళీ ఉండరు. ఏ.పి.ఎం.సి.కి కూడా చాలా ఇబ్బందిగా వుంది. గడచిన కొన్ని సంవత్సరాలుగా ఏ.పి. ఎం.సి. వారు చేస్తున్నారు. వారికి చాలా మంచి మైన్సు వున్నా 6 క్యూబిక్ ఫీట్స్‌కి మించి వేయడంలేదు ప్రతి నెల. ఏ.పి.ఎం.సి. బ్లాక్ గ్రైనేటులో గడిచిన పది సంవత్స రాలు పనిచేసి చేతులు కాల్చుకున్నది. మరి గడచిన పది సంవత్సరాల నుంచి ఏ.పి. ఎం.సి.కి లేప్ప ప్రయివేటు మేనేజిమెంటుకి ఇవ్వకూడదు అని దాన్ ఉంది కాదా. కాని రీసెంటుగా రెండు నెలల క్రి ము యీ బాను లిప్పు చేసి ప్రయివేటు మైన్ ఓనర్సుకి కూడా ఇవ్వవచ్చు అని గవర్న్‌మెంటు క్లారిఫికేషన్ ఇచ్చింది. వాళ్ళు ఇంకొకటి కూడా చెప్పారు. ఎలిగేటయితే మైన్సు లీజుకు ఇస్తామో వారు ఎక్స్‌పోర్టు చేయాలి, ఎక్స్‌పోర్టు చేయడానికి తగు వసతులు చేసుకునే ఫ్యాక్టరీలు కూడా వాళ్ళు నిర్మించుకోవాలి అని చెప్పి కొన్ని కండీషన్సు కూడా పెట్టింది. అధ్యక్ష, గౌరవ సభ్యులు కొంతమంది చెప్పినట్లు అంటే అక్కడ వున్న ప్రొప్యూసర్సు నేరుగా అక్కడ నుంచి ఎక్స్‌పోర్టు చేసుకో గలిగితే, మిడిల్‌మెన్ అనేది మధ్యలో లేకుండా గవర్న్‌మెంటుకి రావలసిన సేల్సు టాక్సు గాని, ఎక్సయిజు డ్యూటీ గాని రాయల్టీ గాని యేమాత్రం తగ్గకుండా వచ్చేదానికి అవకాశం వుంది. ప్రభుత్వం దీనిని గురించి ప్రొగ్‌మాటిక్‌గా ఆలోచించి, ప్రయివేటు వ్యక్తులకు ఇస్తూ ఈ కండిషన్సు అన్నీ ఇంపోజు చేసినందువల్ల తప్పకుండా పరిస్థితులు బాగుపడడానికి అవకాశం వుంది. మరి దీనికి ప్రొపరుగా గైడు లైన్సు చేయలేదు అని మళ్ళీ యేదో అనుమానం వచ్చి దీనిని ఆపి పెట్టమని చెప్పి అన్నారు. ఇంతవరకు మన స్టేటులో వున్న పొటెన్షియాలిటీస్‌లో 10 పర్సంటు బ్లాకు గ్రైనేటు ఎక్స్‌ప్లోరు చేయ దమో పనం వాడుకోవడంలేదు. ఇప్పుడైనా దానిమీద కాంప్రెహెన్సివ్‌గా ఆలోచించి దానిని ఎక్స్‌ప్లోర్ చేయడానికి ప్రయివేటు రంగాన్ని కూడా కాన్ఫిడెన్సు లోనికి తీసుకుని They should positively impose a condition, that there will be no middleman, but only the owner will export. Then alone can the Govt. get more royalty and more amount in sales tax. ఎందుకని అంటే తమిళ నాడులో ఎవరికో ఒకరికి ఆమ్మితే వారు ఎవరికో ఆమ్మితే వారు ఎక్స్‌పోర్టు చేస్తే మనం అక్కడ నుంచి రెండు వేల రూపాయలకు క్యూబిక్ మీటరు అని వారు అక్కడ నుంచి పది వేల రూపాయలకి మళ్ళీ ఎక్స్‌పోర్టు చేస్తే మనకు సేల్సు టాక్సు 2000 రూపా యలు వస్తుంది కాబట్టి యీ కండిషన్సు ఇంపోజు చేసి ప్రొపరుగా దీనిని గురించి ఒక ప్రత్యేకమైన ఆలోచన చేసి దీనిని వెంటనే ఇంప్లిమెంటు చేయడానికి తగు యేర్పాట్లు చేస్తారా?

శ్రీ డి. సత్యనారాయణ :— అధ్యక్షా, అందుగురించే, ప్రయివేటువాళ్ళని ఎన్‌కరేజి చేయడానికే రెండు నెలల క్రితమే ఒక ఆర్డరు తీసినాము. అది కూడా యేమి టంటే మద్రాసు రాష్ట్రంలో కర్నాటక రాష్ట్రంలో కాకుండా ఆంధ్ర రాష్ట్రంలోనే కటింగ్ పాలిషింగ్ యూనిట్ ఎస్టాబ్లిష్ చేసి ఇక్కడ నుంచే ఫినిషింగ్ గూడ్సు సప్లయి చేసే వారికే మేము లైసెన్సు యిస్తాము అని నిబంధన పెట్టినామని గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను.

230—B

Discripancy in Allotment of Seats by Andhra Pradesh Agricultural University

SNQ. 1364-J—Smt. Allu Bhanumathi (Visakhapatnam-I) :— Will the Minister for Agriculture be pleased to state :

(a) Whether any discripancy was shown by giving excess representation to any area in alloting seats both in Graduation and Post Graduation level in the Andhra Pradesh Agricultural University; and

(b) If so, the particulars in detail be furnished in this regard?

హోమ్ శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :— (ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీమతి ఏ భానుమతి :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ ఏ ఒక్క ప్రాంతానికి చెందినది కాదు. ఇది మొత్తం స్టేట్‌ని రిప్రజెంట్ చేస్తున్నటువంటి యూనివర్శిటీ. అటువంటప్పుడు రాయలసీమ, తెలంగాణ ఆంధ్ర అని చెప్పి ఒక్కొక్క ఏరియాకి ఒక రకమైన మెరిట్ పెట్టి సీట్లు అలాట్ చేయడం అనేది న్యాయమా? ఈ రకంగా అయితే ఒక ఏరియాకి చెందిన విద్యార్థులకు యెక్కువ పర్సంటేజి ఒక ఏరియాకి చెందిన విద్యార్థులకు తక్కువ పర్సంటేజి సీట్సు వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటప్పుడు ప్రాంతీయ దురభిమానాలు రావడానికి, విద్యార్థులలో అసంతృప్తి కలగడానికి అవకాశాలు వున్నాయి. ఇటువంటిది యెందుకు పెట్టారు? ఏ రకంగా పెట్టారు? కొన్ని యూనివర్శిటీలు వున్నాయి అంటే ఒక ప్రాంతానికి చెందినటువంటివి వుంటాయి. అక్కడ ఆ విధంగా ప్రాతినిధ్యం యిస్తే బాగుంటుంది గాని యీ రకమైన వ్యత్యాసాలు చూపడం సబబా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా. గౌరవనీయ సభ్యురాలు ఆ అగ్రికల్చరల్ యూనివర్శిటీ గవర్నింగు బాడీ మెంబరు. వారు అందులో డిస్కస్ చేయవలసింది శాసనసభలో తీసుకువచ్చారు. ఇకపోతే వారు అడిగేది ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ అని కోటాలు సృష్టించారు; అది సమంజసమేనా? అని. ఆది సమంజసమే. లేకపోతే యేదో ఒక ప్రాంతానికి సీట్లు అన్నీ పోయినాయి అని తరువాత యింకో

ఆరోపణ వస్తుంది కనుక రాష్ట్రంలో వున్న జనాభా ప్రాతిపదికగా ఆంధ్ర యూనివర్శిటీ ఏరియాకి 42 పర్సంటు ఉస్మానియా యూనివర్శిటీ ఏరియాకి 36 పర్సంటు వెంకటేశ్వరా యూనివర్శిటీ ఏరియాకి ఆ మూడు జిల్లాలకు సంబంధించి 22 పర్సంటు యీ రకంగా చాలా స్పష్టంగా జరుగుతున్నది. ఈ రకమైనటువంటి యీ నిష్పత్తి చాలా బాగుంది గత రెండు దశాబ్దాలుగా మంచిపేరు వున్నటువంటి యూనివర్శిటీ ఇది. ఎక్కడా లేని విధంగా కరెక్టుగా నిష్పత్తి ప్రకారంగా యీ యూనివర్శిటీలో జరుగుతున్నది. ఇది జరుపవలసిన అవసరం యెంతైనా వుంది. ఈ రకంగా ఏరియాలవారీగా చేయకపోతే ఏదో ఒక ప్రాంతంవారికే సీట్సు వస్తున్నాయి అనే ఆరోపణ వస్తుంది కనుక ఇప్పుడు జరుపుతున్నటువంటి విధానం చాలా మంచిది సక్రమం అని నేను సపర్థిస్తున్నాను.

శ్రీమతి ఏ. భానుమతి :— ఇంటర్ మీడియట్ బోర్డు అంతా ఒకే రకమైన స్టాండర్డు కాబట్టి మెరిట్ అంతా ఒకేరకంగా వుంటుంది. అలాంటప్పుడు ఒక ఏరియాకి యెక్కువ ఒక ఏరియాకి తక్కువగా యివ్వవలసిన లవసటం యేమి వున్నది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మెరిట్ వున్నా యేది వున్నా యేరియాలవారిగా ప్రాంతాల వారిగా లక్కడ వున్న జనాభాని దృష్టిలో పెట్టుకుని ఇవ్వవలసినదే. దీనిని వివాదాస్పదముగా మార్చవద్దు. ఈ రకముగానే ఆయా యూనివర్శిటీలు ఆక్కడ వున్నటువంటి జిల్లాలను దృష్టిలో పెట్టుకుని అదే రకంగా రిజర్వేషనులు అమలుపరచ వలసిందే. దయచేసి ఈ విషయాన్ని వివాదాస్పదముగా మార్చవద్దని కోరుతున్నాను.

శ్రీమతి ఏ. భానుమతి :— ఇది వివాదాస్పదం కాదు. ఇది యేవిధంగా వివాద స్పదము అయింది? ఇప్పుడు వున్న ఏరియాలకు కూడా సరిలయిన ప్రాతినిధ్యం వుండాలి అనే. కావలసి వస్తే కాలేజీలు పెంచాలి.

విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలకు సంబం 10-30 a.m.
ధించి ఏ కాలేజీలేదు. దాని గురించి మేము రిప్రజెంటేషన్ ఇచ్చాం. ఇప్పటివరకూ దాని గురించి ఏమీ చర్య తీసుకోలేదు, దాని గురించి మంత్రిగారు సమాధానం చెపుతారా ? కాలేజీల సంఖ్య పెంచే ఆలోచన చేస్తారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆది అవసరమనుకొంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, తగు పరిశీలన చేసి సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీరాములు :— గత సంవత్సరం, ఈ సంవత్సరం దొంగ సర్టిఫికేట్ల ద్వారా ఎగ్రికల్చరల్ యూనివర్సిటీలో అనేక మంది అడ్మిషన్లు పొందిన విషయం మంత్రిగారికి తెలుసా? దానికి సంబంధించి చర్య తీసుకొనడానికి ఈ నెల 4వ తారీఖున బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశమయిన విషయం తెలుసా ? దానిపై ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆ విషయం తెలుసు, ఆ విషయమై శాసన సభలో చర్చ జరిగిన విషయం కూడా నాకుతెలుసు. ఈ సంవత్సరం, గత సంవత్సరం దొంగ మార్క్స్ లిస్టులతో ఆడ్మిషన్ పొందినవారి అడ్మిషన్లు కేన్సిల్ చేయడం, వారిని సి. బి. సి. ఐ. డి. వారు అరెస్టు చేయడం, మిగతా విషయాలన్నీ మాకు తెలుసు. ఆ రోజు గౌరవ సభ్యుడు సభలో ఉన్నారో లేదో నాకు తెలియదుకాని తక్కిన విషయాలన్నీ నాకుతెలుసు.

శ్రీ ఎన్. ఇంద్రాసేనారెడ్డి :— ఇప్పుడు మూడు ప్రాంతాలకు పర్సెంటేజ్ ఫిక్స్ చేసారు. అయితే హైదరాబాదు సిటీలో వుండే విద్యార్థుల తల్లిదండ్రులు చదువు కొన్నవారు కావడం మూలంగా, హైదరాబాదు సిటీలోని విద్యార్థులకు ఎక్కువ సౌక ర్యాలు వున్న మూలంగా తెలంగాణా ప్రాంతానికి వచ్చే కోటాలో 50 పర్సెంట్‌కుపైగా సీట్లు హైదరాబాదు సిటీ విద్యార్థులకే వస్తున్నాయి కాబట్టి హైదరాబాదు సిటీని ఫ్రీ జోన్‌గా చేస్తారా లేక హైదరాబాదు సిటీకి కొంత కోటా ఫిక్స్ చేస్తారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ప్రస్తుతానికి ఆ యోచన లేదు, సభ్యుల సూచనలమేరకు పరిశీలిస్తాం.

శ్రీ యం. గోపాలకృష్ణ :— మూడు రీజియన్స్‌లోనూ మూడు యూనివర్సిటీలు పెట్టాలనే ప్రతిపాదన గతంలో ఉంది. ఇప్పుడు ప్రభుత్వానికి ఆ ఆలోచన ఇంకా ఉందా? ఇప్పటికైనా గట్టిగా ప్రయత్నంచేసి మూడు రీజియన్స్‌లోనూ మూడు యూనివ ర్సిటీల క్రింద మార్చే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ప్రస్తుతానికి ఆ యోచన లేదు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (మదనపల్లి) :— ఇందాక మంత్రిగారు అవసరమను కొంటే కాలేజీలు పెడతామన్నారు. ఆక్కడ వున్న ప్రజలు అవసరమని అనుకొంటు న్నారు. అలాంటప్పుడు మంత్రిగారు అవసరం అనుకోవాలా లేక ప్రజలు అవసరం అనుకోవాలా దయచేసి సెలవివ్వండి,

శ్రీ వసంత నాగేశ్వరరావు :— రాష్ట్రంలో ఎగ్రికల్చరల్ గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోర్సులలో ఇంకా ఎక్కువ సీట్లు అవసరమా అనేదానికి సాంకేతిక పరమైన నివేదిక అవసరం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వనరులను కూడా చూసుకో వలసిన అవసరం వుంటుంది. ఇలాంటి చాలా విషయాలను పరిగణనలోకి తీసుకొని ఆక్కడి నుంచి దాతలు ముందుకువస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇలాంటి అనేక విషయాలను చూడవలసి వుంటుంది కాబట్టి గౌరవసభ్యులు చేసిన సూచన లను దృష్టిలో పెట్టుకొని అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొన్న తరువాత కాలేజీ అవసరమా లేదా అనేది నిర్ణయించబడుతుంది.

శ్రీ డి. వీరభద్రరావు (ఆనకాపల్లి) :— ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీ ఏరియాలలో ఉంటే విశాఖపట్టణం, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, బాపట్ల మొదలైన ప్రాంతాలలో బి. ఎస్. సి. (హోంసైన్స్) కోర్సులు ఉన్నాయి. అయితే అక్కడివారు ఎం. ఎస్సి. చదవాలంటే ఇక్కడికి రావలసిన పరిస్థితి ఉంది, కేవలం ఆ యూనివర్సిటీల ప్రాంతాలవారికి 5 సీట్లే ఉన్నాయి. ఆ ప్రాంతంవారికి కేటాయించిన సీట్లన్నీ కూడా వాటికే లభించడంలేదు. ఉద్యోగరీత్యానో, మరొక కారణంగానో అక్కడికి వచ్చి వుంటున్నవారికి ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీ కోటా క్రింద వున్న సీట్లలో అడ్మిషన్ వచ్చినట్టు తెలిసింది. నిజంగా ఆ ప్రాంతానికి చెందినవారికి 1, 2 మాత్రమే లభ్యమయినట్టు తెలిసింది. ఆలాంటి వాటిని గురించి ఏమైనా పరిశీలిస్తున్నారా? లేకపోతే యం. యస్సి (హోంసైన్స్)లో ప్రస్తుతం 26 సీట్లు మాత్రమే ఉన్నాయి కదా, ఆ సీట్ల సంఖ్యను పెంచి తద్వారా ఆంధ్ర ప్రాంతం కోటా పెంచడానికి ఆలోచన చేస్తారా? 10వ తరగతి గానీ, బి. ఎస్సి. గానీ పాసై నవారు విశాఖపట్టణం మొదలైన ప్రాంతాలకు ఉద్యోగాల రీత్యా వచ్చి ఆ ప్రాంతం వారికి రావలసిన కోటాలో సీట్లు పొందుతున్నారు. ఈ విషయం పరిశీలించాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఎం. ఎస్సి. కోర్సులో ఇందాకా నేనుచెప్పినట్టు మూడు ప్రాంతాలవారికి 42 శాతం, 36 శాతం, 22 శాతం ప్రకారంగా సీట్లు ఇవ్వడం జరుగుతోంది. ఈ నిష్పత్తిని మెయిన్‌టెయిన్ చేయడానికి గట్టిగా ప్రయత్నం చేస్తాం. ఇక సీట్ల సంఖ్యను పెంచే విషయం ఆలోచిస్తాము.

శ్రీ జి. నారాయణప్ప (ఉరవకొండ) :— మనరాష్ట్రంలో బి. ఎస్సి. (హార్టికల్చర్), బి. ఎస్సి. (ఇంజనీరింగ్) మొదలైన కోర్సులు లేవు. ఇతర రాష్ట్రాలలో యీ కోర్సులు ఉన్నాయి కాబట్టి మన రాష్ట్రంలో కూడా యీ కోర్సులు ఏర్పాటుచేయాలి, ఆలాగే ఇతర రాష్ట్రాలలో మన విద్యార్థులకు యీ కోర్సులలో రెసిప్రోకల్ సీట్స్ ఇచ్చేటట్టు చేయాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— రెసిప్రోకల్ సీట్లు ఉపయోగించుకో కూడదని రెండు సంవత్సరాల క్రితమే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కాబట్టి దానిని గురించి పునరాలోచించే యోచన లేదు.

మిస్టర్ స్పీకర్ :— ఇతర రాష్ట్రాల విద్యార్థులకు మన రాష్ట్రంలో రెసిప్రోకల్ సీట్లు ఇస్తున్నారు, ఆయితే ఇతర రాష్ట్రాలలో మనకు ఉండే యీ అవకాశాన్ని ఉపయోగించుకోవడం లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— తనకంటే తక్కువ మార్కులు వచ్చిన వారికి రెసిప్రోకల్ ఇవ్వడం జరిగిందనీ, తనకు రెసిప్రోకల్ కోటాలో సీటు ఇవ్వలేదనీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఒకవిద్యార్థి 1982లో సుప్రీం కోర్టుకుపోతే సుప్రీంకోర్టు జడ్జిమెంట్

ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచీ వి. ఎస్‌సి. (ఎగ్రికల్చర్) మొదలైన కోర్సులలో రెసిడ్రోకల్ సీట్లు ఉపయోగించుకోకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మిస్టర్ స్పీకర్ :— అలాంటప్పుడు బయటి రాష్ట్రాల వారికి కూడా ఇలాంటి అవకాశం కల్పించవద్దు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— తప్పకుండా, అధ్యక్ష.

శ్రీ యం. బాగారెడ్డి :— ఎగ్రికల్చర్ యూనివర్సిటీని స్థాపించడానికి ముఖ్య కారణం ఎడ్యుకేషన్, రీసెర్చి అండ్ ఎక్స్‌టెన్షన్. మొత్తం భారతదేశంలో రైతులతో దగ్గర సంబంధాలు పెట్టుకొన్న యూనివర్సిటీ లూధియానా యూనివర్సిటీ ఒక్కటే. ప్రతాప్‌సింగ్ కైరోన్ కాలంనుంచి కూడా ఫార్మర్స్ హౌజెస్ కట్టించి, ట్రాక్టర్స్, బుల్డోజర్స్ ఆపరేట్ చేయడం, రిపైండింగ్ ఆఫ్ మోటార్స్ వంటి లనేక షార్ట్ డ్యూరేషన్ కోర్సులుపెట్టి. ఆ కోర్సులలో పాసైనవారికి వేరే లైసెన్సు కూడా అక్కర లేకుండా ఎగ్జెంప్షన్ ఇచ్చి అనేక రకాలుగా రైతులకు ఆపకాశాలు కలుగజేయడం జరుగుతోంది. కాంటూర్ బండింగ్ మొదలుకొని, వాటర్ మేనేజ్‌మెంట్, సైప్‌లైన్స్ వేయడం వంటి పనులన్నీ రైతులే చేసుకొనే విధంగా ట్రెయినింగ్ ఇచ్చి సంవత్సరానికి రెండుసార్లు ఎగ్రికల్చర్ మేలా పెట్టి రైతులందరికీ అరికిలో చొప్పున ఇంప్రూవ్డ్ వెరైటీస్ ఆఫ్ సీడ్స్ ఇచ్చి - యీ రకంగా ఏన్నో విధాలుగా రైతులకు తోడ్పడడం జరుగుతోంది. కాబట్టి హోంమంత్రిగారికి యీ సబ్జక్టుతో సంబంధం లేకపోయినా సంబంధిత మంత్రిగారికీ, వైస్ ఛాన్స్‌లర్‌గారికి చెప్పి ఇలాంటి కోర్సులు ఏర్పాటు చేయించాలి. పంజాబులో ఈనాడు గ్రీన్ రెవల్యూషన్ వచ్చిందంటే అందుకు కారణం పంత్‌నగర్ ఎగ్రికల్చర్ యూనివర్సిటీ అని మనవిచేస్తున్నాను. మన ఇండస్ట్రీలో అన్నిటికంటే, పెద్ద యిండస్ట్రీ ఎగ్రికల్చరు. మన రాష్ట్రంలో కూడా గ్రీన్ రెవల్యూషన్ రావడానికి మంచి అవకాశాలు ఏర్పడి వున్నాయి. దాంట్లో ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ ఇంపార్టెంటు రోల్‌ప్లే చేయవలసిన అవసరం వుంది. యీ మెథడ్‌ని యింటర్‌డ్యూస్ చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— తప్పకుండా గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు శ్రీ యం. బాగారెడ్డిగారు చెప్పిన సూచనను విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్‌కు, ఇతర అధికారులకు నేను అందజేసి వాటిని పరిశీలించి అమలుపరచడానికి ప్రయత్నం చేయమని ఆదేశాలు యిస్తాను.

గౌరవ సభ్యుడు :— అధ్యక్ష, ఇందాక మంత్రిగారు చెపుతూ, సుప్రీంకోర్టు డెసిషన్ వచ్చింది కాబట్టి, రెసిడ్రోకల్ సీట్స్ ఎడ్మిట్‌చేయడంలేదు అన్నారు. కంప్లీట్ బ్లాక్ చేయమని కాదు. రూల్సు ప్రకారం కేటాయించి మెరిట్ ప్రకారంగా చేయమని, తమరు చెప్పినట్లు ఇతర రాష్ట్రాల నుంచి ఎడ్మిట్ చేసుకుని, ఆ ఫెసిలిటీస్‌ను వైషుడ్ వి లూజ్‌దట్ ? ఇది రీ కన్‌సిడర్ చేసి మెరిట్ ప్రకారం, గైడ్‌లైన్స్ ...

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ప్రస్తుతానికి యోచన లేదు. అయితే పరిశీలిస్తాం.

BUSINESS OF THE HOUSE

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంటు చేయవలసి వుంది. నిన్న రెవ్యూ పిటిషన్ కూడా మన్నించలేదు. సుప్రీంకోర్టు వ్యవహారం గురించి మీరు ముఖ్యమంత్రిగారితో స్టేటుమెంటు ఇప్పించండి. రేపూ, ఎల్లుండి సెలవు, యీరోజు ముఖ్యమంత్రిగారు యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— ఇవి రెండు కావాలి. లేకపోతే రూలు 329 డిస్కషన్స్‌కు రాకుండానే పోస్టుపోన్ అవుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— వేలమంది ఉద్యోగుల యొక్క సమస్య. అస్యూరెన్సు ఇస్తే మేము కూర్చుంటాము.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి (కర్నూలు) :— స్పీకర్ సార్, మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ ? .

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :— మేము ఇంకో ప్రివిలేజి మోషన్ ఇచ్చాము. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి మీద ఒక ప్రివిలెజి మోషన్ ఇచ్చాము. దాని గురించి ... సెప్టెంబరు 4వ తారీఖు హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చింది. 22 లక్షల మంది నిరుద్యోగులు సుమారు వున్నారు. వారు ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి ఎంప్లాయిమెంట్ లేకుండా వుంది. ప్రభుత్వం, ప్రైవేటు సెక్టారులో రిక్రూట్‌మెంటు చేయవచ్చని చెప్పారు. 8వ తారీఖున (1984) స్టే వచ్చింది. మళ్లీ కొద్దిమందిని రిక్రూట్‌మెంటు చేయడం జరిగింది. ఓవర్‌ఏజ్ అవుతుంది. ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదు. జడ్జిమెంటు వచ్చింది. లేబరు మినిష్టరుగాని, ముఖ్యమంత్రిగారుగాని జవాబు ఇవ్వాలని మనవి చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు హైకోర్టు స్టే వెకేట్ అయిందని స్టేట్‌మెంటు ఇచ్చారు. వెకేట్ కాకుండానే వెకేట్ అయిందని అన్నారు. దాని గురించి ఏమి చెప్పడంలేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కారవాన్) :— రాష్ట్ర ప్రభుత్వం తెలుగుగంగ యొక్క నిధులు ఆపుచేసిందని తెలిసింది. పని స్తంభిస్తుందనే అనుమానం కలుగుతున్నది అధ్యక్షా, దానిపై రూలు 329 క్రింద నోటీసు ఇచ్చినాను. దాని విషయం వివరణ కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-I) :— యీ రిక్రూట్‌మెంటు గురించి కంప్లీట్‌గా ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిల నుంచి పరిమిషన్‌లు తీసుకోకుండా డైరెక్టుగా తీసుకునే పద్ధతి యీరోజు వున్నది. దానిమీద హైకోర్టు కేసు వున్నది. ముఖ్యమంత్రిగారు సభకు హామీ ఇచ్చారు. 22 1/2 లక్షల మంది యొక్క ఎంప్లాయిమెంటు సమస్య

కాబట్టి, దీన్ని తప్పకుండా ప్రభుత్వపరంగా చర్చకు తీసుకురావలసిన అవసరం వుందని చెప్పి సభ దృష్టికి తెస్తున్నాను.

Mr. Speaker :— As to Statement to be made by the Chief Minister, he had said that it would be given on or before 15th September. Just now he informed that the Statement would be given on 16th September.

(INTERRUPTIONS)

శ్రీ వి. మోహన్‌రంగారావు (విజయవాడ-రూర్బు) :— అధ్యక్షా, ఇప్పుడు సభలో ఏచ్చిన తరువాత కూడా వారం రోజులు అయింది ఏమి ఏక్షన్ తీసుకున్నారు ?

Mr. Speaker :— I have already looked into the matter and I have passed it on and it will be taken. Please sit down. Don't insist.

Sri V. Mohan Ranga Rao :— They are collecting illegal Taxes.

Mr Speaker :— The Government should also be made to enquire into it. Immediately on your allegation, it will not be looked into. That is why I said, what all you have given, that information was passed on to the Home Minister. He will look into it. You have brought to the notice of the Government and let the Government be given an opportunity to enquire into it and take action. That is all.

Dr. Y. S. Rajasekhara Reddy :— Sir, unfortunately, the Government is so thick-skinned that.... వారం రోజులు అయింది. అయినా అసెంబ్లీ నుంచి ఒక ఇంపార్టెంటు ఇస్యూ వారి దృష్టికి తీసుకురాబడ్డా ఇంతవరకు దాని గురించి జవాబులేదు. కనీసం, మెంబరుకు ఇన్‌ఫారమ్ చేయడమూ చేయలేదు. అది మంచిది కాదు.

Mr. Speaker :— Rajasekhara Reddy garu, the reply has been given. Only at the instance of the Members I have looked into the papers. I have found that certain things are passed on to him. He will take necessary action. But the answer is already given and we are not expecting any further answer from the Govt. The only thing is, whether such an irregularity namely whether any traffic constable or traffic officer or Dy. C. R. O., is collecting the tax from persons parking the vehicles. That is the question.

శ్రీ యం. బాగారెడ్డి :— ఆధ్యక్షా, గవర్నమెంటుకు తమరు ఫార్వర్డు చేశారంటే అది మోస్టు ఇంపార్టెంటు. తమరు ఫార్వర్డు చేసిన తరువాత తప్పకుండా ఏక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది.

Mr. Speaker :— I felt that the allegations of the Members are true and forwarded the same. Let the action emanate please.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్ష, ఏదో ఒక ఏక్షన్ తీసుకుంటారనే వుద్దేశ్యం. ఏ ఏక్షన్ తీసుకున్నారో తెలుసుకోవలసిన అవసరం వుంది.

Mr. Speaker :— We have certain procedure. Now, immediately we cannot ask the Minister as to what action he is taking in the particular matter. There are certain procedures, rules and regulations. We are abiding by those rules and regulations. Now presently we are having 300 notices before us. Before that, Sri Rajasekhara Reddy has asked to take up the Adjournment Motion. Is this important or...

డా॥ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :— అధ్యక్ష, ఇంతకు ముందు రూలు 329 క్రింద విద్యుచ్ఛక్తి మీద ఎడ్మిట్ అయింది అధ్యక్ష, అది ఇంతవరకూ ఎజెండాలో రాలేదు.

మిస్టర్ స్పీకర్ :— డేయిరీ కోటాలో వస్తుంది. లేకుంటే ఎలా? రెండవ రోజో, మూడవరోజో వస్తుంది. ఇట్ యీజ్ లెఫ్ టు మి.

శ్రీ మసాల ఈరన్న (ఆలూరు) :— ఆధ్యక్ష, దయచేసి ఒక ఛాన్సు ఇవ్వండి ఇంతకు ముందు అసెంబ్లీ సమావేశాలు అయ్యేటప్పుడు సమితి మీటింగు, జిల్లాపరిషత్తు సమావేశంగాని పెట్టుకోకూడదని ఒక నిబంధన అసెంబ్లీ రూల్సులో వుంది. అయినప్పటికి నేను ప్రత్యేకించి మంత్రిగారికి రెండు రోజుల ముందుగానే యిచ్చాను. మంత్రిగారు నా సమక్షంలో కలెక్టర్‌కు ఫోన్ చేశారు. కానీ మీటింగు జరిగింది. ఇది అన్యాయంకాదా అధ్యక్ష. మమ్మల్ని చాలా అగౌరవ పరచారు. మేము శాసనసభ్యులము అసెంబ్లీకి లేటెండ్ అవుతే అక్కడ మీటింగుకు పిలిస్తే, కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతే మంత్రిగారు లేదు ఆంటారు. మంత్రిగారు వెళ్లి చూసి వచ్చారు. మాకు అన్యాయం జరిగింది కనుక దయచేసి ప్రివిలేజ్ మోషన్‌కు పర్మిషన్ ఇవ్వండి. మమ్మల్ని అవమానించారు అధ్యక్ష. మేము ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేస్తాము, పర్మిషన్ ఇవ్వాలి. రికార్డ్ ఎవిడెన్స్ కూడా ప్రొడ్యూస్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్ :— మంచిది.

ADJOURNMENT MOTION

re : Judgement of the High Court in respect of Order issued against Vice-chairman, A. P. Mining Corporation. (disallowed)

Mr. Speaker :— Would you like to explain? Even though I have already prepared the ruling, still I give an opportunity to the Members. After hearing them, I will pronounce my ruling.

Adjournment Motion :
re : Judgment of the Hihy Court in respect of Order issued against Vice-chairman, A. P. Mining Corporation. (disallowed)

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి :— అధ్యక్ష, గౌరవ ముఖ్యమంత్రిగారు ధర్మాన్ని నాలుగు పాదాల మీద నడిపిస్తానన్నారు. ప్రజాస్వామ్యమే నా ధ్యేయం అన్నారు. మేముచేసే ప్రతికార్యక్రమం ప్రజాసంక్షేమం కోసం, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారానే తీసుకుంటామన్నారు. మనం ఒక్కసారి ఆలోచించాలి. వాస్తవంగా ఈరోజు ఏమి జరుగుతోంది. అధ్యక్ష, కొన్ని కోర్టుల జడ్జిమెంటులను మనం పరిశీలించినప్పుడు జస్టిస్ జగన్నాధరావు తీర్పు అయితేనేమి, జస్టిస్ కోదండరామయ్యగారి తీర్పు అయితేనేమి, లక్ష్మీనారాయణరెడ్డిగారి తీర్పు, జస్టిస్ రామానుజనాయుడుగారి తీర్పు చూస్తే ముఖ్యమంత్రిగారు చెప్పేదానికిని చూస్తే వాస్తవంగా వారు ఎంతవరకు న్యాయస్థానాలకు విలువ ఇస్తున్నారు? వారు ఏ పద్ధతులలో ప్రవర్తిస్తున్నారు అనేది ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడింది. రీసెంట్‌గా ఒక జడ్జిమెంట్ వచ్చింది. ఇ. యస్ రెడ్డిగారిని పుదహరిస్తూ కోర్టు జడ్జిమెంట్ వచ్చింది. ఆ జడ్జిమెంట్‌లో క్లియర్‌గా "ముఖ్యమంత్రి గారి చర్య ఆర్బిట్రరీ, డిస్క్రిమినేటరీ" అన్న భావంతో వాడడం జరిగింది. ఇవి అన్నీ ఒక్కసారి మనం ఆలోచిస్తే ముఖ్యమంత్రిగారు తొందరపాటు చర్యగా కొందరు అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. యీ యిస్యూలో 8 మంది యిన్‌వాల్వ్ అయ్యారు. నేను వారు తప్పుచేశారని చెప్పడంలేదు. ముఖ్యంగా 8 మందిలో ఒక్కరిని డిస్క్రిమినేట్‌గా సస్పెండ్ చేయడంలో యీ సమస్య ఉత్పన్నం అయింది. ఇది ఒక్కటే కాదు అధ్యక్ష, ఇంకా కొన్ని జడ్జిమెంట్స్ వున్నవి. ముఖ్యంగా ప్రకాశం జిల్లాకు సంబంధించి కొన్ని పెరోల్ కేస్‌లను గురించి ఇక్కడ ప్రస్తావించవలసిన అవసరం వుంది. ముఖ్యంగా 29-24 విషయానికి వస్తే పెరోల్ శాంక్షన్ చేయడం జరిగింది. రూల్ 22 ప్రకారం "No parole can be granted within first six months from the date of admission into the jail after conviction." ఉన్న విషయం ఏమిటంటే ముఖ్యమంత్రిగారు డైరెక్టుగా యం. యల్. ఏ.లు ఇచ్చిన రిప్రజెంటేషన్స్ మీద జిల్లా పరిషత్ చైర్‌మన్ ఇచ్చిన రిప్రజెంటేషన్స్ మీద, వారికి వీరికి సంబంధించిన రిప్రజెంటేషన్స్‌ను రూల్ చూడకుండా డైరెక్టుగా పెరోల్ గ్రాంట్ చేయడం జరిగింది. అలా యిన్‌డిస్క్రిమినేట్‌గా జరిగినప్పుడు జడ్జిగారు స్పెసిఫిక్‌గా కామెంట్స్ ఇచ్చారు అవి ఉదహరించదలచుకున్నాను. The Minister in a democracy is bound to follow the Rules. If they do not follow where is the rule of law? Where is justice? It is a blatant use of arbitrary power and the Minister violating all norms. This kind of orders can only be expected in an autocratic rule." ఇది గుర్తించాలి. మన ముఖ్యమంత్రిగారి పరిపాలన ఏ విధంగా వుందంటే ఆటోక్రాటిక్‌గా వుంది అన్నదానికి -నేను చెప్పడం లేదు -కోర్టు జడ్జిగారు ఇచ్చిన తీర్పు ఇది. మరో విషయం ఉద్యోగులు

re : Judgment of the High Court in respect of Order issued against Vice-chairman, A. P. Mining Corporation. (disallowed)

న్యాయం గురించి ట్రిబ్యునల్స్‌కు వెడితే, యీనాడు ట్రిబ్యునల్స్ అవార్డ్ పాస్‌చేసినా, ముఖ్యమంత్రిగారికి అనుకూలురైన వారికి ట్రిబ్యునల్ అవార్డ్స్ యింప్లిమెంట్ చేయడం అనుకూలంగా లేకపోతే ఆమలు చేయకపోవడం, అందువల్ల యీ సమస్య ఉత్పన్నం అయింది. అందుకు సంబంధించి జస్టిస్ జగన్నాధరావుగారు క్లియర్‌గా ఇచ్చారు. "Now the State, claiming to be vested with a right, which is ex-facie autocratic, has not been implementing several final orders of the Tribunal even though the power of annulment or modification has not been exercised." అదే విధముగా యింకో వర్డు యూజ్ చేశారు. "In my opinion it would be indirectly activising the same result with the additional advantage of not following the principles of natural justice, not giving the reasons and also not having placed the matters before both the Houses of Legislature. Such a thing would be the very negation of rule of law."

Sri K. Vidhyadhara Rao :— You have said that before giving the ruling on the adjournment motion, you wanted the Member to explain. First of all, as per rule 63, the house should know what the adjournment motion is. We are not aware of the adjournment motion.

Mr. Speaker :— It is already stated.

Mr. Rambhupal Chowdary :— I have explained. It is about the suspension of E.S. Reddy.

Mr. Speaker :— I will read out. Sri M. Baga Reddy, Leader of the opposition and other members and also separately Sri Ch. Vidhyasagar Rao have given notice of an adjournment motion. "While suspending the G.O. temporarily debarring officer from functioning, the Judge of the A P. High Court has made observations that the Government Orders were arbitrary and discriminatory. He expressed surprise that no disciplinary action was taken against those who committed irregularities and action was taken against a person not responsible for the act. The Judge also passed certain strictures both against the State Government and Chief Minister. Hence the matter is of urgent public importance to adjourn the house for discussion."

Sri K. Vidhydhara Rao :— Sir, on a Point of Order.

Mr. Speaker :— What is the Rule ? Is there any deviation om the Rules and Regulations ?

Sri K. Vidhyadhara Rao :— Iam quoting. First of all, if you have permitted under Rule 63, according to practice and procedure of Parliament by Kaul and Shakder, page, 424, matter raised in an adjournment motion should be a larger issue and it should not be an individual grievance.

Mr. Speaker :— Are you going to say what I am going to pronounce ? What is it ?

Sri K. Vidhyadhara Rao :— Any issue under adjournment motion cannot be a specific issue and it is very clearly laid down in the practice and procedure of Parliament by Kaul and Shakder that service grievances and individual cases of administrative character such as appointment, promotion, etc., of officers or class officers of the Government.....

Mr. Speaker :— You must bear in mind, when I have allowed him to say you have raised a point of order. You confine to the extent whether he is entitled to make a statement. You don't bother whether it is in order or not in order. Is it to be allowed or not, comes subsequently. That stage has not come.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, ఒకసారి మనం ఆలోచిస్తే గత ఐదు, ఆరు మాసాల నుండి వరుసగా వచ్చిన హైకోర్టు జడ్జిమెంట్స్‌లో జడ్జెస్ ముఖ్య మంత్రిగారి పైన డైరెక్టుగా స్ట్రిక్చర్స్ పాస్ చేశారు కనుక జడ్జిమెంట్స్‌లో, స్ట్రిక్చర్స్‌లో ముఖ్యమంత్రిగారి రెస్పాన్సిబిలిటీ అని చెప్పారు కనుక ముఖ్యమంత్రిగారు_మోరల్‌గా నేను చెప్పలేను_కానీ వారి ప్రెడిససర్స్ గౌ॥ సంజీవరెడ్డి మొదలగువారు గవర్న్‌మెంట్ మీద స్ట్రిక్చర్స్ పాస్ చేస్తే రిజైన్ చేసిన సంచర్భములు వున్నాయి. ఈ నాలుగు జడ్జిమెంట్సులో కోర్టు పాస్ చేసిన స్ట్రిక్చర్స్ దృష్టిలో వుంచుకుని యీ ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మీరు ఎలో చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, హైకోర్టులో వచ్చినప్పుడు (ఇ.యస్. రెడ్డిగారి జడ్జిమెంట్) అలిగేషన్స్, స్ట్రిక్చర్స్, ముఖ్యమంత్రిగారి పైన వున్నవి. ముఖ్యంగా అక్యూజ్డ్ నంబర్ 2, 3 ఎవరినైతే మెన్‌షన్ చేశారో హైకోర్టు పిటిషన్‌లో, వారు ఇద్దరు సర్వీస్‌లో వున్నారు. వారికి రాజభోగాలు జరుగుతున్నాయి. కానీ ఇ.యస్. రెడ్డిగారిని ఏ కారణం లేకుండా సస్పెండ్ చేయడం జరిగింది. కనుకనే విపరీతంగా స్ట్రిక్చర్స్ పాస్ చేయడం జరిగింది. దీనిని వివరంగా చర్చించడానికి సమయం ఇవ్వాలి.

re : Judgment of the High Court in respect of Order issued against Vice-chairman, A. P. Mining Corporation. (disallowed)

11-00a.

శ్రీ ఏ. ధర్మారావు (దుగ్గిరాల) :— అధ్యక్షా, గత ఆరు మాసాలుగా మన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వం ఉత్తర్వులమీద ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు పాను చేసినటువంటి ఆర్డర్సు గురించి ఓవ్రమైనటువంటి స్ట్రిక్చర్సు పాను చేసింది. 1, 2, 3, చేసిన తరువాత పద్ధతి మార్చుకోకుండా జ్యూడిషియరీని ఖాతరు చేయకుండా నానాటికి మరింత విచ్చలవిడిగా ఇష్టం వచ్చినట్లు, చట్టాలకు రూల్సుకు సంబంధం లేకుండా పక్ష పాతముతో చివరకు * * * * ఇటువంటి ఆర్డర్సు పాను చేస్తూ వుంటే ఇది ప్రజా స్వామ్య ప్రభుత్వమని చెప్పి ప్రజలు నమ్ముతారా? జుడిషియరీని ఇప్పుడు వచ్చిన ఎగ్జిక్యూటివ్ ధిక్కరిస్తున్నప్పుడు, గౌరవించకపోతే యీ ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం యెట్లా వుంటుంది? జుడిషియరీ, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి. జ్యూడిషియరీ ఒక అబ్జర్వేషను చేస్తే దానిని చాలా సీరియస్‌గా తీసుకోవడం సరిదిద్దుకోవడం కూడ వున్నటువంటి ప్రొసీడిషన్సు మన ఆంధ్రప్రదేశ్‌లో వున్నవి. ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న సంజీవరెడ్డిగారు సుప్రీం కోర్టు కామెంటు చేసింది – స్ట్రిక్చర్సు పాను చేయలేదు, క్రిటిసైజ్ చేయలేదు – సింపుల్‌గా కామెంటు చేసినంతమాత్రాన – ఆయన అఫిడవిట్ దాఖలు చేసి వుంటే బాగుండేదని – అన్నంత మాత్రాన సంజీవరెడ్డిగారు ఆనాడు రాజీనామా చేసి తప్పుకున్నారు. ఆయన రిట్ పిటిషన్‌లో పార్టీ కూడ కాదు. సుప్రీం కోర్టులో పార్టీ కూడ కాదు. ఈనాడు ముఖ్యమంత్రిగారు స్వయంగా పార్టీగా చేర్చబడి రెండవ రెస్పాండెంట్‌గా చేర్చబడిన సందర్భంలో ఆయన మీద స్ట్రిక్చర్సు పాను చేస్తే యేదో తనకు కాదన్నట్లుగా యీ ప్రభుత్వం మీద కాదన్నట్లుగా ఖాతరు లేకుండా నానాటికి తీవ్రముగా ధిక్కరించడం సాగుతుందంటే ఇది ప్రజాస్వామ్యమా నియంతృత్వమా అని ఆలోచించుకోవలసిన అవసరం యేర్పడిందని మనవి చేస్తున్నాను. ఒక జడ్జి కాదు, ఒక కేసులో కాదు. ఆరుగురు జడ్జీలు ఆరు రకాలైనటువంటి కేసుల్లో యిటువంటి స్ట్రిక్చర్సు పాను చేయడం జరిగింది. నేను మరొక కేసు ఒకసారి మనవి చేస్తాను. 11_12_1984 నాడు....

Mr. Speaker :— Those details have been given by Sri Chowdari garu. Skip over those portions which have already been stated.

శ్రీ ఏ. ధర్మారావు :— రిట్ పిటిషన్ నెం. 12,150/84లో చీఫ్ మినిస్టరుగారు రెండవ రెస్పాండెంట్‌గా చేర్చబడి వున్నారు. దానిలో కూడ పెరోల్ – ముఖ్యంగా ఖూనీ కేసులో శిక్ష వేసిన తరువాత ఆ శిక్ష అమలు జరుపకపోతే – ప్రభుత్వానికి వున్న పెరోల్ అధికారాన్ని దుర్వినియోగం చేసి ఆ ఖూనీకోరులను మళ్ళీ సమాజములో త్రిప్పుతూ వుంటే లా అండ్ ఆర్డరు ఎక్కడ ఉంటుంది? మనం ఏదో గూండాల చట్టాన్ని

* * * * Expunged as ordered by the chair.

Adjournment Motion : re : Judgment of the Hihy Court in respect of Order issued against Vice - chairman, A. P. Mining Corporation. (disallowed)

పెట్టబోతున్నాము ఆంటున్నాము. ఇక చట్టాలు యెందుకు పని వస్తాయి? ఈ విధంగా ప్రభుత్వం దుర్వినియోగం చేసినప్పుడు - దానిలో వున్న ముఖ్యమైనటువంటి రెండు సెంటెన్సెస్‌ను మనవి చేస్తాను. పెరోల్ ఫర్ టు మంత్స్ గ్రాంటెడ్ —

Mr. Speaker :— That subject is not before us.

Sri A. Dharma Rao :— I am only narrating the background.

Mr. Speaker :— You are entitled to say on another occasion, not now.

Sri A. Dharma Rao :— The specific issue is, Sir, the Chief Minister is flouting the orders of the High Court, flouting the Acts and Rules, committing illegal acts, passing illegal orders with partiality, with discrimination and to the detriment of crores of people of this State. Therefore, his conduct is blameworthy. It is not in the interest of the State for such a person to continue in a high position like the Chief Minister.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. మీరు అడ్జర్న్‌మెంటు మోషను మీద ఒక నిర్ణయం చేసిన తరువాత మళ్ళీ డిస్కషనుకు పోతుంది. When adjournment motion cannot be moved on matters where specific powers were conferred up him....

Mr. Speaker :— Again you are going back to what I have stated already.

Sri G. Buchaiah Chowdary :— The Speaker is not bound to give any reason for refusal to give consent to the adjournment motion.

శ్రీ ఏ. ధర్మారావు :— ఈ విధమైనటువంటి పక్షపాతం ఉన్నందుకు అధికారులంతా ఆందోళన చెందుతున్నారు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజాస్వామ్యం చరమస్థాయికి వచ్చింది అనుకుంటున్నారు.

Mr. Speaker :— Until I give a ruling, you explain your cases why adjournment motion should be allowed.

డాక్టరు కె. వీరయ్య :— గౌరవ సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు విచ్చలవిడిగా * * * * అనే పదాలు వాడారు. అవి యింక్రిమినేటింగ్ రిమార్క్స్. వాటిని ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నారు.

**** Expunged as ordered by the chair.

re : Judgment of the High Court in respect of Order issued against Vice-chairman, A. P. Mining Corporation. (disallowed)

Sri A. Dharma Rao :— They are there in the judgements. I quoted only the High Court Judgments.

Sri K. Vidhyadhara Rao :— They have aready discussed without your allowing it.

Mr. Speaker :— It is not discussion.

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్ష, ఈ జడ్జిమెంటు ఇండివీడ్యువలిస్టిక్ కేసు కానేకాదని మనవి చేస్తున్నాను. గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అయిన చీఫ్ మినిస్టరుగారి బిహేవియర్ పైన వారు వేసిన డిస్క్రిమినేటరీ ఆర్డర్స్ పైన యీ - ల్యాండులో - ఆంధ్రప్రదేశ్‌లో అత్యున్నతమైనటువంటి న్యాయస్థానం ఇచ్చిన ఒక జడ్జిమెంటు గురించి వచ్చిన ఒక ఎడ్జర్న్‌మెంటు మోషను మీద డిస్కస్ చేస్తున్నాము. ఈ పర్టిక్యులర్ పైల్ - ఇ.ఎస్. రెడ్డిగారిని సస్పెండు చేసిన మేటరులో - ఇ.ఎస్. రెడ్డిగారితోపాటు యింకొక ఏడుగురి పైన ఏ.సి.బి. ఒక కేసు లాడ్జ్ చేయడం జరిగింది. ఆ పర్టిక్యులర్ కేసులలో - We are not in the vaguest way trying to shield any corrupt officer if he is corrupt. Let us be very clear about it. ఏ.సి.బి. వారు చేసిన రికమండేషను ప్రకారము అప్పుడు - ఆ రోజుకు - ఏ.పి.యం.సి.కి యం.డి.గా వున్న టి.వి. చౌదరి గారిని అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేయుమని అడగడం జరిగింది. ఎందుకంటే ఆయన అక్కడే యం.డి.గా వుంటే యేదయినా ఎవిడెన్సు టాంపర్ అవుతుందనే ఉద్దేశ్యంతో యింకొకటి కూడ - I am quoting the judgment. In fact, the Director of Anti-Corruption Bureau recommended to the Government to transfer Sri T.V. Chowdary and not allow him to continue in the post of Vice-Chairman and Managing Director of A.P. Mining Corporation. Significantly, the Director of A C.B. did not recommended or even suggest any disciplinary action against the petitioner, పిటిషనరు అంటే యిక్కడ ఇ.ఎస్. రెడ్డిగారు - The report found acceptance with the Principal Secretary to Government, Commerce. అంటే ఎ.సి.బి. చెప్పిన రికమండేషను ప్రిన్సిపాల్ సెక్రటరీ టు గవర్నమెంటు, కామర్స్ ఒప్పుకున్నారు. కామర్సు సెక్రటరీ దగ్గర నుండి మైన్స్ మినిస్టరుగారి వద్దకు పోయినప్పుడు - మైన్స్ మినిస్టరుగా వున్నది ఆ రోజు నర్సింలుగారు అనుకుంటున్నాను - ఆ రోజు 1-2-1985 నాడు ఆయన ఇచ్చిన నోటులో యేమి వుందంటే He wanted to be little more aggresive about the commitment of Sri T.V. Chowdary. అని అన్నారు. Basing on the report of the Director, A.C.B., it is fair and wise to suspend....

Mr. Speaker :— I am not concerned with the noting. What you have to say is whether it should be allowed or not.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఇండివీడ్యువలస్టిక్ నేచర్ కానే కాదు. This is concerned with the performance of the Government in general. ఇండివీడ్యువల్ యిన్‌స్టాన్స్ కావచ్చు. కాని అటువంటి 100 అండ్ ఆడ్ కేసులు జరిగాయి. ఒక పర్టిక్యులర్ ఆఫీసరును సస్పెండు చేయమని లేకపోతే ట్రాన్స్‌ఫర్ చేయమని-మిగిలిన అందరు - ఎ.సి.వి. డైరెక్టరు, కామర్సు డిపార్టుమెంటు, మినిష్టరు, చీఫ్ సెక్రెటరీ మొత్తం అందరు కూడ ఆదే విధంగా రికమెండు చేస్తే చీఫ్ మినిష్టరుగారు ఏ విధమైనటువంటి బేసిస్ లేకుండా కేవలం విమ్స్ అండ్ ఫ్యాన్సీస్ మెథడ్‌లో, పర్సనల్ లైక్స్ అండ్ డిస్‌లైక్స్ ఆధారముగా యింకొక ఆఫీసరును, వీరు ఎవరు రికమెండు చేయని ఆఫీసరును, వారిలో ఏ ఒక్కరు కూడా ఆఫీసరు మీద యాక్షను తీసుకోండి అని చెప్పకున్నా ఆ ఆఫీసరుకు అన్యాయం చేశారు.

Mr. Speaker :— Already the High Court has said. Again you are not going to review the entire High Court order. You confine yourself. I will ask Sri Indrasena Reddy.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— కాబట్టి జరిగిన దానివల్ల యీ రోజు The morale of the administration in general in the State of Andhra Pradesh has gone down to the lowest bottom. కేవలం వారికి సంబంధించిన అధికారాలు యెన్ని తప్పులు చేసినా యీ ప్రభుత్వం వారిని షీల్డ్ చేస్తున్నదని. వారికి సంబంధించిన అధికారులు తప్పులు చేయకపోయినా శిక్షించడానికి వెనుకాడటం లేదు. ఇది అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి చెబుతున్నది కాని ఇండివీడ్యువల్ ఇన్‌ట్రెన్సెస్ గురించి కాదు. ఇది మొత్తం స్టేటులో అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన విషయం కాబట్టి దీనిని తమరు తప్పక అడ్మిట్ చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. హైకోర్టు జడ్జిమెంటులో

".....this being arbitrary and results ina....."

Mr. Speaker :— It is very much in black and white.

Dr. Y.S. Rajasekhar Reddy :— Sir, ఆర్టికల్ 14 ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్‌ను గవర్నమెంటు వయొలెట్ చేసింది కాబట్టి దీనిపై చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ప్రభుత్వంలో మంత్రిపై గాని, ముఖ్యమంత్రిపై గాని, ఎవరిపై ఫిర్యాదు వచ్చినా విచక్షణ లేకుండా ఎవరు తప్పు చేస్తే వారిని దండించాలి. అలా కాకుండా కొంత మందిపై యాక్షన్ తీసుకుని కొంత మందిపై తీసుకోకపోవడం వల్ల అనేక అనుమానాలు వస్తాయి. హైకోర్టు జడ్జిమెంటులో చీఫ్ సెక్రెటరి

గారిని కన్సిడర్ చేయవలసిందని చెప్పినా కూడ వారు కన్సిడర్ చేయలేదని వుంది. 8మంది యీ కేసులో యిన్‌వాల్వ్ అయినప్పుడు వారందరి మీదా యాక్షన్ తీసుకోకుండా—మొత్తంపై అందరిపై తీసుకోవచ్చు, అందరిపై డ్రాప్ చేయవచ్చు కాని పార్షియల్‌గా కొంతమందిపై నే తీసుకోవడాన్ని హైకోర్టు తీవ్రంగా హెచ్చరించింది. ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను తాము చర్చకు అనుమతిస్తే మిగిలిన విషయాలన్నీ క్షుణ్ణంగా చర్చించవచ్చు నని మనవి చేస్తున్నాను.

RULING FROM THE CHAIR

Mr. Speaker :— Sri M Baga Reddy and others have given notice of Adjournment Motion to discuss about the judgment delivered by the High Court of Andhra Pradesh in respect of Order issued against an officer who functioned as Vice Chairman and Managing Director of Andhra Pradesh Mining Corporation.

An Adjournment Motion to be admissible must be in the nature of urgent public importance. A matter to be urgent must have arisen suddenly in the nature of emergency. A matter is urgent only if it is of recent occurance, and must be raised at the first available opportunity. The crucial test always is as to whether the question proposed to be raised has arisen suddenly and created an emergent situation of such a character that there is prima facie case of urgency and the House therefore leave aside all other business and take up the consideration of the urgent matter and the urgency must be of such character that the matter really brooks no delay.

An Adjournment Motion is not admissible unless there was failure on the part of the Government to perform the duties enjoined by the Constitution, over the law. An Adjournment Motion cannot be moved also on matters where a Minister exercises discretionary powers conferred upon him by a Statute. Motion does not lie if an opportunity for its discussion will arise in the ordinary course of business within a reasonably short time.

As there is an opportunity to raise the matter during discussion on demands for grants on Mines and Minerals which the House will take up on 16th September, 1985, the Adjournment Motion attracts Rule 65 (6) according to which the discussion is out of order.

Hence I disallow the motion.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అయినా, మరొకటి అయినా ఒక అభియోగాన్ని కుల ప్రాతిపదిక మీదనో, మరొక దాని మీదనో తెచ్చినప్పుడు దాని విషయంలో సఫూధానం చెప్పడం నా బాధ్యతగా భావిస్తూ ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం అది అవసరమని మనవి చేస్తున్నాను. యీనాడు కుల ప్రాతిపదిక మీద స్రాగడం లేదు....

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, తమరు ఎడ్జరన్‌మెంట్ మోషన్ ఎలాచేశారా ?

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— తమరు ఎడ్జరన్‌మెంట్ మోషన్ ఎలాచేస్తేనే ముఖ్యమంత్రిగారికి అవకాశం ఇవ్వాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ఎడ్జరన్‌మెంట్ మోషన్‌కు సంబంధించిన నిబంధనలో వున్న సాధక బాధకాలను తమకు వినిపించాం సభ్యులకు అవకాశం ఇచ్చారు, వారు చెప్పారు. మీరు దానిపై రూలింగు ఇచ్చి ఎడ్మిజిబిలిటి లేదన్నారు. గౌరవనీయులైన సభానాయకులు జనరల్ డిబేట్‌లో తమ అభిప్రాయాలు తెల్పవచ్చు. కాని మీరు డిస్‌ఎలా చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇస్తే దానిపై చర్చకు అవకాశం వస్తుంది. చర్చకు అవకాశం లేకుండా మీరు నిర్ణయం తెలిపిన తరువాత సభానాయకులకు మాట్లాడటానికి ఆస్కారం వుండబూడదు.

రెవెన్యూశాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి) :— సభ్యులు * * * *

శ్రీ ఎం. వాగారెడ్డి :— అధ్యక్షా, తమరు ఎలాచేస్తే మాట్లాడనివ్వండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ముఖ్యమంత్రిగారు * * * * వ్యవహరించారు అని వారిపై వ్యక్తిగతమైన ఆరోపణ చేసినప్పుడు దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారిపై వుంది. కనుక వారికి సమాధానం చెప్పటానికి అవకాశం ఇవ్వాలి.

శ్రీ ఏ. నరేంద్ర :— * * * * మీద చేశారన్నది ఆరోపణకాదు. జడ్జిమెంటులో వున్నది చదివి వినిపించారు. జడ్జిగారిచ్చిన జడ్జిమెంటును కోట్ చేశారు. దానికి ఆక్షేపణ చెప్పవలసిన పనిలేదు. తమరు రూలింగు ఇచ్చారు. చర్చ సమాప్తం చేయండి లేదా చర్చకు ఎలా చేయండి.

Mr. Speaker :— I have already given my ruling on the Adjournment Motion. Now some points have been raised that some portion of the judgment contained these remarks that have been readout. That is the contention of the Member. Suppose that is not in the judgment, I will expung them. No more discussion.

Sri K. Vidyadhar Rao :— Mr. Speaker, whether you expunge or not, definitely a Member can make a statement.

Mr. Speaker :— If those remarks are not found place in the judgment, they may be expunged from the records.

---

* * * * Expunged as ordered by the Chair.

re : Huge haul of illicit arms and amunitiona (guns) at Balijapalli of Chittoor District on 10-9-1985.

MATTER UNDER RULE 304

re : Huge haul of illicit arms and amunitions (guns) at Balijapalli of Chittoor District on 10-9-1985.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్ష, రాయలసీమలో కొన్ని ప్రాంతాలలో అక్రమ రహస్య ఆయుధ ఫ్యాక్టరీలు కొనసాగుతున్నాయి. ఆ ఆయుధాల ఫ్యాక్టరీలు చాలా కాలం నుండి - కాంగ్రెస్‌పాలన నుండి - కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పాలన యీ అక్రమ ఆయుధాల ఫ్యాక్టరీలను నిషేధించడములో గాని పట్టుకోవడములో గాని విఫలం అయింది. యీ ప్రభుత్వం కూడ ఏదో నామమాత్రంగా అక్కడక్కడ పట్టుకొని చర్యలు తీసుకుంటున్నది. కాని అది సరిపోదు. విస్తృత స్థాయిలో ఆయుధాల ఫ్యాక్టరీలను పట్టుకోవలసిన అవసరం వుంది. చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. యీ సందర్భములో మీ దృష్టికి తీసుకువస్తున్నాను. చిత్తూరు జిల్లాలో బలిజపల్లిలో చట్ట విరుద్ధంగా ఆయుధాల ఫ్యాక్టరీని ఒక వ్యక్తి కొనసాగిస్తున్నాడు. అంతేగాకుండా బాకరపేట కె. వి. పల్లెలలోని ఆటవీ ప్రాంతాలలో కూడ రహస్యంగా ఆయుధాల ఫ్యాక్టరీలు కొనసాగుతున్నాయి. బలిజపల్లిలో ఈశ్వరాచారి ఫ్యాక్టరీ వుంది. దానిని మొన్న పోలీసులు పట్టుకున్నారు. అక్కడ అక్రమంగా రహస్యంగా ఆయుధాలు తయారు అవుతున్న సంగతి తెలిసి ఎన్నో ఆయుధాలను పట్టుకున్నారు. ఆ ప్రాంతాలలో శాంతి భద్రతలు లేకుండా వున్నది. ఈ ఆయుధాల ఫ్యాక్టరీలన్నింటిని పట్టుకోవలసిన అవసరం వుంది. అంతేగాకుండా యీ ఆయుధాల ఫ్యాక్టరీలను నడుపుతున్న వారిని వెంటనే పట్టుకొని దీశ రక్షణ చట్టము క్రింద అరెస్టు చేయవలసిన అవసరం వుంది. రెండవది, యీ ఆయుధాల ఫ్యాక్టరీ అక్కడ వుండడంవల్ల ఆ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వాటిని ఎగుమతి దిగుమతి చేస్తున్నారు, అది గమనించాలి. ఆ ప్రాంతం నుండి ఆయుధాలు వేరే ప్రాంతాలకు ఎగుమతి అవుతున్న ఉదాహరణలు మనకు కనబడుతున్నాయి. యీ ఆయుధాల ఫ్యాక్టరిని రాజకీయ పార్టీలవారు ఎన్నికల సమయములో వుపయోగించుకుంటున్నారు. తమ పోటీ అభ్యర్థులమీద ఇతరుల మీద గాని గూండాయిజం చేసి ఎన్నికల్లో ఎంతో మందిని హత్య చేయడానికి వాటిని వుపయోగించుకుంటున్నారు. గ్రామ కక్షలలో కూడ వుపయోగించుకుంటున్నారు. దురహంకార, పుత శక్తులు కూడ ఆ ఆయుధాలను వుపయోగిస్తున్నవి. కాబట్టి ఇది చాలా పెద్ద సమస్య. ఈ సమస్యను వెంటనే అరికట్టడానికి విప్లవాత్మక మైనటువంటి చర్య తీసుకోవలసిన అవసరం వుంది. రాయలసీమ ప్రాంతములో ఆయుధాల ఫ్యాక్టరీలను నడుపుతూ వుంటే పోలీసు వ్యవస్థ ఏమి చేస్తున్నది ? నామమాత్రంగా పని చేస్తున్నది. దానితో సరిపోదు హోం మినిస్టరుగారికి మనవి చేసేదేమంటే - ఎక్కడైతే రహస్యంగా ఆయుధాల ఫ్యాక్ట

రీలు నడుస్తున్నవో, వాటిని అన్వేషణచేసి బాధ్యులైన వ్యక్తులపైన కఠిన చర్య తీసుకోవాలి. అవసరమైతే హానెస్ట్ పోలీసు ఆఫీసర్సును ఆ ప్రదేశాలలో పోస్ట్‌చేసి, పోలీసుల సంఖ్యను పెంచి యీ ఆక్రమ ఆయుధాలను అరికట్టడానికి కఠినమైనటువంటి చర్య తీసుకోవాలి. యీ సందర్భములో దేశ రక్షణ చట్టాన్ని వుపయోగించవలసిన అవసరం వుందని హోం మినిస్టరుగారికి మనవి చేస్తున్నాను.

దా॥ ఎస్. చంద్రమౌళి (చీరాల) :— లధ్యక్ష, దాదాపు రెండు సంవత్సరాల నుండి మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకంటే ఎక్కువగా విధ్వంసక చర్యలు, హింసా చర్యలు, టెర్రరిస్టు యాక్టివిటీస్ జరుగుతుండడం మనకు తెలుసు. యీ సందర్భంగా 9-9-1985 నాడు మదనపల్లి పోలీసు యింటలిజెన్సుకు సంబంధించిన పొన్నారావుగారు అక్కడ బలిజపల్లిలో వున్న ఫ్యాక్టరీపైన దాడిజరిపి 120 ఎస్ బి యం ఎల్. గన్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిజంగా ఇంటలిజెన్స్ డిపార్టుమెంటును అభినందించాలి. అది గన్స్ తయారు అవుతున్న ఫ్యాక్టరీ - ఎంతో ధైర్య సాహసాలతో, గుండె నిబ్బరంతో వెళ్లి, ఏ విధమైన అపాయం జరుగుతుందోననే భయం లేకుండా అందులోకివెళ్లి, యిన్ఫర్మేషనును బయటకు తీసుకువచ్చి దానికి సంబంధించిన ఈశ్వరాచారి, వెంకటప్పాచారి, సత్యనాథం ఆచారీలను అరెస్టు చేయడం జరిగింది. బలిజపల్లి తిరుపతికి 50 కిలోమీటర్ల దూరములో వుంది. బాకరపేట, కె. పి. పల్లె అడవి ప్రాంతాలలో వున్నవి. ఆ ప్రాంతాలను వారు స్థావరాలుగా ఏర్పాటుచేసుకొని కొంత మందికి శిక్షణ యిచ్చినట్లు తెలుస్తున్నది. ఆ ఈశ్వరాచారి ఫ్యాక్టరీలో స్పేర్‌పార్ట్స్ వున్నవి. ఆయుధాలు తయారు చేయడానికి పనికివచ్చే ఇతర యింప్లిమెంట్సు వున్నవి. వాటిని కనుగొన్నారు. మనకుతెలుసు, చాలామంది ర్యాడికల్స్ సిద్ధాంతానికిలోనై, పీపుల్స్‌వార్ గ్రూప్ సిద్ధాంతానికిలోనై, ప్రజల మీద దాడిచేయడం అనేది యీ సభలో ఓంకార్‌గారు ప్రస్తావించడం జరిగింది. మనవారికి అనేక రకాలవాటి గురించి సమాచారం రోజు రోజుకు అందుతున్నది. అలాంటి టెర్రరిస్టు యాక్టివిటీస్‌ను తప్పనిసరిగా అరెస్టు చేయవలసిన అవసరం వుంది. యిన్ఫర్మేషను ప్రకారం, తంబళ్లపల్లి, మదనపల్లి, పుంగనూరు, కలికిరి లాంటి అనేక ప్రాంతాలలో అలాంటి ఫ్యాక్టరీలు వున్నట్లుగా అనుమానం వుంది. అందువల్ల యింటలిజెన్స్ డిపార్టుమెంటువారు ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకొని అలాంటి ఫ్యాక్టరీలను మట్టుపెట్టవలసిన అవసరం వుంది. యీ గన్స్ ఎక్కడెక్కడ వుపయోగించ బడుతున్నవనేది చూస్తే, ఒక టెర్రరిస్టులే గాకుండా అనేక రకాలవారు వుపయోగిస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం పెర్ల్ కేరియట్‌లోకి గన్ తీసుకువచ్చి కాల్పులు జరిపిన విషయం వుంది. ఇలాంటి హింసా చర్యలు ఒక టెర్రరిస్టులే గాకుండా, రాజకీయవాదులే గాకుండా అనేక రకాల ప్రజలు చేస్తున్నారు.

దీనికి సంబంధించిన మనుష్యులు ఎక్కడ వున్నారో, ఆ గ్రూప్స్ ఎక్కడ వున్నవో కనిపెట్టి మట్టుపెట్టవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించిన మనుషులు ఎక్కడ 11-30 a.r ఉన్నారు. దీనిలో విదేశీ హస్తం ఉందా? పంజాబులో సహాయం చేస్తున్నట్లుగా ఇక్కడ కూడా ఎవరైనా సహాయం చేస్తున్నారా? యీ విషయమును పరిశీలించవలసిన అవసరం ఉంది. మదనపల్లి ఇంటిలిజెన్సు డిపార్టుమెంటుకు సంబంధించిన శ్రీ వున్నా రావుగారిని నేను అభినందిస్తున్నాను. ఇంకా తీవ్రంగా ఇటువంటి కార్యక్రమాలు చేసి బాధ్యులైన వారిని అరెస్టుచేసి వాటిని స్వాధీనం చేసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

ANNOUNCEMENT

re : Expunction of certain words

Mr. Speaker :— I have gone through the Judgement of the High Court. These words used by the Hon. Member do not find place in the judgement. I have expunged them from the records.

MATTER UNDER RULE 304

re : Huge haul of illicit arms and amunitions (guns) at Balijapalli near Bakarapet, Chittoor District.

హోం, శాసన నిర్మాణ వ్యవహారాల శాఖమంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :—

అధ్యక్ష, సమాచారం అందిన మీదట 9-9-1985 తేదీన ఉదయం 8 గంటలకు పోలీసు సర్కిలు ఇన్స్పెక్టరు, కె. వి. పల్లె, బాకరాపేట, పీలేరు సబ్ఇన్స్పెక్టరు, మదనపల్లి సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసరు ఆధ్వర్యంలో తుపాకులు తయారు చేసే కేంద్రంపై దాడిచేశారు. ఆ కేంద్రం యల్లమంద శివారు గ్రామం, బలిజపల్లిలో వుంది. ఆ దాడిలో శ్రీ ఎన్. ఈశ్వరాచారి అనే వ్యక్తిని అరెస్టు చేశాడు, బలిజపల్లి బాకరాపేట పోలీసు స్టేషను పరిధిలోని మారుమూల గ్రామం. ఆ దాడిలో పోలీసులు రెండు ఎన్. బి. బి. ఎల్. తుపాకులను, సుమారు ఎనిమిది నాటుతుపాకుల విడిభాగాలను తుపాకులు తయారు చేసే పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తులో, బాకరాపేట, కె. వి, పల్లెలలోని ఆటవీ ప్రాంతాలలో గల రహస్య స్థావరాలను కనుగొన్నారు. ఈ రహస్య స్థావరాలను ఝిణ్ణంగా వెతికి అక్రమంగా తయారుచేసిన మూట ఇరవై నాటు ఎన్. బి. ఎం. ఎల్. తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని ప్రశ్నించగా యీ క్రింది విషయాలు తెలిశాయి. జల్లెల్లమంద శివారు గ్రామం అయిన పాలెంగడ్డ వాస్తవ్యుడు వెంకటప్పాచ్చారి, ఛారల వాస్తవ్యుడు సత్యానాధం ఆచారి అనే వారు కూడా ఆ ప్రాంతంలో దొంగచాటుగా తుపాకులు తయారు చేస్తున్నారని తెలియ

Matter Under Rule 304 :
re : Huge haul of illicit arms and amunition (guns) at Balijapalli near Bakarapet, Chittoor District.

జేసాము. సరిహద్దు జిల్లాలలో ముఖ్యంగా కడప జిల్లాలోని ముఠాదార్ల కోసం యీ ఆయుధాలను అక్రమంగా తయారు చేస్తున్నారు. ప్రజాపోరాట వర్గానికి చెందిన రాడికల్స్ నుండే యీ ఆయుధాలకు గిరాకీ ఉన్నట్లు కనబడుతున్నది. వారు మదనపల్లి సబ్ డివిజనులో ముఖ్యంగా తంబళ్లపల్లి, మదనపల్లి, పుంగనూరు, కలిగిరి ప్రాంతాలలో వారి స్థానాన్ని ఇటీవల పటిష్టం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నారు.

దొంగచాటుగా తయారు చేసిన యీ ఆయుధాలను సంఘ వ్యతిరేక శక్తులు కూడా తమ కార్యకలాపాలకోసం వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలోని కొందరు వ్యక్తులు కూడా తమ రక్షణార్థమే కాకుండా తమ హోదాకు చిహ్నంగా వాటిని కలిగి వుండాలని భావించి, తయారీదార్లకు ఆర్డర్లు ఇస్తున్నారు. బాకరపేట, కె. వి. పల్లి గ్రామాలు దట్టమైన అరణ్యాలలో ఉన్నాయి. వేటాడేవారు కూడా యీ ఆయుధాలను కొనుగోలు చేస్తున్నారు.

బాకరపేట పోలీసు స్టేషనులో భారత ఆయుధాల చట్టంలోని 25 (1) (ఏ), (సి) సెక్షను క్రింద సి. ఆర్ పి. సి. 102 సెక్షను క్రింద ఒక కేసు, కె. వి. పల్లె పోలీసు స్టేషనులో సి. ఆర్. పి. సి. 102 సెక్షను క్రింద ఒక కేసును నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నార.

అధ్యక్షా, బలిజపల్లిలో ఇటువంటి విషయం వుందని తెలుసుకున్నందుకు పోలీసును అభినందిస్తాను నేను యింతకు ముందు అభిప్రాయపడ్డాను. ఇది కుటీర పరిశ్రమగా వుందని శ్రీ విఠల్ రెడ్డిగారు చెప్పారు. తరతరాలుగా అక్రమంగా తయారుచేసేటటువంటి వస్తువులు రాయలసీమ ప్రాంతములో వుంది. అయితే గతములో ఎప్పుడు అరెస్టుచేసి యీ రకమైన తయారీని ఆపే ప్రయత్నం చేసినట్లు నాకు గుర్తు లేదు. అయితే 1983లో 58 కేసులు పెట్టి 76 మంది మనుషులను అరెస్టు చేసి 30 గన్సు, 16 రివాల్వర్సు, 16 పిస్టల్సు, 92 గ్రైనేట్సును, అనేక బాంబులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అట్లాగే 1984లో 110 కేసులుపెట్టి 270 మందిని అరెస్టుచేసి 15 గన్సు 2 రివాల్వర్సు, 7 పిస్టల్సు, 42 గ్రైనేట్సు 329 కంట్రీ బాంబులను స్వాధీనము చేసుకొనడం జరిగింది. 1985లో 274 కేసులు పెట్టి 360 మందిని అరెస్టుచేసి 138 గన్సు, 31 రివాల్వర్సు, 24 పిస్టల్సు, 1729 బాంబులను స్వాధీనం చేసుకొనడం జరిగింది. గత 3 సంవత్సరాలుగా పోలీసు డిపార్టుమెంటు అక్రమంగా తయారుచేసే యిటువంటి వారిమీద దాడిచేసి స్వాధీనం చేసుకొనడం జరిగింది. కొంతమంది ప్రేరేపణతో యిది జరుగుతున్నది. వీటినన్నింటిని ప్రభుత్వం ఒక కంట కనిపెడుతూనే వుంది. వీటిని అరికట్టడానికి తీవ్రమైన గాలింపు చర్యలు కృషి జరుపుతున్నామని మనవి చేస్తున్నాను. ఇప్పుడు పోలీసులు ఈ స్థావరాన్ని కనుగొనడంవల్ల వారిని మనం అభినందించాలి. ఇంకా కఠినమైన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

re : Huge haul of illicit arms and amunitions (guns) at Balijapalli near Bakarapet, Chittoor District.

శ్రీ వి. రంగారావు (బందరు) :— మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఇవన్నీ పట్టుకున్నామని మంత్రిగారు చెప్పినదానిలో సంతృప్తి కనిపిస్తున్నది. ఇంత ఇన్సర్జెషను దొరికిన తరువాత శతృవుల స్థావరాన్ని పట్టుబెట్టిన నాడే ఆ ఘనత దక్కుతుంది. ఈ రోజున యెక్కడ యేమి జరుగుతున్నదో గవర్నమెంటుకు ఇన్సర్జెషను చేరిన తరువాత సంతృప్తి పడడానికి వీలులేదు. రాజ్యం వీర భోజ్యం కాని సౌఖ్యాన్ని పొందేది కాదు. అందువల్ల యిటువంటి దుర్మార్గాన్ని మట్టుపెట్టే వరకు నిద్ర పోకూడ దని మనవిచేస్తున్నాను. అటువంటి వారిని పూర్తిగా అణచివేస్తామని వాగ్దానం చేస్తారా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, చిత్తూరు జిల్లా సూపరింటెండింగు ఆఫ్ పోలీసును నేను అభినందిస్తున్నాను. అక్కడ ఎన్నో యిటువంటి ఇల్లీగల్ కర్మాగారాలు వుంటాయి. అయినప్పటికీ సెంటరు ట్రేస్ అవుట్ చేశారు కనుక నేను చిత్తూరు పోలీసు ఎస్.పి. గారిని అభినందిస్తున్నాను. బలిజపల్లిలోనే కాదు ఇంకా ఎన్ని స్థావరాలు వున్నాయో వాటినన్నింటినీ ప్రభుత్వం పట్టుకోవాలి. ఇది చూస్తూ వుంటే కర్నూలు జిల్లాలో కూడా చాలా కేంద్రాలు వుంటాయనే అనుమానము వస్తున్నది. ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ ప్రోబ్లం కర్నూలు, కడప జిల్లాలలో వుంటుంది. చిత్తూరులో తక్కువ. లా అండ్ ఆర్డర్ పరిస్థితి బాగున్న ప్రాంతాలలో ఇల్లీగల్ గన్సు తయారు చేస్తున్నారంటే ప్రభుత్వం కర్నూలు, కడప జిల్లాలలో ప్రత్యేక శ్రద్ధవహించి యిటువంటి స్థావరాలు ఏమయినా వుంటే కనుక్కోవాలని మనవి చేస్తున్నాను. బాంబులు తయారు చేయడం, గన్సు తయారు చేయడం అనేది కుటీర పరిశ్రమగా వుందని చెబుతున్నారు. ఇదివరకు మంత్రిగారు ఆది ఒప్పుకున్నారు. మాకు మంత్రిగారు లిఖిత పూర్వకంగా సమాధానాలు ఇస్తారు. క్రయిమ్సు రేటు తగ్గాయని ఇస్తున్నారు. 1983-84, 1984-85 సంవత్సరాలలో రాయలసీమలో క్రయిం రేటు పెరిగిందా, తగ్గిందా అని అంటే తగ్గిందని సమాధానం యిచ్చారు. వాస్తవంగా ప్రతి సంవత్సరం క్రయిం రేటు యెక్కువ అవుతున్నది. మీరు యెన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నా, మీరు యెన్ని యేర్పాట్లు చేసినా క్రయిం రేటు పెరుగుతున్నది. కనుక ఇంకోసారి క్షుణ్ణంగా ఆలోచించి నిర్దాక్షిణ్యంగా కల్ప్రిట్సును శిక్షించాలి-వారు ఏ గ్రూపుకు సంబంధించిన వారయినాసరే. మంత్రిగారు ఒక విషయము చెప్పారు. ఇది పీపుల్ వార్‌కు సంబంధము వుందని చెప్పారు. అది టూ మచ్. చిత్తూరు జిల్లాలో కూడా వారు వ్యాపిస్తున్నారంటే సభ ఆందోళన చెందవలసిన అవసరము ఎంతయినా వుంది. దీనిని ప్రభుత్వము ఐరన్ హ్యాండ్‌తో డీల్ చేయాలని నేను విజ్ఞప్తిజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Matter Under Rule 304 :
re : Huge haul of illicit arms and amunitions (guns) at Balijapalli near Bakarapet, Chittoor District.

డా॥ కె. వీరయ్య :— ఈ పరిశ్రమ భారీ ఎత్తున జరుగుతున్నది. దీనికి ఎవరు పెట్టుబడి పెడుతున్నారు? దీనిని కంట్రోలు చేయకపోతే ఎవినీతి చర్యలు ఎలా అరికట్ట గలుగుతాము?

శ్రీ ఆర్. వెంగారెడ్డి :— రూ బాంబులు, తుపాకులు తయారుచేసే కేంద్రాలు చాలా రోజుల నుంచీ జరుగుతున్నాయి. కొంతమంది ప్రేరేపణవల్ల జరుగుతున్నదని అని చెప్పారు. ఎవరు ప్రేరేపిస్తున్నారు, ఎవరు దీని వెనుక ఉన్నారు చూడవలసిన బాధ్యత మంత్రికి ఉంది. తెలుసుకోవాలని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో ఇదివరకు హత్యలు దౌర్జన్యాలు లేవు - ఇప్పుడు దహనకాండ, మారణహోమం, దౌర్జన్యాలు జరగ డానికి కారణం చెప్పగలరా?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— బాకరాపేట అడవులలో ఆయుధాలు చేస్తున్నవారిని ఇంతవరకు అరెస్టు చేయలేదు. ఇతర ప్రాంతాలలో చేస్తున్నవారిని అరెస్టు చేయలేదు. ఆయుధాల చట్టం క్రింద అరెస్టులు చేస్తే సరిపోదు - దేశ రక్షణ క్రింద వున్న చట్టాలని కూడా ఉపయోగించాలి. మామూలు చట్టాల క్రింద అరెస్టు చేస్తే వారిని న్యాయస్థానాలు వదిలివేస్తాయి - కనుక అది సరిపోదు - దేశ రక్షణ చట్టం కూడా ఉపయోగించాలి. ఈ విషయంలో మంత్రి ఏమి చెపుతారు?

శ్రీ పసంద నాగేశ్వరరావు :— నలుగురైదుగురు గౌరవ సభ్యులు యిచ్చిన సూచనలు అన్నీ దృష్టిలో పెట్టుకుని - ప్రభుత్వం యిప్పటి వరకు చేస్తున్న చర్యలు సమర్థించినందుకు నేను వారికి కృతజ్ఞతలు తెలుపుతూ - వారు యిచ్చిన అతి విలువైన సూచనలు దృష్టిలో పెట్టుకుని, తప్పకుండా పనిచేస్తాము. నాసా క్రింద అరెస్టు చేయాలని విరల్ రెడ్డిగారు చెప్పారు. న్యాయపరంగా అది వర్తిస్తుందో లేదో పరిశీలిస్తాము. చిత్తూరు జిల్లాలో యీ స్థావరాలు యేర్పాటు చేసుకోవడానికి కారణాలు అడిగారు. అక్కడి అడవుల్లో యేర్పాటు చేసుకున్నారు. అది ప్రభుత్వం గమనిస్తున్నది. ఇది వ్యాపించకుండా వుండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇటీవల నేను ఒక ప్రకటన చేసినప్పుడు గౌరవ సభ్యులు ఒక ఆందోళన వ్యక్తం చేశారు. అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలవారు ఆమ్ముతున్నారు - వారు డైలీ రిపోర్టు చెయ్యాలి అని చెపితే - గౌరవ సభ్యులు వారిపై వత్తిడి వస్తుంది అని చెప్పారు. మాకు వస్తున్న సమాచారం - ఈ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ నుంచి కిరాణాషాపుల నుంచి వస్తున్నాయి అని తెలిసింది. కడప, కర్నూలు జిల్లాలలో వున్న ముఠా తగాదాలకు సంబంధించినవారి నుంచి పీపుల్స్ వార్ రాడికల్స్ నుండి, జంతువులను వేటాడేవారి నుంచి ఆయుధాలు చేతిలో వుంటే రక్షణే కాకుండా హోదా ఉంటుందని భావించేవారి నుంచి వీటికి ప్రోత్సాహం వుంటుంది.

సభ్యులు అనేక సూచనలు చేశారు. ప్రభుత్వం దీనిని ఆదుపు చేయడానికి కఠినమైన చర్యలు తీసుకుంటుంది. రికవరీ ప్రోగ్రస్‌లోవుంది. పూర్తిగా సమూలంగా ఆరికట్టాలని వుంది. మినిముంజ్ చేయగలమని ఆశిస్తున్నాము. మా డిపార్టుమెంటుకు ఆదేశాలు యిచ్చి చర్యలు తీసుకుంటాము.

శ్రీ సి. విఠల్ రెడ్డి :— ఆయుధాలు తయారుచేసే యాజమాన్యం వారిని అరెస్టు చేశారా? వారి పేర్లు యేమిటి? బాకరపేట, కె. వి. పల్లి అడవుల్లో పట్టుకున్నవారిని అరెస్టు చేశారా?

శ్రీ పి. వెంకటపతి :— మామూలు తగాదాలు ఎక్కడ ప్రారంభమైనా యీ రోజు అన్ని రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాల్లో బాంబులు సర్వసాధారణంగా వాడుతున్నారు. కడప జిల్లాలో పీపుల్ వార్ గ్రూప్‌కు ప్రాధాన్యత ఉండే వుండవచ్చు. కాని వారికి ప్రాధాన్యత లేకుండా వుంచే పరిస్థితులు రాష్ట్రం మొత్తంలో వస్తున్నాయి. ఎక్కడ యేమి జరిగినా బాంబులు ఆర్డర్ యిచ్చి తెప్పించుకొని చేయడం జరుగుతున్నది. దీనిని చాలా సీరియస్‌గా తీసుకుని – ప్రభుత్వానికి సిబ్బంది చాలా ఉంది కనుక – ధైర్యంగా ఒక్క ఫ్యాక్టరీలోకి కాకుండా అవ్ని ఫ్యాక్టరీలను – అధికారులకు కూడా ఎక్కడయినా సంబంధాలు వుంటే తప్ప – సోదాలు చేసి పట్టుకోవాలి. ఇంత పెద్ద ఎత్తున ఉత్పత్తి జరగడం, మార్కెట్ జరగడం తీవ్రమైన విషయం. ప్రభుత్వం తీవ్రంగా తీసుకోవడం లేదు. అన్ని విధాలా పరిశీలింప చేసి, అన్ని మార్గాల నుంచి చర్యలోకి వెళ్ళాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఉపన్యాసాలతో పనులు జరగవు. 30 ఏళ్ళ నుంచీ జరగంది – 1983–85 నుంచి రికవరీ జరుగుతున్నది అంటే యిప్పుడు పనిచేసే ప్రభుత్వం ఉంది అని అర్థం అవుతున్నది. దీనిని ఆరికట్టడానికి సైము పడుతుంది. ఒక్కదాని మీదకు పోవడానికి ధైర్యం అని గాదు అన్నింటి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. పట్టుకుంది మేము. మాకు వచ్చిన సమాచారం – ఇతర ప్రాంతాలలో వున్న అడవులలో వున్నవారిని కూడా పట్టుకోవడం అరెస్టులు జరుగుతున్నాయి. ఎవరిని వదిలిపెట్టడం జరగదు. ఇలా అక్రమంగా తుపాకులు, బాంబులు తయారు చేసేవారికి స్థానం లేదు. పెరుగుతున్న క్రిమినాలజీని దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుని, వీటిని ఆరికట్టడానికి ప్రభుత్వం గట్టిగా యోచన చేస్తున్నది.

(Sri H. B. Narsegowd in the chair)

శ్రీ ఆర్. చంగారెడ్డి:— చిత్తూరులో 30 సంవత్సరముల నుంచి ఏ ఇన్సిడెంట్ జరగనిది యీ 3 సంవత్సరములలో జరగడానికి కారణం యేమిటి? అక్కడ పోలీసు డిపార్టుమెంటు లేదా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— చంగారెడ్డిగారూ, నేను రెండు విషయాలు చెబుతాను. చిత్తూరులో యెప్పుడూ జరగనిది యిప్పుడెందుకు జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో ముఖ్యంగా తంబళ్ళపల్లి, మదనపల్లి, పుంగనూర్, కనిగిరి ప్రాంతాలలో ఎక్స్ప్లోసివ్స్ స్థావరాలు యేర్పాటు చేసుకున్నారు.

శ్రీ ఆర్. చంగారెడ్డి :— కనిగిరి అనే గ్రామము మా జిల్లాలో లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— చిత్తూరు జిల్లాలో కలిగిరి, పుంగనూరు తంబళ్ళపల్లి, మదనపల్లి ప్రాంతాలలో వారి స్థావరాలు యేర్పాటు చేసుకున్నారు. ఇది మన యిద్దరం ఆందోళన చెందవలసిన విషయం. అక్కడ పోలీసు లేదా? ఇప్పుడు కొత్తగా వచ్చిందా అంటున్నారు. ఇంకాలం అక్కడ పోలీసు డిపార్టుమెంటు వుంది. వారుచేసే కార్యక్రమాలు చేస్తూనే వున్నారు. కాని ఒక ప్రత్యేకమైన కార్యక్రమం ఆ ప్రభుత్వం తీసికొనే నిర్ణయం పైన ఆధారపడి వుంటుంది. మరియు ఆ ప్రభుత్వం యిచ్చే ప్రోత్సాహము, దృఢ నిశ్చయం పైన ఆధారపడి వుంటుంది. ఈ ప్రభుత్వం యీ విధంగా తయారుచేసే తుపాకులను, బాంబులను అరికట్టాలనే నిర్ణయము తీసుకున్నది కనుకనే యీ కార్యక్రమాలు సాగుతున్నాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా, బాకర్‌పేట, కె. వి. పల్లి అడవులలో రహస్య ఆయుధాల ఫ్యాక్టరీని పట్టుకున్నారు. దానిలో ఉత్పత్తి చేసేవారు యెవరు? నేరస్థులు యెవరు? వారిని పట్టుకున్నారా? లేదా? లేకపోతే వారు దొరకకుండా పోయినారా? వారిని గాలిస్తున్నారా? వారిని పట్టుకోవడానికి ఏ చర్యలు తీసుకోబోతున్నారు? అని నేను ప్రశ్న వేస్తే మంత్రిగారు సంపూర్ణమైన భోగట్టా లేదని అంటున్నారు. కనీసం ఎవరు ఉత్పత్తి చేస్తున్నారో వారి పేర్లు చెబుతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, యీ కేసులో ముగ్గురిని అరెస్టు చేసినాము. బాకర్‌పేట, కె. వి. పల్లెకు సంబంధించి అక్కడ అరెస్ట్ చేసినారా అన్నారు....

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— మా జిల్లాలో ఉన్న ఊరు పేర్లు మారిస్తే ఎట్లా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— కలిగిరి అనబోయి కనిగిరి అన్నాను. పేర్లు నాకు తెలుసు చెంగారెడ్డిగారూ. మీకు కృష్ణా జిల్లాలో ఉన్నవి ఎన్ని తెలుసో, నాకు చిత్తూరు జిల్లాలో ఉన్నవి అన్ని తెలుసు. నేను రాజకీయాలలో చాలా సంవత్సరాలు ఉండే వచ్చినాను. పేర్లు తెలియని స్థితిలో లేను. మైక్‌లో వినడంలోనో, లేక మనకు వినడంలోనో తేడా ఉండవచ్చును. ఆ విధంగా ఆరోపణ చేయడం.... ....

re : Drying up of the Standing Crops due to non-availability of Water for Agricultural lands under Old Anicut on Manjira River at Ghanpur of Medak District.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— ఒక పదం గురించి యింత చర్చ యేమిటి? నేను ఆడిగింది యేమిటంటే బాకరపేట, కె.వి. పల్లిలో అక్కడ నేరస్థులు దొరికినారా? లేదా? అన్నాను.

చైర్మన్ :— చెప్పినారు కదా.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— దొరకలేదు అంటున్నారు.

చైర్మన్ :— వారు ప్రయత్నం చేస్తారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇందులో ఆ రోజు కేసులో ముగ్గురు దొరికినారు. ఇంకా కొంతమంది వారు చెప్పినట్లుగా కె. వి. పల్లిలో దొరకవలసిన అవసరం ఉంది. మేము గాలిస్తున్నాము. పట్టుకుంటాము. అరెస్టు చేస్తాము. దానిలో ఏ మాత్రం వెనకాడము. వారు యిప్పటికీ దొరకలేదని ఒప్పుకుంటున్నాను.

re : Drying up of the Standing Crops due to non-availability of water for agricultural lands under Old Anicut on Manjira River at Ghanpur of Medak District.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్ష, మెదక్ జిల్లా, మెదక్ తాలూకాలో చిన్న ఘనాపూర్ గ్రామం వద్ద మంజీరా నదిపై ఘనాపూర్ ఆనకట్ట నిర్మించబడింది. అది యీ ప్రభుత్వము కాదు, యింతకు ముందు ప్రభుత్వం కూడా కాదు, నిజాం ఆలీఖాన్ కాదు, నిజాం ఆలీఖాన్ తండ్రి మహబూబ్ ఆలీఖాన్ కాలంలో కట్టబడింది. ఆ నాడు ఉన్న రాజు పేరుతో ఆ కాల్వకు మహబూబ్ నెహర్ అని పేరు పెట్టినారు. దాని క్రింద 10,000, 12,000 ఎకరాల సాగు అవుతున్నాయి. గత నెల, 15 రోజుల నుంచి ఫస్ట్ ఆగస్టు నుంచి ఒక్క చుక్క కూడా వర్షం పడనందువల్ల అక్కడ వేసిన పంటలు ఎండిపోయినాయి. ఆ ఘనాపూర్ ఆనకట్టలో నీరు లేక కాల్వలు మూపివేసినారు. దాని క్రింద ఉన్నటువంటి వేలాది ఎకరాల పంట ముఖ్యముగా వరి కొంత, చెరకు కొంత ఎండి ఉండవచ్చును. కొన్ని ఎండిపోయే పరిస్థితికి వచ్చినాయి. ఇంకా వారం రోజులు అయితే ఎందుకు పనికిరాని పరిస్థితి యేర్పడుతుంది. ప్రభుత్వాన్ని వర్షం కురిపించమని అడగడం లేదు. నా మనవి ఒకటి ఉంది. ప్రభుత్వం దీనిని గురించి యేమి చేయగల్గుతుందని అడుగుతున్నాను. పైన మంజీరా బారేజ్ కట్టుకున్నాము. దాని పైన పింగూర్ ప్రాజెక్టులో నీరు ఆపినారు. ఇందులో నుంచి కొంత నీరు వదిలితే యీ పంటలన్నీ సేవ్ అవుతాయి. రెండవది, ఆ మగర్‌కేవ్ యేదయితే ఉందో కొంత ఆ ఖండసారీ వారికి పర్మిషన్ యిస్తే వారికి అంతో యింతో ఈల్డ్ వచ్చి, పూర్తిగా ఎండిపోకుండా, చూడాలి.

Matter Under Rule 304 :
re : Drying up of the Standing Crops due to non-availability of Water for Agricutural lands under Old Anicut on Manjira River at Ghanpur of Medak District.

ఇన్ని రోజులలో వర్షం పడుతుందని అంత సైంటిఫిక్‌గా రీసెర్చి చేసి చెప్పే పరిస్థితి లేదు. ఇప్పుడున్న సెకెండ్ క్రాప్ సేవ్ చేయాలంటే సింగూర్ ప్రాజెక్టు నుంచి కొంత మంజీరా బారేజ్ నుంచి కొంత వదిలినా అది హైదరాబాదుకు సరిపోయే నీళ్ళు ఉంటాయి. ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. 100 సంవత్సరముల నుంచి పంట వేసుకుంటూ వచ్చిన వారికి పైన ఒక ప్రాజక్టు కట్టి దానిమీద వారికి కంజ్‌మెంట్ రైట్ యేదయితే ఉంటో ఆ రైట్‌ను తీసివేసే అధికారం ఏ Lawలో లేదు, కాబట్టి మెదక్ తాలూకాలో వున్నటువంటి యీ పంటను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కనుక యీనాడు కాని రేపు కాని నిర్ణయం తీసుకోకపోతే వేలాది ఎకరాల పంట నష్ట పోయి అక్కడున్న రైతులు లక్షలు కోట్ల రూపాయలు నష్టం భరించవలసి వస్తుందని మనవిచేస్తూ ప్రభుత్వం తొందరగా చర్య చేసుకొని ఆ నీరును పదలడానికి యేర్పాటు చేయాలని కోరుతున్నాను.

పెద్దతరహా, మధ్యతరహా, నీటిపారుదల శాఖామాత్యులు (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి) :—

అధ్యక్ష, మెదక్ జిల్లా, మెదక్ తాలూకాలోని చిన్న ఘనాపూర్ గ్రామం వద్ద మంజీరానదిపై ఘనాపూర్ ఆనకట్టను 1904వ సంవత్సరంలో నిర్మించారు ఈ ఆనకట్ట మంజీరా బ్యారేజికి దిగువన 30 మైళ్ళ దూరంలో ఉంది. దీనికి ఇరుప్రక్కలా రెండు కాలువలు ఉన్నాయి. అంటే "మహబూబ్ నెహర్" అనే కుడికాలువ మండి మెదక్ తాలూకాలో 9, 108 ఎకరాల ఆయకట్టుకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది. "ఘతే నెహర్"అనే ఎడమకాలువ ఆందోల్ తాలూకాలోని 7,271 ఎకరాల నీటిపారుదల అవసరాలను తీరుస్తుంది. ఆ విధంగా, ఈ రెండు కాలువల క్రింద మొత్తం మీద 17,108 ఎకరాల ఆయకట్టు ఉంది. దీనిలో సుమారు 8 000 ఎకరాల ఆయకట్టు చెరువుల క్రింద ఉన్నది.

ప్రస్తుత-ఖరీఫ్ కాలంలో పూర్తిగా 17,108 ఎకరాల ఆయకట్టులో నాట్లు వేశారు. దీనికి గాను, నది లోపలికి వచ్చే ప్రవాహము ఏమీలేనంటగా లేనందువలన వదలవలసిన 250 క్యూసెక్కులకు బదులుగా, ఈ రెండు కాలువల మండి 150 క్యూసెక్కుల చొప్పున రొటేషనులో నీటిని వదిలారు. ప్రస్తుతము యీ నదిలోకి 60 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నది. మామూలుగా ప్రతి సంవత్సరము సెప్టెంబరులో నదిలోకి వేలాది క్యూసెక్కుల నీరు ప్రవహించడం వల్ల ఆనకట్ట పొంగిపొర్లుతుంది. కాని, నదిలో తక్కువ ప్రవాహం ఉన్నందువల్ల యీ రెండు కాలువలను 4-9-85న మూసివేశారు. ఆనకట్ట వెనుకఉన్న గుంటలో ప్రస్తుతం 150 మిలియను ఘనపుటడుగుల నీరు లభ్యంగా ఉన్నట్లు తెలియజేశారు. ఆయకట్టు లభ్యంగాఉన్న నీటిని నరఫరా చేయడానికి 12-9-85న

కాలువలను తెరిచారు. ఆ నీరు సుమారు ఐదు రోజులకు సరిపోవచ్చు. చెరువుల క్రింద ఉన్న సుమారు 8000 ఎకరాలు మినహా కాలువల క్రింద ప్రస్తుతమున్న పంట నదిలో చాలినంత ప్రవాహం లేకపోయినా లేదా ఆయకట్టులో వర్షాలు పడకపోయినా దెబ్బ తినవచ్చు.

మంచినీటికి అత్యంత ప్రాధాన్యత యివ్వవలసి ఉన్నందున జంట నగరాలకు నీటిని సరఫరా చేయడానికి గాను మంజీరానదిలోకి తక్కువగా వచ్చే నీటిని సంగారెడ్డి లోని మంజీరా బ్యారేజిలో నిల్వ చేశారు. మంజీరా బ్యారేజీకి దిగువన నదిలోకి వచ్చే తక్కువ ప్రవాహాన్ని మాత్రమే ఘనాపూర్ ఆనకట్ట వద్ద తీసుకొంటారు. మంజీరా బ్యారేజి మొత్తం నీటి నిల్వ పరిమాణం 2.6 శతకోటి ఘనపుటడుగులు కాగా ఎక్కువ పూడిక చేరినందువల్ల మంజీరా బ్యారేజిలో 1.04 శతకోటి ఘనపు టడుగుల నీరు ఉంది. ప్రస్తుతం మంజీరా రిజర్వాయరులో నీటి నీటిపరిమాణము తక్కువ వున్నందున నీటిని వదలడం సాధ్యం కాదని ప్రజారోగ్య శాఖ తెలియచేసింది. మంజీరా రిజర్వాయరు పూర్తిగా నిండినపుడు దాని నీటిమట్టం 51.75 అడుగులు ఉంటుంది. మంజీరా బ్యారేజ్ నుండి 14-9-1985 ఉదయం నీరు వదలడం సాధ్యమవుతుందని ఆశిస్తున్నాం.

అపోజిషను నాయకులకు బాగా తెలుసు. హైదరాబాదు చుట్టుప్రక్కలా ప్రతి సెప్టెంబరు మాసములో వర్షాలు పడతాయి. ఈ సంవత్సరము వర్షాలు తక్కువగా ఉన్నందువలన ఈ పరిస్థితి ఏర్పడింది. అపోజిషను నాయకులు పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు చెప్పారు. వారు చెప్పినట్లుగా పరిస్థితి ఆందోళనకరంగా లేదు. చీఫ్ ఇంజనీరు, మెట్రోపాలిటన్ వాటరు వర్క్స్ నిన్న వర్షాలు పడినవని, 14,000 క్యూసెక్కులు వాటరు సింగూరు ప్రాజెక్టులోకి ఫ్లో అయినదని మంజీరా ప్రాజెక్టులోకి వదలి ఘనపూరు ఆనకట్టకు వదలడం మొదలు పెడతామని వారు తెలియచేశారు. 12-00 noo

శ్రీ యం బాగారెడ్డి :— మంత్రిగారు చెబుతున్నారు పరిస్థితి ఆందోళనకరంగా లేదని, పరిస్థితి ఆందోళనకరంగా లేకపోతే మంచిదే. చాలా సంతోషం. మీ ప్రక్కనే కూర్చున్న పంచాయతీరాజ్ శాఖామాత్యులు శ్రీ రామచంద్రరావుగారి నియోజకవర్గము కూడా అక్కడే ఉంది. వారికి కూడా బాగా తెలుసు. ఏది ఏమైనా వారి పంటలకు నష్టము వాటిల్లకుండా రైతుల పంటలు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. ఏదైనా సిటీకి వాటరు సప్లయి కావాలి అన్నప్పుడు ఇరిగేషను మినిస్టరుకు - మునిసిపల్ శాఖామాత్యులకు కొన్ని ఇబ్బందులు ఎదురు అవుతూ ఉంటాయి. ఏది ఏమైనా డ్రింకింగు వాటరు ప్రయారిటీ ఇవ్వవలసిందే. ఎందుకంటే ఇప్పుడు పరిస్థితులు ఎట్లాగు ఉన్నా యంటే ఫ్యూచరులో సింగూరు ప్రాజెక్టు నుంచి హైదరాబాదుకు నీటి సప్లయికాదు.

అక్కడ ఉన్నటువంటి నిజాంసాగరులో నీరులేని కారణంగా ఘనపూరు ఆనకట్ట దెబ్బ తినే పరిస్థితి ఉంది. కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాల వారు వారికి ఎలోకేట్ చేసిన వాటరుకన్నా ఎక్‌సెస్‌గా వాటరు వాడుకుంటున్నారు. నా భయం ఏమిటంటే సింగూరు ప్రాజెక్టు ఫ్యూచరులో మాన్యుమెంట్‌గా మిగిలిపోతుందని. మెదక్ జిల్లాలో ఒక మీడియం ప్రాజెక్టు ఉంది. ఇరిగేషను మినిస్టరుగారు యం. ఎల్. ఏ. లను పిలిపించి మాట్లాడినాడు. ఫ్యూచరులో మీడియం ఇరిగేషను ప్రాజెక్టు రాదన్నారు. గంగా-కావేరి కాలువ ఆశ కూడా లేకుండా పోయింది. మూడు ఏండ్ల క్రితము కాంగ్రెసు గవర్నమెంటు 40,000 ఆయకట్టు గురించి ఒక జి. ఓ. ఇస్యూ చేసింది. యీ ప్రభుత్వము వచ్చిన తరువాత దానిని కేన్సిల్ చేశారు. ఆదిలాబాదుకు చేసినా, అనంతపురంకు చేసినా న్యాయం చేయమని అడుగుతున్నాను. మీరు ఎట్లాగు చేసినాసరే రైతులు నష్టపోకుండా వారి పంటలు నాశనము కాకుండా మీరు ఆ డిపార్టుమెంటుతో ఆర్డ్యుచేసి వారి ఆయకట్టు ఎపెక్ట్ కాకుండా వారికి న్యాయం చేయమని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— 12వ తేదీ రాత్రి వర్షము పడడంవలన వాటరు 14,000 క్యూసెక్సు యీ ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో అయినది. ఆయకట్టు రక్షించడానికి ప్రయత్నం జరుగుతున్నది. యం. యల్. ఏ. లతో మీటింగు పెట్టడం జరిగింది. ఇరిగేషను ప్రాజెక్టు గురించి వారు అడిగారు. ఆ ప్రాంతము నుంచి వచ్చిన మంత్రి శ్రీ కె. రామచంద్రరావుగారు వారి ప్రాంతములో మీడియం ఇరిగేషను ప్రాజెక్టు కోసము నామెంబడి పడ్డారు, ఏ విధంగా సానుకూలం అవుతుంతో వారితో చర్చిస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :— సెప్టెంబరు నెలలో వర్షాలు పడ్డాయని మంత్రిగారు తెలియచేశారు. కాని హైదరాబాదు పట్టణంలో వర్షాలులేవు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ చెరువులలో నీటి మట్టము తగ్గిపోయినట్లుగా యీ మధ్యన పత్రికలలో ఫోటోలు వచ్చినవి. నీటి నదుపాయం లేక సీటికి జంటనగరాలలో చాలా ఇబ్బందిగా ఉంది. పట్టణంలో నీటిఎద్దడి లేకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. ఎగ్రికల్చరల్ పర్పస్‌కు కూడా యీ నీరు వాడుతున్నారు, కాబట్టి పట్టణంలోకి నీరు అందించలేక పోతున్నారు. త్రాగడానికి నీరులేదు ...

CALLING ATTENTION MATTERS

re : Non-Payment of arrears by the Globe Tobacco Company to the Tobacco Growers.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ కాలింగు ఎటెన్షను తీసుకునే ముందు నేను ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. ఈ విషయములో ఇదివరలో శాసనసభలో చర్చించుకున్నాము. ఆ సందర్భములో ప్రతిపక్షాలతో మీటింగు ఒకటి ఏర్పాటు

చేయాలని అనుకున్నాము. అపొజిషను నాయకులు అందరికి మీటింగు గురించి నోటీసులు పంపడం జరిగింది. సమావేశము ఆదివారం నాడు ఏర్పాటుచేశాము. మల్లేష్‌గారు కూడా ఆరోజున అన్ని విషయాలు అక్కడ చర్చించవచ్చును.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మీరు ఆదివారంనాడు మీటింగుకు పిలిచారు. యన్ టి సి ద్వారా మొట్టమొదట రైతాంగం ఎసెట్స్ గురించి...

(శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆదివారం జరిగే మీటింగులో మనం అన్ని విషయాలు కూలంకషంగా చర్చించుకోవచ్చును.

re : Large Scale Manufacture of Country Bombs by Unsocial Elements at Kunchanapalli of Guntur District.

హోం శాఖామంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :— అధ్యక్ష, కుంచెనపల్లి గ్రామంలో ప్రేలుడు సంభవించినట్లు 19-5-1985 తేదీన తాడేపల్లి పోలీసు స్టేషనులో ఒక ఫిర్యాదు అందింది. అదే గ్రామానికి చెందిన గోపాలం కొండయ్య ఇంట్లో ఆమర సాంబయ్య గుర్తుతెలియని వ్యక్తిచేత నాటు బాంబులను తయారు చేయిస్తుండగా యీ ప్రేలుడు సంభవించింది. ఈ ప్రేలుడులో గాయబడిన వ్యక్తి, అమర సాంబయ్యతో పరారీలో ఉన్నాడు. ప్రేలుడు పదార్థాల చట్టంలోని 4, 5, 6 సెక్షనుల క్రింద నేరం నెం. 4/85గా 19-5-1985 తేదీన తాడేపల్లి పోలీసు స్టేషనులో ఒక కేసు నమోదు అయింది. సంఘటన జరిగిన ప్రదేశంలో దొరికిన వస్తువులను స్వాధీనం చేసుకుని, హైదరాబాదులోని ప్రేలుడు పదార్థాల ఇన్‌స్పెక్టరు ఆభిప్రాయానికై వాటిని 22-5-1985న పంపారు. గోపాలం కొండయ్యను 3-6-1985న అరెస్టుచేసి, 29-6-85న బెయిలుపై విడిచిపెట్టారు. అమర సాంబయ్య 22-7-85న కోర్టులో లొంగిపోగా ఆయనను జుడీషియల్ కస్టడీకి పంపారు. 1-8-1985 తేదీన ఆయనను బెయిలుపై విడుదల చేశారు. బాంబుల తయారు చేసేటపుడు గాయపడిన వ్యక్తిని గుర్తించటంకాని, అతని ఆచూకీ తెలుసుకోవడంగాని జరగలేదు. అతని జాడ తెలుసుకోవటానికి తీవ్రమైన కృషి జరుగుతున్నది. హైదరాబాదులోని ప్రేలుడు పదార్థాల ఇన్‌స్పెక్టరు నుండి నివేదిక అందిన తర్వాత, చార్జిషీటు దాఖలు చేస్తారు. ప్రత్యర్థి వర్గాల మధ్య ముఠా తగాదాలు వున్నాయి. సి ఆర్ పి సి 107వ సెక్షను క్రింద తాడేపల్లి పోలీసు స్టేషనులో నేరం నెం. 141/84, 142/84గా నమోదైన కేసులలోని కక్షిదార్ల నుండి పూచీకత్తులు తీసుకొనడం జరిగింది. కుంచెనపల్లి గ్రామంలో సాంబయ్య బాంబులు ఉపయోగించడం. ద్వారా బ్లాకుమెయిలు చేసిన సంఘటన ఏదీ తెలియరాలేదు. అటువంటి సంఘటన జరిగినట్లు కూడ కనుగొనలేదు.

Calling Attention Matters : re : Large Scale Manufacture of Country Bombs by Unsocial Elements at Kunchanapalli of Guntur District.

శ్రీ పి. వెంకటపతి :— కుంచనపల్లి, తాడేపల్లి ప్రాంతమంతా సంఘ వ్యతిరేక శక్తులు చాలా కాలంగా అనేక సంఘటనలకు దారితీసి దానికి కారణభూతమైన ప్రాంతమది. రైల్వే ఇనుము దొంగతనంగా కాజేయడం వాళ్ళు ఇలాంటి వృత్తిరీత్యా చాలా కాలంగా అంటిపెట్టుకొని దొంగతనాలు చేస్తూ, ఆ చుట్టుప్రక్కల నివసిస్తున్నారు. వీళ్ళలో చాలా ప్రమాదకరమైన నేరస్తులున్నారు. చాలా కాలంగా ఆ ప్రాంతము శాంతి భద్రతలకు విఘాతం కలిగించే శక్తులు అక్కడ వున్నారని ప్రభుత్వ దృష్టిలో కూడా వుంది. ఇది ప్రభుత్వానికి అనేక సంఘటనల ద్వారా తెలుసు. అటువంటి ప్రాంతములో ఇంట్లలో బాంబులు తయారుచేసే అవకాశము అంతకుముందే ఆ గ్రామం అనేక కేసులలో నడుస్తున్నది ఇంతకు ముందే మనం చెప్పకొన్నట్లుగా ఇది సమర్థతకు నిదర్శనం కాదు. పోలీసు శాఖ యొక్క అసమర్థతకు నిదర్శనం. మంత్రిగారు చెప్పినట్లుగా మే 19వ తేదీన బాంబు ప్రేలింది. అటు తరువాత దీనివల్ల గాయపడిన వ్యక్తిని బహిరంగంగా మోటారు సైకిల్‌మీద అమర సాంబయ్య అనే వ్యక్తి తీసుకొని పోయాడు. తరువాత పెద్దెత్తున దానికోసము ప్రత్యేకంగా పరిశోధన చేసింది ఏమీలేదు. ఏవో చిన్న చిన్నవి దొరికాయి. వాటినన్నిటిని రిపేర్‌చేసి పేడతో అలికి, అటువంటి పనులన్నీ పూర్తి చేసుకొనడానికి అవకాశము వచ్చిన తరువాత 3 కి. మీ. దూరంలో వున్న పోలీసు 24 గంటలలో చేరినారు. అది కూడా ప్రయివేటు వ్యక్తులుపోయి రిపోర్టు చేసిన తరువాత. డి. జి. పి.కి కూడా వ్రాశాము. కాని ఈ విషయంలో పూర్తిశ్రద్ధ తీసుకోలేదు. నేను స్వయంగా మంత్రిగారికి ఫిర్యాదు చేశాను. యీ ప్రహారం ఒక కుంచెనపల్లిలోనే కాకుండా— తాడేపల్లిలో కూడా అంతకు ముందే వీరంతా మా పార్టీ ముఖ్యమైన కార్యకర్తలను చంపడానికి ప్రయత్నము చేసిన ముఠా ఇది. మంగళగిరి తాలూకా పార్టీ కార్యదర్శి మేకా కోటిరెడ్డి అనే వ్యక్తిని హత్యచేసే వుద్దేశముతో అంతకు ముందే ఒక కార్యదర్శిగావున్న అమరా రెడ్డిని హత్య చేశారు. ఆ హత్య చేసిన వారికి పెరోలు గడువు అయిపోయి సంవత్సరం కాలం అయిపోయింది. పెరోలు గడువు అయిపోయినా వారు అక్కడే వున్నారు నాకు తెలిసినంత వరకు 3 రోజుల క్రింపట కూడా వాళ్ళు బజారులో స్వైర విహారం చేస్తున్నారు. చాలా మందిని బెదిరిస్తున్నారు. పోలీసులకు మాత్రం వాళ్ళు కనిపించడంలేదు. కేసులలో శిక్షలు పడినవాళ్ళు అక్కడ విహరిస్తూ వుంటే దాన్ని ఆ విధంగా కొనసాగిస్తూ వుంటే, ఆ ప్రాంతములో బాంబుల ఉత్పత్తే కాదు, స్టెన్‌గన్‌లు కూడా తయారయ్యే పరిస్థితివుంది. ప్రస్తుతం అక్కడున్న తీవ్రతకు అనుగుణ్యమైన చర్యలు తీసుకొని శాంతి భద్రతలను కాపాడే యంత్రాంగము అక్కడ పనిచేయక పోవడంవల్ల యీ మధ్యకాలంలో ఎలెక్ట్రిక్ మోటారు దొంగతనాలు కూడ జరిగాయి. అంతేకాకుండా ఆర్. పి. ఇ.లో పనిచేస్తున్న

వారు కూడా, గేలి కొండయ్య యీ దాడుల్లో, యీ తగాదాల్లో పాత్ర వహించారు. విచ్ఛలవిడిగా సంఘ వ్యతిరేక శక్తులుగా అన్నిచోట్ల పాల్గొంటున్నారు. పెక్నికల్‌గా సమాధానము చెప్ప. వీలైన చర్యలు కొన్ని తీసుకొని వుండవచ్చు. ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా తగిన విధంగా ప్రభుత్వము నుండి చర్యలు లేవు. వారి కార్యకలాపాలను ప్రోత్సహించే విధంగా వున్నాయి. ఆరికట్టే విధంగా లేవు. ప్రమాదకరమైన చర్యలను సమర్థవంతంగా ఆరికట్టాలి.

(శ్రీ) వసంత నాగేశ్వరరావు :— దీనిపైన హైకోర్టు ఆయనను జామీన్‌మీద వదలిపెట్టింది. దీని పూర్వాపరాలపైన కట్టుదిట్టంగా చర్య తీసుకొంటున్నాము. గుంటూరు జిల్లాలో ఇదొక్కటే సంఘటన వుంది. దీనిపైన గతములో యీ గ్రామాని కున్న చరిత్ర, ప్రస్తుతం వెంకటపతిగారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. రెండు వర్గాల మధ్య ముఠా తగాదాలకు బలమైన స్థావరం ఆది. సంఘ వ్యతిరేక శక్తులు పెరగకుండా ప్రభుత్వము ఆ బాధ్యతను తీసుకొంటున్నది. ఆ శక్తులను బాగానే అదుపులోకి తీసుకొంటున్నాము. గాయపడిన వ్యక్తి కోసము అన్వేషణ జరుగుతూనే వుంది. అన్ని విషయాలలో చూస్తున్నాము, చేస్తున్నామనే దానికన్నా కొన్ని విషయాలలో మేము ఒప్పుకోక తప్పదు. వెంకటపతిగారు చెప్పినట్లు 8 మైళ్ళలో వున్న పోలీసు వచ్చి వెంటనే పట్టుకోవడం లేదు. ఇటువంటివి గట్టిగా ప్రయత్నము చేస్తున్నాము. ఇంకా చురుకుగా పనిచేస్తే ఇలాంటి విమర్శలు వచ్చి వుండేవికావు. అలాంటివి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకొంటాము.

(శ్రీ) పి. వెంకటపతి :— దీనిలోవున్న ముఖ్యమైన అంశము - వారు వీరు ఇరుపక్షాల సంపూర్ణంగా మంత్రిగార అంటున్నారు. అంటే మేముకూడా బాంబులు తయారు చేస్తున్నట్లా? అందువల్ల ఇరుపక్షాల సమన్వయం అని ...

(శ్రీ) వసంత నాగేశ్వరరావు :— ఇరుపక్షాలని అనటంలేదు. ఆ గ్రామం తగవులకు స్థావరం అని చెప్పడంతప్ప ఇరు పక్షాలకు సమన్వయం వుందని చెప్పడంలేదు. 144 సెక్షన్ అక్కడ పెట్టాము. సంవత్సరంపాటు కండిషన్ బెయిల్‌మీద వదలడంలో చాలా మంది నిందితులను జాగ్రత్తగా చూస్తున్నాము. అయితే బాంబులు తయారు చేసే కొండయ్యగారి ఇంట్లో సాంబయ్య అనే వ్యక్తి, ఇంకా గుర్తు తెలియని వ్యక్తులు వున్నారు. దీనిపైన పూర్తి అన్వేషణ జరుపుతున్నాము. గుంటూరు ఎస్. పి.ని ఆదేశించడం జరిగింది. తప్పకుండా యీ కేసులు పునరావృతము కాకుండా దోషులను కష్టడిలోకి తీసుకొని, తప్పకుండా చర్యలు తీసుకొంటాము. వారియొక్క ఆవేదనను అర్థం చేసుకొన్నాను. వారి ఆవేదనలో నేనూ భాగం పంచుకొంటున్నాను. తప్పకుండా తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకొంటున్నాము.

శ్రీ పి. వెంకటపతి :— మా కుంచనపల్లి తాడేపల్లి ప్రాంతంలో ఉన్న మా పార్టీ కార్యకర్తలు ప్రాణాలు యీ రోజు ప్రమాదంలో ఉన్నాయి. అటువంటి ప్రమాదం రాకుండా ఉండేటటువంటి, అరికట్టడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుం దని ఆశిస్తున్నాను. ఇప్పుడు తీసుకున్నటువంటి చర్యలు ఆ విధంగా లేవు అని చెబుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను ఏమి చర్యలు తీసుకోవాలో సూచిస్తే తీసుకుంటాను.

శ్రీ పి. వెంకటపతి :— నన్ను మంత్రిని చేస్తే ఏమి చర్యలు తీసుకోవాలో చెబుతాను.

ఛైర్మన్ :— మీరు ఏమి సలహాలు ఇస్తే వాటిని పాలో అవడానికి సిద్ధముగా ఉన్నాను అని మంత్రిగారు అంటున్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను ఓపెన్ మైండుతో అడిగాను. మిమ్ము లను మంత్రినిచేసే ప్రమాదం మాకులేదు. ఏది ఏమైనా ఆక్కడ ప్రమాదం జరగ కుండా చర్యలు మేము తీసుకుంటాము. తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆరెస్టు చేయనందుకు పై ఫల్యాన్ని నేను అంగీకరిస్తున్నాను. మేము కఠినమైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

III. PEPERS LAID ON THE TABLE OF THE HOUSE :

Chairman :— The following Papers are deemed to have been laid on the Table of the House :

1. A. P. Public Service Commission Regulations 1963.

Copy of amendment to the Andhra Pradesh Public Service Commission Regulations 1963, issued in G O. Ms. No. 546, General Administration (Ser. A) Department, dated 6-9-1984, in compliance with the requirements of clause (5) of article 320 of the Constitution of India.

2. Reports of A. P. Public Service Commission From 1979-1984.

Copies of Reports of the Andhra Pradesh Public Service Commission for 1979-80, 1980-81, 1981-82, 1982-83, and 1983-84, together with the copies of memoranda thereon, in pursuance of clause (2) of article 323 of the Constitution of India.

3. Revised Pension Rules 1980 to Agricultural Market Committee Employees.

Copy of Rules issued in G. O. Ms. No 395, F&A (Agri. IV) Department, dated 26-7-1985 extending the Revised Pension Rules, 1980 to Agricultural Market Committee Employees, as required under sub-section (5) of section 33 of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966.

4. A. P. (Agricultural Produce & Livestock) Market Rules, 1969.

Copies of the amendment to the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Market Rules, 1969, issued in G. O. Ms. No. 460, F&A (Mktg. II) dated 16-11-1981 G. O. Ms. No. 367, F&A (Mktg. II) dated 6-8-1984, and G. O. Ms. No. 168, F&A (Mktg. II) Department, dated 15-3-1985, as required under sub-section 33 of the Andhra Pradesh (Agricultural Produce & Livestock) Markets Act, 1966.

5. Admission Into Medical Colleges.

Copy of the amendments to rules relating to Admission into Medical Colleges issued in G.O.Ms. No. 484, M&H dated 31-5-1984, as required under section 15 (2) of the Andhra Pradesh Educational Institutions (Regulations of Admission) and Prohibition of Capitation Fee) Act, 1983.

6. Admission of the Candidates into First Year M. B. B. S. / BDS Courses in Medical Colleges in the State.

Copy of the amendment issued to the Rules for Admission of the candidates into First Year MBBS/BDS Courses in Medical Colleges in the State issued in G. O. Ms. No. 502, M&H dated 14-6-1984, as required under section 15 (2) of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1985-86 DEMANDS FOR GRANTS

Medical and Health Services,
Community Development,
Housing,
Urban Development.

Sri M. S. S. Koteswara Rao :— Sir, I move :

"That the Government be granted a sum not exceeding Rs. 242,81,66,400 under Demand No. XXI—Medical and Health Services."

Sri K. Ramachandra Rao :— Sir, I move :

"That the Government be granted a sum not exceeding Rs. 158,71,30,000 under Demand No. XL-Community Development"

Sri N. Yethiraja Rao :— Sir, I move :

"that the Government be granted a sum not exceeding Rs. 31,52,26,000 under Demand No. XXII—Housing."

Sri K. Kala Venkata Rao :— Sir, I move :

"That the Government be granted a sum not exceeding Rs. 59,01,37,800 under Demand No. XXIII-Urban Development."

Chairman :— Demands moved.

Sri M Baga Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

(a) For keeping large number of vacancies of Doctors in various hospitals causing inconvenience to the public.

(b) For not running the hospitals for the betterment of the general public.

Sri N. Raghava Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్ మొత్తంగా ఉన్న హాస్పిటల్స్‌లో నూటికి 30 మంది డాక్టర్లు లేని స్థితికి నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

హాస్పిటల్స్‌లో ప్రమాదకర పరిస్థితులలో పేషంట్లను తీసుకువెళ్ళుటకు అంబులెన్సు కూడా సప్లయి చేయనిదానికి నిరసనగా.

Sri C. Vittal Reddy :— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లాలోవున్న పి.హెచ్.సి. డిస్పెన్సరీలు మరియు సివిల్ హాస్పిటల్స్‌లో ఖాళీగా వున్న డాక్టరుల పోస్టులను నింపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ సివిల్ హాస్పిటల్ భవనము 30 బెడ్స్‌కు తగిన విధంగా నిర్మాణమునకు ఇంతవరకు డబ్బు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని పాలకూర, జన్నారము, చింతలచెరువులలో డాక్టరు లను సిబ్బందిని నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ సివిల్ హాస్పటల్‌లో సరిపడు డాక్టర్లను నియమించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా కొడపల్లి, మరియు శివంపేట పి. హెచ్. పి. లలో సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను ఇంతవరకూ నింపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మెదక్ జిల్లా కొడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అప్‌గ్రేడు చేసి 30 బెడెడ్ హాస్పిటల్‌గా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100 -

రాష్ట్రములో వున్న అన్ని ఆరోగ్య హాస్పటల్స్‌లో డాక్టరుల పోస్టులను నియ మించనందుకు నిరసనగా.

Sri P. Venkatapathi :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో లేడి డాక్టరు ప్రజలపట్ల చూపుతున్న దురుసుతనమునకు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri Baddam Bal Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

హైదరాబాదులోని ప్రతి నియోజక వర్గములో ప్రభుత్వ హాస్పటల్స్ కనీసము ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

హైదరాబాదులోని అన్ని నియోజక వర్గములలో ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మించి ఇంతవరకు ప్రజారోగ్యమును సకాలములో కాపాడలేక పోయినందుకు నిరసనగా.

Sri R. Ravindranath Reddy :— Sir I beg to move :

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా ఇటిక్యాల మండల హెడ్ క్వార్టర్స్‌లో ప్రయిమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri K Venkateswara Rao :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

Failure of the Government to upgrade the P. H C. at Weepagundla to thirty bedded hospital in Kollapur Assembly Constituency.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

Failure of the Govt. to sanction a 2nd P. H. C. at Satapur in Kollapur Constituency inspite of long standing grievance.

Sri K, Venkaterwara Rao :—

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

Failure of the Government to appoint or post an operator of X-Ray unit at Kollapur Civil Hospital.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

Failure of the Govt. to upgrade the Kollapur Civil Hospital to thirty Bedded Hospital.

Sri D. Chinnamallaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

బొమ్మన్నపల్లిలో మెటర్నిటీ హాస్పిటల్ మంజూరు చేయబడలేనందుకు నిరసనగా మరియు వైద్య ఆరోగ్యముల డబ్బు తక్షిణం కేటాయించనందుకు నిరసనగా.

Sri Md. Amanullah Khan :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

For the Cardiac unit of Osmaina Hospital is almost shifted except Kidney treatment other specialities are not functioning properly. The Hospital is not neat and clean.

Sri I. B. Abdullah Masquati :— Sir, I beg to move.

To reduce the allotment of Rs. 242,81,66,400/- for Medical & Health Services by Rs. 100/-

The Government District Hospital at Mahaboobnagar is improperly maintained. There is no speciality and the hygenic conditions are very bad.

DEMAND No. XXII HOUSING Rs. 31,52,26,000/-

Sri M. Baga Reddy :— Sir, I begto move.

To reduce the allotment of Rs. 31,52,26,000/- for Housing by Rs. 100/-

a) For not constructing sufficient number of houses in cities and district headquarters in the State.

b) For not utilising the assistance from various financial institutions available for construction of houses.

Sri J. Venkaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 31,52,26,000/- for Housing by Rs. 100/-

ప్రకాశం జిల్లా, కారంచేడు మండలం, దగ్గుపాడు గ్రామం సర్వే నెం. 115/3 భూమిని పేదలకు ఇండ్ల స్థలాలకై ప్రభుత్వం 4-6-1980 న సేకరించినను, యిప్పటి వరకూ ఆ స్థలాన్ని పేదలకు పంచిపెట్టకుండా పూర్వపు భూమి యజమానిచే ఆక్రమ, ఆక్రమణకు గురి చేసిన అధికారుల అవినీతిని ప్రభుత్వ దృష్టికి తెచ్చి పేదలకు ఇంటి స్థలాలను పంపిణీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 31,52,26,000/- for Hosing by Rs. 100/-

ప్రకాశం జిల్లా పరుచూరు మండలం, నూతలపాడు గ్రామం సర్వే నెం. 228,5లో 7 ఎకరముల 15 సెంట్ల భూమిలో 4 ఎకరముల భూమిని పేదలకు యిండ్ల స్థలాలకై 1978వ సంవత్సరములో గుంటూరు జిల్లాలో ప్రారంభించబడి, జిల్లా మార్పు చెంది మండలాల వ్యవస్థలో చేరినప్పటికీ ఇప్పటివరకు పేదలకు ఇండ్లస్థలాలను ఇవ్వ లేని ప్రభుత్వ అశక్తతను, నిర్లక్ష్యాన్ని శాసనసభ దృష్టికి తెచ్చి పరిష్కారం చేయుటకుగాను.

Sri P. Venkatapathi :— Sir I beg to move :

To reduce the allotment of Rs. 31,52,26,000/- for Houging by Rs. 100/-

గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పథకం తాలూకా ఇండ్లకు రు. 6000 నుండి రు. 8000 రకు పెంచుతామని ప్రభుత్వం ప్రకటనలు చేసి అమలు జరపనందుకు నిరసనగా.

Dr. R. Ravindranath Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 31,52,26,000/- for Housing by Rs. 100 -

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకాలో శ్రీశైలం మునక గ్రామాలలో పీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీమును తీసుకోనందుకు నిరసనగా.

Sri D. Channa Mallaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 31,52,26,000/- for Housing by Rs. 100/-

హరిజన వెనుకబడిన కాలనీలో గల బొందలు పూడ్చే దానిలో పై ఫ్రెడ్ నిర్మాణములో కల అవినీతి అక్రమాల పక్షపాత వైఖరికి నిరసనగా.

Demand No. XXIII URBAN DEVELOPMENT Rs. 59,01,37,800 -

Sri M. Baga Reddy :— Sir, I beg move :

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

a) For not executing the betterment works in Urban areas.

b) For not making speedy masterplan for urban cities.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

a) for not providing adequate funds to complete the protected water supply scheme for Guntur Town.

b) for failure of Government in supplying adequate drinking water to the population of Guntur Town.

c) for not providing adequate funds for drinking water to all the Municipalities in the State.

Sri Baddam Balreddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములో మెహదిపట్నం నుండి గుడ్డి మల్కాపురం వైయా కార్వాన్ వరకు రోడ్డు ఇరువైపులా వెడల్పు చేయలేకపోయిన దానికి నిరసనగా.

To reduce the alltoment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములో పురానాపూల్ నుండి గోల్‌కొండ వరకు రోడ్డు కిరువైపుల వెడల్పు చేయలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని ఫీవర్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న నల్లకుంటలోని బొక్కల ఫ్యాక్టరీని ఇంతవరకూ మార్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని పరిశుభ్రతను ఎం. సి. హెచ్. వారు కాపాడలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని అన్ని ఎం. సి. హెచ్. వార్డులలో వార్డు ఆఫీసులను అభివృద్ధి పరచి అత్యవసర పనులు చేయడానికి స్టాఫ్‌ను పెంచకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని ముఖ్యముగా పాత పట్టణంలో ఇరుకు రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమాన్ని మందకొడిగా జరుపుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములోని మురికి వాడలను, హరిజన వాడలను, గిరిజన వాడలను స్లం ఏరియాలుగా గుర్తించనందుకు నిరసనగా.

To reduee the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములోని ప్రతి స్లం ఏరియాలోనూ కమ్యూనిటి హాలు, రీడింగ్ రూంలను నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని లంగర్‌హవుజ్‌లో హైస్కూలును రాష్ట్ర ప్రభుత్వము చేపట్టి ఇంత వరకూ నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములో రహింపురా అప్పర్ ప్రయిమరీ స్కూలును హైస్కూలు వరకు పొడిగించి స్వంత భవనమును నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/ for Urban Development by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములోని మెహదిపట్నంలోని సంతోష్ కాలనిలో గ్రంధాలయం నిర్మించుటకై వారికి నిధులు శాంక్షన్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములో జాంసింగ్ దేవాలయమును ఖూ అక్రమాల నుండి రక్షించి జాంసింగ్ కాంప్లెక్స్‌గా ఇంత వరకూ నిర్మించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములోని ప్రతి చిన్న చిన్న బీద ప్రజల వాడలలో హరిజన వాడలో, గిరిజన వాడలలలో, అన్ని స్లం ఏరియాలలో కనీసం త్రాగడానికి నీరు అందించేందుకు గాను కుళాయిలను ఏర్పాటుచేయ పని ఇంత వరకు పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములోని ప్రతి బస్తీలోనూ త్రాగడానికి నీటి కోసం మెయిన్ పైప్‌లైన్స్ ఇంతవరకు పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములోని ప్రతి బస్తీలోనూ డ్రయినేజ్ పైప్‌లైన్స్‌లను ఇంత వరకూ పూర్తిచేయని కారణంచేత నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములోని ప్రతి బస్తీలో విధిదీపములను ఇంతవరకూ వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములోని వార్డ్ నెం. 12ను కుతీకుతుబ్‌షా బోర్డు అధ్వర్యంలో ఇంతవరకూ చేర్చుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని రామనగర్‌లోని నాలా కాజ్‌వేను బ్రిడ్జిగా నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని డ్రయినేజి లైన్స్‌ను డూప్లికేట్ లైన్స్‌గా ఇంతవరకూ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని ఆబిడ్స్‌లో ఎం. సి. హెచ్. పార్కింగ్ చార్జెస్‌ను వేయడం వలన నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని వర్షం నీటిని సాఫీగా పోవడానికి ఎస్. డబ్ల్యు డ్రెయిన్‌లను ఆయా ప్రాంతాలకు సరిపోయే విధంగా నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని ఎం. సి. హెచ్. ఎన్నికలను ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని పాత పట్టణంలోని స్లం ఏరియాలలో ఉన్న ఎం. సి. హెచ్. కాలనీ ఓవర్‌హెడ్ నీళ్ళ ట్యాంకులను వాడటానికి ఇంత వరకూ బాగుచేసి అందించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs, 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని టవున్ ప్లానింగ్ ఎం. సి. హెచ్. వారు స్లం ఏరియాలలో మరియు పాత బస్తిలలో సక్రమంగా వారికి పర్మిషన్ ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని కార్వాన్ నియోజక వర్గములోని మంగళహాట్ నుండి వయా గంగాబేళా మరియు నటరాజ్ నగర్ నుండి టప్పాచబుత్రా వరకు వెడల్పు రోడ్డును ఇంతవరకూ ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదు నగరంలోని లంగర్‌హవుజ్ ట్యాంకును వుద్యానవనముగానైనా స్టేడియంగానైనా ఇంతవరకు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని కట్టాతలాబ్‌లోని టూ ఆక్రమదారులను ఆరికట్టనందు వలన ఆక్రమముగా ఇండ్లు కట్టినందున వాటిని ఇంతవరకూ ఎం. సి. హెచ్. వారు తొలగించ నందున నిరసనగా.

To reduce the allotment of Rs. 59,01,37,800 - for Urban Development by Rs. 100/-

హైదరాబాదులోని చార్మినార్ నుండి ఫలక్‌నూమా వరకు రెండు సైపులా రోడ్డు వెడల్పు పని ఇంకా పరకూ పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

హైదరాబాదు నగరంలో దక్షాత్రేయ కాలని ఆసిఫ్‌నగర్‌లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును ఇంకా వరకు ఆగియున్న పని పూర్తి చేయనందుకు నిరసనగా.

Sri P. Venkatapathi :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

గుంటూరు జిల్లా నత్తెనపల్లి మునిసిపాలిటీ మంచినీటి నప్లయి పథకాన్ని పూర్తి చేయలేక పోయినందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

పట్టణాలలో ఇండ్ల నిర్మాణమునకు ఇవ్వబడే లోన్‌లను నేటి ధరలకనుగుణముగా ఇప్పించనందుకు నిరసనగా.

Sri Md. Amanulla Khah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 59,01,37,800/- for Urban Development by Rs. 100/-

a) Elections of M C H. are not held and no action so far has been taken to hold elections. Out of the income of 29 crores of M. C. H. Rs. 22 crores are spend for salaries, etc.

Demand No. XL Community Development Rs. 158,71,30,000/-

Sri M. Baga Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

a) for delay in executing rural development work.

b) to reduce the allotment of Rs. 158,71,30,000/- for community Development by Rs 100/- for removing the Sarpanchas for political consideration.

Sri N. Raghava Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 158,71,30,000/- for community Development by Rs. 100/-

యాదృచ్ఛిక ఖాళీలైన సమితి ప్రెసిడెంట్ల ఎన్నికలను, జిల్లా ఛైర్మన్ల ఎన్నికలను జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మిర్యాలగూడా నియోజక వర్గం, హుజూర్‌నగర్ తాలూకా అమరవరం నుండి యాతవాకిళ్ల రోడ్డు గత 25 సంవత్సరముల నుండి ఏలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మిర్యాలగూడా నియోజక వర్గం వేములపల్లి నుండి మిర్యాలగూడా గూడెం జాతీయ రహదారి ముఖ్యమైన దైనప్పటికి రోడ్డు రవాణా సంస్థవారు చర్యలు తీసుకోని ఫలితంగా ప్రయాణీకులు లారీలు, బస్సులు కూడా నడవక అనేక ఇబ్బందులు పడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Developmentby Rs. 100/-

మిర్యాలగూడా నియోజక వర్గం గరిడెపల్లి నుండి పొనుగోడు నుండి సూర్యాపేట రోడ్డు నిర్వహణ సక్రమంగా లేదన్నా, పెడచెవిన పెట్టిన ప్రభుత్వ విధానాలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మిర్యాలగూడెం తాలూకా షుగర్ ఫ్యాక్టరీ నుండి రాయినిపాలెం రోడ్డు విషయం అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.158,71,30,000/- for Community Development by Rs. 100/-

మిర్యాలగూడ నియోజకవర్గం నేరేడుచర్ల, కమలాపురం నుండి పెంచికలదిన్నె రోడ్డు నిర్మాణం చేపట్టనందుకు, నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మిర్యాలగూడ నియోజకవర్గం, హుజూర్‌నగర్ తాలూకా, కల్లూరు నుండి పెంచికలదిన్నె లక్ష రూపాయిలుపెట్టి ప్రజలు స్వయంగా రోడ్డు వేసుకున్నా, కనీసం పంతెనలు కట్టుకొనుటకు ప్రభుత్వం బాధ్యత తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

హుజూర్‌నగర్ తాలూకా, మల్కాపురం రోడ్డు బ్రిడ్జిని ఒక లక్ష ఖర్చు పెట్టి మిగలా పనిని పూర్తి చేయనందున 10 గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నందుకు నిరసనగా.

Dr. R. Ravindranath Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ తాలూకా, రాయచూరు చౌరస్తాలో పి.డబ్ల్యు. ఎస్. స్కీము ఏర్పాటు చేయనందుకు నిరసనగా. .

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 1/00-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ పట్టణంలో పి.డబ్ల్యు.ఎస్. స్కీము ఏర్పాటు చేయడానికి ఆలస్యం అయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ తాలూకాలో ఎన్నో గ్రామాలలో మునగాల, ఉదండాపురం, బట్లదిన్నె, బొగాపురం, బసవాపురం, భైరవాపురం, కాశీపురం, వేముల వుతాన్‌దొడ్డి, షేక్‌పల్లి, నారికురుపు వ్యాధి ఉన్నందు వల్ల వాటికి ప్రొటెక్టెడ్ వాటర్ స్కీములు యేర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ తాలూకా శ్రీశైలం ప్రాజెక్టు మునక గ్రామాలకు మంచినీటి స్కీములు యేర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ తాలూకా, శాంతినగర్‌లో పి. డబ్ల్యు. ఎస్. స్కీము యేర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ తాలూకాలో శ్రీశైలం మునక గ్రామాలకు అప్రోచ్ రోడ్లు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ తాలూకాలో శ్రీశైలం మునక గ్రామాలలో సివిక్ ఎమినిటీస్, స్త్రీలకు మరుగుదొడ్లు, ఇంటర్నల్ రోడ్లు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ తాలూకాలో నారాయణపూర్, చెన్నిపాడు, గోకుల్‌పాడు, మద్దూరు, ఐడమరుగు, చిన్నఆముదాలపాడు, చిన్నపోతులపాడు, పెద్ద

ఆముదాలపాడు, నక్కలపల్లి, గార్లపాడుకు అప్రోచ్ రోడ్లు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ నియోజకవర్గములో ఎన్నో గ్రామాలలో పంచినీటి కొరత వున్నా, ప్రభుత్వము ఎటువంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri J Venkaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

నెల్లూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు, ఆక్షిత పక్షపాతం, అవినీతితో కూడి వుండుటవల్ల ప్రభుత్వ దృష్టికి తెచ్చి, జిల్లా పరిషత్తు కార్యాలయంలోని అక్రమాలను అరికట్టుటకుగాను.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

నెల్లూరు జిల్లా, పెళ్లకూరు మండలంలోని చెంబేడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో, ఉపాధ్యాయ-సిబ్బందిని, ఉపాధ్యాయేతర సిబ్బందిని నియమించని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs, 100/-

రాష్ట్రంలోని అన్ని పంచాయతీలలోని, ఖాళీలు ఏర్పడ్డ స్థానాలను భర్తీచేయని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

రాష్ట్రంలో అనేక గ్రామాల్లో, త్రాగు నీటి సమస్యను పరిష్కరించడంలో విఫలమైనందున, ప్రత్యేకించి కృష్ణా జిల్లా, నిడుమోలు నియోజకవర్గం, వల్లపల్లి మండలం, వాడపాళెం, భవానీపురం, సత్యనారాయణపురం, వెంకటదుర్గాంబపురం గ్రామాల ప్రజలకు శాశ్వత త్రాగునీటి వసతి కల్పించని ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

Sri Baddam Bal Reddy :— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

పరకాల నియోజక వర్గములో చెన్నాపూర్ నుండి రేగొండ గ్రామములో పి.డబ్ల్యు.డి. రోడ్ రిపేరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

పరకాల నియోజక వర్గములో పరకాల నుండి మొగుళ్ళపల్లి వరకు గల జిల్లా పరిషత్ రోడ్‌ను పి.డబ్ల్యు.డి.గా మార్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

పరకాల నియోజక వర్గములోని పరకాల టౌన్‌లో అడిషనల్ వాటర్ ట్యాంకు నిర్మాణం ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Sri P. Venkatapathi :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

పంచాయతీ సమితుల ఖాళీలకు ఎన్నికలు జరుపనందుకు నిరసనగా.

Sri D. C innamallaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs 158,71,30,000/- for Community Development by Rs. 100/-

కొత్తపల్లి హైదరాబాద్ పి. డబ్ల్యు. డి. రోడ్ నుండి హుస్నాబాద్ వరకు గల జిల్లాపరిషత్ రోడ్‌ను పి.డబ్ల్యు డి.వారు తీసుకోవాలని కోరినా తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

ఇందుర్తి నియోజక వర్గములో 31 గ్రామాలలో మంచినీటి శాశ్వత పథకాలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,71,30,000/- for Community Development by Rs. 100/-

ఇందుర్తి శాశ్వత మంచినీటి సరఫరా పూర్తి చేయలేనందుకు నిరసనగా.

Chairman :— Cut Motions moved.

NON-OFFICIAL RESOLUTION :

re : Rejection of the Proposals of the State Government for setting up Heavy Industries such as Railway Coach Factory, Atomic power plant etc.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, నేను సమయం ఎక్కువగా తీసుకోను. మన రాష్ట్రంలో చాల ప్రధానమైనటువంటి కోచ్ ఫ్యాక్టరీ, ఆయుధ కర్మాగారము, అణువిద్యుత్ కర్మాగారము లాంటి మనుళికమైనటువంటి భారీ పరిశ్రమలు ఉద్యోగ అవకాశాలు కల్పించుకో గలిగేటటువంటి పరిశ్రమలు చాలా కాలముగా అనేక దశాబ్దాల నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇక్కడ ప్రజలకు వాగ్దానం చేసినటువంటి పరిశ్రమలు వాటి గురించి కాలము వచ్చిన కొద్ది చేస్తాము చేస్తాము అని చెప్పి తీరా సమయానికి వాటిని ఇక్కడ నుంచి తరలించినట్లు వార్తలు రావడమే కాదు తరలించివేశారు.

మరి కోచ్ ఫ్యాక్టరీని పంజాబులో నిర్ణయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కోచ్ ఫ్యాక్టరీని పంజాబులో ఏర్పాటు చేసినందుకు నా అభ్యంతరం తెల్పడానికి మా ఉద్దేశము కానే కాదు. కాని దానికి సంబంధించి మొదట వరంగల్లులో పెడతామని సర్వేలు ఎస్టిమేటులు చేసిన తరువాత పార్లమెంటులో కూడా వచ్చిన తరువాత అమాంతంగా దానిని మార్చి పంజాబులో పెట్టడం అంటే ప్రత్యామ్నాయంగా కోచ్ ఫ్యాక్టరీని యిక్కడ ఏర్పాటు చేస్తారా? ఇంకా ఏదయినా దానికి సంబంధించి నటువంటిది ఏర్పాటు చేస్తారా? అది ఏమీ చేయకుండా యీ రాష్ట్రంలో వరంగల్లు ప్రాంతంలో ఇచ్చినటువంటి వాగ్దానాన్ని అమాంతంగా తిరస్కరించడం ఇక్కడ యీ రాష్ట్ర ప్రభుత్వంపట్లనో లేక యీ రాష్ట్ర ప్రజలపట్లనో ఒక సరిఅయిన చూపు లేకుండా అంత బాధ్యతగా వ్యవహరించినట్లు కనబడడంలేదు, కేంద్ర ప్రభుత్వం. కాబట్టి మన రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉంది, మనం ఇప్పుడు నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకో లేకుండా వున్నాము. రాష్ట్ర అభివృద్ధికి మనం ఏమి ప్రణాళికలు పెట్టుకున్నా సాధ్యం కావడంలేదు అని తెలిసినప్పటికిని యిటువంటివి జరుగుతున్నాయి అంటే దానికి కారణం కేంద్ర ప్రభుత్వం కొన్ని రాజకీయ కారణాలు దృష్టిలో పెట్టుకుని కొన్ని రాజకీయ అవసరాలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు చేస్తున్నారు గాని సమతూకము అయినటువంటి పారిశ్రామికాభివృద్ధి యావత్తు భారతదేశంలో సాగించే పద్ధతిలో లేదని మనవి చేస్తున్నాను. అధ్యక్ష, కేంద్ర ప్రభుత్వం ఈ పారిశ్రామికాభివృద్ధి పట్ల ఒక సమతూకమైన అభివృద్ధిచేసే దృష్టి లేకపోవడం వల్లనే ఇటు అస్సాములో అయితేనేమి మరి ఈశాన్య ప్రాంతంలో అయితేనేమి పంజాబులో అయితేనేమి అనేక సమస్యలు ఉందయించడం ఆ సమస్యలు పరిష్కరించలేకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సతమతము కావడం, అవి తిరిగి రాజకీయ స్వరూపాన్ని తీసుకోవడం, రాజకీయ స్వరూపాన్ని తీసుకుని శాంతి భద్రతలకు ప్రమాదాలు ఏర్పడి కొన్ని వందల ప్రాణాలు పోయిన తరువాత మేల్కొని సమస్యను పరిష్కరించే టటువంటి వైఖరి కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రము సరి అయినది కాదు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ని కూడా ఒక రాష్ట్రం అని వ్యవసాయక రాష్ట్రం అయినప్పటికి ఇక్కడ పారిశ్రామికాభివృద్ధి చాలా అవసరం అని గమనించాలి. ఈనాడు 25లక్షల మంది ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో ఉద్యోగాలు లేకుండా రాష్ట్ర వ్యాపితంగా ఉన్నవారికి ఉద్యోగాలు కల్పించేటటువంటి కుటీరపరిశ్రమలు మిగతా పరిశ్రమలు ఏర్పాటు చేసేటటువంటి అత్యవసరం ఉన్న దాన్ని ప్రభుత్వము, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రణాళికా ప్రకారం తలపెట్టినటువంటి కార్యక్రమాలను అమలుపరచక పోవడంవల్ల యీ రాష్ట్రాన్ని వెనుకబడిన రాష్ట్రంగా ఉంచుతూ మరి కొన్నాళ్ళ తరువాత యీ రాష్ట్ర ప్రజలు కూడా రాష్ట్రంలో ఉన్న రాజకీయ శక్తులు

కూడా కేంద్ర ప్రభుత్వం పైన ద్వజం ఎత్తి మీరు మమ్ముల నవిత తల్లి చూపు చూస్తు న్నారు అని మా పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు అని మాకు చేసిన వాగ్దానాలను భంగపరుస్తున్నారు అని కఠినమైన భాషలో మాట్లాడి తగిన విధంగా ఎదిరించవలసినటు వంటి పరిస్థితికి రాకతప్పదు. కాబట్టే నేను ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వానికి మరొక సారి హెచ్చరిక కూడా చేస్తున్నాను. మీరు ఏ వాగ్దానాలు చేస్తున్నారో దేనిని గురించి అయితే రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలకు నమ్మకం కల్పించినారో వాటిని ఖచ్చితంగా గౌరవించి అమలుపరచడానికి పూనుకోవాలే గాని తీరా సమయానికి ఎత్తివేసే పద్ధతి నిజంగా రాష్ట్రాభివృద్ధికి సంకెళ్ళు వేయడం అవుతుంది. రాష్ట్ర ప్రజల మనస్సులో కేంద్రం పట్ల దురభిప్రాయాన్ని కల్పించే పద్ధతికి దారి తీసినవారు అవుతారు కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే యీ సవరణ చేయాలి. అందుకే నేను యిచ్చిన సవరణలు దృష్టికి తెస్తాను. రాష్ట్రములో ఖనిజ వనరులు వున్నాయి. ఆ వనరులు అన్నిటిని కూడా సద్వినియోగం చేసి రాష్ట్రములో సమతుల్యము అయినటువంటి పారిశ్రామి కాభివృద్ధిని చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం తగు వనరులు కేటాయించాలని రాష్ట్ర ప్రభు త్వంతో సహకరించాలని ఈ రాష్ట్రంలో నిరుద్యోగతను తొలగించడానికి పారిశ్రామికాభి వృద్ధిలో యీ రాష్ట్రాన్ని కూడా దానికి తగిన స్థానంలో తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం తగిన కృషి వెంటనే చేయాలి అని నేను మనవి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇదివరకు వాగ్దానం భంగం చేసినందుకు ఒక విధమైనటువంటి ఖండన ఒక విధమైనటు వంటి కేంద్రప్రభుత్వ పై ఖరిపట్ల ఒక విమర్శను తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాలిరెడ్డి :— అధ్యక్ష, ఈనాడు మన రాష్ట్రంలో నిజంగా నిరుద్యోగ సమస్యను రూపుమాపడం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత తలపెట్టినప్పటికి కూడా, గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వానికి యిచ్చి నటువంటి హామీలు కోచ్ ఫ్యాక్టరీగాని, అణువిద్యుత్ కేంద్రం గాని ఆర్డినెన్సు ఫ్యాక్టరీ విషయంలో గాని డిఫెన్సు విషయంలో గాని కేంద్ర ప్రభుత్వం ఆనాడు ఇచ్చినటువంటి వాగ్దానాలను ఇచ్చినటువంటి ప్రాజెక్టులను సక్రమంగా జరుపుకోకుండా ఎప్పటి కప్పుడు మార్చడానికి ప్రయత్నం చేయడం యీనాడు కాంగ్రెసు ప్రభుత్వం రాష్ట్రంలో లేనందువల్ల చేస్తు న్నటువంటి అన్యాయం ఏమో అనిపిస్తుంది. నిజంగా ఆర్డినెన్సు ఫ్యాక్టరీ విషయంలో వటాన్ చెరువు మెదక్ డిస్ట్రిక్టులో వున్నది కాబట్టి మరి ఇక్కడ ఆర్డినెన్సు ఫ్యాక్టరీ విషయం వచ్చినప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వము వాళ్ళకు సాంకేతికంగా భూమి విష యములో గాని లేకపోతే ఏనరుల విషయంలో గాని సదుపాయాలు కల్పించినప్పటికి కూడా యీ ఆర్డినెన్సు ఫ్యాక్టరీని పని చేయించడానికిగాను కేంద్ర ప్రభుత్వము ఎందుకు

వెనుకంజ వేస్తుందో అర్థము కావడంలేదు. ఆ రోజులలో శ్రీమతి ఇందిరా గాంధి యినాడు శ్రీ రాజీవ్ గాంధి మన ప్రధానులుగా వున్నప్పుడు కూడా యీ ఆర్డినెన్సు విషయంలో తగినంత శ్రద్ధ కేంద్ర ప్రభుత్వం చూపించలేదు. అదేవిధంగా పంజాబులో జరుగుతున్నటువంటి సంఘటనలు దృష్టిలో పెట్టుకుని ఖాజీపేటలో పెట్టవలసినటువంటి కోచ్ ఫ్యాక్టరీని తరలించే ప్రయత్నం చేస్తున్నదా? అది కూడా మనకు అర్థం కావడం లేదు. అంచే మనం కూడా ఆందోళన చేస్తేగాని కేంద్ర ప్రభుత్వం మనకు ఇచ్చిన 12-30 p.m
హామీలను సక్రమంగా అమలు చేయదేమోనన్న అనుమానం కలుగుతోంది. జాతీయ సమైక్యతను కాపాడాలనీ, శాంతియుతంగా వుండాలనే అభిప్రాయం మనకు ఉన్నప్పటికీ యీ ఫ్యాక్టరీల విషయంలో కేంద్ర ప్రభుత్వం యీ విధంగా ఎందుకు చేస్తోంది? మన పార్లమెంటు సభ్యులు బృందాలుగా వెళ్ళి కేంద్ర ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసినా మనకు సరియైన సమాధానం లభించడంలేదు. అందువల్ల బుచ్చయ్యచౌదరిగారు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తున్నాను. మన రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపాలంచే ఇలాంటి భారీ పరిశ్రమలు ఎంతైనా ఆవసరమని ఘంటాపథంగా చెపుతున్నాను. ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలలో పేర్లు నమోదు చేసుకొన్న హరిజనులు, గిరిజనులవంటి బలహీన వర్గాల నిరుద్యోగులకు సైతం 10 సంవత్సరాలు దాటినా ఉద్యోగాలు దొరకడం లేదు. ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? మనకు ఈ విధంగా ఎందుకు అన్యాయం జరగాలి? ఇది ఎంతకాలం కొనసాగుతుంది? అందువల్ల నేను మనవి చేసేది ఏమిటంచే అన్ని పార్టీలవారూ పార్టీ విభేదాలను మరచిపోయి సమైక్యంగా మన రాష్ట్రంలో యేర్పాటు చేయవలసిన పరిశ్రమలను త్వరలో పూర్తి చేయడానికి కేంద్రంపై వత్తిడి తేవలసిన అవసరం వుంది. విశాఖ ఉక్కు– ఫ్యాక్టరీ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం విపరీతమైన జాప్యం చేయడం చూస్తే ఆ ఫ్యాక్టరీని కూడా మార్చే ప్రయత్నం చేస్తోందా అని అనిపిస్తోంది. అందువల్ల మనకు వాగ్దానం చేసిన ఫ్యాక్టరీల యేర్పాటుకూ, నిర్మాణంలోవున్న ఫ్యాక్టరీలను పూర్తి చేయడానికీ ప్రయత్నం చేయాలి. అందుకు యీ రిజల్యూషన్‌ను పాస్ చేయవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో పరిశ్రమల యేర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన తన వంతు పనులను పూర్తి చేయాలని కోరుతూ యీ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. గోపాలకృష్ణ :— అధ్యక్షా, ఈనాడు మిత్రులు బుచ్చయ్యచౌదరిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరిపట్ల ఆందోళన కూడా వ్యక్తపరుస్తున్నాను. అందుకు కారణం వారు చూపిస్తున్న వివక్షతా

వ్యక్పధం చేశ సమైక్యతకూ, సమగ్రతకూ హాని కలిగించే పరిస్థితి కల్పిస్తుందని కూడ తెలియజేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో విప్లవాత్మకమైన రాజకీయ మార్పులు రావడానికి గల కారణం ఏమిటని ఒకసారి పరిశీలిస్తే మన రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్న భావం ప్రజల మనసులలో నాటుకుపోవడంవల్లనే యిలాంటి రాజకీయ మార్పులు రావడం, కాంగ్రెసు పార్టీని రాష్ట్రంలో నుంచి పూర్తిగా తుడిచి పెట్టడం కూడా జరిగిందని మనకు తెలుసు. ఈ మధ్య మనం పోగొట్టుకొనే పరిస్థితి వున్న ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గానీ, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ గానీ–అంటే ఆనాడు ప్రధానమంత్రిగారు వచ్చి వాగ్దానం చేసిన యిలాంటి ఫ్యాక్టరీలనే తరలించే పరిస్థితిపట్ల రాష్ట్ర ప్రభుత్వమూ, ప్రజలూ ఎంతో ఆందోళన చెందుతున్నారన్న విషయం కేంద్ర ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అట్లాగే అటమిక్ థర్మల్ ప్రాజెక్టు యేర్పాటుకు అన్ని రకాల మన రాష్ట్రం అనువైనదని చెబుతున్నప్పటికీ దానిని పంజాబ్‌కో, మరో రాష్ట్రానికో ఏర్పరించడానికి ప్రయత్నించడం విచారకరమైన విషయం. అదే విధంగా మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టవలసిన పెద్ద పెద్ద కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు కాకినాడ పోర్ట్‌ను మేజర్ పోర్ట్‌గా అభివృద్ధి చేయవలసి ఉంది. కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపట్టడానికి ముందే బడ్జెట్ ఎలొకేషన్ చేస్తుంది. కాని గత 10, 15 సంవత్సరాలుగా మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఏమైనా ప్రాజెక్టులు చేపట్టిందా అంటే ఏమీ లేదనే చెప్పాలి. మన రాష్ట్రంలో నేవల్ ట్రెయినింగ్ కేంప్సుగానీ, ఎయిర్ ఫోర్స్ ట్రెయినింగ్ కేంప్సుగానీ, ఇతర కార్యక్రమాలుగానీ చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వము ఎలాంటి ప్రయత్నమూ చేయడం లేదు. ఇతర రాష్ట్రాలలో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది తప్ప మన రాష్ట్ర పురోభివృద్ధికి ఎలాంటి ప్రయత్నమూ చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వంయొక్క ఇలాంటి దృక్పధం వల్ల మనం చాలా నష్టపోతున్నాం కాబట్టి కేంద్ర ప్రభుత్వానికి మన ఆందోళనను తెలియజేయవలసిన అవసరం ఉంది. అవసరమైతే ఆందోళన చేసి అయినా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి మన హక్కులను పరిరక్షించుకొని, మనకు రావలసిన ప్రాజెక్టులను రాబట్టుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తూ యీ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు) :— అధ్యక్షా, మిత్రులు బుచ్చయ్యచౌదరి గారు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రం వ్యవసాయికంగా గానీ, పారిశ్రామికంగా గానీ – అన్ని రంగాలలో కూడా

వెనుకబడి పోవలసిన పరిస్థితికి వచ్చింది. ఆంధ్ర రాష్ట్రం పంటలకు ఇల్లు తిండిపెట్టేది, ఆహార ధాన్యాలకు నిలయమైందన్న పేరు కూడా యీ రోజు వెనుకబడిపోయింది. అందుకు కారణం మన రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్న పక్షపాత వైఖరి అనండి, సవతితల్లి ప్రేమ అనండి లేక చిన్న చూపు అనండి – ఈ కారణంగానే మన రాష్ట్రం వెనుకబడిపోతున్నదని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచే పంజాబులో భాక్రానంగల్ ప్రాజెక్టును నిర్మించడం జరిగింది, కాని మన రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టు నిర్మాణానికి కూడా కేంద్రం తగినంత సహాయం చేయలేదు. మన రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి అన్ని విధాలైన అవకాశాలు ఉన్నప్పటికీ ప్రణాళికా సంఘంద్వారాగానీ, యితరత్రాగానీ కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మన రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సరైన ప్రయత్నం జరుపలేదు. విశాఖ పట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తే భవిష్యత్తులో చౌకగా ఉక్కు లభ్యమయ్యే అవకాశం గానీ, ఎగుమతికిగానీ అవకాశంఉంటుందని ప్రాజెక్టు రిపోర్టు వచ్చినప్పటికీ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నామమాత్రపు ఫ్యాక్టరీగానే కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అది కూడా పూర్తి కావడానికి ఇంకా 10 ఏళ్ళు పడుతుందో, 15 ఏళ్ళు పడుతుందో చెప్పలేని పరిస్థితి ఉంది. దాని కెపాసిటీ మేరకు ఉక్కు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి చాలా దీర్ఘకాలం పట్టేటట్టుగా ఉంది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీగానీ, యితర ప్రాజెక్టులుగానీ రాకుండా పోవడానికి గల ముఖ్యకారణం ఆంధ్ర రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరేనని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ఆంధ్రులను ఒక రకంగా చిన్నబుచ్చే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం కల్పించడం వల్లే కేంద్రంలో అధికారంలోవున్న పార్టీపట్ల ఆంధ్ర ప్రజలు విముఖంగావుండి రాష్ట్రంలో ఆ పార్టీని ఓడించడానికి ముందుకు వచ్చారన్న విషయం కేంద్రప్రభుత్వం గుర్తించినట్టు లేదని మనవి చేస్తున్నాను. ఈనాటికి కూడా కేంద్ర ప్రభుత్వం గుర్తించినట్లుగా లేదని నేను మనవి చేస్తున్నాను. అంతేకాదు యీరోజు ఎక్కడ అయితే ప్రజలు పోరాడుతున్నారో అక్కడే ఫ్యాక్టరీలు కేంద్ర ప్రభుత్వం యిస్తున్నది. రెండవది, కేంద్రంలో వుండేటటువంటి ప్రభుత్వం ప్రధానంగా గుత్తపెట్టుబడిదారీ విధానం, టాటా, బిర్లాలు, గోయంకాలకు ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని వారి ఫ్యాక్టరీలకు అనుకూలమైన చోట్ల నిర్ణయించడం జరుగుతున్నది. వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని యీ ఫ్యాక్టరీలు నిర్ణయించడం, ఒకవేళ ప్రణాళికలో వ్రాయబడివుండి లైసెన్సు ఇచ్చినప్పటికి ఆ రకంగా ప్రక్కదారి పట్టడం జరుగుతున్నది. కాబట్టి మేము స్పష్టంగా ఒక ప్రతిపాదన ప్రభుత్వానికి తెలియచేయవలచుకున్నాను. కేవలం అసెంబ్లీలో చర్చ జరిగినంత మాత్రాన ఏదో కాకుండా, కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను

బయట ప్రాంతాలకు తరలించే విధానానికి ఆంధ్రులు నిరసన తెలియచేయడానికి ఒక రోజు బందుకు పిలుపు యివ్వాలని, దీనికి యితర రాజకీయ పక్షాలతో కూడా కలిపి యీ రాష్ట్ర ప్రభుత్వం ఆ రకంగా పిలుపునిచ్చి దీన్ని కేంద్ర ప్రభుత్వం యొక్క దృష్టికి తీసుకురావాలని ఆ రకంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తూ ఆ రకంగా ప్రభుత్వం తీసుకోవాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి..రంగారావు :— అధ్యక్ష, మన బుచ్చయ్య చౌదరిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ యిపుడు రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పరిస్థితులు కేంద్రం వారు మనలను ఏ విధంగా చేస్తున్నారో కొన్ని విషయాలు మనం చర్చలోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనిలో పార్టీతోకాని, గ్రూపు ముఠాలతోకాని నిమిత్తం లేదు. మొత్తం 6 కోట్ల ప్రజానీకానికి సంబంధించిన సమస్యలను అన్ని పార్టీలవారు కూడా బలపరుస్తారనే ఆశ నాకు వుంది. విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ కొరకు ఎన్నో త్యాగాలు చేశాము. ఎంతో మంది బలిదానం అయ్యారు. ఎంతో మంది విద్యార్థులు తుపాకులకు గురి అయ్యారు. ఇది అందరికి తెలిసిన విషయమే ఎన్నో త్యాగాల ఫలితంగా మనం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తెచ్చుకున్న తరువాత దాని పరిస్థితి ఏమిటో యీ రోజు జరిగిన చర్చలోనే మనకు ఒక సంగతి పూర్తిగా అర్థం అయింది. అందువల్ల ఈ పరిస్థితులను మన దాటి ముందుకు పోవాలి. ఈ నిరంకుశాన్ని అడ్డుకోవాలి. ఈ రోజుల్లో రాడికల్స్ యొక్క ఆట కట్టించాలంటే మనం ప్రజాస్వామికంగా అభివృద్ధి తీసుకువచ్చి విప్లవాత్మకమైన మార్పులు లేకపోయినట్లయితే యీ దేశంలో అరాచకత్వం తప్పదనే సంగతి గుర్తించాలని నేను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఈ విధంగానే నిన్నగాక మొన్న వాగ్దానం చేసి ఏవిధంగాను మన ప్రభుత్వాన్ని కూడా ఆలోచించకుండా ఏమి ఖాతరు చేయకుండా ఖాజీపేట నుంచి తీసుకెళ్ళి పంజాబులో కోచ్ ఫ్యాక్టరీ పెట్టడం చాలా విచారకరమైన విషయమని నేను వేరుగా చెప్పనక్కరలేదు. అంతేకాదు మనకున్న విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం మూడు ఓడ రేవులు వున్నాయి. విశాఖపట్నం ఓడరేవు ఎలా వుందో యీ రోజు పేపరులో కూడా విన్న మొన్న చదివే వుంటారు. కొన్ని వేల టన్నులు అక్కడ చెడిపోయి దిగుమతి కాకుండా వుంది. అనేక విధాలైన లోపాలు మన విశాఖపట్నం రేవులో వున్నాయి. అదేవిధంగా కాకినాడ రేవు అభివృద్ధి చేస్తే, విశాఖపట్నం రేవు వద్ద డెమరైజేషన్ తప్పుకోవచ్చును. అందువల్ల కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా లాభం కలుగుతుంది, అనేకమైన ప్రణాళికలు, అనేక రిపోర్టులు మనకు వున్నాయి. కాని యీ రోజు వరకు సెంట్రల్ గవర్నమెంటు వారు యీ కాకినాడ రేవును కేంద్రం స్వాధీనంలోకి తీసుకొనేది లేదు. 7 కోట్ల

రూపాయల అడ్‌హాక్ గ్రాంటు యిస్తామని చెప్పి కూడా యివ్వడం జరగలేదు. ఈ మంచిలీపట్నం రేవు సంగతి చెప్పనక్కరలేదు. సర్వం కోల్పోయింది. మన ఆంధ్ర రాష్ట్రంలో వనరులు, భారతదేశానికి ఉపయోగపడే ఓడరేవులు వుండి సరిగా సద్వినియోగపరచి, ఉపయోగించకుండా మనకు ఏవిధంగా సహకారం ఆందించకుండా, మూలపడవేసే పరిస్థితి కలుగ చేస్తున్నారు. అందుకు ఉదాహరణ మచిలీపట్నం ఓడరేవు. ఈ కేంద్రప్రభుత్వంయొక్క దృష్టిని మన ప్రాంతానికి మన ఆంధ్రదేశంలో వుండే వనరుల వైపు మళ్ళించడంకోసం మనం ఏమి చేయాలనేది మేధావులతో, రాజకీయ పార్టీ నాయకులతో పునరాలోచన చేయాలని యీ సభ నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా, రైళ్ళు లైన్లు చూసినట్లయితే గుంటూరు నుంచి అనంటపురం వెళ్ళాలంటే రాయలసీమలో ఇండస్ట్రీస్ పెట్టుకోవాలంటే బ్రాడ్ గేజ్ కావాలి. అది జరగలేదు. సరాసరి అక్కడ రైలులో సరుకులు ఎత్తితే బందరు వద్ద దించడం కాని, కాకినాడలో దించడం కాని, విశాఖపట్నంలో దించడంకాని వీలులేదు. ఈ విధంగా అనేకమైన యిక్కట్లకు లోను అవుతుంది. ఈ బ్రాడ్‌గేజ్‌ను కూడా మార్పు చేయాలంటే ఒక విధమైన ఒత్తిడి తేవాలని ముందు చెప్పారు మిత్రులు. మనం ఏదో ఒక రోజు బందు పిలుపు యివ్వవలసిన అవసరం వుంది. అంతా రాజకీయ నాయకులతో ఆలోచన చేయాలి. ఏ ఒక్క పార్టీకి సంబంధించింది కాదు. ప్రత్యేకంగా తెలుగుదేశం చేయాలని కాని, కాంగ్రెసువారు చేయాలని కాని కాదు నా అభిప్రాయం. కాంగ్రెసు కానివ్వండి లేదా, తెలుగుదేశం, కమ్యూనిస్టు, పొలిటికల్ పార్టీలు ప్రజల అభ్యున్నతి కోరుతున్నాయి కాబట్టి ఈ పార్టీలు మన ఆంధ్రదేశంలో వుండే ప్రజలందరికి అభ్యున్నతి కోరుతున్నప్పుడు అందరూ ఒత్తిడి తీసుకొని వచ్చినప్పుడే కేంద్ర ప్రభుత్వం యొక్క దృష్టిని మళ్ళించగలం గాని ఎవరికి వారు సంగీతాలు పాడినట్లయితే ఏమి ప్రయోజనం వుండదని నేను తమద్వారా మనవి చేస్తున్నాను. ఇంకో కారణం కూడా వుందని అభిప్రాయపడుతున్నాను. సెంట్రల్ గవర్నమెంటు యొక్క పరిపాలనా విధానం పెట్టుబడిదారి విధానంగాని, అది చెప్పేటటువంటి సోషలిస్టు విధానంగాని, ప్రజాస్వామ్యంలో విధానంగాని వారు అనుసరిస్తున్నారని అనుకోవడం లేదు. ఎక్కడ అయితే అనుకూలమైన వాతావరణం ఉన్నదో అక్కడకే పోతున్నారు. ఎక్కడ అయితే పెద్ద ప్రజానీకం వుందో ఎక్కడ అయితే అవసరం కలిగివుందో అక్కడికి దృష్టి కేంద్రీకరించి కార్యక్రమాలను తీసుకుని వారికి పని కల్పించే విధానం గురించి సెంట్రల్ గవర్నమెంటు యొక్క దృష్టిని మళ్ళించడానికి ప్రజా ఉప్యగాయి కావాలి తప్ప యింకే విధంగా మళ్ళించలేమని నేను అభిప్రాయపడుతున్నాను. అందరం కూడా ఒక టైమ్ నిర్ణయం తీసుకుని రాజకీయ పక్షాలన్నీ

ఒక చోట పూర్తిని సమీక్షించుకుని ఒక నిర్ణయాన్ని తీసుకుని సెంట్రల్ గవర్నమెంటు మీద నిరసన ఒత్తిడి తీసుకొచ్చి మన అవసరాలు తీర్చుకొనే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని తమద్వారా మనవిచేస్తూ, యీ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— అధ్యక్ష, శ్రీ బుచ్చయ్యచౌదరిగారు ప్రవేశ పెట్టిన అనధికార తీర్మానాన్ని సమర్థిస్తూ, యీనాడు యీ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన తెలుపుతున్నాను. ఒక వైపు మన రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి వున్నందున అలాగే, రోజు రోజుకు కేంద్రంలో తీవ్రం అవుతున్నటువంటి యీ నిరంకుశత్వం వలన అలాగే ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి ఏర్పడిన యిబ్బందులు పీటన్నిటిని అధిగమించడానికి మన రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ విధంగా ఆయుధ కర్మాగార నిర్మాణం, రైలు పెట్టెల కర్మాగారం, అణువిద్యుత్ కేంద్రం ఇతర రాష్ట్రాలకు తరలించేటటువంటి ప్రతిపాదనకు నా నిరసన వ్యక్తం చేస్తున్నాను. ముఖ్యంగా రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే యీ అణువిద్యుత్ కేంద్రం యెంతో ఉపయోగపడుతుంది. అది మన రాష్ట్రంలో, మన ఆంధ్రులు అయినటువంటి ప్రముఖ శాస్త్రవేత్త ఎం.హెచ్.సి. రావు గారు మన నాగార్జున సాగర్‌వద్ద నెలకొల్పడానికి అనువైన స్థలాన్ని సూచిస్తూ ఆయన కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టు సమర్పించినప్పటికీ, దీనిని కేంద్ర ప్రభుత్వం నాగార్జున సాగర్‌వద్ద నెలకొల్పకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడం ఎంతైనా శోచనీయమైన విషయం.

కాబట్టి ఇలాంటి కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన తెలుపుతూ అవకాశం ఇచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— అధ్యక్ష, ప్రప్రథమంగా తమ ద్వారా నేను మనవి చేసేది ఏమిటంటే ఈనాడు దేశంలో నాయకత్వంలో మార్పు వచ్చింది. ప్రైమ్ మినిష్టరుగా క్రొత్తవ్యక్తి, యువకుడు వచ్చాడు. ఒక బ్రాడ్ ప్రిన్సిపుల్స్‌తో బ్రాడ్ అవుట్‌లుక్‌తో అన్ని కార్యక్రమాలను చక్కదిద్దుతున్నాడు అనే ఒక మంచిపేరు దేశ వ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా వచ్చింది. ఆ పరిస్థితులలో ఈరోజు మిత్రులు చౌదరిగారు మూవ్ చేసిన రిజొల్యూషన్‌లో ఒకమాట ఏమిటంటే "అసంతృప్తిని తెలియజేస్తున్నాను" అన్నారు. ఈరోజు వున్నటువంటి పరిస్థితులలో సెంట్రల్, స్టేట్ రిలేషన్‌షిప్ డెలికేట్ యిస్యూ కనుక ఆ విషయంలో మనం వుపయోగించే పదజాలం జాగ్రత్తగా వుండాలి. మనకు యీనాటితో అయిపోలేదు. ముందు

ముందు ఎన్నో కార్యక్రమాలు సెంట్రల్ గవర్నమెంట్‌తో మనం చేసుకోవలసిన అవసరం వుంది. అధ్యక్షా, ఎక్కడికో వెళ్ళనక్కరలేదు మన ముఖ్యమంత్రిగారు మొన్న అసెంబ్లీ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రైమ్ మినిస్టరుగారు వచ్చి నప్పుడు వారిని వుద్దేశించి ఒక మంచి మాట చెప్పారు "మీ విలువైన నాయకత్వంకోసం దేశం అంతా ఎదురు చూస్తోంది" అని సహృదయంతో ఒక మంచి మాట చెప్పారు. సెంట్రల్, స్టేట్ రిలేషన్స్‌ను జాగ్రత్తగా దెబ్బతినకుండా చూసుకోవాలి. రాష్ట్రంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీలు పెట్టే విషయంలో ఎవరికీ రెండవ అభిప్రాయం వుండదు. దాన్ని సాధించుకోవడానికి మంచి మాటలతో మంచిగానే చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి. ఆ విషయంలో అన్ని పార్టీల వారము కలిసి చేద్దాము. దానిలో వారు వీరు అనే విభేదం వుండడానికి అవకాశం లేదని వుండకూడదని మనవి చేస్తున్నాను. దిస్ ఈజ్ ఏ ఫెడరల్ నేషన్. భారతదేశం అంటే ఆంధ్ర రాష్ట్రం ఒక్కటే కాదు. అనేక రాష్ట్రాలు వున్నాయి. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలనూ సమ దృష్టితో చూసి అనేక ఫ్యాక్టరీలు పెట్టవలసిన అవసరం వుంది. అటువంటి పరిస్థితులలో మనమే వున్నట్లయితే మన ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కూడా సమ భావంతో పరిశ్రమలు పెట్టాలని అనుకున్నా అన్ని ప్రాంతాలలో పెట్టలేక పోతున్నాము. కారణం అనేక యిబ్బందులు ఏర్పడడమే. అలాగే కేంద్ర ప్రభుత్వానికి కూడా అనేక ఇబ్బందులు వుండి వుంటాయి. అలాగే మిత్రులు సూచించారు. నాగార్జున సాగర్ ఆటోమాటిక్ ఎనర్జీ ప్రాజెక్టు పోయిందని అంటున్నారు. నాకు తెలిసింది ఏమిటంటే లిస్టులో కన్‌సిడరేషన్‌లో వుంది, పోలేదు అని మనవి చేస్తున్నాను. అలాగే ముణుగూరు దగ్గర సూపర్ థర్మల్ స్టేషన్ వస్తుంది. ఇన్ ఫ్యాక్ట్ మనం అడిగింది సెవెంత్ ఫయివ్ యియర్ ప్లాన్‌లో యిన్‌క్లూడ్ చేయండని. ప్లానింగ్ కమిషన్ వారు 8వ పంచవర్ష ప్రణాళికలో యిన్‌క్లూడ్ చేస్తామని చెప్పారు. ఇది సుమారు 200 మెగావాట్లు ప్రొడ్యూస్ చేసే సూపర్ థర్మల్ స్టేషన్. రెండువేలకోట్ల రూపాయల పెట్టుబడితో 1500 పైబడి ఎంప్లాయ్‌మెంట్ పొటెన్షియాలిటీ క్రియేట్ చేసే సూపర్ థర్మల్ ప్రాజెక్టు మనకు 8వ ప్లాన్‌లో యిన్‌క్లూడ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఆలాగే అల్యూమినియం ప్లాంట్. ఇది బ్రహ్మాండమైన ప్లాంట్. సుమారు నాలుగు ఐదు కోట్ల రూపాయలు ఆవుతుంది. ఇది తూర్పుగోదావరి, విశాఖపట్నం బార్డర్ ప్రాంతంలో వస్తుంది. ఆది ఫస్ట్ మైన్ చింతపల్లి దగ్గర ఓపెన్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. యీ విషయంలో ఒరిస్సా గవర్నమెంట్ ఫస్ట్ ఫేజ్ క్రింద కొంత కార్యక్రమం చేపట్టడం జరిగింది. మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా సెకండ్

ఫేజ్ రావడానికి ఆ కార్యక్రమం చేపట్టిన తరువాత వాక్సినేట్ ఎక్స్‌పోర్టు చేయబడు తున్నది. ఎక్స్‌పోర్టు ప్రారంభించిన తరువాత ఆల్యూమినియం ఫ్యాక్టరీ కన్‌స్ట్రక్షన్ గురించి రష్యన్ గవర్నమెంట్‌తో అగ్రిమెంట్ జరుగబోతున్నది. అల్‌రెడీ దానిగురించి చర్చలు జరుగుతున్నాయి. అలాగే డిఫెన్స్ డిపార్టుమెంట్‌ను తీసుకుంటే కొద్ది రోజుల్లో సోఫిస్టికేటెడ్ మిసైల్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్, కొన్ని వందల కోట్ల రూపాయల విలువ చేసే యూనిట్ హైదరాబాద్, రంగారెడ్డి పరిసర ప్రాంతాలలో రాబోతున్నదని మనవి చేస్తున్నాను. అలాగే విశాఖపట్టణంలో ఇవాళ వున్నటువంటి నావల్ డాక్ మాత్రమే కాకుండా నావల్ డ్రైడాక్ కొన్ని కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాడు ఇండియాలో బాంబేకన్నా టాప్ ప్రయారిటీ ఇచ్చి యీనాడు సబ్‌మెరైన్స్ రిపెయిర్ చేసేటటువంటి డ్రైడాక్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఇంకా అనేక ఫ్యాక్టరీలు యీ రాష్ట్రానికి వచ్చే అవకాశం వుంది కనుక మిత్రులు చౌదరిగారికి మనవి చేసేది ఏమిటంటే యీ పదజాలం కొంత మార్చి ఉపసందర్భం కలిసి ఏకగ్రీవంగా అనేక ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయండని లడుగుదాము. ఆ విధంగా "అసంతృప్తిని తెలియ జేస్తున్నాను" అనే మాటను విత్‌డ్రా చేయాలి అలాగే మనంమాదా విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్‌కు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాటర్ సప్లయ్ చేస్తాము అన్నారు. 1989వ సంవత్సరం నాటికి స్టీల్ ప్లాంట్‌కు వాటర్ సప్లయ్ చేయాలంటే ఏలేరు ప్రాజెక్టుకు రూ. 185 కోట్లు రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఖర్చు చేయవలసి వుంటుంది ఈ సంవత్సరం నుంచి సంవత్సరానికి రూ. 45 కోట్లు ఖర్చుచేస్తే స్టీల్‌ప్లాంట్‌కు నీరు ఇవ్వ గలుగుతాము. కానీ యీ ఏడాది పదిన్నర కోట్ల రూపాయలు మాత్రమే ఇవ్వగలిగాము బడ్జెట్ అలాట్‌మెంట్ చేసిన యీ రూ. 10 1/2 కోట్లలో రూ. 10 కోట్లు కంట్రాక్టర్లకు పే చేయవలసి వున్నది. ఇకపోతే 1985-86 సంవత్సరంలో ఏమాత్రం పని జరుగు తుందనేది నమ్మకం కలగడంలేదు. ఇలాంటి పరిస్థితులలో మనం కేంద్ర ప్రభుత్వం డిఫికలీస్ట్ అర్థం చేసుకొని రాజీవ్‌గాంధీగారి క్రొత్త నాయకత్వంలో "యిన్‌ట్టెడ్ ఆఫ్ రబ్బింగ్ ఆన్ ది రాంగ్ షోల్డర్స్" మనం అంతా కలిసి-మన రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేయడానికి అభ్యంతరం వుండదు కాబట్టి వారు ప్రపోజ్ చేసినటువంటి యీ రిజొల్యూషన్‌ను విత్‌డ్రా చేసి సౌమ్యంగా వుండే పదజాలంతో రిజొల్యూషన్‌ను ప్రపోజ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :— అధ్యక్షి, విత్‌డ్రా చేయడం ఎందుకు ? వారిని ఎమెండ్‌మెంట్స్ సజెస్టు చేయమనండి.

శ్రీ కుడిపూడి ప్రభాకర్‌రావు :— అమెండ్‌మెంట్స్ ప్రపోజ్ చేయగా తిరస్కరించడం జరిగింది. తీర్మానం చదువుతాను. "అవశ్యకమైనట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ సదుపాయాల సన్నిటినీ సమకూర్చటానికి, రాష్ట్రీ ప్రభుత్వం హామీని ఇచ్చినప్పటికీ, రైలుపెట్టెల కర్మాగారం, ఆయుధ కర్మాగారం, అణువిద్యుత్ కర్మాగారం మున్నగు నటువంటి భారీ పరిశ్రమలను నెలకొల్పవలెనను రాష్ట్రీ ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరించిన కేంద్ర ప్రభుత్వ వైఖరిపట్ల" "తిరస్కరించిన" అనే మాట విత్‌డ్రా చేసి ఏకగ్రీవంగా కర్మాగారం పెట్టడానికి కృషి చేద్దామని పెడితే బాగుంటుంది. ఇది ఒక్కటే కాదు, యింకా అనేక విషయాలలో కేంద్ర ప్రభుత్వం దిగ్గరకు వెళ్లవలసి వుంటుంది కనుక యీ ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా కోరుతూ, యీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

డా॥ వి. కేనన్న (గోరంట్ల) :— అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీబుచ్చయ్య చౌదరిగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఈనాడు కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రం మీద సవతితల్లి ప్రేమ చూపుతున్నది. అందువల్ల రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి వున్నది, అనేదే వాస్తవం. మన రాష్ట్రం వ్యవసాయకంగా ఎంత అభివృద్ధి చెందినప్పటికి కేంద్ర ప్రభుత్వం సరియగు నిధులను ఇవ్వకపోవడంవల్ల, ఇస్తామని వాగ్దానం చేసిన ప్రాజెక్టులను కూడా అమలు పరచక పోవడంవల్ల రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడిన విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఇస్తామన్న ప్రాజెక్టులు ఒకటో, రెండో మొదలు పెట్టారు. అవి కూడా సరిగా ఇవ్వవలసిన తీరులో ఇవ్వడంలేదు. కొన్ని యిస్తామని చెప్పిన ప్రాజెక్టులను వేరే ప్రాంతాలకు తరలించడం జరుగుతున్నది. ఉదాహరణకు ఖాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌కు తరలించడం జరిగింది. అలాగే లోకోమోటివ్ రిపెయిర్ వర్క్‌షాపుకు విజయవాడ ఎంతో అనుకూలమైనది. ఇది బలార్షాకు, మద్రాస్‌కు మధ్య వున్న ప్రాంతము. ఇక్కడ పెడితే అన్ని ప్రాంతాలకూ అనుకూలంగా వుంటుందని చెప్పినా మద్రాస్‌కు ఇవ్వడం జరిగింది. దీన్ని గురించి సభలో ప్రత్యేకంగా కేంద్రీ ప్రభుత్వానికి తెలుపుతే బాగుంటుందని భావిస్తున్నాను. అదే విధంగా నాగార్జునసాగర్ అటామిక్ పవర్ ప్లాంట్‌ను కర్నాటకకు తరలించడం జరిగింది.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ రు 600 కోట్ల పెట్టుబడితో మెదక్‌లో పెడతామని వాగ్దానం 1-00 p.m.
చేశారు. కాని ముఖ్యమైన ఇంజన్ భాగాన్ని మద్రాసుకు తరలించడం జరిగింది. 250 కోట్లతో పెడతామని చెప్పిన కంపెనీ మొత్తముగా రావడంలేదు. దీనిని వెంటనే అమలు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ప్రధానమంత్రి కేరళలో మాట్లాడుతూ మన

చేశములో అనేక ప్రాజక్టును ప్రారంభించాము అవి పూర్తికావడం లేదు. కొన్ని ప్రాజక్టునే తీసుకొంటే బాగుంటుందన్నారు. ఎప్పుడో మొదలుపెట్టిన స్టీలు ప్రాజక్టు మన రాష్ట్రములో అసలు పూర్తి అవుతుందా అనే అనుమానాలున్నాయి. ఈ ప్రాజక్టుకు ఇది అనువైన స్థలముకాదని పేపరులో వచ్చిన న్యూస్‌ఐటమ్‌ని చదివాము. ఇది నిజము కాకూడదు. ఈ ప్రాజక్టుపైన రు. 500 కోట్లు ఖర్చు పెట్టారన్నారు శ్రీ బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడుతూ. ఆ ప్రాంతాన్ని చూస్తే కొన్ని కోట్లు మాత్రమే ఖర్చు పెట్టినట్లు కన్పిస్తుంది. పార్టీ విభేదాలు లేకుండా మనమందరం ఏకమై రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంపై వత్తిడి తెచ్చి ప్రాజక్టులు తెచ్చుకొనవలసిన అవసరం వుంది.

శ్రీ ఎం. బాలకృష్ణారావు (గన్నవరం) :— అధ్యక్షా, బుచ్చయ్యచౌదరిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తున్నాను. మన రాష్ట్రము ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించినప్పటికీ పరిశ్రమలు నెలకొల్పుటలో చాలా వెనుకబడి వున్నాం. అన్నిరకాల వనరులు వున్నప్పటికీ అర్ధిక వనరులు పరిమితమైనందువల్ల, కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్స్ రూపములో నిధులు రాకపోవడంవల్ల, టాక్సేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువైన అధికారాలు వుండడంవల్ల రాష్ట్రంలో నెలకొల్పబడే స్టీలుప్లాంటుగాని, పుంగళగిరిలోని హైర్ల ఫ్యాక్టరీ కాని విజయవాడలోని 4 లైన్ల రైల్వే బ్రిడ్జి లడిగితే 2 లైన్ల బ్రిడ్జికి పరిమితం చేసిన విషయంకాని నెరవేర్చుకొనలేక పోతున్నాం. మంచినీటి సమస్య విషయంలో గ్రామాలకు నిధులు మంజూరు చేయని పరిస్థితి వుంది. రాష్ట్రం పంపిన పథకాలకు ఆమోదం ఇచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం మనపట్ల చిన్నచూపు చూస్తున్నది. మెదక్‌లో పెట్టవలసిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని రెండు భాగాలు చేసి మద్రాసుకు ఇంజను భాగాన్ని తీసుకుపోయారు. విచారకరమైన విషయం. కోచ్ ఫ్యాక్టరీని ఇంకొక రాష్ట్రానికి తరలించడం విచారకరం. పరిశ్రమల స్థాపన విషయంలో మన రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తున్నారు. తగిన ఆర్థిక వనరులు సమకూర్చి రాష్ట్రాన్ని పారిశ్రామికవంతంగా చేయడానికి తగిన కృషిచేయాలని మనవి చేస్తున్నాను. పారిశ్రామికీకరణవల్ల రాష్ట్రములో నిరుద్యోగ సమస్య తీర్చడానికి అవకాశం కలుగుతుంది.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టవలసిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీనికాని, కోచ్‌ఫాక్టరీ విషయంలో కాని, హైర్లఫాక్టరీ విషయంలోకాని కేంద్రములో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రంపట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నది. దీనిని రాజకీయ పార్టీల విభక్షణ లేకుండా మనమంతా ఖండించవలసిన అవసరం వుంది. తెలంగాణా ప్రాంతంలో వరంగల్లు పెద్ద నగరం. విద్యా విషయకంగా అభివృద్ధి చెంద

తున్నది. అక్కడ ఎప్పుడో 35 సంవత్సరాలనాడు ఆజంజాహి మిల్స్‌ని పెట్టారుతప్ప తరువాత ఏ ఒక్క పరిశ్రమ రాలేదు. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అన్ని పార్టీల వారు ఉద్యమాలు చేసినప్పటికి దానిని ఇంకొక చోటకు తరలించడం జరిగింది. ప్రభుత్వం అన్ని వసతులు కల్గిస్తున్నప్పటికి పంజాబుకు తరలించడం విచిత్రమైన విషయం. పంజాబు వారి డిమాండ్స్ వేరు, కోర్కెలువేరు. కాని కోచ్ ఫ్యాక్టరీని ఇక్కడ నుంచి అక్కడకు తరలించి చిన్న పిల్లవాణ్ణి బుజ్జగించినట్లుగా వారిని బుజ్జగించడానికి ప్రయత్నిస్తున్నట్లు వుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వ వైఖరిని మనమంతా ఖండించవలసిన ఆవసరం వుంది. ఈ రకమైన వ్యత్యాసాలు చూపడంవల్లనే తెలంగాణాలో ఉద్యమాలు వచ్చాయి. ఇక్కడ ఉద్యోగావకాశాలు లేక రాడికల్ ఉద్యమాలు రగిలెత్తుతున్నాయి. ఆర్థిక పరమైన ఇబ్బందు లేర్పడుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసి రాష్ట్రములో వున్న ప్రభుత్వం ఏ పార్టీది అనే ఆలోచన చేయకుండా న్యాయం చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన వుంది. కోచ్ ఫ్యాక్టరీ కోసం 15 సంవత్సరాల నుంచి ఉద్యమం చేసినా ఇంకొక చోటకు తరలించడం విచారకరం. ఉద్యయం తీసుకురావడానికి అన్ని పార్టీలవారు సిద్ధము కావాలని మనవిచేస్తున్నాను.

శ్రీమతి పత్తిరుణెమ్మ (పెనుగొండ) :— అధ్యక్ష, బుచ్చయ్యచౌదరిగారు ప్రతిపాదించిన తీర్మానమును బలపరుస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంపట్ల చిన్న చూపు చూస్తున్నది. ఇది చాల అన్యాయం. గత 35 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వాలు పరిపాలించినా మన రాష్ట్రంపట్ల కేంద్రం చిన్నచూపుతోనే చూసింది. విశాఖ పట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ ప్రారంభించి 15,20 సంవత్సరాలైనది. ఇప్పటికీ పూర్తి కాలేదు. ఇలాంటి పరిశ్రమలను మన రాష్ట్రములో నెలకొల్పితే నిరుద్యోగ సమస్య తీరడానికి అవకాశం వుంటుంది. ఉక్కు-ఫ్యాక్టరీ స్థాపనకోసం ఎంతోమంది సత్యాగ్రహాలు చేయడం, కొంతమంది ఆ ఉద్యమానికి ఆహుతి అయిపోవడం జరిగింది. ఆ ఉద్యమంలో అప్పుడు మావారు కూడ పాల్గొన్నారు. అన్ని పక్షాలవారు ఏకమై పోరాడితే మనం ఏదైనా సాధించడానికి వీలవుతుంది. కేంద్రంలో వున్న మన నాయకులు ఏ విధంగానూ ముందుకురాలేదు. ఆనాడు ముందుకు రావలసిన బాధ్యత వారిది. మన ప్రజలకు సరియైన మార్గదర్శకత్వాన్ని చూపలేకపోయారు. నేను కూడ ఉద్యమాలలో పాల్గొన్నదాన్ని. ఆనాడు బ్రహ్మానందరెడ్డిగారు మమ్ములను పిలిచి ఉద్యమాలు మానుకోవాలని చెప్పిన పరిస్థితులున్నాయి. మన రాష్ట్రంలో చదువుకొని నిరుద్యోగులుగా వున్నవారు పట్టణాలలో, వల్లెలలో అనేక మంది వున్నారు. వారందరకూ ఉద్యోగాలు లభించటానికి రాష్ట్రంలో ఎక్కడైనా సరే ఏ పరిశ్రమ ఆయినాసరే స్థాపించటానికి

ప్రతిపక్షాల వాళందరూ ఏకీభవించి పనిచేయాలని కోరుతూ బుచ్చయ్యచౌదరిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమద్ జాని :— అధ్యక్షా, దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనేది కేంద్రప్రభుత్వం లక్ష్యం. దానిలోభాగంగా భారతదేశం ఏవిధంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుచున్నదో ఆ విధంగా, ఆమేరకు మన ఆంధ్రప్రదేశ్ కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని కోరడం సహజం. మనకు కోచ్ ఫ్యాక్టరిగాని ఎటామిక్ పవర్ ప్యాక్టరిగాని, ఆయుధాల ఫ్యాక్టరిగాని, కావాలని కోరుతున్నాము. వాటికి సంబంధించి తీర్మానంలో డిసెంట్ మాదిరిగా మాటలు వుంటే ఏమి ఉపయోగంగా వుంటుందని నేను ప్రశ్నిస్తున్నాను. గత 35 సంవత్సరాల నుండి రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందలేదని చెప్పడం పొరబాటు. మన రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ప్రగతిపథంలో పోతున్నది. మనకు ఈ మూడు పరిశ్రమలు కావాలన్న తీర్మానంతో ఏకీభవిస్తున్నాను కాని డిస్ప్లెజర్ అండ్ అన్‌హ్యాపీనెస్ అనే మాటలు తీసేస్తే బాగుంటుందని, కనుక యీ మాటలను తీసివేసి తీర్మానం పాసేచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. రాజయ్య (ఆందోలు) :— అధ్యక్షా, బుచ్చయ్యచౌదరిగారు ప్రతిపాదించిన తీర్మానానికి నా సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ గత 35 సంవత్సరాలలో కాంగ్రెసు పరిపాలనలో ఇతర రాష్ట్రాలు పారిశ్రామికంగా ఎంత అభివృద్ధి అయ్యేయో అంత మన రాష్ట్రం అభివృద్ధి కాలేదనీ, కేంద్రం మన రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తున్నదనీ మనవి చేస్తున్నాను. పార్లమెంటు ఎన్నికలకు ముందు వరంగల్లు జిల్లాలోని హనుమకొండ నుండి పోటీ చేసిన శ్రీ పి. వి. నరసింహారావుగారు రైల్వేపెట్టెల ఫ్యాక్టరీ కాజీపేటలో వస్తుందని వాగ్దానం చేశారు. అంతకు ముందు ఇందిరాగాంధిగారు కూడా అటువంటి వాగ్దానం చేశారు. కాని ఎన్నికలు అయిన తరువాత దానిని మన రాష్ట్రంలో ఏర్పాటు చేయకుండా పంజాబుకు తరలించడం విచారకరమైన విషయం. ఈనాడు వరంగల్లులో మెడికల్‌కాలేజి, ఇంజనీరింగ్‌కాలేజి, యూనివర్శిటీ మొదలైనవి వున్నాయి. అటువంటి ప్రాంతాన్ని నిర్లక్ష్యంచేసి అక్కడ స్థాపించదలచుకున్న ఫ్యాక్టరీని మరో ప్రాంతానికి తరలించడం భావ్యంకాదని మనవిచేస్తున్నాను. ఉద్యోగాలు దొరకనివారు తప్పుత్రోవ పట్టి వేరే ఉద్యమాలలో ప్రవేశిస్తున్న దానిని కూడా దృష్టిలో పెట్టుకుని కోచ్ ఫాక్టరీని ఇతర ప్రాంతాలకు పుల్లించకుండా మన రాష్ట్రంలోనే స్థాపించి ఇతర రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రానికి కూడ సమాన ప్రతిపత్తి ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

చిన్నతరహా పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :—

అధ్యక్ష బుచ్చయ్యచౌదరిగారు ప్రతిపాదించిన తీర్మానముపై విజ్ఞులైన ప్రతిపక్ష సభ్యులు, మిత్రపక్షాల సభ్యులు అధికార పక్ష సభ్యులు కూడ భిన్నత్వంలో ఏకత్వంగా, అన్యోన్యతతో, ఏకాభిప్రాయంతో, ఏకగ్రీవంగా తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తూ దీనిని బలపరచడం సమంజసం, న్యాయ సమ్మతంకూడా. పరిస్థితుల ప్రాబల్యమో, ప్రకృతి వైపరీత్యాల అట్టహాసాల పరిణామమో నాకు తెలియదుకాని నుడిగాలికి చిక్కిన పండుటాకువలె ఆంధ్రరాష్ట్రం అలమటిస్తూ వున్న సందర్భంలో సర్వవ్యాప్తమైన ఆర్థిక అసమానత్వాన్ని నిర్మూలించటానికి వున్న ఒకే ఒక ప్రత్యామ్నాయ మార్గం పరిశ్రమలను స్థాపించడం అన్న విషయాన్ని ప్రతి సభ్యుడు ఏకాభిప్రాయంతో వ్యక్తం చేసినందుకు వారినందరనూ నేను అభినందిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం గతంలో తల్లి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చటానికి తనయుడుగా రుణం తీర్చుకునే అవకాశం ఇప్పటి ప్రధానమంత్రిగారికి వుందని, యువకుడు, ఉత్సాహవంతుడు, నిస్వార్థ సేవాపరాయణుడు అయిన మన ప్రధానమంత్రి ఒప్పుకొంటారని, దీక్షాదక్షుడు, సమయోచిత సంభాషణా చతురుడు అయిన ప్రధానమంత్రిగారిని గతంలో మీ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు తీర్చడంలో మరో ఆలోచన వుండకూడదు అని మనం కోరడం .....

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— సమయోచిత సంభాషణ అంటే. .....

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— మన అసెంబ్లి క్రొత్త భవన ప్రారంభోత్సవ సందర్భంలో మన ముఖ్యమంత్రిగారు, ప్రధానమంత్రిగారు సమయోచితంగా ఒకరిపై ఒకరు వేసుకున్న చలోక్తులను పురస్కరించుకొని చతురుడు, సమయోచిత సంభాషణా పరుడు అని నేను చెప్పుతున్నానుతప్ప వారిపై ఇంకోరకమైన అభిప్రాయంలేదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— మంత్రిగారి కవి హృదయం నాకు బోధపడటం లేదు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీ అని గాని, మరో పార్టీ అని గాని రాజకీయ సంకుచిత భావాలు విస్మరించి అందరం పారిశ్రామికాభివృద్ధి విషయంలో మన ఆందోళన, ఆవేదన, నిరసన వ్యక్తంచేస్తూ మరొకసారి ఆ విషయాన్ని వారి దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ తీర్మానం తీసుకురావడం జరిగింది. అయుధాల ఫ్యాక్టరీకి గతంలో మూడు వేల ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది. మొత్తం ప్రాజెక్టు మెదక్‌లో ప్రారంభించాలని మనం ఆందోళన చేస్తున్నాము. ఇంజన్ ఫ్యాక్టరి మద్రాసుకు తరలించకుండా మనం ఆశించిన యూనిట్ మొత్తాన్ని

ఆంధ్రప్రదేశ్‌లోనే స్థాపించాలని మనం కోరుతున్నాము. దక్షిణ భారతదేశంలో ప్రారంభించ బడపెట్టిన ఏడు అణువిద్యుత్ కర్మాగారాలలో ఒకదానిని నాగార్జునసాగర్‌లో స్థాపించాలని మనం కోరుతున్నాము దానికి సంబంధించి ఏ.పి ఎస్ ఇ బి ఆధ్వర్యం క్రింద రు. 16 లక్షలు డిపాజిట్ చేయడం, దానికి సంబంధించిన సర్వే రిపోర్టు తయారు చేయాలని ఆదేశించబడింది. ఆ కార్యక్రమం మనం చేస్తున్నాము ఆ కార్యక్రమము మీద ఆందోళన చేస్తున్నాము. అంతేగాకుండా ఇంచరికు 235 మె వా.ని సంబంధించి యీ శతాబ్దం ఆఖరు నాటికి 12 యూనిట్స్, 500 మె వా. విషయములో 10 యూనిట్స్ స్టార్టు చేయాలని నిర్ణయం చేస్తున్నట్లు గతములో కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన సందర్భములో ఎట్టి పరిస్థితులలోను పొరుగు రాష్ట్రాలలో తరలించడానికి వీలు లేదని - ఆ పొరుగు రాష్ట్రాలలో ప్రారంభించబడ్డప్పటికీ - మనకు రావలసిన కార్యక్రమాలను తప్పనిసరిగా అమలు పరచవలసిందిగా స్పష్టం చేయడం జరిగింది. పారిశ్రామిక సత్వరాభివృద్ధి కార్యక్రమాలకు మరొక ఆలోచన లేకుండా గతములో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడం కొరకు ఇక్కడ వుండే అన్ని రాజకీయ పక్షాలకు సంబంధించి నటువంటి వారు ప్రయత్నం చేయాలి. కేంద్ర ప్రభుత్వాన్ని కించపరచడం గాని వారిని బాధించడం గాని ఉద్దేశం కానే కాదు. గతములో ప్రతిపక్ష నాయకులు బాగారెడ్డిగారు అన్ని విధాల అవసరం అయినప్పుడు సంపూర్ణ సహకారాన్ని అందించడానికి సిద్ధంగా వున్నామని వ్యక్తం చేశారు. ఓగురుండరము కూడ సమైక్య ఆవగాహనతో ఏకోన్ముఖంగా యీ కార్యక్రమాలను సాధించడానికి కావలసిన పరిశ్రమలను రాబట్టుకోడానికి సమిష్టి కృషి చేయాలనే అభిప్రాయం వ్యక్తం చేసినందుకు అభినందిస్తూ, యీ తీర్మానాన్ని ప్రభాకరరావుగారు చెప్పినట్లుగా కొద్ది మార్పులతో ఆమోదించవలసిందిగా రాష్ట్ర మంత్రిమండలి తరపున కోరుతున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— మేము ఒక అమెండుమెంటు సూచించాము. గౌరవ మంత్రిగారు చెప్పిన ధ్యేయముతో ఎవరికి ఏటువంటి అభిప్రాయబేధం లేదు. అసలు ఆ ఎయిమ్ ఎట్లా సాధించాలనేది ఆలోచించాలి- బేధాభిప్రాయం వుంటే కూడ - అందుకని అనవసరమైన భాషను వాడి మన ఎయిమ్‌ను కష్టపరుచుకోవద్దు. భాష మంచిగా వాడాలి. దాని గురించి నేను ఒక అమెండుమెంటు ఇచ్చి వుంటిని. పర్సన్ దానిలో చెప్పబడి వుంది. ప్రభు త్వ పార్టి ఒప్పుకుంటే బాగుంటుంది. వారిచ్చిన రెజుల్యూషనులో కూడ ఆదే వుంది. ఈ రెజుల్యూషను ప్రభుత్వ పార్టివారు ఒప్పుకుంటే మాకు ఆభ్యంతరం వుండదు. అది ఏకగ్రీవంగా చేయాలి. అన్ని పార్టీలవారము కలసి ఇచ్చాము.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— బాగారెడ్డిగారు అనవసరమైన భాష అన్నారు. ఆ భాషను - బాగారెడ్డిగారు చెప్పినట్లుగా - కొద్ది మార్పులతో ప్రతిపాదించడానికి యిది

వరకే సవరణ ఇవ్వడం జరిగింది. అందుకని ఏకగ్రీవంగా ఆ తీర్మానాన్ని ఆమోదించి పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరుతున్నాను.

చైర్మన్ :— బాగారెడ్డిగారు ఏది ప్రతిపాదిస్తే అది ఒప్పుకుంటున్నారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు పదాలలో తేడా వుంది అంటున్నారు. ప్రాజెక్టులు అన్నీ పోతే మనం సంతోషముగా వున్నామా? బాధతో వుంటాము. చిన్న ఉదాహరణ చెబుతున్నాను. పంజాబులో వారి మ్యానిపెస్టోలో చెప్పారు. మేము యిక్కడ కనుక ఎన్నుకోబడితే అణువిద్యుత్ కర్మాగారాన్ని పంజాబులో పెడుతామని. ఏడవ ప్రణాళికలో ఎన్ని పస్తున్నవనేది అందరికి తెలుసు. అంటే దానిలో నాగార్జున సాగర్‌కు తిలోదకాలు వస్తుందన్న మాట. మనం యేమి అంటున్నాము. "urges the Central Government to vigourously pursue" దానిలో తప్పు యేమి వుంది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— రాష్ట్రానికి సెంట్రల్ సెక్టారులో చాలా ప్రాజెక్టులు రావాలసిన అవసరము ఎంతో వుంది. మన స్టేటులో అనంతపురం, శ్రీకాకుళం, అదిలాబాదు, మెదక్ జిల్లాలలోనే గాకుండా-న్యూక్లియస్ ప్రాజెక్టు- ఇంకా కొన్ని డిస్ట్రిక్టులో రావలసిన అవసరం వుంది. న్యాయంగా చూస్తే ఆంధ్ర రాష్ట్రములో సెంట్రల్ సెక్టారులో ప్రాజెక్టులు చాలా తక్కువ వున్నవి. ఆర్డినెన్సు ఫ్యాక్టరీ ఒకటి అని కాదు, ఇంకా రావలసిన అవసరం వుంది. మా అందరి సర్వీసెస్ వాడుకుండామంటే, మేము రెడీగా వున్నామని చెప్పాను. కేవలము రెండింటికే లిమిట్ గాకుండా న్యాయంగా రావలసినవి ఎన్నో వున్నవి. వాటి అన్నింటి కొరకు మనము కృషి చేద్దామని మనవి చేస్తున్నాను. కాబట్టి మేమందరము కలసి ఇచ్చిన రెజుల్యూషనును ఒప్పుకుంటే చాలా బాగుంటుందని మనవి చేస్తున్నాను.

డా॥ యం.వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— ఈ ప్రాజెక్టుల గురించి మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఈ ప్రాజెక్టులను సాధించుకోవలసిందే. ఇంతకుముందు విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు- అని అందరము పోరాటం జరిపాము. అటువంటి సమయములో - రాయలసీమ వెనుకబడిన ప్రాంతము, వారికి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. అందువల్ల అటువంటి వెనుకబడిన ప్రాంతం అయిన రాయలసీమలో ఫుట్‌లూజ్ ఇండస్ట్రీస్‌ను స్థాపించాలని ఒక అమెండుమెంటును ప్రభుత్వం తరపున ప్రతిపాదించవలసిందిగా కోరుతున్నాను.

చైర్మన్ :— మీరు వ్రాసి యివ్వండి.

శ్రీ పి. వెంకటపతి :— ఇప్పుడు అమెండుమెంటు యివ్వడానికి వుందా?

చైర్మన్ :— ఓన్లీ పర్టింగ్ - మీరు యివ్వండి, లేప్పు ఏమి వుంది?

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— ఈ తీర్మానము పైన అందరు మాట్లాడారు. ఏకాభిప్రాయముతో మొత్తం సభ ఆమోదించాలనే ఉద్దేశముతో కొన్ని చిన్న సవరణలు ప్రతిపాదిస్తున్నాము. తమరు ఆలోచించండి.

అవశ్యకమైనట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ సదుపాయాల నన్నింటినీ సమకూర్చటానికి రాష్ట్రప్రభుత్వం హామీని ఇచ్చినప్పటికీ, రైలుపెట్టెల కర్మాగారం, ఆయుధ కర్మాగారం, అణువిద్యుత్ కర్మాగారం మున్నగునటువంటి భారీ పరిశ్రమలను నెలకొల్పవలెనను రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరించిన కేంద్ర ప్రభుత్వ వైఖరి పట్ల యీ సభ తన అసంతృప్తిని, విచారాన్ని వ్యక్తం చేస్తున్నది అని ఇక్కడ వుంది. "తిరస్కరించిన" అనే పదానికి బదులుగా "విస్మరించిన" అని చేర్చాలి. ఈ వాక్యం అయిన తరువాత, కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి యీ రాష్ట్రములో భారీ పరిశ్రమలను నెలకొల్పడానికి తగు ప్రాధాన్యత ఇవ్వాలని యీ సభ తీర్మానిస్తున్నది; అని పెట్టాలి. బాగారెడ్డిగారు, మేము ఇచ్చిన సవరణల సారాంశం అదే. కేంద్ర ప్రభుత్వం పునరాలోచనచేసి యీ రాష్ట్రములో భారీపరిశ్రమల అభివృద్ధికి తగు చర్య తీసుకోవాలని కోరడము పాజిటివ్‌గా వుంటుంది, మొదటిది నెగెటివ్‌గా వుంటుంది. క్రిటిసైజ్ చేసినట్లుగా వుంటుంది. తిరస్కరించడం అనేది కఠిన పదం గాకుండా విస్మరించినందుకు అంచే అండర్‌మైన్ చేసినందుకు-అనేది మార్చాను. దీనిని అంగీకరించడములో ఆభ్యంతరం వుండదు అనుకుంటున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— మూడు ఫ్యాక్టరీలను యాడ్ చేయండి. బాగారెడ్డిగారు చెప్పిందేమంటే, కేంద్ర ప్రభుత్వాన్ని మనం విమర్శించకూడదని. మన ఉద్దేశం కూడా అది కాదు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశం కానే కాదు. ఈ ప్రాజెక్టులు సాధించుకోవాలి. అందరి ఉద్దేశము అదే. అందువల్ల మీరందరు కోరుతున్నారు - ఏకగ్రీవంగా తీర్మానం వుండాలనే ఉద్దేశము మాకు వుంది - కాబట్టి మనం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ యీ మూడు ప్రాజెక్టులు, ఇతరత్రా ఇంకేదయినా వున్నా, వాటిని ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేస్తే బాగుంటుంది. రాజేశ్వరరావుగారి సలహా బాగానే వుంది.

శ్రీ పి. వెంకటపతి :— అక్కడ వున్న అన్‌హాపీనెస్ అనే పదాన్ని మనము తొలగిస్తాం అనుకోండి. అంచే హ్యాపినెసా? అవి రానందుకు సంతోషంగా వున్నామా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఆల్ పెండింగ్ ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది అని చెప్పడానికి - మనకున్న వనరులను వుపయోగించుకోడానికి ఆల్ ప్రామిస్డ్ పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయడానికి కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా ఆమోదిస్తుందని చెప్పడానికి—

శ్రీ పి. వెంకటపతి :— కోరుతూనే వున్నాము పరిస్థితికి తగినట్లుగా మన తీర్మానం వుండాలి. 1-00 p.m.

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— శాసనసభ ఏకగ్రీవంగా కోరినందువల్ల చాలా ఉపయోగం వుంటుంది. ఇందులో భిన్నాభిప్రాయం లేకుండా కోరడం మంచిది. అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామంటే కాంగ్రెసువారు దానిని సమర్థించరు. అందువల్ల అసంతృప్తి అనే పదం తొలగించి మనం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతూ అనే పదాలు పెట్టుకుంటే పోతుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఇప్పుడు కాంగ్రెసువారు కూడా అసంతృప్తిని వ్యక్తం చేయడాన్ని వ్యతిరేకిస్తారని నేను అనుకోవడం లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— శ్రీ బాగారెడ్డిగారు, మీరు కలసి యిచ్చిన తీర్మానంలో అసంతృప్తి అనే పదాన్ని తొలగించారు. అది ఉంచడానికి అభ్యంతరం లేకపోతే ఇంకా మంచిది.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— శ్రీ శ్రీనివాసులురెడ్డి చెప్పినట్లు మనం సాధించడం ముఖ్యము. ఏమైనా నొప్పించి సాధించ గలుగుతాము అనుకుంటే అది దూరం పోతుంది. ఇప్పుడు అన్ని పార్టీలవారి ఏకాభిప్రాయంతో తీసుకుంటే ప్రభుత్వానికి ఒక విధమైన బలం వస్తుంది. శ్రీనివాసులురెడ్డిగారు ఏ విధంగా చెప్పారో మేము ఆ విధంగా ఒప్పుకుంటాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— మన రాష్ట్రంలో స్థాపించవలసిన ఫ్యాక్టరీలన్నీ స్థాపించాలి. రాయలసీమలో ఒక్క- సెంట్రల్ అండర్‌టేకింగ్ ఫ్యాక్టరీ కూడా రాలేదు. అక్కడ నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నది. మంచినీటి వనరులు లేవు. ఈనాడు మనకు 26 లక్షల మంది నిరుద్యోగులు వున్నారు. వారికోసం యీనాడు యీ తీర్మానం పెడుతున్నాము. అందుచేత దీనిని ఏకగ్రీవంగా పంపుదాము. మనకు రావలసిన కొన్ని ఫ్యాక్టరీలు పోతున్నాయి. ఇది అందోళన కలిగిస్తున్నది. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పోతున్నది. రాష్ట్ర ప్రభుత్వంయొక్క- అశ్రద్ధలేదు. ముఖ్యమంత్రిగారు అనేక సమస్యలమీద

అనేకసార్లు ప్రధానమంత్రిగారిని, ఇతర కేంద్ర మంత్రులను కలుసుకొని అర్థించడము జరిగింది. అదేవిధముగా ఎమ్.పి.లతో సమావేశం ఏర్పాటుచేసి యీ ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి, వాటికి క్లియరెన్సు తీసుకోవాలని కోరడం జరిగింది. లోపము ఎక్కడుంది? అందుచేత యీ తీర్మానాన్ని అంగీకరించి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఆవశ్యకమైనది ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ సదుపాయాల నన్నింటినీ సమకూర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం హామీని యిచ్చినప్పటికీ రైలు పెట్టెల కర్మాగారం, ఆయుధ కర్మాగారం, అణువిద్యుత్ కర్మాగారం మున్నగు నటువంటి భారీ పరిశ్రమలను నెలకొల్పవలెనను రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను విస్మరించకుండా నెలకొల్పవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

దా॥ ఎమ్.వి. మైసూరారెడ్డి :— అవి ఏ ఏరియాలో పెట్టాలనే విషయాలుకూడా చెప్పాలి. ఆ రిజల్యూషనులో రాయలసీమ గురించి ఏమీ లేదు. వెనుకబడిన మా రాయలసీమ గురించి చేరిస్తే నే కాని లేకపోతే నేను వాకవుట్ చేస్తాను.

వైస్ చైర్మన్ :— లైసెన్సు పచ్చిన తరువాత రాయలసీమలో కాని తెలంగాణాలో కాని ఆంధ్రలో కాని - ఎక్కడయినా నెలకొల్పుకోవచ్చును.

(శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— రాయలసీమను కాని మిగిలిన ప్రాంతాల అభివృద్ధి గురించి కాని ప్రభుత్వానికి ఆసక్తి ఉంది. దానికి ఇంకొక తీర్మానం ప్రతిపాదించి చేసుకోవచ్చును.

(శ్రీ ఎమ్ బాగారెడ్డి :— గౌరవనీయులైన మంత్రిగారికి నాది ఒక సలహా. ఈ మూడు ఫ్యాక్టరీలే కాదు, మనకు రావలసినవి ఎన్నో ఉన్నాయి. ఈ మూడింటినీ మెన్షను చేయకుండా పెండింగులో ఏవైతే ఉన్నాయో, వాగ్దానాలు చేసినవి ఎన్నైతే ఉన్నాయో, రావలసినవి ఎన్నైతే ఉన్నాయో వాటన్నింటికోసం ఆని యిది పెడితే బాగుంటుంది. లేకపోతే యీ జిల్లా లేదు, ఆ ప్రాంతం లేదు అని అనుకోవచ్చును. ఈ మూడు ఈ ప్రాంతానికి చెందినవి, ఆ ప్రాంతానికి చెందినవి అనే భావాలు ఉత్పన్నం కావడానికి అస్కారం ఉంది.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఈ మూడు గాక ఇతరంగా ఏమైనా ప్రతిపాదనలు ఉంటే చేర్చవలసిందని అంటే పోతుంది కాని యీ మూడింటినీ తీసివేయడం మంచిది కాదు. ఈ మూడు గాక ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలలో పెట్టదగినవన్నీ పెట్టవలసిందిగా కోరుతూ తీర్మానించడమైందని అంటే బాగుంటుంది.

డా॥ ఎమ్.వి. మైసూరారెడ్డి :— రాయలసీమలో పెడతామని చెప్పాలి.

చైర్మన్ :—రీజనల్ ఫీలింగ్సు తీసుకొని రాకండి. ఇండస్ట్రీస్ వచ్చిన తరువాత ఎక్కడయినా పెట్టుకోవచ్చును.

డా॥ ఎమ్.వి. మైసూరారెడ్డి :— రాయలసీమలో ఎక్కడా ఒక్క పెద్దప్రాజెక్టు కూడా లేదు కనుక కేంద్ర ప్రభుత్వాన్ని కోరండని అడుగుతున్నాను. అందులో తప్పేమిటి?

చైర్మన్ :— దానికి ఇంకొక రిజల్యూషను తీసుకొని రండి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, నేను యీ తీర్మానమును కొద్ది మార్పులతో ప్రతిపాదిస్తున్నాను.

"ఆవశ్యకమైనట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ సదుపాయాల నన్నింటినీ సమకూర్చటానికి రాష్ట్ర ప్రభుత్వము హామీని యిచ్చినప్పటికీ రైలు పెట్టెల కర్మాగారం, ఆయుధ కర్మాగారం, అణువిద్యుత్ కర్మాగారం మున్నగు నటువంటి భారీ పరిశ్రమలను నెలకొల్పవలెనను రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను విస్మరించకుండా నెలకొల్పవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమైనది."

Chairman :— Resolutions moved.

The question is :

"ఆవశ్యకమైనట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ సదుపాయాల నన్నింటినీ సమకూర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం హామీని యిచ్చినప్పటికీ రైలు పెట్టెల కర్మాగారం, ఆయుధ కర్మాగారం, అణువిద్యుత్ కర్మాగారం మున్నగు నటువంటి భారీ పరిశ్రమలను నెలకొల్పవలెనను రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను విస్మరించకుండా నెలకొల్పవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమైనది."

The motion was adopted and resolution was passed unanimously.

Chairman :— The House now stands adjourned to meet again at 4-00 p.m. in the evening.

(The House then adjourned at 1-38 p.m. till 4-00 p.m. in the evening).

The House reassembled at 4-00 p.m.

(Mr. Speaker in the Chair)

GOVERNMENT BILL

The Andhra Pradesh Prevention of Dangerous Activities of Bootleggers, Dacoits, Drug Offenders, Goondas, Immoral Traffic Offenders, and Land Grabbers Bill, 1985

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఇది చర్చించే లోపల సభవారికి ఒక విషయం మనవి చేయాలి - నిన్న ఇంద్రసేనారెడ్డిగారు ఒక విషయం చెప్పారు - ఇనేక్ట్ చేసేటప్పుడు లెజిస్లేజర్ అన్న దానికి బదులుగా లెజిస్లేటివ్ అసెంబ్లీ అని సవరించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— అగ్రీడ్.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, సంబంధంలో ఉన్న నేరాలు నివారించడానికి ఉద్దేశించిన యీ బిల్లు - సూత్రప్రాయంగా చూస్తే - దాని ఉద్దేశాలతో మాకు ఏ మాత్రము అభిప్రాయం లేదు. Bootleggers, Decoits, Drug-Offenders, Goondas, Immoral Trafic Offenders and Land Grabbers అనే ఆరు నేరాలను నిరోధించడానికి - ప్రివెంటివ్ డిటెన్షన్ అమలుపరిచే ఉద్దేశంతో ఈ బిల్లు తీసుకువచ్చారు. ఈ ప్రివెంటివ్ డిటెన్షన్ అనేది సూత్రబద్ధంగా నేరాలు నిరోధించడానికి, నేరస్థులు నేరం చేస్తుంటే నేరం చేసిన వెంటనే దానికి సంబంధించిన ఎవిడెన్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం, పోలీసులు నేరస్థులను అదుపులోకి తీసుకోవడానికి. ఇన్ని సంవత్సరాల నుంచీ చేసిన చట్టాలు ఉన్నాయి కదా వాటియొక్క అన్ని అవకాశాలు వాడి, సెక్షన్లు అన్నీ కూడా మనకు ఇచ్చిన ఆయుధాలు అన్నీ లక్ష్యశుద్ధితో ఉపయోగించినట్లయితే - అసలు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా యీ నేరాలు పెరిగిపోయే దుస్థితిలో ఉండేవారము కాదు. నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ నేరాలు అరికట్టడానికి మనవద్దగల ఆయుధాలు లేవనేది చట్టాలులేవనేది కారణంకాదు. చట్టాలువున్నాయి. ఈ చట్టాలు సకాలంలో ఉపయోగించే మన సిబ్బందికి మన యంత్రాంగానికి మన ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లోపించడంవల్లనే, పట్టుదల లేకపోవడం వల్లనే ప్రయత్నం సరిగ్గా చేయకపోవడంవల్లనే యీ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ నేరాలు జరగడానికి ఉన్న అసలు కారణాలను తెలుసుకోవాలి. వాటిని విశ్లేషించుకుని వాటిని సమాజం నుంచి దూరం చెయ్యాలి. అంతేగానీ యీ చట్టాలతో యీ ఆయుధాలతో యీ నేరాలను అణచివేయవచ్చు అనుకుంటే - మళ్ళీ రెండు మూడు మూడేళ్ళ అనుభవంలో, మీరు తెలుసుకుంటారు మన చట్టాలు నిష్ప్రయోజనం అవుతున్నాయి, నేరాలకు వేరే కారణాలు వున్నాయి తప్ప చట్టాలలో లోపం వుండి నేరాలు పెరగడం జరగడం లేదని. ఈ చట్టాలవల్ల ఉపయోగం లేదా అంటే ఉపయోగాలు వుంటాయి. ప్రివెంటివ్ డిటెన్షన్

అనగానే – మేము 1947లోనే ప్రివెంటివ్ డిటెన్షన్ క్రింద అరెస్టు చేయబడ్డవారము. ఆ ప్రివెంటివ్ డిటెన్షన్ క్రింద నన్ను అరెస్టు చేసినప్పుడు నేను విద్యార్థిగా వుండి విద్యార్థి సంఘాలు పెట్టి, స్వాతంత్ర్యం కోసం మూడు రంగుల జండా ఎగురవేసి జైలుకు వెళ్ళాను నన్ను సెంట్రల్ జైలులో పెట్టాడు. యువకులను తప్పుదారి పట్టిస్తున్న దుర్మార్గుణ్ణి నా మీద నేరం మోపారు. పింగళి వెంకట్రామరెడ్డిగారు జడ్జిగా ఉన్నారు– వారు నా మీద చేసిన అభియోగాలు విని ఆశ్చర్యపోయారు. మేము దేశభక్తులమని, జండాలు పట్టుకునిపోతే తీసుకువెళ్ళి జైలులో పెట్టారని చెప్పడం జరిగింది.

సూత్రబద్ధంగా ఒక నేరాన్ని నివారణ చేయడానికి, ప్రివెంట్ చేయడానికి అని అధికారం తీసికోవడం న్యాయ శాస్త్రంలో, సాంఘిక న్యాయంలో కూడా దేశంయొక్క చట్టాలు చేసేటటువంటి పద్ధతిలో చూస్తే అది ఆరోగ్యకరమైన పద్ధతి కాదు. అనివార్య పరిస్థితిలో యేదో యెప్పుడో కొన్ని సందర్భాలలో యుద్ధ వాతావరణం, విప్లవాత్మకమైన పరిస్థితులు వచ్చినప్పుడు 3 సంవత్సరములు, ఒక సంవత్సరం, ఆరు మాసాల వరకు యిటువంటి ప్రివెంటివ్ అధికారాలు తీసికొన్నారంటే అర్థం తీసికోవచ్చును. ఈనాటి పరిస్థితులలో మీరు ఇటువంటి ప్రివెంటివ్ అధికారాలు తీసికోవడం సూత్రబద్ధంగా సరియైనదికాదు. నేను పనవి చేసినట్లు యీనాడు ఉన్నటువంటి ఆయుధాలు, చట్టాలు మీరు శక్తివంతంగా ఉపయోగిస్తే యీ నేరాలన్నీ అరికట్టవచ్చును. ఇది నా మొదటి పాయింటు. రెండవది యీ బూట్‌లెగ్గర్స్, గూండాస్, డెకాయిట్స్, డ్రగ్ అఫెండర్స్, యిమ్మోరల్ ట్రాఫిక్ అఫెండర్స్‌ను నేరస్థులుగా చేర్చినారంటే అర్థం ఉంది. కాని ల్యాండ్ గ్రేబర్స్ అనేది 6వ నేరంగా పెట్టినారు. దీనిని యీ 5 నేరాలతో జతపరచ వలసిన ఘోరమైన సంఘ వ్యతిరేకమైన, నేరంగా గుర్తించడం అంత మంచిది కాదు. ల్యాండ్ గ్రేబర్స్ దేశంలో అనేక రకాలవారు ఉన్నారు. ఈ ల్యాండ్ గ్రేబర్స్‌ను హైదరాబాదులో, పెద్ద పెద్ద పట్టణాలలో కూడా చూస్తున్నాము. వారు గవర్నమెంటు ల్యాండ్‌ను కొని ప్రయివేటు వ్యక్తుల ల్యాండ్‌ను కొని వారియొక్క సిబ్బందిని పెట్టుకొని ఆ భూములు ఆక్రమించి కౌలుకు ఇచ్చి, కిరాయికి ఇచ్చి పరల రెండవ చేతిలోకి, మూడవ చేతిలోకి మార్చి అదిరించి, బెదిరించి డబ్బు సంపాదించుకొనే దుర్మార్గులు ఉన్నారు. లేకనడం లేదు. కాని ల్యాండ్ గ్రేబర్స్ అనే పదం క్రింద యెవరు వస్తారంటే పల్లెటూళ్ళలో భూస్వాముల భూముల పైన అనేక సంవత్సరాలుగా యిళ్ళు నిర్మించుకొని, హైదరాబాదు వంటి పెద్ద పెద్ద పట్టణాలలో కూడా స్లమ్ యేరియాస్‌లో ప్రభుత్వ భూములపైన కొన్ని కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ భూములో, పట్టా భూములో తెలియక పల్లెటూళ్ళ నుంచి వలసవచ్చి ఇక్కడ నివాసం యేర్పర్చుకొని

బ్రతుకుతెరువు చూసుకొనే కూలి, నాలి బీదజనం యెంతోమంది యిళ్ళు కట్టుకున్నవారు ఉన్నారు. వారంతా ల్యాండ్ గ్రేబర్సే. కాదనడం లేదు. అయితే అటువంటి ల్యాండ్ గ్రేబర్స్ సంఘవ్యతిరేక శక్తులుకారు. వారు దేశంపట్ల, సంఘంపట్ల సమాజంపట్ల ద్వేషముతో, దురుద్దేశ్యంతో చేసినవారుకాదు. పొట్టచేతపట్టుకొని వందలమైళ్ళు నుంచివచ్చి యేదో ఒక చోట తలదాచుకుందామని, బ్రతుకుతెరువు కొరకు పోరాడేవారు అటువంటి పేద ప్రజలు అధిక సంఖ్యలో పట్టణాలలో కొంతవరకు ఉన్నారు. ఆట్లాగే గ్రామసీమలలో కూడా చట్ట వ్యతిరేకంగానే భూములు ఆక్రమించుకొన్నవారు ఉన్నారు. ఈనాడు వారిని యిందులో మినహాయించలేదు. వారందరికీ కూడా యీ చట్టం వర్తిస్తుంది. అయితే మా ఉద్దేశ్యం అదికాదు. మంత్రిగారు అది చేయడంలేదని చెప్పవచ్చును. కాని యీనాడు ల్యాండ్ గ్రాబర్స్ అని పదం యూజ్ చేయడంవల్ల అత్యధికంగా ఉన్న పేద ప్రజలు శ్రమ జీవులు వారి దగ్గరకు వెళ్ళి వారు ఆక్రమించుకున్న భూమి నిజంగా ప్రభుత్వానిది అయినా, ప్రయివేటు వ్యక్తులది అయినా కొని వారికి పట్టాలు యిచ్చి, వారు అందులో గుడిసెలు వేసుకోవడానికి డబ్బులు యివ్వవలసిన బాధ్యత మనమీద ఉంది. యే పోలీసు అధికారి లేక యెవరో వారిని యీ చట్టం క్రింద నేరస్థునిగా చిత్రీకరించి శిక్షవేసే అవకాశం కల్పించడానికి యీనాడు యెట్టి పరిస్థితిలో కూడా ఒప్పుకోవడానికి సిద్ధంగాలేము. ఎంతవరకు అయితే యీ ల్యాండ్ గ్రేబర్స్ అనే పదాన్ని దీనిలో తీసివేయరో అంతవరకు యీ చట్టంలో ఉన్న అన్ని సెక్షన్స్ వారికి వర్తిస్తాయి. వారికి ప్రివెంటివ్ డిటెన్షన్ యెందుకు ? అది అంత ఘోరమైన నేరంకాదు. కాబట్టి ఆ ల్యాండ్ గ్రేబర్స్ అనేటటువంటి నేరస్థుడు అనబడేవాడు నేరస్థుడు అయినప్పటికీ అందులో ఒక వర్గం చాలా క్రూరమైన దురుద్దేశ్యంతో, సంఘ వ్యతిరేకమైన ఉద్దేశ్యంతో చేసేవారు నేరస్థులు ఉన్నప్పటికీ అత్యధికులు తమ జీవితావసరాల కోసం చేసేవారు కూడా ఉన్నారు. వారి నందరినీ దీని క్రిందకు తీసికొని రావడానికి సిద్ధంగా లేదు. ఈ శాసన సభలోనే 1978 లోనో, 1980 లోనో హోమ్ స్టేట్ యాక్టు అని ఒకటి పాస్ చేయడం జరిగింది. అప్పుడు వీరందరూ గవర్నమెంటు భూములు, ప్రయివేటు వ్యక్తుల భూములు పట్టణాలలో కాని, గ్రామాలలో కాని ఆక్రమించుకున్న వారు నిజంగా యిల్లు లేనివారు, భూమిలేనివారు పేదవారయితే దీనిని నేరం క్రిందకు లెక్క కట్టకూడదు. వారందరికీ దానిపైన ఆక్రమణ అధికారాలిచ్చి వారికి సహాయపడాలనే బిల్లు మనము ఆమోదించి ఉన్నాము. ఇప్పటికీ వారికి పట్టాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ ల్యాండ్ గ్రేబర్స్ అనే పదం చాలా బ్రాడ్‌గా ఉంది. దీనిని యెంతయినా వక్రించవచ్చును. దురుద్దేశ్యంతో ఉపయోగించి సామాన్య ప్రజలను, కష్టజీవులను ఇబ్బందిపాలు చేయవచ్చును.

కాబట్టి యిది అందులోనుంచి తొలగించాలని, దీనికి యీ విగరస్ చర్యలు వర్తించడానికి వీలులేదని చెబుతున్నాను. తర్వాత యీ యిమ్మోరల్ ట్రాఫిక్ అఫెన్స్ అని డిపైన్ చేసినారు. ల్యాండ్ గ్రేబర్స్ అని డెపెనిషన్ చేసినారు. వీటిని యీ బిల్లులో మౌళికంగా చర్చించాలంటే మంత్రిగారు బాగా ఓపికతో ఆలోచిస్తే మంచిది. కనుక దీనిని కూలంకషంగా చర్చించి విచారించి అవసరమైన సవరణలు చేసి దీనిని సెలక్ట్ కమిటీకి పంపించడం అవసరం అని అభిప్రాయపడుతున్నాను. లేకపోతే ఆనేక చట్టాలు ఇది వరకు కోర్టులో కొట్టివేయబడినాయి. హైకోర్టు కూడా కొట్టివేస్తారు. ఎందుచేనంటే యిదివరకు గూండా యాక్టు కూడా కొట్టివేయడం జరిగింది. నాకు జ్ఞాపకం యేమిటంటే యీ ల్యాండ్ గ్రేబర్స్‌ది కూడా హైకోర్టుకు వెళ్ళి గొడవ జరిగింది. తర్వాత ఈనాడు పోలీసు డిపార్టుమెంటును అంతా ఖండించడానికి వీలులేదు. కాని నారు రణాడు అవలంభిస్తున్న పద్ధతిచూస్తే బూట్‌లెగ్గర్స్ యెక్కడ యెంతమంది ఉన్నారో యేవిధంగా బూట్ లెగ్గింగ్ చేస్తున్నారో పోలీసు వారికి తెలియదా? పోలీసు వారు వారి నుంచి లెక్కప్రకారం మామూళ్లు తీసికొని వారితో లాలూచీపడి యీ బూట్‌లెగ్గింగ్ జరుగుతోంది. మీరిచ్చిన యీ 5, 6 నేరాలు యీ పోలీసు వారితో సంబంధం లేకుండా జరగడం లేదు. యిటువంటి సంఘ వ్యతిరేకమైన, కిరాతకమైన నేరాలను ప్రోత్సహించే కార్యక్రమాలను నివారించే చట్టాన్ని తీసికొనివస్తే దానిని హృదయపూర్వకంగా బలపరుస్తాము. ఈనాడు దీనిని ప్రవేశపెట్టడం కన్నీటితుడుపు తప్ప దీనివల్ల సాంఘిక సమస్యలు పరిష్కారం కావు. కాబట్టి మంత్రిగారికి మనవిచేసేది యేమిటంటే దీనిని 1, 2, 3 ముఖ్య విషయాలను సుదీర్ఘంగా ఆలోచించి సెలక్ట్ కమిటీకి పంపించి యీ ల్యాండ్ గ్రేబర్స్‌ను యీ నేరాలతో జతపరచడం తప్పు అని మనవిచేస్తూ ముగిస్తున్నాను,

శ్రీ ఎం. నర్సింహారెడ్డి (శ్యాంపేట) :— అధ్యక్షా, యీనాడు యే బిల్లు ఆయితే తీసికొని వస్తున్నారో దానిని సమర్థిస్తున్నాను. ఎందుచేతనంటే యీనాడు మన రాష్ట్రంలో ఒక పౌరునికి కాని, మానానికి కాని, ఆస్థికికాని, ప్రాణానికి కాని ఈ సంఘ వ్యతిరేక శక్తులుజరిపే ఘోరకృత్యాలనుంచి కాపాడడానికి పోలీసులు యెంత రక్షణ కల్పించినప్పటికీ మనము పోలీసులకు అనుకూలంగా కొన్ని చట్టాలు తీసికొనివస్తేకాని ఆ సంఘ విద్రోహులను ఆపలేము. అయితే రాజేశ్వరరావుగారు చెప్పినట్లు పోలీసు వారు కూడా కొంత మొరాలిటీని పెంచుకోవలసిన అవసరం ఉంది. ఈ పోలీసులను మనము చూస్తూనే ఉన్నాము. అక్కడచిన్న కేశర్ హెడ్ కానిస్టేబుల్ కాని, ఎస్. ఐ. కాని వీరు జూదాలు ఆడేవారితో, క్లబ్‌లు నడిపే వారితో కుమ్మక్కుఅయి, పిక్‌పాకెటింగ్ చేసేవారితో కూడా లాలూచీ పడి వేలాది రూపాయలు ఆర్జించిన వారు ఉన్నారు. ఇది నా అనుభవంతో చెబుతున్నాను. ఎక్కడైన ఒక పెద్ద వ్యక్తి జేబునుంచి దొంగతనము

అయితే ఆ దొంగ ఎవరో తెలుసుకుని కొంత డబ్బు వారికి తిరిగి ఇచ్చివేయడం జరుగుతున్నది. గొప్ప వ్యక్తి ఐతే వారి డబ్బు తిరిగి రావడం జరుగుతుంది. అదే సామాన్యుడి సొమ్ము అయితే తిరిగిరాదు. రాష్ట్రములో అరాచకం బాగా చెలరేగి ఉంది. ఈ అరాచకాన్ని అణచాలంటే జిల్లాలలో ప్రమోట్ అయిన వారిని ఎపాయింట్ చేయక డైరక్టుగా ఎపాయింట్ అయిన వారిని నియమించి శాసనాలు తీసుకుని వచ్చినట్లయితే అరాచకాన్ని కొంతవరకు అణచడానికి వీలు అవుతుందని హోం శాఖామాత్యులకు మనవి చేస్తున్నాను. దొంగతనాలు పోలీసు ఆఫీసర్సు యిండ్లలో కూడా జరుగుతున్నవి. డి. యస్. పి. యింట్లో, కమీషనరుగారి యింట్లో కూడా దొంగతనాలు జరుగుతున్నవి. అరాచక శక్తులను అణచడానికి దొంగతనాలు ఆరికట్టడానికి కొన్ని శాసనాలు చేసి వాటిని అణచాలి. దొంగతనాలకు, అరాచక శక్తుల అరాచకాలకు హద్దులు లేకుండా పోతున్నది. శాసనములు చేసి వీటిని అణచాలి. బూచ్‌లెగ్గర్స్, గూండాలు, రౌడీలుచేసే ఆగడాలను శాసనాలు ద్వారా అణచాలేగాని క్రమశిక్షణతో అణచలేము. తావు ఉండదు. మనిషి ప్రాణాలకు, యింటికి రక్షణ లేకుండా పోతున్నది. పత్రికలు చూస్తే రోజూ రేప్‌కేసెస్ మర్డర్ కేసెస్, దొంగతనాలు మొదలైన హెడ్ లైన్సుతో పత్రికలలో వార్తలు ఉంటున్నాయి. దానికి కారణం సమాజంలో అరాచకం బాగా పెరిగిపోతున్నది. వాటిని అణచడానికి ఇటువంటి శాసనాలు ద్వారా పోలీసు వారి సహాయంతో అణచివేసి ప్రజల మాన ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) పి. వెంకటపతి :— అధ్యక్ష, ఈ బిల్లును మా పార్టీ తరపున పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. బిల్లులో ఉద్దేశ్యాలు కారణాలు చెప్పారు. ఉద్దేశ్యాలు, కారణాలు ఇదివరకు అమలు జరగనందువల్ల ఫలితాలేతప్ప, ఉద్దేశ్యాలు ఎక్స్‌రేలో రాలేదు. ఇప్పటి వరకు ఇటువంటి బిల్లు తీసుకుని వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వారు, దీనికి మద్దతు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వము యొక్క ఆ పార్టీవారు యీ రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆనేక నిర్బంధాల బిల్లులు తీసుకుని వచ్చారు. వారు బిల్లులు తీసుకుని వచ్చినప్పుడు ప్రతిసారి ఏ పరిస్థితిలోను రాజకీయ ఉద్దేశ్యాలకు యీ బిల్లు వినియోగించమని హామీలు ఇచ్చేవారు, మంచివాళ్ళకు వ్యతిరేకంగా వినియోగించమని చెప్పినవారే కాని దానికి భిన్నంగా చేయని వారు లేరు. చెడుకు వ్యతిరేకంగా దీనిని మీరు వినియోగించరనే నమ్మకం ఎట్లాగు వస్తుంది, అది అసాధ్యమని మనవి చేస్తున్నాను. ల్యాండు గ్రేబరు అంటే ఎవరు మీ దృష్టిలో. ఏ సెంటు భూమిలోగాని ఏ 10, 15 సెంట్లు భూమిలోను గుడిసె వేసుకుని ఉండే వారిని మీరు యీ చట్టము క్రింద కొట్టడానికిగాను, కొట్లో వేయడానికి గాను,

వీలుగా ఉంటుంది. ఏది వీలుగా ఉంటుందో ఆది గ్రాబింగు. అనేక పట్టణాలలో గ్రామ సీమలలో అభివృద్ధి చెందుతున్న రోజులలో ఎక్క-డెక్క-డ ఎంత విలువ వస్తుందో ముందుగానే పూహించి ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుని - అంటే పెద్ద పెద్ద భూస్వాములు, పెట్టుబడిదార్లు అణావిలువ ఉండే స్థలాలు ఆక్రమించుకొని తరువాతవాటిని లక్షల విలువలతో డబ్బు చేసుకున్నవారు 10 అంతస్థుల వరకు పర్మనెంటు భవనాలు కట్టినవారు. వారిని మీరు ఏమీ తొలగించరు. వారు యీ ల్యాండు గ్రాబింగు క్రిందకురారు. ల్యాండు గ్రాబరుగా సర్వసామాన్య పేద ప్రజలమీద ఉపయోగించడానికి యీ చట్టము ఆచరణలోనికి తీసుకుని రావడానికి వినియోగిస్తారు. స్మాల్ ఫార్మర్సు, సెంటు, అరసెంటో భూములు ఆక్రమించుకుని యిండ్లు కట్టుకునే పేద ప్రజలకు యీ చట్టము వర్తించదు అని మీరు స్పష్టీకరిస్తే మేము అర్థము చేసుకుంటాము. గుడిసెలు వేసుకుని నివసించే వారిని కాకుండా భూములు సంపాదించి పెద్ద పెద్ద భవనాలు కట్టి లక్షల రూపాయలు లాభాలు ఆర్జించినవారి మీద, కొన్ని ప్రభుత్వ స్థలాలు ముందుగానే ఆక్రమించుకునిఉన్న బడా భూస్వాముల మీద ప్రయోగిస్తే మాకేమీ అభ్యంతరం లేదు. ఇటువంటి ప్రజా కార్యక్రమాల కోసమని ఇదివరలో ప్రివెంటివ్ చట్టము, డి.ఐ.ఆర్. చట్టము, అత్యవసర పరిస్థితిలో మీసా, నాసాలు తీసుకునివచ్చి వాటిని రాజకీయ ప్రతిపక్ష నాయకులు మీద ఉపయోగించుకున్నారు. దురదృష్టము ఏమిటో నాన్ కాంగ్రెసు గవర్నమెంటు వచ్చిందని ఆశలు చెందితే వారు కూడా పాత వారిని అనుకరించి పోతూఉంటే వారి చర్యలు పాతవారు బలపరుస్తూ ఉంటే నాకు అనుమానంగా ఉంది. ఈ రకమైన చట్టాన్ని చూస్తే ప్రజలకు భయం అనుమానాలు కలుగుతున్నాయి, దీని వలన సామాన్య పేద వారికి నష్టదాయకము కనుక ప్రభుత్వము దీనిని ప్రతిపాదించ వీలులేదని మనవిచేస్తూ వారికి నష్టదాయకము లేకుండా ప్రతిపాదించి యీ బిల్లును సెలక్టు కమిటీకి రిఫరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డె రంగారావు :— అధ్యక్షా, యీ చట్టాన్ని ప్రవేశ పెట్టిన ఉద్దేశ్యాలకు ప్రతిపక్ష నాయకులు అనుమానపడుతున్నట్లు వారి ఉపన్యాసాలు ద్వారా అర్థము అవుతున్నది. కాని ఇప్పుడు దేశములో ఉన్నటువంటి పరిస్థితులు అవగాహనము చేసుకున్నప్పుడు దేశములో జరుగుతున్న అల్లకల్లోలము గురించి మనం ఆలోచించినప్పుడు ఈ చట్టము అవసరము ఎంతైనా ఉంది. బిడ్డలను అమ్మేస్తున్నారు, ఏదైన బిల్లువలన 90 శాతము లాభముఉంటే మిగతా ఏ రెండు శాతమో నష్టము ఉండవచ్చు. ఆచరణలో పొరపాట్లు జరుగవచ్చును. అది ఎక్క-డైనా సాధ్యమయ్యేది. అటువంటప్పుడు దానికి 4-30 p.m.
సవరణ చేయవచ్చును. ఇపుడు యీ చట్టము క్రింది వాళ్లు ఎందుకు భయపడుతున్నారు?

ఎందుకో యీ లపవాటు కల్పించ చేస్తున్నారో నాకు ఆర్థము కావడంలేదు. వారికి ఎవిధంగా తీసిపోని ప్రజాశక్తి వుంది. డెకాయిట్స్‌కు మొహమాటు పడవలసిన అవసరము లేదు. ఎవరయితే ప్రజాసేవకుడిగా కోరుకుంటున్నారో, ఎవరయితే కష్టపడుతున్నారో ఎవరయితే అందరందా లేకున్నా వున్నారో, అటువంటి వాళ్ళు యీనాడు బజారుకుపోతే లిరిగి ఇంటికి వస్తారనే నమ్మకం ప్రజలలో సన్నగిల్లుతున్నది. పుచిరీ పట్టణం ఆంధ్రప్రదేశ్‌లో ప్రశాంతంగా వుండి, మేము పుట్టి పెరిగినపూరది. మాకు ఇంత వయస్సు వచ్చినా, మా టుటుంబానికు కూడా రోజు రోడ్డుమీదకు వెళ్ళితే, ఏ రౌడి చేతుల్లోనో గూండాల చేతుల్లోనో పడిపోలామేమోనని, ఇంత ప్రలిష్టగల ప్రజలు తమ పేర్లు బయటకు వస్తాయేమోనని క్రుళ్ళి పోతున్నారు. అటువంటి వారికి ధైర్యం కలుగ జేసే యీ బిల్లువల్ల యీ రోజు మనకొక సదవకాశం లభించింది. అందుకు నా ధన్యవాదాలు అందజేస్తున్నాను. ప్రజలకున్న సందేహాలను నేను వెలిబుచ్చక తప్పలేదు. యీ బిల్లులో చాలా క్లియర్‌గా చెప్పారు. దొంగతనంగా మందులు తయారుచేసేవారు. భూమి ఆక్రమణ దారులు లనిచెప్పి ఇండులో తేటతెల్లంగా అర్థం అయ్యేలా ఈ బిల్లులో వుంది. ఈ చట్టము వుండవలసిందే. దీని ఆచరణలో ఎటాటి దయాదాక్షిణ్యాలు చూపవలసిన అవసరం లేదు. ఇద్దరు క్రుళ్ళు సైకిళ్ళమీద పోయా వుంటారు. అందులో ఒకతను ప్రక్కనపోయే అమ్మాయి మెడలోని బంగారు గొలుసును లాక్కొని రెండో క్రుడికి ఇవ్వడం, వాదు ఎత్తుకొని పోవడం, ఇక్కడ వుండే రెండవ క్రుడేమో దొంగ కానట్లు నటించి తదుపరి తప్పించుకుంటాడు. ఈ విధంగా దొంగతనాలు అనేకం జరుగుచున్నాయి. ఇక క్లబ్బులుచూస్తే యీ రోజు చాలా విచిత్రమైన వ్యవహారాలు జరుగుచున్నాయి అక్కడ. మంచి రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు వీటి వెనుకవుండి, నెలకు 2-3 వేల రూపాయలు సంపాదిస్తున్నారు. అందులో ముఖ్యంగా జరిగేది పేకాట. దీనివల్ల అనేక మంది నాశనమవుతున్నారు. యీ క్లబ్బులను తుద ముట్టించకపోతే మనకు అంతే ప్రజలకు మోక్షము లేదు. సంక్షేమంలేదు. నైతిక శక్తి నశిస్తున్నది. దానిని క్రమబద్ధము చేయాలని మనవి చేస్తున్నాను. పేకాటలతో బాటు ఇతర అనేక కార్యక్రమాలు కొనసాగుచున్నాయి అక్కడ వీటిని అంతమొందిస్తే అప్పుడే మనం కృతకృత్యులము అవుతాము. ఆచరణలో యీ ప్రభుత్వము ధైర్య సాహసాలతో కార్యక్రమాలను ఎదుర్కొని ఇవుడు ప్రతిపక్ష సభ్యులలో ఏర్పడిన భయ సందేహాలకు తావులేకుండా చేస్తుండని నేను ఆశిస్తున్నాను. అటువంటి శక్తి సామర్థ్యాలు మనకున్నాయని యీ ప్రభుత్వము వాటిని రుజువు చేసుకొంటుందని కూడా నేను ఆశిస్తున్నాను. యీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్ష, ఈ బిల్లు ఏ ధైర్యముతో తేబడిందో మనకు తెలుసు. సంఘ వ్యతిరేక శక్తులుగా ప్రబలుతూ, ఆక్రమసారా, నకిలి మందులు తయారు చేయడం గూండాలు, తాడ్పుడు వ్యాపారంలో వ్యభిచారాన్ని ప్రోత్సహించే వారు, భూమి ఆక్రమణదారులు, యీ దుశ్చర్యలనన్నిటిని అరికట్టడం కోసమని యీ బిల్లును తీసుకొని రావడం జరిగింది కాని రాజకీయ ప్రయోజన కోసం తీసుకొని రావలసిన అవసరంలేదు. కాంగ్రెసు చీఫ్ విప్ బాపిరాజుగారు వారికి మంచి మీసాలున్నాయి, బాగా పర్సనాలిటీగా వున్నారు. మరి వారు రౌడీగా వున్నారని యీ చట్టము క్రింద లోపల పెడతామా అధ్యక్ష ? అలాగే ెగారు మంచి ఘాటుగా చాతుర్యంగా మాట్లాడుతున్నారు. అట్లాఅని చెప్పి, ... చట్టము క్రింద వారిని అరెస్టు చేస్తామా? చెప్పండి. చేయము. ఎవరయితే ద్రోహులో ఎవరయితే తప్పుడు పనులు చేస్తున్నారో, వాళ్ళమీద దండప్రయోగం చేయడానికి యీ బిల్లు తేవడం జరిగింది. హైదరాబాదులో పాత పట్టణంలోగాని, ఇతర ప్రాంతాలలోగాని జరుగుచున్న అక్రమాలు తమరికి బాగాతెలుసు. కోట్లు విలువచేసే భూములు అన్యాక్రాంతమై, కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టము వస్తున్నది. దూల్‌పేట ప్రాంతములో సారా కాసే కొద్దిమంది ఆమాయకులున్నారు. అయితే వారి వెనుక ఎటువంటి బలమైన శక్తులు వున్నాయో మనకు తెలుసు. కేవలం కూలికోసం వారు కాపుసారా కాచి పోలీసువారి ఎక్సయిజు వారి దాడులకు గురయి బందీ లవుతున్నారు. వారిని అడ్డుపెట్టుకొని లక్షల రూపాయలు సంపాదించే వారు మరొక రున్నారు. యీ చట్టము క్రింద అటువంటి వారిని ఆదుపులోకి తీసుకొని రావడానికి అవకాశముంది. నిన్నగాక మొన్న వెంకటగిరి, యూసుఫ్‌నగర్‌లో కొందరు రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో 12 ఎకరాల భూమిని ఆక్రమించుకొని అప్పటికప్పుడే పాకలు వేయించడం, లేఅవుట్స్ వేసిన తరువాత ఆ ఆమాయకులను బయటికి పంపించడం, ఆ భూమిని తిరిగి అమ్మేపరిస్థితి వుంది. ఆటువంటిది జరుగకుండా బాగారెడ్డిగారు మేము ఆనాడు ఒక బిల్లును తీసుకొని వచ్చాము, దానిపై హైకోర్టులో ఛాలెంజి చేశారు అని అన్నారు. అయితే దానిని కోర్టులో స్టే ఇచ్చారు. ఆ తరువాత దాన్ని వెకేట్ చేశారు. సంబంధిత వ్యక్తిని డిస్మిస్ చేశారు. ఆ ప్రభుత్వము ఆయిపోయింది. ఎవరయితే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారో ఆటువంటి వారిని తప్పించుకొనే టట్లు చేశారు అప్పటి చట్టములో. దానిని విస్తృత పరిధిలోకి ఇపుడు తీసుకొనిరావడం జరిగింది. దీనిని తమిళనాడువాళ్లు అమలు చేస్తున్నారు. అక్కడ కూడా కోర్టులో ఛాలెంజి చేస్తే కోర్టులో దాన్ని కొట్టివేశారు. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చారు. ఈ చట్టము క్రిందనే మద్రాసులో బ్లూ ఫిల్మ్ యాక్టరును అరెస్టుచేశారు.

ఈ చట్టము లేకపోతే తప్పుచేసిన వారిని అదుపులోకి తీసుకొని రావడానికి సరియైన అవకాశము వుండేదా ? ప్రజా ప్రతినిధులుగా అనేక సమస్యలను మనము చూచి, ప్రభుత్వ దృష్టికి తెచ్చినా కూడా తక్కువ దండనతో బయటపడడం, తిరిగి అదే నేరాలకు పాల్పడడం మనము చూస్తున్నాము. ఉదాహరణకు వ్యభిచారం చేసేవారిని పోలీసులు పట్టి, 10-20 రూపాయలు ఫయిన్ వేయడం తిరిగి వాళ్లు బయటకు రాగానే అదే కార్యక్రమాలు చేయడం జరుగుచున్నది. దీనిని కట్టుదిట్టంగా ఆపవలసిన అవసరం వుంది. దానికోసం యీ బిల్లు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. సోదరుడు ఒకటి చెప్పారు. దీనిని మరొకరకంగా వాడుకోడానికి ఏ మాత్రం అవకాశం లేదు. ముగ్గురు సభ్యులుగల కమిటీని నియమించమని అన్నారు. వారిలో, హైకోర్టు జడ్జి పదవి చేసిన వారిని మెంబరుగా వేయమని అన్నారు దీనిలో లోపాలుంటే వారు ఆలోచించి, నిర్బంధమును పొడిగించే అధికారమును లేదా విడుదల చేసే అధికారం వారికి ఇవ్వడం జరిగింది. ఎవరయినా సరే, అదుపులోకి తీసుకొన్న వెంటనే, వారికి, అదుపులోకి ఎందుకు తీసుకోవలసి వచ్చిందో చెప్పవలసిన అవసరం ఇందులో పొందుపరచడం జరిగింది. కాబట్టి యీ విధంగా రివ్యూ చేయవలసిన అవకాశము యీ బిల్లులో కూడా వుంది దీన్ని మరొక రకంగా వాడుకొనే అవకాశం లేదు. అలాంటి ప్రమాదకరమైన పరిస్థితులకు అంటే సంఘాన్ని దోపిడీ చేయడం, అక్రమ భూమి ఆక్రమణ, కల్తీ మందులు తయారుచేసి హాని కలిగించడం ఇలాంటి అరాచకాలను సృష్టిస్తున్న వారిని అరికట్టడంకోసం, తీవ్రమైన చర్య తీసుకోడానికి, నిర్బంధంలోకి తీసుకొని భయాన్ని కల్పించడం కోసం యీ బిల్లు ఎంతయినా అవసరం. కనుక, తప్పకుండా యీ బిల్లును అందరూ ఆమోదించాలని కోరుతూ, యీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షి, యీ నేర నిరోధక బిల్లును భారతీయ జనతాపార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. ఈ గూండాలను గాని బూట్‌లెగ్గర్సు లదితర నేరాలను చేసే వారిని అందరినీ ఆ నేరాలు ఆరికట్టడానికి, నేరానికి తగిన శిక్ష చేసేదానికి ఇప్పుడు మనకు ఉన్న ఇండియన్ పీనల్ కోడు అనుకోండి తరువాత ఇ-ర చట్టాలు క్రిమినల్ అఫెండర్సు ఏక్టు ఇదివరకే ఉంది. దీనిలో ఉన్న సెక్షన్ 17 మేము తిలకించాము. జర్నలిస్టులు కూడా తిలకించారు. ఈ ప్రివెంటివ్ డిటెన్షన్ ఉండవద్దు, ఇవి అన్ని చట్టాలుఉన్నాయి కాబట్టి ఇప్పుడు ప్రత్యేకమైన ఒకచట్టము మనకు అవసరం లేదు అని నేను భావిస్తున్నాను. ఎందుకంటే కేవలం ఇప్పుడు ఉన్న సమస్యను గురించే కాకుండా ప్రివెంటివ్ డిటెన్షన్ అనేది ఎంత దారుణమైనదో దానిని మేము చవిచూసి

నాము. మీకు తెలుసు. 1975వ సంవత్సరంలో యీ భారత దేశంలో అత్యవసర పరిస్థితి పెట్టబడ్డప్పుడు యీ భారత దేశం మొత్తం ఒక కర్మాగారంగా మార్చబడ్డది. వేలాది మంది మీసా చట్టము క్రింద పెట్టబడ్డారు. ముఖ్యంగా మాతోటి సభ్యులు మాతోటి సభ్యులే కాకుండా మార్క్సిస్టు పార్టీకి చెందినవారు మేమందరము కూడా సంవత్సరానికి పైగా జైలులో మేము ప్రుగ్గినాము. కాబట్టి మా అనుభవంమీద ఇది ఎంత దారుణం అయిన చట్టమో మేము యీనాడు మీతో చెప్పగలుగుతున్నాము. అయితే ఎలాంటి గ్రౌండ్సు లేకుండా కనీసం మూడు నెలల వరకు ఒక వ్యక్తిని అరెస్టుచేసే హక్కులను అన్నింటిని కూడా యీ ప్రభుత్వము హస్తగతము చేసుకోబోతున్నది. ఈ చట్టాలు ఎన్ని ఉన్నప్పటికి కూడా వీనిని ఎమలు పరిచే విధానం అసమర్థత యీ హోం డిపార్టు మెంటులో ఎంతవరకు ఉంటుందో అంతవరకు ఇటువంటి చట్టాలు ఎన్ని తీసుకువచ్చినప్పటికి కూడా అవి నిష్ప్రయోజనకరమని మనవి చేస్తున్నాను. ఎన్ని చట్టాలు తెచ్చి యీ ప్రభుత్వము యొక్క చేతులలో పెట్టినాకూడా అవి అన్నీ కేవలము దిండుక్రింద పెట్టుకుని యీ ప్రభుత్వము నిద్రిస్తే యీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ విధంగా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందో అదే విధంగా నేరాలు కూడా అభివృద్ధి చెందుతాయిగాని దీనివల్ల ఏలాంటి లాభము కాదని నేను మీతో మనవి చేస్తున్నాను. అధ్యక్ష, ముఖ్యంగా నాకు అర్థముకాని విషయము ఏమిటంటే యీ ల్యాండు గ్రాబర్సుని గురించి స్పెసిఫిక్‌గా మెన్‌షన్ చేయడం జరిగింది నేను దానిని గురించే మనవి చేస్తున్నాను. ఇదివరకే ఒక ఏక్టు నంబరు 12, 1982 మన దగ్గర ఉంది. ఈ ల్యాండు గ్రాబ్ ఏక్టు ప్రకారంగా ఏదైతే రెలిజియన్ ప్రోపర్టిస్ గాని ప్రయివేటు ప్రోపర్టీస్ గాని ఏదైనా ఎన్‌క్రోచ్ చేసినట్లయితే క్రిమినలు మరియు సివిలు కేసులు పెట్టే అధికారం యీ ఏక్టు ద్వారా మన ప్రభుత్వానికి సంక్రమిస్తున్నది. అయితే అధ్యక్ష, ఇందులో నేను ఒక పెంపెన్సు మీకు చదివి వినిపిస్తాను. ఎందుకంటే యీ ఏక్టు బహుశః ప్రభు వ్ దృష్టికి రానట్లు ఉంది, యీ బిల్లు ప్రవేశ పెట్టేప్పుడు. ల్యాండు గ్రాబర్సు గురించి మెన్షన్ చేయబడిన అవసరం అసలులేదు. యీ ఏక్టు స్ట్రిక్ డౌన్ కాలేదు. ఇది ఎగ్జిస్టెన్సులో ఉంది. ఎన్నో జిల్లాలలో కేసులు పెండింగులో ఉన్నాయి. రెలిజియన్ అంటే దేవాదాయ భూములుగాని లేక వాక్ఫు ప్రోపర్టీస్ మీద గాని ఎన్‌క్రోచ్ చేసే కన్‌స్ట్రక్షన్ చేసేవారి మీద ప్రభుత్వం కేసు పెట్టవచ్చు. ఈ ఏక్టు ద్వారా ఎంత సునాయాసంగా కేసు పెట్టవచ్చును అంటే కేవలంఇది ఒక జడ్జిదృష్టికివస్తే ఆయన లేకపోతే ఏ సామాన్య పౌరుడు అయినా కూడా ఫలానా వ్యక్తి ఫలానా భూమిని గ్రాబ్ చేసినట్లు చెప్పినప్పుడు వెంటనే నువో మోటో కోర్టు కాగ్నిజెన్సు తీసుకొని అతనిమీద సివిలు మరియు క్రిమినల్

ప్రొపోజర్ ఇనిషియేట్ చేయవచ్చును అని ఏక్టు నంబరు 12 ఆఫ్ 1982 ద్వారా యీ అధికారం ప్రభుత్వానికి పచ్చింది. దీని వలంగా ఎన్నో వాక్ఫ్ ప్రాపర్టీస్ మీద లెలిజియస్ ప్రాపర్టీస్ మీద కొన్ని జిల్లాలలో కేసులు ఇంకా పెండింగు ఉన్నాయి. అయితే, అధ్యక్షా, మీ దృష్టికి తెచ్చే ముఖ్యమైన విషయం ఏమిటంటే జిల్లాలలో అయినప్పుడు ఈ కేసుని పరిశీలించడానికి డిస్ట్రిక్టు జడ్జికి అధికారం ఉంది. అయితే ఒకవేళ సిటీస్‌లో అయినప్పుడు సెక్షన్ 7 ఉంది. నేను చదివి వినిపిస్తాను కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ది స్పెషల్ కోర్టు అని ఉంది అందులో.

Under Section 7, about the Constitution of Special Courts, it is mentioned "The Government may for the purpose of providing speedy enquiry into any alleged cases of land grabbing and trial of case in respect of the ownership and title-deed, or any false production of the possession of the land by notification..... special case, as may be necessary for such area or areas as may be specified in the notification. A special Court can consist of the Chairman and not more than two other persons to be appointed by the Government. The Chairman shall be a person who is or has been a Judge of High Court or a District Judge and any other Member, shall be a person who holds the post not below the rank of a Joint Collector." అయితే అధ్యక్షా, జిల్లాలలో జిల్లా జడ్జీలు ఈ కేసులు పరిష్కారం చేస్తున్నారు. సిటీలో స్పెషల్ కోర్టులు ఇది వరకే దీనిని ఏర్పాటు చేయవలసి ఉండె. ప్రభుత్వం దృష్టిలో ఇది అసలు లేదు. ఇప్పుడు ఎన్ని కేసులు పెండింగు ఉన్నప్పటికి ఆ కేసులు పరిష్కారం చేయడానికి మనం ఒక స్పెషల్ కోర్టు యీనాడు పెట్టవలసి ఉన్నది అనే ఆలోచనే యీ ప్రభుత్వానికి రాలేదు. ఆ ఆలోచన మరచిపోయి, ఆ కేసులను పరిష్కారం చేయడానికి మరచిపోయి దీనికి ఒక కొత్త చట్టాన్ని ప్రభుత్వం తెస్తున్నది ఆ చట్టంలో ల్యాండు గ్రాబర్సుని కూడా చేరుస్తున్నది అంటే నాకు చాల విచారకరంగా ఉంది. ప్రభుత్వం ఏవిధంగా పయనిస్తున్నది అన్నది చూస్తే తెలుస్తుంది. వేరే చట్టము ఉంది కాబట్టి ల్యాండు గ్రాబర్సుని గురించిన విషయం చెప్పాల్సిన అవసరం లేదు. ఒకవేళ ప్రభుత్వం తప్పనిసరిగా యీ నేరాలు అరికట్టడానికి ఇప్పుడు ఉన్న చట్టాలు సరిపోవు అనుకుంటే దీనిని సెలెక్టు కమిటీకి పంపి పరిశీలించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇదివరకు గూండా ఏక్టును అంత త్వరగా ప్రవేశ పెడితే దానిని హైకోర్టు కొట్టివేసింది. దీని పని కూడా అదే అవుతుంది. కాబట్టి దీనిని సెలెక్టు కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నాను.

شری ابراہیم بن عبداللہ مستری - یہ بل بڑے ہی اچھے انداز میں پیش کیا جارہا ہے - غنڈوں،لینڈ گریبرس، شراب بیچنےوالوں کے خلاف یہ بل اسمبلی میں پیش کیا گیا ہے - اصل سوال یہ ہے کہ اسکے پیچھے مقصد کیا ہے - کن لوگوں کو سزا دینا ہے - ایسے بہتسے بھی آیکٹ لائے گئے ہیں - ان سب آیکٹ کو اپوزیشن کے لوگوں پر استعمال کیا گیا - ان لوگوں کو گرفتار کر کے مسینوں رکھا گیا ہے - میرے کہنے کا مقصد یہ ہے کہ جو بل لایا گیا ہے - اس سے بلدیہ کے آفیسرس کو کھلی چھوٹ دے دی گئی ہے - ڈاک غریب اور مزدور لوگوں کو سزائیں - آپ اس بل پر یہ کہتے ہیں کہ یہ جو "ناجائز تعمیر" کا لفظ استعمال کیا گیا ہے - لیکن میں یہ کہنا چاہتا ہوں کہ بلدیہ کے اندر سارے قانون پہلے ہی سے موجود ہے کوئی بھی ناجائیز تعمیر کرتا ہے تو اسکے گھر،مکان،چھت وغیرہ کو گرادیتے ہیں اور اسکو سزا بھی دیتے ہیں - آپ یہ کہہ رہے ہیں کہ اگر کوئی ناجائیز تعمیر کرتا ہے تو اسکو 3 مہینہ کیلئے جیل میں ڈال دیا جاتا ہے - جب گھر یا دوکان وغیرہ کو تعمیر کی اجازت لینے کیلئے بلدیہ کے آفیس کو پھرنا پڑتا ہے - پھرنے کے باوجود اجازت نہیں دی جاتی - جتنے سکشن آفیسرس اور ٹاؤن پلانر ہیں پیسے کمانے تعمیر کی اجازت نہیں دیتے - جب کوئی غریب آدمی مکان کی تعمیر کی اجازت حاصل کرنے کیلئے بلدیہ آفیسرس کے پاس جاتا ہے تو اس کو اتنا ستاتے ہیں کہ اسکے پاس جو کچھ پیسہ رہتا ہے وہ کھاجاتے ہیں - آپ کے بلدیہ کے جتنے بھی آفیسرس ہیں وہ غریب لوگوں کو ستاتے ہیں - جب کوئی غریب آدمی اپنے مکان کے اندر ایک کمرہ بنانے کی اجازت کیلئے بلدیہ آفیس کو جاتا ہے تو اسکو بنانے کی اجازت نہیں دی جاتی - مجبوراً وہ بغیر اجازت کے تعمیر کرتا ہے - تو آپ اس تعمیر کو ناجائیز کہہ کر اس ایکٹ کے تحت اسکو 3 مہینے کے لئے جیل میں ڈال دیتے - ایسا نہیں ہونا چاہئیے - یہاں غنڈوں کے ساتھ،شراب فروخت کرنے والوں کے ساتھ وغیرہ ایسی جگہ حرکت کرنے والوں کے ساتھ یہ ایکٹ کو استعمال کرنا ہے ہمیں کوئی واسطہ نہیں - لیکن اس بل میں "ناجائیز تعمیر" کا جو لفظ استعمال کیا گیا ہے - اس پر ہم سخت احتجاج کرتے ہیں - آپ اس ایکٹ کے تحت ہر شریف آدمی کو پریشان کرینگے - قانون جو بھی لاگو کیا جاتا ہے وہ سب لوگوں کے فائدہ کیلئے ہوتا ہے - بلدیہ کے اندر قانون موجود ہیں -

لیکن یہ جو لفظ "ناجائیز تعمیر" کا استعمال کیا گیا ہے اس بل میں سے یہ لفظ کو حزف کردیا جائے اور اس بل کے ہر سکشن پر غور کرنے کیلئے سلکٹ کمیٹی کے حوالہ کیا جائے -

శ్రీ ఏ. బ్రహ్మారావు :— అధ్యక్షా, ఉర్దూ రానందువల్ల వారి స్పీచ్‌ను అర్థము చేసుకోలేకపోయాం. ముఖ్యమంత్రిగారిలాగా తక్కిన మంత్రులందరూ ఉర్దూ నేర్చుకొంటే అడ్వాంటేజ్‌గా వుంటుంది. వారు వాల్యుయబుల్ సజెషన్స్ ఇచ్చినట్టున్నారు. ఈ బిల్లుకు సంబంధించిన ఎయిమ్స్ అండ్ అబ్జక్ట్స్‌ను బలపరుస్తున్నాం. మేము దీనిని బలపరుస్తున్నాము కాబట్టి వెంకటపతి లాంటి గౌరవ సభ్యులకు సూచనం కలుగుతున్నట్టుగా ఉంది అనుమానం అక్కరలేదు. కేవలం ఎయిమ్స్ అండ్ అబ్జక్ట్స్‌ను చూసి బలపరుస్తున్నామే కాని యీ చట్టం సద్వినియోగపరుచుతుందనిగానీ, ఆశించిన పరితాలను సాధిస్తుందన్న నమ్మకంగానీ తక్కువగానే వుంది. ఈనాడు మన సమాజంలో వున్న పరిస్థితులనుబట్టి క్రిమినల్ కెండెన్సీ విపరీతంగా పెరిగిపోతున్న సమయంలో ఇలాంటి చట్టం అవసరంగా కనపడుతున్నది కాని ఈ చట్టంలో రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా ల్యాండ్ గ్రాబర్స్‌ను కలపడం సమంజసం కాదు. ఎందుకంటే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొంటే అందుకు ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ ఆక్టు వుంది. అంతేకాక ల్యాండ్ గ్రాబింగ్‌కు సంబంధించి 1982లో ఆక్టు నెంబర్ 12 తెచ్చారు. అంతేగాక ప్రయివేటు వ్యక్తుల భూములను యితరులు ఆక్రమించుకొన్నప్పుడు కూడా వేరే సివిల్ లాస్ వుండనే వున్నాయి. ల్యాండ్ గ్రాబర్ అనే దానికి డిఫెనెషన్ యేమి యిచ్చారంటే "Land Grabber means, a person who illegally takes possession of any land whether belonging to Government, local authority or any other person." ప్రైవేటు వ్యక్తుల ఆస్తిని ఆక్రమించుకొన్నప్పుడు కూడా ఆక్రమణదారులను అరెస్టు చేయవచ్చు. ఈ చట్టాన్ని ఉపయోగించవచ్చు అని ఉంది ఇప్పుడు ఉన్న అనేక చిట్టాలు ఏ రకంగా దుర్వినియోగమవుతున్నాయో మనం చూస్తున్నాము. ప్రయివేటు వ్యక్తుల ఆస్తులను ఆక్రమించుకొన్నప్పుడు యీ చట్టాన్ని వాడుకోవచ్చు అని అంటున్నారంటే కొందరికి మద్దతుగా మరి కొందరిని అణచడానికి ఈ చట్టం విపరీతమైన అవకాశము కల్పిస్తుందని నేను భావిస్తున్నాను. హరిజనులు ఇళ్ళు కట్టుకొనడానికి ఎక్కడయినా కొంత ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొంటే వారిని అణచడానికి పలుకుబడి కలవారు ఇలాంటి చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం వుంది కాబట్టి ల్యాండ్ గ్రాబర్స్‌ను యీ చట్టం నుంచి మినహాయించాలని కోరుతున్నాను. ఇకపోతే యీ ఆక్టు క్రింద పవర్స్ ఎక్సర్‌సైజ్ చేసే అధికారము డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌కే కాకుండా పోలీసు కమీషనర్స్ కూడా ఆ అధికారం ఇవ్వడం శ్రేయస్కరం కాదని భావిస్తున్నాను. పొలిటికల్ ఎక్సిజెన్సీస్ వల్ల పోలీస్ కమీషనర్‌కు ఇలాంటి అధికారం ఇవ్వడం జరుగుతోంది. ఉదాహరణకు విజయవాడలో పోలీసులకు యీ పవర్స్ కన్‌ఫర్ చేయడంలో వున్న ఔచిత్యం ఏమిటో మీకు తెలుసు. హైకోర్టు కాదన్నప్పటికీ పోలీసు కమీషనర్స్‌కు

ఇలాంటి పవర్స్ అప్పగించడం సమంజసం కాదు, వారు యీ పవర్స్‌ను దుర్వినియోగం చేసే అవకాశం వుంది కాబట్టి ఇది సమంజసం కాదని మనవి చేస్తున్నాను. ఇందులో అరెస్టు చేసిన వారిని గురించి ప్లీడ్ చేయడానికి లాయర్స్‌ను ఎంగేజ్ చేసుకొనడానికి కూడా అవకాశం లేదు. అలాంటి పరిస్థితులలో ఎడ్వయిజరీ బోర్డు అనేది చాలా ఉన్నత స్థాయిలో నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా వుండాలని మనవి చేస్తున్నాను. ఈ బోర్డు విషయం ఆలోచించినట్లయితే every such Board shall consist of Chairman and two other members having worked as Judges or qualified be appointed as Judges of the High Court.... హైకోర్టు జడ్జిగా నియమింప బడడానికి అర్హత కలిగినవారు ఈ బోర్డులో సభ్యుడిగా నియమింపబడవచ్చు. 10 సంవత్సరాల లీగల్ ప్రాక్టీస్ కలిగినవారు ఎవరైనా సరే హైకోర్టు జడ్జిగా నియమింపబడడానికి అర్హులు. ఆలాంటప్పుడు 10 సంవత్సరాలు లీగల్ ప్రాక్టీస్ వున్న వారి పార్టీకి చెందిన వ్యక్తులతో బోర్డును యేర్పాటు చేసేవారు అనేక రకాలుగా చట్టాన్ని దుర్వినియోగం చేయడానికి అవకాశం వుందని మనవి చేస్తున్నాను. అందువల్ల యీ బోర్డులో హైకోర్టు జడ్జిలనే - నియమించాలి తప్ప జడ్జి కావడానికి అర్హత కలవారిని ఇందులో మెంబర్స్‌గా నియమించకూడదని నేను భావిస్తున్నాను. ఇప్పుడు వున్న ప్రొవిజన్ సరైనది కాదని నేను భావిస్తున్నాను. ఇక యీనాడు క్లబ్స్ అనేవి సమాజానికి ఒక బెడదగా తయారయ్యాయని వడ్డి రంగారావుగారు చెప్పిన మాటతో నేను ఏకీభవిస్తున్నాను. ముఖ్యంగా కోస్తా జిల్లాలలో ఈనాడు రోజు రోజుకూ పెరిగిపోతున్న మినేస్ ఈ క్లబ్స్. ఇక్కడ గేంబ్లింగ్ జరుగుతుంది, గూండాలకు, బూట్‌లెగ్గర్స్‌కు ఆశ్రయం లభించేది, ప్రోత్సాహం లభించేది ఇక్కడే. పెద్దలుగా చెలామణి అయ్యేవారు వీటిని నిర్వహించి వ్యాపార లాభాలకు వాడుకొంటున్నారు. వారే ప్రభుత్వంగా కోర్టులుగా, కూడా వ్యవహరిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి. అందువల్ల క్లబ్స్‌ను అరికట్టినట్లయితే ఈ ఎలిమెంట్స్‌ను కూడా అణచడానికి వీలవుంది. ఇలాంటివి యెన్నో విషయాలు వున్నాయి కాబట్టి ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపితే సబబుగా వుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, ఈ సబ్జక్టు మీద మాట్లాడాలంటే కాస్త ఇబ్బందిగానే వుంది. అందుకు కారణం ఏమిటంటే నేను 1980లో పంచాయతీ రాజ్ మంత్రిగా వున్నప్పుడు నాకు యీ శాఖతో సంబంధం లేకపోయినా యాంటీ-గూండాస్ బిల్‌ను పైలట్ చేసే అవకాశం నాకు లభించింది. ఆ రోజు ఇలాంటి బిల్లును పైలట్ చేసి యీ రోజు ఇక్కడ మార్చుని యీ బిల్లు వద్దంటే సమంజసంగా వుండదని మనవి

చేస్తున్నాను. కాని ఈ గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వ్యవహరించాలని కోరుతున్నాను. ఆనాడు రాజేశ్వరరావుగారు, అనేక మంది ప్రతిపక్ష సభ్యులు కొన్ని పాయింట్స్ రెయిజ్‌చేసి ఆ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించాలని కోరినప్పటికి మేము అంగీకరించలేదు, ఆ బిల్ పాస్ అయింది అయితే ఆ తరువాత కొద్ది రోజులకు హైకోర్టు దానిని కొట్టివేయడం జరిగింది. తమకు తెలుసు మన దేశంలో లా అంటే enacted by Legislator and interpreted by Courts అని ఉంది. అంటున్నల్ల దీనిని ఏ విధంగా ఇంటర్‌ప్రిట్ చేస్తారో తెలియదు. కాబట్టి సెలక్ట్ కమిటీకి క్షుణ్ణంగా పరిశీలించజేసి, ఏమైనా మార్పులు అవసరమనుకుంటే మార్పులుచేసి బిల్లును తెస్తే బాగుంటుంది. సెలక్ట్ కమిటీలో అధికారపక్ష సభ్యులే ఎక్కువగా వుంటారు కాబట్టి వారంతా కన్విన్స్ అయిన తరువాతే ఏదైనా మార్పులు చేయడం జరుగుతుంది. ఆ తరువాత తెస్తే బాగుంటుంది. లేకపోతే ఎంత హేస్టీగా ఏదైనా నిర్ణయం తీసుకుని యాక్ట్ చేస్తే దానికి కొంతరగా ముప్పు వాటిల్లకూడదని నా అనుభవంతో మనవి చేస్తూ తమ ద్వారా ప్రభుత్వమ్మష్టికి తెస్తున్నాను.

5-00 p.m. Sri Mohd. Mukaramuddin (Charminar) :— Mr. Speaker, Sir, this Bill is supposed to provide for preventive detention of Bootleggers, Dacoits, Drug-Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers for certain acts. In our society there are prostitutes and pimps. There are certain other persons who take bribes from prostitutes as well as pimps. For such persons no provision has been made in this Bill. They are called Police Officers. They take bribes from all.

Secondly, the definition of the 'Land Grabber', takes in eleven categories of persons : "who illegally takes possesssion of any land (whether belonging to Government, local authority or any other person) or enters into or creates illegal tenancies....." Under the Land Encroachments Act, if a person is in occupation of a Government land, which the Government claims to be their land but the person claims to be his land, still if the possession is not recent and the person has been in possession for a long time, it is not open to the Government to resort to the provisons of the Land Encroachment Act. The Supreme Court in AIR 1973 page 1084 held that the Government cannot unilaterally decide question of title. They have to file a civil suit. If a person is in occupation of a land, which is claimed by the Government, he can still be detained. It cannot be upheld by the Court. That is one aspect.

The other point is about ".....belonging to any other person" If a man is in occupation of land of somebody else, he has a right to do so unless affected by due process of law. Still further, it is provided in the definition ".....who constructs unauthorised structures thereon for sale or hire or give such lands to any person on rental or lease and licence basis or for construction or use and occupation of unauthorised structures or the knowingly....." This English I do not know; it is incorrect. ".....gives financial aid to any person for taking illegal possession of such lands, or for construction of unauthorised structures thereon or who collects or attempts to collect from any occupies of such lands, rent compensation or other charges by criminal intimidation or who evicts or attempts to evict any such occupier....." A person in occupation of a third person's land and if the other person tries to evict him, he is also a land grabber within the defiction of this section. My submission is, this definition takes in persons whom it is not intended to punish. If this definition is allowed to stand, certainly it would cause hardship to innocent persons. Then ".....the person who construct.....

Mr. Speaker :— You have already stated.

Sri Mohd Mukaramuddin :— I want to repeat this from another angle. From the legal point of view, if a person wants to construct on his own land without taking permission from the Municipal Corporation, he is considered to be unauthorised constructor. But, he becames a land grabber within the definition of this Act. So far as the Mnnicipal permission is concerned, if he is not having permission, but still he constructs, the offence is compoundable. But he is made a land grabber under this Act and the Comssioner of Police is given authority to detain him. Therefore, my submission to the august House is that both these provisions together will cause hardship to the innocent people.

So, far as the other things are concerned, bootleggers, dacoits, drug-offenders, goondas and immoral traffic offenders are punishable under specific provisions of various Acts. Unless a person is convicted, he cannot be detailed. If a person is convicted of those offences, he will be sentenced to imprisonment by the court. There is no necessity for providing detention for such people.

One more aspect which I would like to bring to the notice of the House is clause 5. "Every person in respect of whom a detention

order has been made shall be liable.... ..a) to be detained in such..... b) to be removed from one place of detention to another place of detention within the State by order of Government." This provision empowers the Government to send a person any-where. The Supreme Court held in 1982 that preventive detention is, confining a person to prison. It is a serious invasion on his liberty. The Constitution guarantees personal liberty. Therefore, when it is only a preventive detention, the person should be confined in a prison very near about his house so that his people can meet him very often or whenever permitted. His convenience should be looked after. This provision is contrary to the constitutional guarantee and, therefore, it is illegal. I support the view of the Opposition Leader that it should be referred to the Select Committee for consideration.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి .— అధ్యక్షా, యీ సమాజంలో సంఘ విద్రోహులు సంబంధించి 6 కేటగిరీల గురించి ప్రివెంటివ్ డిటెన్షన్ ఏక్టు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అయితే, దీనిలో గేంబ్లర్స్‌ను ఎందుకు చేర్చలేదు, నాకు అర్థంకావడం లేదు. గేంబ్లర్స్‌ను చేరిస్తే బాగుంటుంది తరువాత, యీ ఐపిసి చట్టాలు ఇవి అన్నీ వున్నా కూడా మళ్ళీ ప్రత్యేకమైన చట్టం తేవలసిన అవసరం ఏమి వుందో ఇప్పటికీ అర్థం కావడంలేదు. అధ్యక్షా, మరి యీ గూండాస్ విషయంలో ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను. యీ గూండాల పేరుతో ప్రత్యేకంగా ఒక జిల్లాలో పోలీసు వ్యవస్థ సక్రమంగా అన్‌బయాస్‌డ్‌గా పనిచేస్తే, చక్కగా పనిచేసింది. గూండాస్ తీసుకుపోయి సక్రమంగా చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంటుంది. ఎందుకంటే మోటివేటెడ్ బయాస్‌గా పోలీసు అఫిషియల్స్ వుంటే, యీ పొలిటికల్ పార్టీ వర్కర్స్ వున్నారో వారి మీదపడి వారు తీసుకోగల ప్రివెన్షన్‌లో పెట్టి నానా చిత్రహింసలు పెట్టే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. ఇంతకు ముందు 1977లో యిపుడు ఎదైతే ఎమర్జెన్సీ విషయములో మా నాయకులు చెప్పారో ఆదే విధంగా ఇది జరిగే అవకాశం వుంది. యీ గూండాస్ విషయంలో ప్రత్యేకంగా నేను చెప్పదలచుకున్నాను. యిప్పుడు, గణేష్ నిమజ్జనం ఉత్సవం వస్తుంది. యిక్కడ అరెస్టు చేయాలని ఇక్కడ నుంచి ముగ్గురిని అక్కడ నుంచి ముగ్గురిని అరెస్టు చేయాలనే ఆలోచన మొదలై వుండవచ్చు. యీ విధంగా అరెస్టుచేసి, నెలల కొద్ది జైళ్ళలో వుంచిన కాలాలు వున్నాయి. కనుక యివి అన్ని ఏక్టు, ప్రివెన్షన్ ఏక్టు ప్రభుత్వం దగ్గర వున్నాయి. కనుక యీ ఏక్టును మళ్ళీ ప్రత్యేకంగా తీసుకురావలసిన అవసరం లేదు. కనుక యీ ఏక్టును విత్‌డ్రా చేయండి, లేదా సెలెక్టు కమిటీకి పంపండని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పత్తి మణెమ్మ :— అధ్యక్షా, ప్రజాభద్రత నిర్వహణకు భంగం కలిగించే చర్యలు, బందిపోట్లు, ఔషధ అపరాధాలు, గూండాలు, వ్యాపార అపరాధాలు, భూమి దురాక్రమణ గురించి యీ 6 నబ్జెక్టులను నేను బలపరుస్తున్నాను. ముఖ్యంగా నేను మాట్లాడను, కాని రోజూ పత్రికలలో చూస్తున్నాము అత్యాచారాలు, ఆత్మహత్యలు అన్ని రకాల బందిపోట్లు అనేక రకాలుగా జరుగుతున్నాయి అని, రోజు పత్రికలలో వచ్చిన వార్తల గురించి గొప్పగా మాట్లాడేవారు, అలాంటి స్త్రీ సమస్య గురించి ఎత్తకుండా పోతున్నారు. అది చాలా బాధ అనిపించింది. ముఖ్యంగా స్త్రీలకు రక్షణలేదు. గూండాలు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వానికి ఆర్థిక పరిస్థితులను దెబ్బ తీస్తున్నారు.

స్త్రీలకు రక్షణ అనేది లేక నడిబజారులో ఎత్తుకుపోయి మానభంగం చేస్తుంటే, దిక్కులేని పరిస్థితిలో వున్నారు. ఆలాంటి పరిస్థితులలో అర్ధరాత్రి ఆడవారు నిర్భయంగా ఎప్పుడు వుండగలరని అన్నగారిని అందరూ అడిగారు. అలాంటివారు యీ సమస్య వస్తే ఒక్క విషయం కూడా చెప్పకుండా కూర్చున్నారు. అది మంచిది కాదనే బాధతో రెండు నిమిషాలు మాటలాడడానికి బయలుదేరాను. కళావంతుల విషయంలో కొంత చెప్పదలచుకున్నాను. భూమి దురాక్రమణ గురించి చాలా మంది అడిగారు, బాధపడ్డారు. కానీ కేవలం స్త్రీల మీద జరుగుతున్న అత్యాచారాల మీద ఎవరూ మాట్లాడలేదు. కళావంతుల విషయంలో చాలా మంది సంసార పరిధిలోకి వచ్చారుకానీ, కాకినాడ ప్రాంతంలోని రెండు, మూడు గ్రామాలలో ఇంకా కొందరు వున్నారు. వారు మేము సంసారాలు చేసుకుంటాము, మాకు రక్షణ కల్పించండని మాకు మెమోరాండములు సమర్పిస్తున్నాయి. వారికి భద్రత కల్పించాలనీ, వారిని కాపాడవలెననీ మనవి చేస్తూ, విరమించుకుంటున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— అధ్యక్షా, సమాజంలోని సంఘ వ్యతిరేక శక్తులను అరికట్టడానికి, ప్రజా సంక్షేమాన్ని పరిరక్షించే పేరుతో యీనాడు ఆరు రకాలు అయిన సంఘ వ్యతిరేక శక్తులను అరికట్టడానికి యీ బిల్లు తీసుకువస్తున్నారు. నాకు చిన్న సందేహం. ఇప్పుడు వున్న చట్టాలను పోలీస్‌లు సక్రమంగా అమలు పరచినట్లయితే ... ఇంతకంటే చట్టాలు ఎక్కువ అయ్యేకొద్దీ వారి అధికార దుర్వినియోగం ఎక్కువయి ప్రజా జీవనానికి భంగం కలుగుతుందేమో అనేది నా సందేహం, యీనాడు చట్టాలు లేక కాదు. గూండాలను లోపల వేసే చట్టాలు లేకకాదు. అనుమానం వస్తే పోలీస్‌లు కస్టడీలోకి తీసుకున్న వారిని 24 గంటలు లోపల హాజరు పరచవలసిన పోలీస్‌లు, లాకప్‌లో వేసి చిత్రహింసలు చేస్తున్నారు. ఈ గూండా యాక్టుకు నేను వ్యతిరే

కంకాదు. కానీ పోలీస్‌లలో చాలావరకు నైతిక ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. రక్షించ వలసిన పోలీసులు భక్షించే పరిస్థితి ఏర్పడింది. అప్పుడప్పుడు దీని గురించి మనం చర్చించడమే కాకుండా పేపర్స్‌లో కూడా చూస్తున్నాము. పోలీస్ స్టేషన్స్‌లో స్త్రీలకు అవమానాలు జరుగుతున్నాయి. అక్రమ సారా వ్యాపారం యీనాటిది కాదు. ఎన్నో చట్టాలు వున్నాయికానీ పోలీసులు తెలిసీ దీనిని పెంచుతూ సారా వ్యాపారం చేసే వారిని పెంచుతున్నారు. అందువల్ల భూ ఆక్రమణ, గ్రాబ్ దీనిలో లాస్ట్‌లో ప్రయివేట్ వ్యక్తుల ఆస్థులు అని కూడా చెప్పారు. దీనిలో గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వేరు వేరు చట్టాలు వున్నాయి. ప్రత్యేకించి కోర్టులో ఛాలెంజ్ చేస్తే నిలిచే ప్రమాదం కూడా వుండదు. అందువల్ల ప్రతిదీ ప్రేరేపించే వ్యక్తులు చెబుతున్నారు. దీనిలో రాజకీయ ప్రత్యర్థులను ముఖ్యంగా గూండాలుగా వుండనవసరం లేదు. ఇప్పుడు రాయలసీమలో మిత్రులు అందరూ భయపడేది ఎందుకంటే (హోం మినిష్టరుగారికి కూడా తెలుసు) అక్కడ ఎం.ఎల్.ఏ. లకు భద్రత లేదు. వారి అనుయాయులను ఇక్కడ మాట్లాడితే అక్కడ చంపివేస్తున్నారు. అసెంబ్లీలో మాట్లాడి యస్.పి.ని బదిలీ చేయించడం అంటే - వారిని పట్టుకొని - రాంభూపాల్ రెడ్డిని పట్టుకొని అసెంబ్లీలో రెండు రోజులు వుంటావు, తరువాత నీ పని చూస్తానని బెదిరిస్తున్నారు. మీకు పనవి చేసేది యేమిటంటే ఇందులో చాలా లొసుగులు వున్నాయి. దీన్ని సెలక్టు కమిటీకి పంపించండి. ఇంత త్వరగా తీసుకోవలసిన అవసరం లేదు. మిత్రపక్షాలవారు కూడా మీకు కూలంకషంగా సరియగు సలహాలను యిచ్చారు. ఆరు రకాల సంఘ వ్యతిరేక శక్తులు వున్నాయి. పోలీస్ చేతిలోకి చట్టం వెడితే మరు నిముషంలో సరియగు వ్యక్తికి రక్షణ వుండదనే భయభ్రాంతులు వున్నాయి. దీన్ని సెలక్టు కమిటీకి పంపించండి. సావకాశంగా లొసుగులను పరీక్షించండి. తరువాత అవసరం అయితే మీకు మెజారిటీ వుంది కనుక తప్పనిసరిగా పాస్ అవుతుంది. తప్పక సెలక్టు కమిటీకి పంపండని కోరుతున్నాను.

హోంశాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :— ఆధ్యక్షా, నిన్న సాయంకాలం నేను గౌరవ ముఖ్యమంత్రిగారి తరపున ప్రవేశపెట్టిన ఈ బిల్లు, ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ సారాయి తయారీదార్లు, బందిపోటు, ఔషధ అపరాధులు, గూండాలు, వ్యభిచార నేరస్థులు, భూమి దురాక్రమణదారులుగా వ్యవహరించే కొన్ని సంఘ వ్యతిరేక శక్తుల అపాయకర కార్యకలాపాల నివారణ బిల్లు శాసనసభలో యీనాడు చర్చకు వచ్చినప్పుడు గౌరవసభ్యులు 12 మంది దీనిమీద చర్చను సాగించారు. పరోక్షంగానో, ప్రత్యక్షంగానో మొత్తం మీద ఒకరిద్దరు తప్ప, అందరూ ఆమోదించారు. అయితే కొన్ని సూచనలు, గౌరవసభ్యులు చేశారు. నేను తమద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తు

న్నది - ఈ బిల్లే కాదు, మామూలు బిల్లులు చాలా వున్నాయి. చట్టాలు కూడా వున్నాయి. ఇంక ఇది ఎందుకు అనే ప్రశ్న వుంది నేను ఒక్క- విషయం మనవి చేస్తున్నాను. బూట్ లెగ్గర్స్ కంటే ముందు ఎక్సయిజ్ బిల్లు ఒకటి, యాక్టు ఒకటి వుంది. రౌడీ, దీనికి ఐ.పి.సి. యాక్టు వుంది. అపెండర్స్ యాక్టు వుంది. ఈ విధంగా అన్నిటికీ చట్టాలు వున్నాయి. కాని ఇవాళ హైకోర్టులో, ఇతర కోర్టులలో బెయిల్ మీద వచ్చే పరిస్థితి కనబడుతుంది. ఇవాళ ఎక్కడయితే భూమి కబ్జా చేయడం, లేదా అమ్మాయిలను అమ్మే రాకెట్ ఏర్పాటు చేయడం, లేదా యిక్కడ ధూల్‌పేట్‌లో సారాయి కార్యక్రమం చూడడం, లేకపోతే మిగతా కార్యక్రమాలను చేస్తున్న పెద్ద మనుషులు వెంటనే హైకోర్టులో స్టే తెచ్చుకోవడం, లేదా యాంటిసిపేటరీ బెయిల్ తీసుకోవడం, ఇలాంటి వైఖరులను అవలంబించడం వల్ల సమాజంలో యీ నేరస్థులను, నేరాలను అరికట్టలేక పోతున్నాము. దానికోసమే నేరాలు కొనసాగకుండా నేరస్థులను అరికట్టడానికి ఉద్దేశించిన బిల్లు మాత్రమే ఇది. ఇది సదుద్దేశంతో తీసుకువచ్చిన బిల్లు. (శ్రీ బాగారెడ్డిగారు, ఇతర పెద్దలు కూడా హాట్లాడినారు. ఇది ముందు కోర్టులో నిలుస్తుందా అని. మేము ఇంతకు ముందే యీ బిల్లు ముసాయిదాను సెంట్రల్ గవర్నమెంటు ఆమోదానికి పంపించాము. అలాగే రాష్ట్రపతి అంగీకారం గురించి పంపించడం జరిగింది. క్యాబినెట్ ఆమోదించిన తరువాత కొన్ని క్లారిఫికేషన్స్ తరువాత సెంట్రల్ గవర్నమెంట్‌వారు కాన్‌సెంట్ ఇవ్వడం జరిగింది. ఇదే సందర్భములో మరో విషయం. ఇలాంటి బిల్లే కాంగ్రేసేతర ప్రభుత్వం వారు తమిళనాడులో తీసుకువచ్చి ఇప్పటివరకు విజయవంతంగా సక్రమంగా చేయడం జరిగింది. తమిళనాడులో 1985లో 1052 మందిని ఇట్లాంటి చట్టం క్రింద తీసుకువస్తే 22 కేసులు మాత్రమే కోర్టులు ప్రక్కకు పెట్టాయి కనుక నేను మనవి చేసేది ఏమిటంటే.. .....

(శ్రీ పి. వెంకటపతి :— కాంగ్రెసేతర అంటే ... ప్రస్తుతము తమిళనాడు ప్రభుత్వమే మనకు ఆదర్శం అన్నమాట.

(శ్రీ వసంత నాగేశ్వరరావు :— తమిళనాడు, పశ్చిమ బెంగాల్ కూడా మాకు ఆదర్శమే. నేను మనవి చేసేది, ఈనాడు వున్న పరిస్థితులలో, ఈనాడు సమాజంలో వున్న పరిస్థితులలో అనేక మంది పెద్దలు శాసనసభలో మాట్లాడినప్పుడు నేను పైన చెప్పినటువంటి 6 రకాల నేరస్థుల బారినుండి సమాజాన్ని కాపాడడానికి మాత్రమే యీ ప్రభుత్వం యీ బిల్లును తీసుకువస్తుంది తప్పితే మంచివారి మీద, రాజకీయ ప్రత్యర్థుల మీద కక్ష సాధించడానికి, లేకపోతే మామూలుగా భూమి ఆకలితో పోరాటం సాగించే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలమీద తీసుకురావడానికి కాదని మనవి చేస్తున్నాను. నేను

ఎందుకు మనవి చేస్తున్నానంటే ఇంతకుముందే నాసా ఇతర చట్టాలు వున్నాయి. రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేయాలంటే చాలా చట్టాలు లేకపోలేదు. నేను మనవి చేసేది యేమిటంటే అవి అన్నీ వున్నా కూడా ప్రత్యేకించి యీ ఆరు రకాలైన వారిని నిర్ధారించడానికి ప్రయత్నము చేస్తున్నాము. ఆయన వల్ల, ఫలానా వ్యక్తివల్ల ప్రమాదం అని సమాజం గుర్తిస్తేనే, నిర్ఫంధిస్తే వెంటనే ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు రోజుల్లో జిల్లా కలెక్టర్లు, మేజిస్ట్రేట్‌లు తెలియజేయవలసిన అవసరంవుంది.

3 వారాలలో సలహా బోర్డు ఆమోదం పొందవలసి వుంటుంది. ఒకసారి సలహా బోర్డు ఆదేశం వుంటే తిరిగి నాసా క్రింద కాని, ఏ ఇతర చట్టాల క్రింద గాని బుక్ చేయడానికి వీలులేకుండా చేశాము. సంఘ విద్రోహ శక్తులపైన కఠినమైన చర్యలు తీసుకొనడానికి యీ బిల్లును తీసుకురావడం జరిగింది. రాజకీయ ప్రత్యర్థులపైన కక్ష సాధింపు కోసము తీసుకువచ్చిన బిల్లు ఏమాత్రం కాదు. ఆలాంటి కుసంస్కారం, సంస్కృతి తెలుగుదేశం పార్టీకి లేదని మనవి చేస్తున్నాను. కాబట్టి ఏమాత్రం సంకోచం లేకుండా అందరూ ఏకగ్రీవంగా యీ బిల్లును బలపరచాలని కోరుతున్నాను. కాంగ్రెసు సభ్యులు శ్రీ నరసింహారెడ్డిగారు ఆలపాటి ధర్మారావుగారు దీనిని బలపరిచినందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ బిల్లును సభ ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— రాజకీయ ప్రత్యర్థులపైన కక్ష సాధింపు చర్య సాధించాలనే ఉద్దేశ్యం, ధ్యేయం కాదని మంత్రిగారంటున్నారు. ఈ ప్రభుత్వము పోగానే యీ బిల్లు పోతుందా? గత సంవత్సరం యీ రకమైన బిల్లును తీసుకువచ్చి రాజకీయ నాయకులను అరెస్టు చేయము అన్నారు. కాని ఓటింగ్‌లో నరేంద్రగారు పాల్గొనకుండా అరెస్టు చేయడం జరగలేదా అని అడుగుతున్నాను. శాశ్వతంగా వుండే చట్టాలు ఇవి. ఏదో ఒక ప్రభుత్వం రావడంతో వచ్చేవి, పోవడంతో పోయేవి కావు. అంబేద్కర్ వంటి పెద్ద నాయకులు అన్ని దేశాల చట్టాలను చదివి మన రాజ్యాంగాన్ని రచించారు. మనుష్యులలో నిజాయితీ వుండాలి. ఆక్టులు పాస్ చేస్తాము. రాజకీయ ప్రత్యర్థులపైన ఉపయోగించడానికి పనికివస్తాయి. దీనిని ఆపలేరు. ఇంతకు ముందే కావలసిన కోడ్స్, చట్టాలు వున్నాయి. కాబట్టి యీ బిల్లును ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— సమాజంలో వున్న చీడపురుగులపైన ఉపయోగించబడే బిల్లు యిది. ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ఉపయోగించే బిల్లు యిది. వారిని అరెస్ట్ చేశారంటే చట్టాలు, మెరిట్స్, లైక్స్ మీద పని చేయవు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— రాజకీయ ప్రత్యర్థుల పైన యీ చట్టాన్ని ఉపయోగిస్తారనే భయం ప్రధానం కాదు. అంగీకరిస్తాను. గాంబ్లింగ్ దీనిలో కవర్ చేయలేదు. బ్లాక్‌మార్కెటింగ్ వుంది. దానిని కవర్ చేయలేదు. ఆర్థిక నేరం ముదిరితే సాంఘిక నేరం అవుతుంది. ప్రభుత్వ యంత్రాంగములో క్రిందినుంచి పైవరకు పెడితే ఈ నేరాలను పోషించేవారు చాలామంది వున్నారు. దానిని శిక్షనచేసే శక్తిని సంపాదించుకోకుండా, ప్రజాశక్తులను ఐక్యపరచకుండా, ప్రజా ఉద్యమాలు నిర్వహించకుండా దీనిద్వారా చేస్తాం అంటే అసాధ్యం. ఒక సంవత్సరం తరువాత మంత్రి నాగేశ్వర రావుగారు వచ్చి, ఇంకొక చట్టం చేస్తే బాగుంటుంది, దీని పదును పోయిందని మాట్లాడే అవకాశం వుంటుంది. కాబట్టి చేయవలసిన కార్యక్రమాలు మరొకరకంగా ఉన్నాయి. ఈ చట్టమువల్ల అధికార పక్షముతో మిత్రపక్షాలవారం ద్వేషాన్ని పెంచుకోవాలని లేదు. కొన్ని నేరాలు ప్రక్కన పెట్టారు. ల్యాండ్ గ్రాబర్స్ నేరాలు చేస్తున్నారు. వీరిని రక్షించడానికి ఏమైనా పెట్టారా? 1980లో బాగారెడ్డిగారు యీ బిల్లును మూవ్ చేసినపుడు ఆ చట్టం వుంది. ఆ చట్టము యిప్పటికీ అమలులో వుంది. అది సరిపోదు. దానిని డిటరెంట్ వుండేటట్లు తీసుకురావాలని మనవి చేస్తున్నాను. దానిని దీనికి ఎందుకు జత పర్చరు? ఢిల్లీవారు ఒప్పుకొన్నది ప్రతిదీ మంచిది కాకపోవచ్చు. ఢిల్లీలో కూడా ఇటు వంటి బ్యూరోక్రసీయే వుంది. వీరు పంపించినంతమాత్రాన పవిత్రంగా వుందనుకుంటే మేము ఒప్పుకోము. ఈ బిల్లు మంచి చెడ్డల గూర్చి కూలంకషముగా చర్చించడానికి సెలక్టు కమిటీకి రిఫర్ చేయడం మంచిదని నా మనవి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— రాజకీయ కక్షతో ప్రత్యర్థు లెవ్వరిని దీని క్రింద అరెస్ట్ చేయడము జరగదని మంత్రిగారన్నారు. వారెన్ని చెప్పినా కడప, కర్నూలు జిల్లాల్లో కాంగ్రెసు పార్టిని బలపరిచే వారిని అనేక మందిని అరెస్ట్ చేయడము జరిగింది. జైలుకు పంపడం జరిగింది. గూండా అనో, రౌడీ అనో, ఏదో పేరు పెట్టి అరెస్ట్ చేసే ప్రమాదం వుంది. పొలిటికల్ వెండెట్టాతో అరెస్ట్‌లు జరగకుండా చేస్తామని హోమ్ మంత్రిగారు ప్రత్యేకంగా హామీ యిస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— కేవలం 6 రకాలైన నేరస్థులకోసం ఉద్దేశించిన బిల్లు యిది. రాజకీయ ప్రత్యర్థులమీద కక్ష సాధించడానికి ఈ బిల్లును ఉపయోగించము అని హామీ యిస్తున్నాము. పేద ప్రజలు సాగించే భూమి పోరాటాలలోకి వెళ్ళి ప్రజా రక్షకులుగా వుంటాము కాని ప్రజాభక్షకులుగా వుండము. నేరస్థులు నేరాలు చేయకుండా అరికట్టడానికి ఉద్దేశించిన బిల్లు తప్ప సామాన్య ప్రజలమీద ఉపయోగించేది కాదు. ఈ బిల్లు సదుద్దేశాన్ని అర్థం చేసుకొని అందరూ బలపరచాలని కోరుతున్నాను.

5-30 p.m.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— మీరు ఇందులో ల్యాండ్ గ్రాబర్స్‌ను చేర్చారు. దీని యొక్క ఎఫెక్టు కొన్ని ప్రాంతాలలో తప్పనిసరిగా వుంటుంది. హైదరాబాదు సిటీలో వేలాది మంది లేబరర్స్ అక్కడక్కడా గుడిసెలు కట్టుకొని గత 30, 40 సంవత్సరాల నుంచి ఉంటున్నారు. అది ఎందుకూ పనికిరాని స్థలమైనా గుడిసెలు కట్టుకొని నివసిస్తున్నారు. అయితే వారికి కలెక్టరు దగ్గర ఎప్రోచ్ లేదు, మునిసిపాలిటీవారు వారిని రానివ్వరు. అలాంటి లేబరర్స్ అనేక మంది ఉన్నారు. ఇకపోతే పెద్దవారు కొంత మంది విలువైన ప్రభుత్వ భూమిని గ్రాబ్ చేస్తున్నారు. పోలీసుల కొల్యూషన్ లేకుండే వాల్యూబుల్ ల్యాండ్ గ్రాబ్ చేయడానికి అవకాశం లేదు. అయితే యీ ఆక్టు రాగానే మొట్టమొదట జరిగేది ఏమిటంటే జీవనోపాధి కోసం గ్రామాల నుంచి ఇక్కడికి వచ్చి గుడిసెలు కట్టుకుని నివసిస్తున్న వేలాది మంది హరిజనులు, గిరిజనులు మొదలైనవారిని "ల్యాండ్ గ్రాబర్స్" అనే పేరుతో ఎవిక్టు చేయించే అవకాశం వుంది. అందువల్ల దీని గురించి జుణ్ణంగా చర్చించడానికి అవకాశం ఇవ్వాలి. ఇంతకుతప్ప వేరే పెద్ద లోపాలేమీ ఇందులో లేవు, దీనిగురించి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడరు. దీనిని సెలక్టు కమిటీకి పంపితే మీకు కూడా సపోర్టు దొరుకుతుంది కాబట్టి దీనిని సెలక్టు కమిటీకి పంపించి గుడిసెలలో జీవనం గడుపుతున్న వేలాది మంది పేదలకు అన్యాయం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, యీ ఆక్టు రాజకీయంగా వ్యతిరేకులైన వారిపైన చర్య తీసుకొనడానికి ఉపయోగపడుతుంది. అంతేగాక కేవలం పేద ప్రజలపైనే చర్య తీసుకొనడానికి దీనివల్ల అవకాశం కలుగుతుంది కాని దీని ప్రభావం ధనవంతులపై గాని, అధికార పార్టీకి చెందినవారిపైగాని, ఏమాత్రము పడదు. తమరు అడ్వొకేట్‌గా వున్నారు కాబట్టి దీని విషయం తమకు తెలుసు. ఈనాడు సమాజంలో జరుగుతున్న అనేకమైన నేరాలను ఆంబే రేప్స్ గాని, డెకాయిటీస్ గాని, మర్డర్స్ గాని ఇలాంటి నేరాలను ఇప్పుడున్న చట్టాలవల్ల అదుపు చేయలేని దశలో ప్రభుత్వం యీ బిల్లును తెచ్చింది. ఇంతకు ముందు పెద్దలు బాగారెడ్డిగారు చెప్పినట్టుగా ఇదివరకు ఇలాంటి యాక్టు చేస్తే దానిని హైకోర్టు కొట్టివేయడం జరిగింది. ఆదేవిధంగా ఇప్పుడు చట్టం చేస్తే రేపు ఎవరయినా కోర్టుకు వెడితే కొట్టివేసే పద్ధతిలో దీనిని చేయడం జరుగుతోంది. మేము యాక్టు చేసాం కాని కోర్టు కొట్టివేసింది అని చెప్పుకునే పద్ధతిలోనే యీ యాక్టు చేస్తున్నారు తప్ప ఖచ్చితంగా పనికివచ్చే పద్ధతిలో ఈ బిల్లును ప్రవేశపెట్టారని నేను అనుకోవడము లేదు. ప్రభుత్వ యంత్రాంగంలో మార్పులు తేవాలి, అలాగే ప్రజలలో నైతిక విలువలు పెంచే ప్రయత్నం చేయాలి తప్ప అలాంటి ప్రయత్నాలు

చేయకుండా కేవలం ఇలాంటి చిన్న చిన్న చిటకాలవల్ల ఆశించిన ప్రయోజనాలు చేకూర వని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— అధ్యక్షా, ఈ బిల్లును సమర్థించడమో లేక సమర్థించకపోవడమా అన్న సంధిగ్ధ పరిస్థితి వుంది. ఎందుకంటే దీని ప్రభావం రాజకీయవాదులమీద పడుతుందో లేదో నాకు తెలియదుకాని సామాన్య ప్రజలను హింసించడానికి మాత్రం పోలీసుల చేతులలో డైరెక్ట్‌గా పెట్టే ఒక వెపన్ మాదిరిగా వుంది. మేము అనుభవిస్తున్నాం. అందువల్ల దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించడం సమంజసం. ఒకసారి ఎక్కడి నుంచో వచ్చిన వాళ్ళకు పట్టాలు ఇస్తున్నారు, స్థానికంగా వున్న మాకు ఇళ్ళ స్థలాలకోసం పట్టాలు ఇవ్వడంలేదని పేదవారు ఆందోళన చేస్తే వారిని పోలీసులు దెబ్బలు కొట్టడం జరిగింది. అలాంటప్పుడు ఇంత పెద్ద వెపన్ పోలీసుల చేతుల్లో పెట్టడం సముచితం కాదు.

Mr. Speaker :— 1951 Preventive Detention Act was brought in and the first victim was Mr. A.K. Gopalan. Do you know that?

శ్రీ డి. శ్రీపాదరావు :— ఐ నో ఇట్. వారి చేతిలో ఒకేసారి ఇంత పెద్ద వెపన్ పెడుతున్నాము. దీనిలో ఒక అమెండ్‌మెంట్ చేస్తే సరిపోతుంది. అదేమిటంటే దీనిలో "నైతికమైన మార్పు వచ్చినప్పుడు" అన్న వాక్యం పెడితే బాగుంటుంది. ల్యాండ్ గ్రాబర్స్ గురించి ఇప్పుడు వున్న డిఫినెషన్ సరిగా లేకపోవడం మూలంగా ఇబ్బందులు వస్తాయి. ఇలాంటివి అనేకం ఉన్నాయి. కాబట్టి దీనిని సెలక్ట్ కమిటీకి పంపితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— These are the words which are used in the Central Acts. Already they are there.

శ్రీ డి. శ్రీపాదరావు :— దీనిని రాజకీయంగా వ్యతిరేకులైన వారిపై వాడడం జరగదని చెప్పవచ్చు కాని అలా జరిగే అవకాశం వుంది. ఇక సామాన్య ప్రజలు దీని వల్ల నష్టపోతారు.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి) :— అధ్యక్షా, దీనిలో ల్యాండ్ గ్రాబర్స్ గురించి సరైన నిర్వచనం ఇవ్వకపోవడంవల్ల ఏదో కొద్ది భూమి ఆక్రమించుకున్న పేదలను హెరాస్ చేయడానికి అవకాశం వుంటుంది. అందువల్ల "ల్యాండ్ గ్రాబర్" అన్న దానికి సరైన డిఫినెషన్ యిచ్చి వుంటే బాగుండేదని మనవి చేస్తున్నాను.

Page 11 : (16) : "No suit, prosecution or other legal proceedings shall lie against the Government or any officer or person, for anything in good faith done or intended to be done in pursuance of this

Act." అని పెట్టారు. దీనివల్ల కూడా కొంచెము హాని జరుగుతుంది కాబట్టి దీని గురించి కూడా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

డా॥ నజ్జా చంద్రమౌళి :— అధ్యక్షా, మేము నిన్న మట్కా జూదం గురించి ప్రస్తావించినప్పుడు రేపు యాంటీ గూండాస్ బిల్లు రాబోతున్నది, దీనిని అందులో చేరుస్తామని చెప్పడం జరిగింది. కాని ఆ విషయం ఇందులో ప్రస్తావించలేదు. చీరాల ప్రాంతంలో మట్కా జూదం విచ్చలవిడిగా నిర్వహించడం జరుగుతోంది. వేలాది మంది పేద రైతాంగం, చేనేత కార్మికులు, రోజువారీ కార్మికులు రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బును ఇందులో పెట్టి నష్టపోయి చివరకు ఆత్మహత్యలు చేసుకొంటున్న పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సంఘటనలు అనేకం జరిగాయి. అందువల్ల ఆరు క్రైమ్స్‌తో పాటు మట్కాను కూడా యీ బిల్లులో చేర్చవలసిందిగా మనవి చేస్తున్నాను.

Sri Mohd. Mukarramuddin:—Mr. Speaker Sir, I have brought to the notice of this House on more than one occassion that there are various Acts to punish the boot-leggers and goondas. The Home Minister said that because under the Cr. P. C. bail is granted to them, this Bill is brought before this House. If that is the case, even the Cr. P.C. can be amended by the State Legislative Assembly subject to the confirmation of the President of India.

So far as sub-clause (b) of Clause 5 of this Bill is concerned, a person cannot be transferred from one jail to another jail other than the nearest jail to his place. In this case, there is a Supreme Court judgment. But the Home Minister has not looked into this matter.

About land grabber, I am giving an example. I want to construct a house over a particular land. If somebody comes and says that the land on which I am constructing the house belonged to him, then the Commissioner of Police come into the picture and detain me. He is involving himself in civil dispute. The Commissioner of Police should not be given this power. The Home Minister has not considered this point at all.

శ్రీ ఎం. చంద్రశేఖర్ (తాండూరు):— అధ్యక్షా, ఇంతవరకు అందరు సభ్యులు యీ బిల్లు గురించి తమ అభిప్రాయాలు తెలిపారు. మిత్రపక్షాలు కూడా వ్యతిరేకం చేశాయి. సెలక్టు కమిటీకి పంపించాలని చెప్పారు. మా కాంగ్రెస్ పార్టీ తరపున మా నాయకులు కూడ సెలక్టు కమిటీకి పంపించాలని చెప్పారు. ఎవరు ఏ సలహాలు చెప్పినా, వారి నిర్ణయమే తీసుకున్నట్లయితే నేను భావిస్తున్నదేమంటే - మాటి మాటికి కాంగ్రెస్

ప్రభుత్వాన్ని ఉదాహరణలుగా చెప్పారు 1977లో ఎమర్జన్సీ వున్నప్పుడు సోదర పార్టీల వారు తమను జైళ్ళలో వేశారనే సంగతి చెప్పారు – అది అయిన తరువాత కాంగ్రెసు ఓడిపోయింది. తెలుగుదేశము పార్టీవారు, ఎలక్షన్సులో అందరికి రక్షణ కల్పిస్తాము, బీదవారికి సహాయము చేస్తాము అని చెప్పారు. ఇప్పుడే అందరు సభ్యులు యిక్కడ చెప్పారు–దాని ఎఫెక్టు బీదవారిపైన గుడిశెలు వేసుకున్న వారిపైన పడుతుందని అందరు చెప్పారు. కాని ఎలక్షన్సు సమయములో ఆ గుడిసెలవారి వద్దకు వెళ్ళి యీ భూములు యిప్పించి మీకు ఇండ్లు కడుతాము అని వాగ్దానం చేశారు. ఇప్పుడు వారు దానికి వ్యతిరేకంగా పోతున్నారంటే – ఒక విధంగా తిరిగి కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చే అవకాశం కల్పిస్తున్నారు, దానికి సంతోషం – కనుక మేమందరము కూడా యీ బిల్లుకు సహకరిస్తామని చెబుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. భాగారెడ్డి :— అధ్యక్షా, తమరిద్వారా మంత్రిగారికి ఒక సూచన చేయదలచుకున్నాను. ఈ రాష్ట్రములో గాని వేరే రాష్ట్రాలలో కూడ లక్షలాది మంది బీద ప్రజలు మట్కా వల్ల నష్టపడుతున్నారు. ఆక్కడి నుండి ఒక గౌరవసభ్యులు చెప్పారు– మట్కా విషయం – ఇంతకు ముందు చర్చ జరిగింది. అటువంటి మాట్లా విషయము ఇందులో ఇంక్లూడ్ చేయలేకపోవడం శోచనీయము. వేరే నేరాల వల్ల కొంత మంది నష్టపడుతున్నారు. కాని మట్కా వల్ల గ్రామాల్లో లక్షలాది మంది నష్టపోతున్నారు. కాబట్టి దీనిని ఇంక్లూడ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— చాలా మంది గౌరవసభ్యులు అడిగారు. కేవలం ఆరు రకాలైనటువంటి అపాయకరమైనటువంటి కార్యకలాపాలను నివారించడానికి తీసుకు వచ్చిన బిల్లు తప్ప ఇంకొకటి కాదు. దానిమీద శంకలు గాని కుళ్ళంకులు గాని వుండవలసిన అవసరం లేదు. దయచేసి ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker :— The question is—

"That the Andhra Pradesh Prevention of Dangerous Activities of Bootleggers, Dacoits, Drug Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers Bill, 1985 be taken into consideration"

The motion was adopted and the Bill was considered.

Clauses 2 to 17 and Clause 1.

Mr. Speaker :— There are no amendments to Clause 2 to 17 and Clause 1. The question is—

"The Clauses 2 to 17 and Clause 1 do stand part of the Bill."

The motion was adopted and Clauses 2 to 17 and Clause 1 were added to the Bill.

ENACTING FORMULA

Sri Vasanta Nageswara Rao :— Mr. Speaker, I beg to move—

"That for the word 'Legislature' substitute the words 'Legislative Assembly' "

Mr. Speaker :— Motion moved.

The question is —

"That for the word 'Legislature' substitute the words 'Legislative Assembly' "

(Pause)

The amendment carried.

Mr. Speaker :— Now the question is that—

"the Enacting Formula, as amended, do stand part of Bill."

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

LONG TITLE

Mr. Speaker :— There are no amendments to the Long Title.

The question is that—

"The Long Title do stand part of the Bill."

The motion was adopted and the Long Title was added to the Bill.

Sri Vasanta Nageswara Rao :— Mr. Speaker, I beg to move that—

"The Andhra Pradesh Prevention of Dangerous activities of Bootleggers, Dacoits, Drug Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers Bill, 1985 be passed."

Mr. Speaker :— Motion moved.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— లాస్ట్ అపీల్ టు ది మినిస్టరు. మిత్రులు బాగారెడ్డిగారు చెప్పినట్లుగా - మీరు అనుకున్న నేరాలు అయిదు అనుకుంటాను - ఇంకా ఒకటి రెండు నేరాలు - గ్యాంబ్లర్స్ వీరంతా వున్నారు - వారిని కూడా చేర్చే అవకాశం వుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—తరువాత మనము అమెండ్‌మెంటు చేసుకోవచ్చు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ల్యాండు గ్రాబర్స్‌లో ఒక వర్గాన్ని తీసివేస్తామని అయినా హామీ యిస్తారా?

(నో రిప్లయి)

(శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు :— ప్రభుత్వం దీనిని ఆమోదించాలనే నిశ్చయం చేసుకున్నది తప్ప ఏమాత్రము సడలింపు కొరకు ఆలోచించే పరిస్థితిలో వున్నట్లు కన్పించడము లేదు. ఎన్ని సూచనలు చేసినప్పటికి ప్రభుత్వం వాటిమీద విచారించడానికి సంసిద్ధంగా వున్నట్లు లేదు, తన బలాన్ని ప్రదర్శించుకోడానికి సిద్ధంగా వున్నట్లు కనబడుతున్నది. ముఖ్యమంత్రిగారు ఏమైనా ఆలోచన చేస్తారా?

(శ్రీ ఎన్.టి. రామారావు :— గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు మట్కా-విషయం కూడ కలపాలన్నారు. ఏమీ అభ్యంతరం లేదని వారికి మనవి చేస్తున్నాను. ఎప్పటికప్పుడు ఎన్ని చట్టాలు వున్నప్పటికీ మనకు అవసరాల కనుగుణంగా మార్చుకుంటూనే వున్నాము. ఈనాడు కొన్ని చట్టాలు వున్నప్పటికీ, ప్రత్యేకంగా ఆమాయకులైనవారు, బీదవారు, బలహీనవర్గాలవారు తీవ్రముగా బాధపడుతున్నారని, తెలిసి దాని కొరకు నిర్దేశించబడింది. వారి భావాలతో అంగీకరిస్తున్నాను.

Mr. Speaker :— The question is that—

"The Andhra Pradesh Prevention of Dangerous Activities of Bootleggers, Decoits, Drug Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers Bill, 1985 be passed."

The motion was adopted and the Bill was passed.

HALF-AN-HOUR DISCUSSIONS

re : Takeover of Mahaboob Mansion arising out of L.A,Q. No. 840 answered on 13th August, 1985.

(శ్రీ పిహెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్ష, నేను మెహబూబ్ మాన్షన్ గురించి మాట్లాడుతున్నాను. ఇది హైదరాబాద్ నగరంలోని మలక్‌పేటలో ఉంది. ఇది సుమారు 10, 15 కోట్ల రూపాయల ఆవినీతి, అక్రమాలకు సంబంధం వున్న విషయం. అందుకే యీ విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు కూడా హౌసులో వున్నారు. వారు కూడా ఆలోచించి యీ విషయంలో నిర్ణయము తీసుకోవలసిన అవసరం వుంది. ఆవినీతికరమైన పద్ధతులు నిర్మూలించడానికి యిది ఒక ప్రధానమైన విషయంగా భావించి చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. 21-1-1980 లో హౌసింగు బోర్డుకు మలక్‌పేటలోని 42 ఎకరాల 20 కుంటల భూమి తీసుకున్నారు. దానికి రూ. 43,32,405 లు కంపెన్‌సేషను చెల్లించడం జరిగింది. అప్పుడు హౌసింగు బోర్డు పేదవారికి, బలహీన వర్గాలవారికి, ఇళ్ళు లేనివారికి ఇళ్ళు కట్టించి ఇవ్వాలనే ఉద్దేశంతో యీ భూమిని తీసుకొనడం జరిగింది. కాని అప్పుడున్న కాంగ్రెసు ప్రభుత్వం దీనిని ఇతర విధాల ఉపయోగించడం జరిగింది. ఆ భూమిని హౌసింగు బోర్డు నుంచి తీసివేసి అగ్రికల్చరల్ మార్కెటింగు సొసైటీకి

ఇచ్చారు. హౌసింగు బోర్డును అగ్రికల్చరల్ మార్కెటింగు సొసైటీకి ఇమ్మని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తడి చేయడం జరిగింది. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వములో డాక్టరు మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నారు. వారి హయాములో యిది జరిగింది. 2 మాసాలలో అగ్రికల్చరల్ మార్కెటింగు సొసైటీవారు తీసుకోవాలని జి.ఓ. ఇస్యూ చేసారు. దానిని ఆధారం చేసుకొని వెంటనే హౌసింగు బోర్డు నుంచి అగ్రికల్చరల్ మార్కెటింగు సొసైటీ తీసుకొనడం జరిగింది. దానిని అగ్రికల్చరల్ మార్కెటింగు సొసైటీ కాంప్లెక్సుకు తీసుకున్నారు. దానిలో 2 ఎకరాలు మాత్రమే హౌసింగు బోర్డుకు వుంచి మిగిలిన 40 ఎకరాల చిల్లర అగ్రికల్చరల్ మార్కెటింగు సొసైటీ తీసుకొనడం జరిగింది. వెంటనే అక్కడ వెలంపాట కార్యక్రమం ప్రారంభం అయింది. అవినీతికి మార్గం సులభతరం అయింది. దానిని ఏవిధంగా చేశారో గౌరవ సభ్యులు అర్థము చేసుకోవాలి. మార్కెటింగు సొసైటీ తీసుకున్న తరువాత దానిని వ్యాపారస్థులకు ఇచ్చారు

(Sri H. B. Narsegowd in the chair)

442 ప్లాట్సు చేశారు. వారికి అగ్రికల్చరల్ మార్కెటింగు సొసైటీ 99 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం ట్రేడర్స్ ప్రవేశించారు. ట్రేడర్సు ఆ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు కొంత మంది హైకోర్టుకు వెళ్ళారు. 2 మాసాలలో ఈ జి.ఓ.లు ఇస్యూచేసి అవినీతి పద్ధతులు అవలంభించారని హైకోర్టుకు వెళ్ళారు. ప్రభుత్వం ఇస్యూ చేసిన జి.ఓ.లను హైకోర్టు కొట్టి వేసింది. అప్పుడు మళ్ళీ సుప్రీం కోర్టుకు పోయారు. పోతే హైకోర్టు ఏవిధంగా జడ్జిమెంటు యిచ్చిందో అదే విధముగా వుండాలని సుప్రీమ్ కోర్టు ఆదేశాలు జారీ చేయడము జరిగింది. ఇప్పుడున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు యీ జి.ఓ. లన్నీ చూసిన తరువాత అన్ని రాజకీయ పక్షాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశాన్ని వారి ఇంటిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశములో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. దీనిలో చాలా అవినీతి పద్ధతులు అవలంభించారనీ, దీనిలో అవినీతికి దగ్గర సంబంధం ఉందని భావించి దీనిని వెంటనే హౌసింగు బోర్డుకు తీసుకోవాలని, అవసరమైతే యీ కుంభకోణం మీద న్యాయ విచారణ చేయించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం తీసుకొని సుమారు 2 సంవత్సరాలు అయింది. అయినా ఇప్పటికీ న్యాయ విచారణ చేయించలేదు. తరువాత తీసుకున్న చర్యలేమీ లేవు. ఆ భూమి యధావిధిగా ట్రేడర్సు అధీనంలోనే వుంది. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. అన్ని రాజకీయ పార్టీల లీడర్సును పిలిచి మాట్లాడి వెంటనే చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసిన ప్రకారము చేయాలని మనవి చేస్తున్నాను. ఆ భూమిని తీసుకొని న్యాయవిచారణ చేయించి హౌసింగు బోర్డుకు దఖలు పరచవలసిన అవసరం వుంది. ఈనాడు ఆ భూమి విలువ రూ. 15 కోట్లకు పెరిగింది. ఆ భూమి

విలువను ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదు. హౌసింగు బోర్డు చెల్లించింది, అగ్రికల్చరల్ మార్కెటింగు సొసైటీ చెల్లించింది, కాని ప్రభుత్వం ఇంతవరకు చెల్లించ లేదు. ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసిన ప్రకారం వెంటనే న్యాయ విచారణ చేయించుటకు పూనుకోవాలని, అవసీతి పద్ధతులద్వారా గత కాంగ్రెస్ ప్రభుత్వం యీ విధంగా చేసిన భూమిని తిరిగి తీసుకొని హౌసింగు బోర్డుకు ఇవ్వాలని, అందులో ఇళ్ళు లేనివారికి, పేదవారికి, బలహీన వర్గాలవారికి ఇళ్ళు నిర్మాణం చేయడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. కనుక వెంటనే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్ష, పాయింట్ ఆఫ్ ఆర్డరు. దీనికి సంబంధించిన విషయమంతా కోర్టులో వుందని నాకు సమాచారం ఉంది. అసలు అది కోర్టులో ఉందా లేదా? కోర్టులో ఉండగా డిస్కస్ చేయడం న్యాయమా?

Chairman :— We are not discussing the merits of the case.

శ్రీ మహమ్మద్ జానీ :— కోర్టులో విచారణ జరుగుతున్నది, అసలు అది కోర్టులో ఉందో లేదో చెప్పమనండి.

Chairman :— We are only discussing the issue pertaining to Mahboob Mansion but not the merits of the case or the judgment of the court. We are not discussing the issue that is before the Court, but the other issue that is not before the Court.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— కోర్టులో ఉన్నది డిస్కస్ చేయడం లేదని అంటున్నారు. దేనిని గురించి చెబుతున్నారు?

Chairman :— We are discussing the issue which is not before the Court.

శ్రీ సి. విఠల్‌రెడ్డి :— ఇక్కడ న్యాయస్థానానికి సంబంధించిన విషయాలు చర్చించడం లేదు. 6-00 p.m.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్ష, ఏ పాయింట్స్ మీద చర్చించాలి మీరు క్లారిఫికేషన్ ఇవ్వండి – దానిప్రకారం మాట్లాడవచ్చు.

Chairman :— Only regarding takeover of Mahaboob Mansion arising out of L.A.Q. No. 840 answered on 13th August, 1985. We are now discussing this matter. If you want to participate, you can participate in the discussion.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— దాని గురించి తెలిసినవారు మాట్లాడుతారు– లేనివారు మాట్లాడరు – మీ క్లారిఫికేషన్ అడగడం లేదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:— అధ్యక్ష, కోట్లాది రూపాయల ఆస్థి అన్యాక్రాంతం ఏ పరిస్థితులలో చేశారో తెలుసుకోడానికి హాఫెన్ అవర్ చర్చ కోరాము.

హౌసింగ్ బోర్డు కోసం 42 ఎకరాల భూమి లీసుకొనడానికి నిర్ణయించారు. వారు 12-1-1980న కంపెన్‌సేషన్ యివ్వడానికి నిర్ణయం జరిగింది. తదుపరి ఏ విధంగా మార్పులు చేశారు, దానిలో ఎవరెపరు ఉన్నారు, ఎంత కుంభకోణం వుంది తెలుస్తూనే వుంది. ఏదన్నా ఒక రిప్రజంటేషన్ ఇస్తే దానిమీద ఒక్క- జి.ఓ. రెండు మూడు సంవత్సరాలకు కూడా బయటికి రావడం లేదు. అటువంటిది ఇందులో మొత్తం ట్రాన్సాక్షన్ రెండు నెలల్లో - హౌసింగు బోర్డు నుంచి తిరిగి మార్కెట్ కమిటీకి యివ్వడం, వారు మునిసిపల్ కార్పొరేషన్‌కు లేఅవుట్‌కు అప్లయ్ చేయడం, బిల్డింగ్సు నిర్మాణము మొదలు పెట్టడం - ఒక్కొక్క- వారం రోజుల్లోనే ఒక్కొక్క- స్టేజి జరిగిపోవటం - ఈ పనులన్నీ చేయడం జరిగింది. పెరిగిన విలువను బట్టి ఆ ఆస్తి రూ. 20 కోట్లు అయినా వుంటుంది. కేవలం రూ. 40 లక్షలకు 99 సంవత్సరాలకు లీజ్‌కు ఇవ్వడం, ఈ భూమిని స్వంతదారుగా మార్చడానికి అప్పటి ముఖ్యమంత్రి కూడా ఇందులో వున్నారు. అప్పటి ముఖ్యమంత్రితో మాట్లాడితే యిది జరిగిపోయింది. అప్పుడు ప్రభుత్వంలో వున్న పెద్దమనుష్యులవల్ల యీ భూమి అన్యాక్రాంతం జరిగింది. ఫలానా ఫలానా వారు దీనిలో వున్నారు అనే విషయం ప్రజలకి తెలియాలి. ప్రజలు వారిని వెలి వేయవలసిన అవసరం వుంది. కోర్టులో ఏది వుంది మాకు వివరాలు తెలపాలి. దీనిని సక్రమమైన విధానంలో ఉపయోగించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :— మంత్రి ఇది కోర్టులో వుందని చెప్పారు. కోర్టు పరిధిలోకి రాని విషయాలు చర్చించడానికి ఇప్పుడు అవకాశం ఇచ్చారు. కోర్టులో లేని విషయాల గురించి చెప్పదలచాను. దానిని స్వాధీనం చేసుకుని ఓపెన్ ఆక్షన్ వేసి యివ్వాలి. ఆ షాపింగ్ కాంప్లెక్స్ దాదాపు రూపొందించారు - సెంటర్‌లో వుంది కనుక .. ....

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్ష, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇది సబ్ జ్యూడిస్ అవుతుంది అని ఒక విషయం తెచ్చారు. మహబూబ్ మెన్షన్ వ్యవహారం ప్రారంభం నుంచీ హైకోర్టు జడ్జిమెంటు, డివిజన్ బెంచ్ జడ్జిమెంటు అన్నీ చర్చించవచ్చు. షాపింగ్ కాంప్లెక్స్ కట్టుకొన్న కొందరు సుప్రీం కోర్టుకు వెళ్ళారు. కనుక షాపింగ్ కాంప్లెక్స్ అలాగే వుంచాలి అన్న విషయం ఒక్కటి తప్ప మిగతా అన్ని విషయాలు మాట్లాడవచ్చు. షాపింగ్ కాంప్లెక్స్ వివరాలు మాత్రమే సుప్రీం కోర్టులో వుంది - అదే సబ్ జ్యూడిస్ అవుతుంది. మిగతా అన్నీ చర్చించుకోవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్ష, మీరు క్లారిఫికేషన్ యివ్వాలి.

చైర్మన్ :— షాపింగ్ కాంప్లెక్స్ మినహా మిగతా అన్నీ మాట్లాడవచ్చు. Except shopping complex, you can discuss each and every thing.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :— అది అతి ముఖ్యమైనది - అది మాట్లాడకుండా మిగతావి ఎలా మాట్లాడవచ్చు.

Chairman :— Except shopping complex, you can discuss each and every thing.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సుప్రీంకోర్టులో వున్న విషయాలు మీరు ముందు చెప్పండి - ఏ పాయింట్స్ మీద సుప్రీం కోర్టులో ఉంది మీరు చెప్పండి - అది వదిలి పెట్టి మిగతావి మాట్లాడుకోవచ్చు.

చైర్మన్:—షాపింగు కాంప్లెక్సు గురించి తప్ప మిగతావి అన్నీ మాట్లాడవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సుప్రీం కోర్టులో వున్న విషయం అది కాదు. ఇక్కడ హైకోర్టు ఒక జడ్జిమెంట్ యిచ్చింది. హైకోర్టు యిచ్చిన జడ్జిమెంట్‌లో యిక్కడ జరిగిన లావాదేవీలు అక్రమంగా అన్యాయంగా జరిగినట్లు కనిపిస్తున్నది, మార్కెట్ కమిటీ తీసుకోవడం కూడా పద్ధతి ప్రకారం జరిగినట్లు కనిపించడం లేదు, ముందు హౌసింగు బోర్డుకు తీసుకున్నారు అని చెపితే అది కంటెస్టు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్ళారు.

Chairman :— Discussion on the motion is restricted to the other part which is not subjudice.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సబ్‌జ్యూడిస్ ఏది కాదు చెప్పండి - Because every Member is under the impression that his argument is correct.

Chairman :— I have already stated that a person has got an assignment for the shopping complex. He went in an appeal. Except that portion, you can discuss anything. It is 40 acres of land. Out of that, some land has been allotted to the shopping complex. The rest is with the Government.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— షాపింగ్ కాంప్లెక్స్ అనే పదం లేదు.

Chairman :— There is an extent of 40 acres of land. Out of that, some land was assigned for construction of shopping complex. You can discuss anything other than the shopping complex.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మిగిలిన రెండు ఎకరాల గురించి మాట్లాడుతున్నాము.

చైర్మన్ :— ఈ విషయంలో నేను క్లారిఫికేషన్ యిస్తాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, రాజకీయవాదులతో సహా కొందరు యీ ప్రభుత్వ భూమిని హస్తగతం చేసుకొని, లీజ్‌కు యిచ్చి, సబ్-లీజ్‌కు యిచ్చి,

రీసబ్‌లీజ్‌కు కూడా యిచ్చి కోట్లాది రూపాయలు ఆర్జించిన యీ దుర్మార్గాన్ని, హైకోర్టు కూడా చాలా నిర్ద్వందంగా ఖండించిన విషయాన్ని గురించి యిక్కడ చర్చిస్తే ఏమీ తప్పలేదు. మేము లక్షల రూపాయలతో షాప్స్ కట్టుకొన్నాం, వాటిని కూలగొడితే ఎట్లా అని వ్యాపారులు సుప్రీం కోర్టుకు పోయారు, ఆ విషయం విచారణలో వుంది. అది అలా వుండనివ్వండి. అసలు జరిగిందేమిటో మనకు కావాలి. ఈ రామాయణంలో రావణుడు ఎవడు, ఎక్కడ జరిగింది? ఈ కారణాలవల్ల దీనిని చర్చించడం ఆపడానికి వీలులేదు.

శ్రీ జి బచ్చయ్య చౌదరి :— మొట్టమొదట 42 ఎకరాల 25 సెంట్ల భూమిని ఏ పర్పస్‌కోసం తీసుకొన్నారు? ఎంత అండర్‌హాండ్ డీలింగ్ జరిగింది? 12_1_1980 నుంచి 30_3_1981 మధ్య ఏ జి ఓ. లు వచ్చాయి? ఏ విధమైన పర్మిషన్స్ వచ్చాయి? దీనిలోని ఆంతరంగిక వ్యవహారం ఏమిటి? మొదలైన విషయాలు ఇక్కడ చర్చించాలి. ఈ విషయాల గురించి ప్రజలకు చెప్పకపోతే ఎట్లా?

దేవాదాయ, గృహనిర్మాణ శాఖ మంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు) :— అధ్యక్షా, మొట్టమొదట సిటీజన్ పోరం వారు సింగిల్ జడ్జి దగ్గర అప్పీలు చేస్తే ఆయన ప్రభుత్వ చర్యను బలపరుస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత డివిజన్ బెంచ్‌కు వెడితే వారు అప్పుడు ప్రభుత్వంలో వున్న వారిగురించి ఎట్యూజ్ ఆఫ్ పవర్ అనీ, ఇంకా అనేక మాటలు వ్రాసారు. నా సమాధానంలో అవన్నీ వివరిస్తాను. మిగతా విషయాలకు వస్తే వ్యాపారులు ఏమి చేశారంటే మేము లక్షలాది రూపాయలు పెట్టి బిల్డింగ్స్ కట్టుకొన్నాం కాబట్టి తిరిగి ఆ భూమిని హౌసింగు బోర్డుకు కట్టబెడితే మేము నష్టపోతాం అని వ్యాపారస్తులు సుప్రీం కోర్టుకు వెళ్ళారు. ఆ సందర్భంలో అప్పటి ప్రభుత్వము తీసుకొన్న స్టాండ్ గురించి సమాధానంలో చెపుతాను. కాని యిదీ వున్న పరిస్థితి.

శ్రీ బి. సంజీవరావు (గజ్వేలు) :— అధ్యక్షా, ఈ కేసును రెండు ఫేజ్‌లుగా డీవైడ్ చేయాలి. అసలు ఈ భూమిని ఏ ఉద్దేశంతో సేకరించారు అనేది మొదటిది, ఇక మార్కెటింగ్ డిపార్టుమెంట్‌కు ఈ భూమి ఏ ఉద్దేశంతో ఇవ్వబడిందనేది రెండవది. ఫస్ట్ ఫేజ్‌లో హైకోర్టులో రిట్ పిటిషన్ వేడితే జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. అలాంటప్పుడు సెకండ్ ఫేజ్‌ను టచ్ చేయకుండా ఫస్ట్ ఫేజ్ గురించి చర్చిద్దాం. అది సబ్‌జుడిస్ అనడం సమంజసం కాదు.

శ్రీ పి హెచ్. విరల్ రెడ్డి :— అధ్యక్షా, హైకోర్టులో రిట్ పిటిషన్ వేస్తే ఈ భూమిని హౌజింగ్ బోర్డుకే అప్పజెప్పాలని స్పష్టంగా తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ తీర్పుకు వ్యతిరేకంగా వ్యాపారస్తులు సుప్రీం కోర్టుకుపోతే హైకోర్టు ఏ తీర్పు ఇచ్చిందో ఆ తీర్పు ప్రకారం నడుచుకోవాలని సుప్రీం కోర్టు స్టే ఇచ్చింది. అంటే ఇది వ్యాపారస్థులకు అనుకూలంగా లేదన్న విషయం మనం గమనించాలి. మనం ఇప్పుడు న్యాయ

స్థానం తీర్పు గురించి చర్చించడం లేదు. ఇందులో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగింది, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులందరికీ సంబంధం ఉంది కాబట్టి దీన్ని గురించి చర్చించి ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్. కాంగ్రెస్ మంత్రులందరికీ సంబంధం ఉంది అని ఆనడం మంచిది కాదు, దీనిని విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అందరికీ సంబంధం ఉందని ఛార్జ్ చేయడం లేదు. కొందరికి ఉందని అందరికీ తెలుసు,

శ్రీ యం. వెంకటేశ్వరరావు:—హౌజింగ్ బోర్డు వారికి కేవలం రెండు ఎకరాలే అవసరం వుండగా 42 ఎకరాల 25 సెంట్లు ఎందుకు ఎక్వైర్ చేయవలసి వచ్చింది? ఎక్వైర్ చేయడం అనేది ఒక గమ్మత్తుగా జరిగినట్లు కనిపిస్తోంది. ఎక్వైయిర్ చేసిన 15 రోజులలోనే ఇంకో ఆర్డరు ఇచ్చి ఆ భూమిని మార్కెటింగ్ కమిటీకి అప్పజెప్పడం విచిత్రంగా ఉంది. ఇదంతా చూస్తుంటే మొదట్లోనే ఒక ప్లాను ప్రకారం చేసారా అనిపిస్తోంది. అందువల్ల దీనికి బాధ్యులైన వారు ఎవరో వారి పేర్లతో సహా వివరాలు బయటకు తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, మహబూబ్ మాన్షన్ కుంభకోణాన్ని మొట్టమొదట బయటకు తీసుకు వచ్చింది మా పార్టీయే అన్న విషయం జ్ఞాపకం చేస్తున్నాను. మొట్టమొదట ఈ బ్రహ్మాండమైన స్థలంలో వీకర్ సెక్షన్స్‌కోసం హౌజింగ్ కాలనీ కట్టాలనే సదుద్దేశంతో ఈ స్థలాన్ని తీసుకొన్నారు. అయితే తరువాత దీని ద్వారా లక్షలాది రూపాయలు ఆర్జించాలనే దుర్బుద్ధి అప్పటి రాజకీయ నాయకులకు పుట్టడంవల్ల ఈ భూమిని ఒక డిపార్టుమెంటు నుంచి మరొక డిపార్టుమెంటుకు అప్పజెప్పిన విషయం అందరికీ తెలిసిందే. అయితే దీనిలో ఎవరెవరు ఇన్‌వాల్వ్ అయ్యారు. ఏ రకంగా గవర్నమెంట్ ఆర్డర్స్ ఛేంజ్ చేసారు అన్నవి బయటకు రావాలి. దాదాపు అన్ని విషయాలలో అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వము చేయలేకపోయినా కనీసం ఇప్పుడున్న ప్రభుత్వము అయినా - అన్యాయాలను, అక్రమాలను మేమే అరికట్టడానికి ఉన్నామని చెబుతున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వము వాటి గురించి ఎంక్వైరీ చేయించి వారి నందరిని బయట పెట్టవలసిన అవసరం ఉంది. ఇప్పుడు అక్కడ కన్‌స్ట్రక్షన్ చేసినటువంటి ఎగ్రికల్చరల్ మార్కెటింగు కమిటీ మొత్తం ఆసియాలోకల్లా పెద్ద మార్కెటింగు కమిటీగా చేసుకోవాలని నిర్ణయించుకోవడం జరిగింది. పెద్ద మార్కెట్ కమిటీ ఉండాలా అనే విషయం వచ్చినప్పుడు కొన్ని కోట్ల రూపాలయతో కన్‌స్ట్రక్షను చేసినప్పుడు ఏ నిర్ణయము చేసుకోవాలనే విషయం వచ్చినప్పుడు అది సుప్రీంకోర్టులో ఉండగా దాని గురించి చర్చించడం బాగుండదు. సుప్రీం కోర్టు ఇంజనీర్సు కమిటీని వేసింది, ట్రేడర్సు తరపున ఒకరు,

చీఫ్ ఇంజనీరు, స్టేట్ గవర్నమెంటు తరఫున ఒకరు ఉన్నారు. రిపోర్టు తెప్పించారు. ఎగ్రికల్చరల్ కమిటీ ఏర్పాటు చేయాలని హౌసింగు బోర్డు నిర్ణయము వారి చగ్గర నే ఉన్నది. నేను ఏమీ చెప్పదలచుకోలేదు.అక్రమాలు జరిగాయని స్ట్రిక్చర్స్ పాసు చేశారు. దీని మీద సరియైన యాక్షను తీసుకోవాలని గవర్నమెంటు 88 సంవత్సరాల లీజు కూడా తగ్గించవచ్చునని ఉంది. అప్పుడు ఉన్న రేట్సు లోపాయికారిగా ఏర్పాటు చేసుకున్నవి చాలా ఎక్కువ. ఇప్పుడు గవర్నమెంటు ఇన్‌కం పెంచుకొనేందుకు రేట్సు రివైజ్ చేసే కార్యక్రమము గవర్నమెంటు చేపట్టాలని మా పార్టీ తరపు నుంచి కోటుతూ అక్రమాల అవినీతికి పాల్పడిన వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. సంజీవరావు :—అధ్యక్షా, 42 యకరాల 25 సెంట్లు భూమి మహబూబ్ మేన్షన్ ఏ ఉద్దేశ్యముతో ఎక్వైర్ చేసినప్పటికీ దాని నుంచి డివియేట్ అయి పొలిటీ షియన్సు బ్రోకర్సుతో కలిసి కుంభకోణము జరపారనడములో హైకోర్టు జడ్జిమెంటు చాలా క్లియరుగా ఉంది చెన్నారెడ్డిగారు చీఫ్ మినిష్టరుగా ఉన్నప్పుడు మార్కెటింగు డైరెక్టరు, బ్రోకర్సుతో కన్‌సల్ట్ చేసి లే అవుట్ తయారు చేయమన్నారు. ఆ విధంగా జడ్జిమెంటులో కనిపిస్తున్నది. కుంభకోణము గురించి ముఖ్యమంత్రిగారు జుడిషియల్ ఎంక్వైరీ చేయించి దోషులను శిక్షించాలని కోరుతున్నాను.

శ్రీ ఏ. నరేందర్ (హిమాయత్‌నగర్) :— అధ్యక్షా, దీని మీద చాలామంది మిత్రులు మాట్లాడినారు. మహబూబు మేన్షన్ విషయములో హైదరాబాదులో నగరము లోనే కాక ఆంధ్రప్రదేశ్‌లో అందరూ చెప్పుకున్నారు. గత కాంగ్రెసు ప్రభుత్వము లోని పెద్దలు కుంభకోణము జరిపి లక్షలు, కోట్ల రూపాయలు చేతులు మార్చినట్లు తెలిసినది. దీని గురించి సంపూర్ణంగా విచారణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వములో ఉన్న పెద్దలు మహబూబ్ మాన్షన్‌లో కపర్షియల్ కాంప్లక్స్ కట్టడానికి తెలుగుదేశంలోకి మారిన పెద్దలు ఉన్నారని మాకు వినికిడి. అన్నీ చెప్పడానికి సిద్ధముగా ఉన్నాను. ఈ విషయాన్ని బయట పెట్టవలసిన అవసరం ఉంది. కంట్రాక్టు విషయములో అయితే నేమి, ఎలాట్‌మెంటు విషయంలో అయితే నేమి, కాంగ్రెసు పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన పెద్దల పాత్ర ఉంది.

గౌరవ సభ్యులు :— వారి పేర్లు చెప్పండి.

శ్రీ ఎ. నరేంద్ర :— ఎంక్వైరీ పెట్టమనండి. బాగుంటుంది. అప్పుడు అందరి పేర్లు బయటికి వస్తాయి.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— పేర్లు చెప్పండి దాయకండి.

శ్రీ ఎ. నరేంద్ర :— దాయవలసిన అవసరం నాకు లేదు. పేద ప్రజలకు సంబంధించిన విషయం. కోట్ల రూపాయలకు సంబంధించిన విషయం ఇది. నేను

పర్సనల్‌గా మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే నగరములో అయిదు గంజ్‌లు నగర నడిబొడ్డున చాలా పురాతనమైన, పాత కండిషన్సులో 100 సంవత్సరముల నుంచి నిజాం నవాబు కాలము నుంచి ఉన్నటువంటి ఈ అయిదు గంజ్‌లు ఈ సందర్భంగా మార్చవలసిన అవసరం ఉంది. ఈ ప్లేస్ స్యూటబుల్‌గా నిర్ణయించారు. దేనికి స్యూట్ బుల్ అనే విషయంలో క్రెడర్సతో సుప్రీం కోర్టు 3 మేన్ కమిటీని ఎపాయింట్ చేసినప్పుడు తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రభుత్వం తరపునుంచి కూడా మెంబరును చేర్చారు. ఎఫిడివిట్ ఫైల్ చేయలేదు. కమీషను రిపోర్టులో తేలినదేమిటంటే స్ట్రక్చర్సు అయిపోయిన తరువాత ఇవి రెసిడెన్షియల్‌గా పనికిరావు, కమర్షియల్ పర్పస్‌కే పనికి వస్తుందని చెప్పారు. కమర్షియల్ టాక్సుకు గాని, సేల్సు టాక్సుకు గాని అవకాశం ఉండే విధంగా పెద్ద మైదానానికి మార్చవలసిన అవసరం ఉంది. మహబూబ్ మేన్షన్ విషయములో ఆందోళన జడుపుతున్న సిటిజన్ ఫోరమునకు, హైదరాబాదు నగర వాసులకు అనేక అనుమానాలు ఉన్నాయి కాబట్టి ఎంక్వైరీ చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. యతిరాజారావు :— అధ్యక్ష, ఇది ఇదివరలో ఇక్కడ ప్రశ్న రూపములో రావడం సభ్యులు కోరిన మేరకు దీనిని అర్ధ గంట చర్చగా అనుమతించడం జరిగింది. డీమెరిట్స్, మెరిట్స్‌లోకి పోతే ఇది సుప్రీంకోర్టులో ఉంది కాబట్టి దాంట్లో పోవద్దు అని అన్నారు. దీని మీద గవర్నమెంటు అభిప్రాయం తీసుకున్న వెంటనే మూడు రోజులలో గవర్నమెంటు నుంచి లెటరు రాగానే హౌసింగుబోర్డు రిజల్యూషను పాసు చేసి ప్రభుత్వం జి. ఒ. ద్వారా మార్కెటింగు కమిటీని స్వాధీనము చేసుకోవడం ఈ కార్యక్రమం 17 రోజులలో జరిగింది. మూడు రోజులలో జి. ఒ. ఇస్యూ చేయడం జరిగింది. 26-8న రిజల్యూషను పాసు చేయడం, 29-8న జి. ఒ. ఇస్యూ చేయడం జరిగింది, మార్కెట్ కమిటీ లీజు యివ్వడం గురించి చెప్పినారు. మూడు రోజులలో జి. ఒ. ఏ ఉద్దేశ్యముతో ఇస్యూ చేశామో ఆలోచించాలి. గృహ నిర్మాణాల గురించి యం. ఐ. జి; యల్. ఐ. జి; ఇ. సి. బి. వంటి గృహాల గురించి తీసుకోవడం జరిగింది. ఆ ఉద్దేశ్యాన్ని వేరే ఉద్దేశ్యంగా తీసుకోవడం జరిగిందో మలకపేట నివాసులు 6-30 p.m.
కోర్టుకు వెళ్ళడం జరిగింది. కోర్టులో గవర్నమెంటు సరిగానే చేసిందని అప్పుడున్న పెషన్సు జడ్జి చెప్పడం జరిగింది. దాని తరువాత డివిజన్ బెంచీకి వెళ్ళిన తరువాత, ఇపుడున్న చీఫ్ జస్టిస్ అప్పుడు జడ్జిగా వున్నారు-వారు కోదండరామయ్యగారు వీరిద్దరు కూడా అపుడు ఏమి తీర్పు ఇచ్చారంటే, అపుడున్న కాంగ్రెసు ప్రభుత్వము 1980లో అవినీతికి అక్రమాలకు పాల్పడిందని, అధికార దుర్వినియోగం చేసిందని చెప్పడం జరిగింది. రు. 10 కోట్ల రూపాయల ఆస్తిని 45 లక్షలకు అమ్మడం కాదు; దాన పూర్వకంగా ఇచ్చారని చెప్పడం జరిగింది. ఇది నిజాం కాలంలో జరిగి వుంటే ఏదయినా ఫర్మానా క్రింద యిచ్చి వున్నట్లయితే బాగుండేది. ఇది అక్రమము, అన్యాయమని తీర్పులో

చెప్పడం జరిగింది. మొత్తం తిరిగి హౌసింగ్ బోర్డుకు స్వాధీనం చేయాలని ఇపుడు తీర్పు వచ్చింది అగ్రిమెంట్ ఆఫ్ లీజ్ దానిమీద నిర్మాణము చేస్తున్నారు దానిలో కుంభ కోణము వుందని సభ్యులు చెబుతున్నారు. ప్రభుత్వము స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో వాటినన్నిటిని గురించి ఇంత తొందరగా చర్య తీసుకొన్నాము. అయితే కట్టిన దానిని యింకో దానికి వినియోగించడం ఎందుకు జరిగింది? ఇదంతా పరిశీలన చేయాలని ముఖ్య మంత్రిగారికి సంకల్పము కలిగి, ప్రతిపక్ష సభ్యులు, మిత్రపక్ష సభ్యులు అందరితో అఖిలపక్ష సభ్యుల సమావేశము ఏర్పాటు చేశాము. ఆ సమావేశం 6-5-1985 న జరి గింది. ఆ సమావేశానికి కాంగ్రెసు సభ్యులు రాలేదు. మిగతా పార్టీ సభ్యులు వచ్చారు. అవినీతి జరిగిందని. అక్రమం జరిగిందని ఆ రోజు అభిప్రాయపడడం, ఈ లీగల్ యాస్పెక్ట్స్ చర్చించడం జరిగింది. అడ్వకేట్ జనరల్ కూడా సమావేశానికి వచ్చారు. దానిపైన ఎంక్వయిరీ కమిషన్ వేయడానికి అభ్యంతరం లేదని వారు అభిప్రాయ పడ్డారు. కానీ దాన్ని ఇంకా ఆలోచించాలని వారు అనటంవల్ల, ఆ సమావేశంలో ఏమి తీర్మానం జరుగలేదు. ఏ ప్రభుత్వములో జరిగినప్పటికీ ఎవరినో రక్షించవలెననో, సమాచారాన్ని దాచిపెట్టాలనో ప్రభుత్వ ఉద్దేశము కాదు. బయట పెట్టాలనే ఉద్దేశముతో ఈ కార్యక్రమమంతా ముఖ్యమంత్రిగారు తీసుకొని అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, పయిల్సు నన్నిటిని సభ్యుల ముందు పెట్టి పరిస్థితిని వివరించి, మీ అభిప్రాయం ఏమిటని వారి అభిప్రాయం అడగడం జరిగింది. సభ్యులు వారి అభిప్రాయాలను చెప్పారు. ఈవాళ సుప్రీం కోర్టు పరిధిలోలేని విషయాలుంటే-ఈ జరిగిన కుంభకోణము రు. 10 కోట్ల విలువ వుందని, రు. 15 కోట్ల విలువ వుందని కొందరు చెప్పారు. అంతకన్నా ఎక్కువ విలువ వుందని నేను మనవి చేస్తున్నాను. 43 లక్షల రూపాయలు మాత్రమే బోర్డుకు వచ్చింది. ఏ హౌసింగ్ బోర్డు అయినా 42 ఎకరాలు తీసుకొని 2 ఎకరాలు వుంచుకొని, 40 ఎకరాలు వేరే వాళ్ళకు ఇస్తామనిచెప్పి ఇస్తారా? ఆలోచన చేయండి. ప్రభుత్వము యొక్క డైరెక్షన్‌తో జరిగిందని చాలా క్లియర్‌గా కనబడుతున్నది. హౌసింగ్ ప్లాట్స్ ఎలాట్‌మెంట్స్‌లో చాలా కుంభకోణం వుంది. ఆది అంతా సుప్రీం కోర్టులో వుందని అంటున్నారు కాబట్టి దానిని గురించి చెప్పదలచుకోలేదు చాలా మంది ప్లీడర్సు కూడా ప్లాట్స్ ఎలాట్స్‌మెంట్‌లో మాకు యిచ్చారనీ, మాకు యివ్వలేదని వారి యొక్క ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రిగారిని కలుసుకొని, ఇందులో చాలా అన్యాయం, అక్రమం జరిగిందని, కొంత మంది మాత్రమే బాగుపడ్డారని చెప్పారు. మిగతా రిజిష్టర్డు ప్లీడర్స్ ముఖ్య మంత్రిగారిని కలుసుకొని విజ్ఞాపన పత్రం యిచ్చి చెప్పుకోవడం జరిగింది. 43 లక్షల రూపాయలు ఒకరు దగ్గర నుండి తీసుకొని 10 కోట్ల రూపాయలు విలువచేసే భూమిని స్వాధీనం చేసుకొన్నారంటే ఎన్ని చేతులు మారుతాయో అర్థం చేసుకోవలెనని మనవి చేస్తున్నాను. సుప్రీం కోర్టు పరిధిలో లేకుండా వుండే విషయా లన్నింటికి సంబంధించినంతవరకు కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీని వేయటానికి ఈ ప్రభు త్వానికి ఎలాటి అభ్యంతరం లేదని తెలవిచ్చారు.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, నా ప్రస్తావన వచ్చింది కాబట్టి, నాకు అందిన వివరం గురించి చెప్పడం నా ధర్మం. ఏ పరంగా కూడా ప్రజల ఆస్తిని దుర్వినియోగం కావడం ఈ ప్రభుత్వము సహించదు. అందువల్లనే అఖిలపక్ష ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రజల ఆస్తిని సంరక్షించుకోడానికి అందరి అభిప్రాయాలు సేకరించడంలో అందరూ ఏకాభిప్రాయానికి రావడం జరిగిందని మంత్రివర్యులు చెప్పారు. వారు చెప్పిన దానికంటే ఒక విషయాన్ని మనవి చేయాలి. అడిషనల్ అడ్వకేట్ జనరల్ కూడా వారి అభిప్రాయాన్ని వ్రాత మూలకంగా పంపారు. అది కోర్టులో వుంది. కాబట్టి, ఏ కమిషన్ వేసినా సరే, కోర్టు వారు విచారించేదాన్నే మీరు విచారించవలసి వుంటుందని, ఆ కోర్టు నిర్ణయం వచ్చే వరకు వేచి వుండడం మంచిదని అడిషనల్ అడ్వకేట్ జనరల్ చెప్పారు. స్పెషల్ కమీషనర్‌గారు ఈ నవంబరులో తిరిగి హియరింగ్ వస్తుందని లిఖిత పూర్వకంగా చెప్పారు. ఇపుడు సెప్టంబరులో వున్నాము. నవంబరు వరకు ఆగితే సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా తెలిసినట్లవుతుంది, అదే విషయాన్ని విచారించడానికి చర్చించడానికి ఎట్లాగూ మనకు జుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి వీలులేదు. వేసుకుంటే కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ వేసుకోవలెను.దానికి బదులు ఈ రెండు నెలలు ఆగితే బాగుంటుందేమో గౌరవ సభ్యులు ఆలోచన చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— మన ప్రభుత్వముగాని హౌసింగ్ బోర్డు గాని 99 సంవత్సరాలకు మార్కెటింగ్ సొసైటీకి, 99 సంవత్సరాలకు క్లేడర్సుకు లీజుకు ఇచ్చింది. అసలు 99 సంవత్సరాలకు లీజుకు యివ్వడం అక్రమమైన పద్ధతి, దానికి స్వస్తి చేప్పే దానికి ప్రభుత్వము నిర్ణయం తీసుకోవలెనని కోరుతున్నాను. 3-5 సంవత్సరాలలో అయితే....

శ్రీ ఎన్. ఎతిరాజారావు :— సుప్రీం కోర్టులో ఇదే నిర్ణయం వుంది. దాని నిర్ణయం రానివ్వండి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— సుప్రీం కోర్టులో కేసు నడుస్తున్నదని అన్నారు. మన స్టేట్ గవర్నమెంటు నుండి మన కేసును వాదించేదానికి సుప్రీం కోర్టులో ఎవరినైన అడ్వకేటును పెట్టినారా? వారెవరు? వివరాలు ఏమి?

చైర్మన్ :— అడ్వకేటును పెట్టకుండా ఎట్లా వుంటారండి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— ఎవరినీ పెట్టలేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— నరశింహాచారిగారు అడ్వకేట్ మన కేసును రెప్రజెంట్ చేస్తున్నారు. పైగా హైకోర్టు యిచ్చిన తీర్పుతో మనం ఏకీభవిస్తున్నామనే ప్రభుత్వము యొక్క అంగీకారం కూడా దానికి నమోదు చేయడం జరిగిందని వారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— తరువాత భాగం వారు చెప్పింది అర్థం కాలేదు. మిగతా హైకోర్టులోని వివరాలు చెప్పారు కదా అది అర్థం కాలేదు. ఒకేసారి చెబితే బాగుండేది.

శ్రీ ఎన్. టి. రామారావు :— హైకోర్టు యిచ్చిన తీర్పునే ప్రభుత్వము బల పరుస్తుందనే విధానాన్ని తెలియజేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మీరు ఒకసారేమో సరిదిని లిమిట్ చేస్తారు, ఇంకో మెంబరు ఓపెన్ చేయగానే దానికి ఇంకా అవతలికి పోరాదు. ఎట్లాగండి? సుప్రీం కోర్టు విషయం గురించి మనం మాట్లాడడం లేదని ఇక్కడ జరిగిన అన్యాయాల గురించి, అక్రమాల గురించి మాట్లాడుకుందామని అన్నారు. మరల సుప్రీం కోర్టును తీసుకొని వస్తున్నారు. ఎట్లా?

చైర్మన్:—అడ్వకేట్‌ను సుప్రీం కోర్టులో మన తరపున పెట్టారాలని విఠల్ రెడ్డి గారు అడిగారు. పెట్టామని చెప్పాము. అడ్వకేట్ అన్నపుడు అది ఫ్యాక్ట్ ఆఫ్ ది కేసు క్రిందకు వస్తుంది.

శ్రీ ఎన్. యతిరాజారావు :— గౌరవనీయులు విఠల్ రెడ్డిగారు ఇప్పుడు ఏమి చేస్తున్నారు, సుప్రీము కోర్టులో ఏమి చేస్తున్నారు అని అడిగారు. దానికి సమాధానము ఏమిటంటే హై కోర్టు డివిజన్ బెంచి ఏదైతే తీర్పు ఇచ్చిందో ఆ తీర్పును బలపరుస్తున్నాము. ఆ తీర్పుని వారు చేసిన అప్పీలులో ఎవరైతే ఎడ్వోకేట్ ఆన్ రికార్డు సుప్రీము కోర్టులో ఉన్నాడో వారికి ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. దీనిలో వెనుకకు పోయే సమస్య లేదు అని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్సు)

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— అవినీతి———

శ్రీ ఎన్. యతిరాజారావు :— ముఖ్యమంత్రిగారు ఇప్పుడే 1985 నవంబరు ఆఖరులో పోస్టింగు అయింది అని చెప్పారు. అది అయిన తరువాత చూస్తాము అన్నారు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— సుప్రీమ్ కోర్టులో ఏ తీర్పు వస్తుందో అది ఒక భాగము. కాని ఇప్పుడు అవినీతికి సంబంధించిన విషయం సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన తరువాత విచారణ చేస్తారా? ఇప్పుడు న్యాయమూర్తిని విచారణకు వేస్తారా? సుప్రీం కోర్టులో ఏమి జడ్జిమెంటు వస్తుంది అనేది ఊహ మాత్రమే కదా, మనం చెప్పజాలము కదా. కాబట్టి ఈ అవినీతికి సంబంధించిన విషయం మనం విచారణ చేస్తే అది ప్రజలకు తెలుస్తుంది కదా. ఇది సుప్రీమ్ కోర్టు, న్యాయస్థానం జోక్యము ఏమీ కాదు. అవినీతికి సంబంధించిన విషయంలో ఇప్పుడు ఏమి అభ్యంతరం? సంవత్సరాలు పట్టవచ్చు జడ్జిమెంటు రావడానికి.

re : Misappropriation of funds in Medak District Co-operative Marketing Society.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, సంవత్సరాలు పడతాయో ఏమో మనం చెప్పలేము. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఎడ్వొకేటు జనరలు గారు సలహా ఇచ్చిన ప్రకారం సుప్రీము కోర్టు వారు డిస్‌పోజ్ ఆఫ్ చేసిన తరువాత మనకు సంపూర్ణ అధికారం ఉంది. అప్పుడే మనం ఎంక్వయిరీ కమీషన్ వేసుకుందాము.

శ్రీ ఎన్. యతిరాజారావు :— నవంబరు ఆఖరుకి పోస్టింగు అయింది.

Re : Misappropriation of funds in Madak District Co-operative Marketing Society (Arising out of L. A. Q. answered on 12-8-1985.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి (రామాయంపేట) :— అధ్యక్షా, డి. సి. ఎం. ఎస్; మెదక్ బ్లాకులో 24 లక్షల రూపాయల కుంభకోణం ఇది. ఇంతకుముందు మనం మహబూబ్ మేన్షన్ గురించి మాట్లాడుకోవడం జరిగింది. ప్రజా ధనాన్ని అధికారులు సహకారంతో అనధికారులు ప్రజల ధనాన్ని ఎంత సునాయాసంగా కొల్లగొట్టడం జరుగుతుంది అనే విషయం. ఇవి మనం మాట మాటకి చర్చించుకోవడమే గాని దీనికి బాధ్యులు అయిన వారిని ఒకరిని శిక్షించిన సందర్భంలేక ఇవి పెరగడం జరుగుతున్నదిగాని తగ్గడం లేదు. 1965 నుంచి 1969 వరకు వివిధ దేశాలు మన రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికొరకు సబ్సిడీ మీద కొన్ని మందులు అంటే ఫెర్టిలైజర్సు ఇస్తే వాటిని విశాఖ నౌకా స్థలం నుంచి మెదక్ చేరవేసిన సందర్భం కాగితాల మీద జరిగింది. ఎందుకంటే అక్కడనుంచి తీసుకు వచ్చినాము ఇక్కడ అందరికి పంచడం జరిగింది అనేది వాస్తవమైన విషయం. ఆక్కడనే మందులు అమ్ముకోవడం జరిగింది. కేవలం దానిమీద ట్రాన్సుపోర్టు కొరకు 24 లక్షల రూపాయలు క్లెయిము చేసి దానిని స్వాహా చేయడం జరిగింది. దీని విషయంలో అప్పుడు సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరి వేయడం జరిగింది. తిరిగి అధికారులను మాత్రమే అందులో ఉంచి అనధికారులను అందులోనుంచి తీసివేసి అధికారులమీద మాత్రమే హై కోర్టులో కేసు ఇప్పుడు నడుస్తూ ఉన్నది. కాని ఆ గవర్నమెంటు ప్లీడరు సలహాను కాదని ఆ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా సలహా తీసుకుని అనధికారులను తొలగించింది వాస్తవమా? అది ఎంతవరకు సమంజసమైనది అనే విషయం ఈ సభకు తెలియజేయాలి. కలెక్టరు కూడా ఈ విషయంలో జి. పి.గారి అభిప్రాయంతో ఏకీభవించి ఉండగా ఆ కలెక్టరు మారిన తరువాత ఇంకో కలెక్టరు వచ్చి జి. పి.గారి సలహా తీసుకుని అనధికారులను అందులో నుంచి తొలగించడం జరిగింది. ఇది వాస్తవమా? ఇది వాస్తవం అయితే ఇప్పుడు జరిగిన చర్య ఏమిటి? ఈ సభకు తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. సంజీవరావు :— అధ్యక్ష్, 1985-89 మధ్య సంవత్సరాంలో జరిగిన ఈ కుంభకోణం కాంగ్రెస్ పాలన ఎలా జరిగింది అనే దానికి ఒక నిదర్శనం. కొన్ని లక్షల రూపాయల దుర్వినియోగం చేయబడ్డాయి అనడంకాదు, స్వాహా చేయబడ్డాయి అనడం చాల ఉత్తమం. ఈ లక్షల రూపాయలు నాలుగు విధాలుగా స్వాహా చేయబడ్డాయి. ముఖ్యంగా

(1) Finalisation of tenders,

(2) Shortage in the delivery of materials,

(3) Purchase by District Marketing Society, the fertilisers which were not required, and

(4) Loss of interest and the advance given to the traders.

ఈ నాలుగు విధాలుగా కొన్ని లక్షల రూపాయలు స్వాహా చేయబడ్డాయి అనడం ఈ ఇరెగ్యులారిటీస్ అన్నిటిలో ఆక్కడ ఉన్న ఉద్యోగస్థులు కలెక్టరుకి ఒక పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఆ పిటీషన్ మీద కలెక్టరుకి ఉన్న డెలిగేటెడ్ పవర్సుతో కలెక్టరు ఒక ఎంక్వయిరీని ఎ.పి.సి.ఎస్.1964 ఏక్టు ద్వారా సెక్షన్ 51 ద్వారా ఒక ఎంక్వయిరీ వేయడం జరిగింది. ఆ ఎంక్వయిరీలో డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ ఎంక్వయిరీ జరిపారు.

శ్రీ డి. శ్రీపాదరావు :— ఈ క్వశ్చన్ వేసిన తరువాత ఈ మేటరు సబ్ జూడీస్ అని చెప్పారు. దీని మీద క్లారిఫికేషన్ ఇస్తారా? They have answered as if the case is not pending in the Court of Law. The matter is sub judice as per our Rule 280 of the procedure and Rules i.e... "referred to any matter of facts in which judicial decision pending. Will you please give a clarification Sir?

Sri B. Sanjeeva Rao :— Sir, prosecution has been launched against these persons and the case is pending. The date of hearing is also given as 7-8-1985 and it is still pending in the Civil Court. Under these circumstances this cannot be discussed any further, which is subjudice and sufficient information has already been given by the Government.

Sri D. Sripada Rao :— Sir, according to Rule 280, a Member, while speaking, shall not refer to any matter or fact on which judicial decision is pending.

Sri K. Vidyadhara Rao (Chintalapudi) :— Sir, a point of submission. As per the ruling of the Hon'ble Speaker, let me also tell about this case. Please hear me also. As the Hon'ble Chairman has given a ruling in the previous case that when a subject or a part of it is pending in the judiciary or in a judiciary Court,

they cannot be discussed, but the remaining part of it which is not pending or referred to in the Judicial Court could be discussed. That has been the Ruling clearly given by the Chair. The issue which has to be discussed is, here the non - officials are the people who are incharge of the Dist.Marketing Society, where they were completely deleted from the issue, though they were involved in this case as indicated by the first enquiry conducted by the Collector. Then, on the representation of the employees, a criminal charge was filed against the officials in the Court. So, I request the Hon'ble Chair, to give a ruling, keeping this in view.

(Interruptions) (Bell)

Chairman :— Let him explain. Please do not be hasty and do not be in hurry.

Sri D. Sripada Rao :— Sir, the entire case was handed over to the C. B., C. I. D. ఆర్బిట్రేషన్ ఇచ్చింది రెండవది. కేస్ ఈజ్ పోస్టెడ్ ఆన్ 7_8_85 అనేది మరొకటి. దీనిలో మిగిలిందేమిటో నాకు అర్థం కావడం లేదు. వారేమో పార్ట్ ఆఫ్ ఇట్ అంటున్నారు.

Sri A. Dharma Rao :— Sir, in the other case also we have just now discussed. Ultimately we came to the conclusion that we did not elicit any information and we came to the conclusion that we should not proceed further. On the other hand we have to wait until the Court matter was decided. Just like in the other case a Single Judge of the High Court found that nothing was wrong in the Marketing Affair, here also, the officials at the lower level found something wrong with the non-officials. But it was further scrutinised by the Officers at the higher level that non-officials are not responsible and persons who are responsible were categorised there and a Civil action was also taken against them and against the persons who are liable for criminal action. The reply itself made it quite clear. The entire case was handed over to the C. B., C. I. D. for investigation and they have filed a charge-sheet in the Munsif Magistrate Court, Sangareddy against the departmental officials also who worked as Co-operative Sub-Registrars during that period. The case was posted for hearing on 7-8-1985. The entire case was handed over but not a part of the case was handed over and the opinion of the Public Prosecutor was also obtained. Now the Hon'ble Member was objecting that and felt that the opinion of the Government Pleader should have been taken but not of the Public Prosecutor. Sir. this is a very wrong proposition. In criminal affairs, only the

Public Prosecutor is competent to give his opinion His opinion was taken and according to the Report submitted by the C. B. C. I. D., prosecution is launched. Now nothing is remainig and if any discussion is needed, it has to be done only after the issue was decided by the Court finally. When the entire matter is sub-judice, it cannot be discussed now.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా, న్యాయస్థానంలోవున్న విషయం గురించి ఇక్కడ చర్చించడం లేదు. సి. బి. సి ఐ. డి. మరియు డి. ఆర్. చేసిన విచారణలో ఏ వ్యక్తుల గురించి పేర్కొన్నారో ఆ వ్యక్తులందరిపై చర్య తీసుకోలేదు. అందులో కొందరిని ప్రాసిక్యూట్ చేసారు, మరి కొంతమందిని తప్పించడం జరిగింది. ఇది ధర్మం కాదని ఇక్కడ చర్చించబడుతోంది కాని కోర్టులోవున్న విషయం గురించి కాదు. అందులో ఏ భాగం మేము తీసివేస్తున్నామో సుస్పష్టంగా చెప్పదలచుకొన్నాను. అప్పుడు మేనేజింగ్ కమిటీ ఉండేది. సొసైటీలో 23 లక్షల రూపాయల అపహరణ జరిగింది, దీని గురించి విచారణ జరిపించండి అని కొందరు ప్రభుత్వానికి అప్లికేషన్ పెడితే ప్రభుత్వంవారు సి. బి. సి. ఐ. డి. చేత, తరువాత డి. ఆర్. చేత విచారణ జరిపించారు. దీనితో ఎవరెవరికి సంబంధం వుందో ఆ విచారణలో తేలింది. ఎంక్వయిరీ రిపోర్టును ఆధారం చేసుకొని అప్పటి జిల్లా కలెక్టరు వేములుగారు ఆర్బిట్రేషన్ ఎవార్డు పాస్ చేయడం జరిగింది, నోటీసు ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం ప్రభుత్వం ఆనాడు చర్య తీసుకోవలసి వుండింది. కాని కొందరు వ్యక్తులు ఉన్నత స్థానంలోవున్న పర్యవసానంగా అది జరగలేదు. ఆ తరువాత జిల్లా కలెక్టరుగా బావురెడ్డిగారు వచ్చారు. ఆయన వచ్చాక జి. పి. ని ఆడగకుండా పి. పి. ని అడిగారు. ఫలానావారు దోషులనీ లేదా ఫలానావారు నిర్దోషులనీ తేల్చడానికి పి. పి. కి అధికారం లేదు.

శ్రీ యం. బాగారెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇప్పుడు చర్చ జరుగుతున్నది ఈ విషయం సబ్‌జుడిస్ అవునా కాదా అని తేల్చడానికి. కాని విఠల్‌రెడ్డిగారు మెరిట్ ఆఫ్ ది కేస్‌లోకి పోతున్నారు.

చైర్మన్ :— హి ఈజ్ కమింగ్ టు ది పాయింట్.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— న్యాయస్థానంలో వున్న విషయానికి సంబంధించి మేము ఇంటర్‌ఫియర్ కావడం లేదు.

(అంతరాయము)

శ్రీ డి. శ్రీపాదరావు :— ముందు సబ్‌జుడిస్ అవునా కాదా అనేది తేల్చాలి.

చైర్మన్ :— వారు చెప్పేది విన్న తరువాత నేను రూలింగ్ ఇస్తాను కదా.

(అంతరాయము)

శ్రీ కె. బాపిరాజు :— యూ గివ్ ఏ రూలింగ్ అండ్ ప్రొసీడ్.

చైర్మన్ :— మీరు చెప్పింది విన్నాను. అట్లాగే విఠల్‌రెడ్డిగారు చెప్పేది విన కూడదా?

గౌరవ సభ్యుడు :—మీరు మాట్లాడడానికి అనుమతిస్తున్నారు. రూలింగ్ ఇవ్వక పోతే ఎలా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— నేను న్యాయస్థానంతో సంబంధంలేని భాగం గురించే చెపుతాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, తమరు రూలింగు యివ్వడానికి కోర్టు సబ్‌జ్యూడిస్ అవుతుందా లేదా? ఆ భాగం అవుతుందా? ఏ భాగం అవుతుంది, ఏ భాగం కాదని సభ్యుల అభిప్రాయం వింటున్నారు. విఠల్‌రెడ్డిగారు యిది సబ్‌జ్యూడిస్ కాదని చెపుతున్నారు. దయచేసి వినండి. ఫ్యాక్ట్స్‌లోకి డీటెయిల్స్‌లోకి వెళ్ళకుండా ఏ విధంగా ఇది సబ్‌జ్యూడిస్ కాదో దయచేసి విఠల్‌రెడ్డిగారు మనవి చేసిన తరువాత మిగతా వారు చెప్పవచ్చు. 7-00 p.m.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా, నేను సబ్‌జ్యూడిస్‌కు సంబంధించిన భాగం చెప్పడం లేదు. ఆ భాగానికి పోవడంలేదు. నేను వేరే భాగం చెపుతున్నాను. అధ్యక్షా, మీరు నిర్ణయించేవారు. నేను చెప్పేది సబ్‌జ్యూడిస్ వుందా? లేదా ఆలోచించి మీరు చెప్పేవారు. అందరి గౌరవ సభ్యుల అభిప్రాయం తెలుసుకున్న తరువాత మీరు నిర్ణయం చేయాలి కాని యిపుడు కలెక్టరుగారు.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ చైర్మన్ :— డోంట్ గో ఇన్‌టు ది ఫ్యాక్ట్స్.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా, నేను కలెక్టరు పేరు తీయను గాని కలెక్టరుగారు న్యాయమూర్తా? న్యాయమూర్తి కలెక్టరుగారా? కలెక్టరు పేరు తీయగానే న్యాయమూర్తి అని ప్రారంభించారు? కలెక్టరుగారు పరిపాలనలో ఒక భాగస్తుడు. కాబట్టి కలెక్టరుగారు చేసిన డెసిషన్ చట్ట వ్యతిరేకంగా వున్నదని, ఎందుకంటే, వా స్తవానికి విరుద్ధంగా వుందని చెప్పడంలో న్యాయశాఖలో జోక్యం కల్గించుకోవడం కాదు. కాబట్టి కలెక్టరు గురించి నేను చెపుతున్నాను. అప్పటి కలెక్టరుగా శ్రీమతి ప్రేమ వుండేది. ఆమె చైర్మన్‌గా వుండేది. ఆ చైర్మన్‌గారు ఆర్బిట్రేషన్ చేసి చేశారు. ఛార్జిషీట్ ఇస్యూ చేశారు. తరువాత వచ్చిన కలెక్టరుగారికి అధికారం లేదు. కాని ఆ కలెక్టరుగారు మళ్ళీ డిప్యూటీ తాసిల్దారుగారి సలహా తీసుకుని....

మిస్టర్ చైర్మన్ :— అది కాదు విఠల్‌రెడ్డిగారు నేను చెప్పేది, మీరు మళ్ళీ ఫ్యాక్ట్సులోకి పోతున్నారు.

(ఇంటరప్షన్స్)

Chairman :— Again you are going into the facts of the case. Please take your seat.

(Interruptions)

చైర్మన్ :— ఫ్యాక్ట్సులోకి పోకూడదు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ రేజ్ చేశారండి. ఇట్ యీజ్ సబ్‌జ్యూడిస్ విచ్ షుడ్ నాట్ బి డిస్కస్‌డ్ ఇన్ ది హౌస్. దాని గురించి మీరు చెప్పండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:—దాని గురించి చెప్పేది ఏమిటంటే, మార్కెటింగు....

శ్రీ డి. శ్రీపాదరావు :— మీరు అంతా చెప్పారు. ఫలానా ..

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— జిల్లా మార్కెటింగు సొసైటీలో 23 లక్షలు.... ఏం చెప్పాలి? ఏ భాగం చెప్పాలి? మళ్ళీ చెప్పండి?

శ్రీ వి. సంజీవరావు :— ఇక్కడ సబ్‌జ్యూడిస్ కాదని.... but the criminal charges are pending against the employees.

(Interruptions)

(Sri Ch. Vittal Reddy was on his legs seeking permission of the Chair)

Chairman :— Mr. Vittal Reddygaru, please don't go into the facts and details. Now I want to know about the legal aspect, whether it can be discussed in the House or not.

శ్రీ వి. సంజీవరావు :— వారు అంటున్నారు గాని, అలా ఆని ఏమీ లేదు. ఇపుడు క్లియర్‌గా యీ మేనేజింగ్ కమిటీ పాలసీ మేకింగు బాడీ ఏమాత్రం క్రిమినల్ ఛార్జెస్ వున్నా కూడా నాట్ ఎగనిస్టు ది మేనేజింగు కమిటీ, అలాంటప్పుడు సబ్‌జ్యూడిస్ కాదు.

సహకారశాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :— అధ్యక్షా, ఈ కేసు డిస్ట్రిక్టు కోపరేటివ్ మార్కెటింగు ముఖ్యంగా డిస్ట్రిక్టుకు సంబంధించినంత వరకు యీ మేనేజింగు కమిటీ ఆ రోజున 1965-69 సంవత్సరంలో ఫెర్టిలైజర్స్, విశాఖపట్నం ట్రాన్సు పోర్టు నుంచి.....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అడిగిన దానికి సూటిగా జవాబు చెప్పమనండి సార్?

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా, యిపుడు నేను చెపుతున్నాను. అంతలో అబ్జెక్షన్ చేస్తున్నారు.

శ్రీ డి. శ్రీపాదరావు :— మంత్రివర్యులను చెప్పమంటే, వీరంతా మాట్లాడుతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ సివిల్ కేసు, క్రిమినల్ కేసుకు సంబంధించినంత వరకు, అఫిషియల్ కాంట్రాక్టర్స్‌కు సంబంధించినంతవరకు మాత్రం కోర్టులో పెండింగు వుంది. మేనేజింగు కమిటీకి సంబంధించి కేసు అప్పుడే డ్రాప్ చేయడం జరిగింది. మేనేజింగు కమిటీకి సంబంధించి యిపుడు ఏ కేసు కూడా పెండింగులో లేదు అధ్యక్షా.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, యిపుడు మనం కొద్దిగా నిష్పక్షపాతంగా లీగల్ పాయింట్స్ కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. ఏమిటంటే, అఫిషియల్స్‌పై క్రిమినల్ లయెబిలిటీ వుంది. మునిసిఫ్ కోర్టులో పెండింగు వుంది. సబ్జెక్టు మాటర్ కూడా, కుంభకోణం, వ్యాపారం అంతా వుంది. మనం యిపుడు నాన్ అఫిషియల్స్ మేనేజింగు కమిటీ గురించి ఏ విధంగా చర్చించడానికి ఆస్కారం వుంది? మేనేజింగు కమిటీపై కూడా ఏదయినా స్టాయిలో ఎవరయినా, పై రిమాఫేసీ కేసు వున్నదని చెప్పారా? ఎంక్వయిరీ - ఏ స్టాయిలో ఏదయినా వుంటే చేసుకోవడానికి ఆలోచన వుంది. డ్రాప్ అయింది అంటే, ఎవరు ఎంక్వయిరీ చేశారు? ఏ స్టేజీలో, మొట్టమొదట మేనేజింగు కమిటీపై కూడ లయెబిలిటీ వున్నదనేటటువంటి విచారణ చేసినవారు ఎవరు? అది ఎలా డ్రాప్ అయినది అనేది కావాలి?

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా, యిది మొత్తం ఫ్రాడ్ జరిగినపుడు ఎంక్వయిరీ వేయడం జరిగింది. సెక్షన్ 51 క్రింద చేసిన ఎంక్వయిరీ రిపోర్టులో మేనేజింగు కమిటీకి రెస్పాన్సిబుల్ వుందనేది ఎంక్వయిరీ రిపోర్టులో తేలింది. తేలిన తరువాత అప్పుడు కలెక్టరు షోకాజు నోటీసు కమిటీకి యివ్వడం జరిగింది. తరువాత మేనేజింగు కమిటీవారు హైకోర్టుకు వెళ్ళడం, ఆ రిట్ పిటిషన్ డిస్‌మిస్ కావడం, యీలోపల కలెక్టరు మారడం, రెండవ కలెక్టరు వచ్చిన తరువాత రెండవ సర్‌ఛార్జ్ నోటీసు యివ్వడం జరిగింది. రెండవ సర్‌ఛార్జ్ నోటీసు యిచ్చినపుడు గవర్నమెంటుకు కమిటీవారు ఎక్స్‌ప్లనేషన్ యిచ్చారు. ఆ ఎక్స్‌ప్లనేషన్ ఏమో . ..

Sri K. Vidyadhara Rao :— Sir, I am on a Point of Order. Whether it is subjudice or not, please give me an opportunity. Now there are two issues. One thing is, the Hon'ble Chairman wanted the Minister to clarify as to whether there is any case pending against the Managing Committee in the Court of Law. The Hon'ble Minister has clearly stated that there was no case pending against

the Managing Committee in the Court of Law. There is only a case pending against the Officials and the Contractors So, as far as the discussion is concerned, as per your previous ruling of the Chair, in the matter, wherein the Hon'ble Chair was kind enough to give the ruling that any part which was not pending in the Court of Law was not subjudice and could be discussed. Similarly on the clarification of the Hon'ble Minister, that there was no Subjudice against the Managing Committee, we request the Hon'ble Chairman to permit us for discussion. After that the Minister would give a clarification.

(Interruptions)

Chairman :— I am not going in for discussion. I wanted to know whether there is case against the Management or against the employees. I want only one point.

(శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా, ఇంతకు ముందే ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. మేనేజ్‌మెంట్ కమిటీకి సంబంధించినంతవరకు ఏ విధమైన కేస్, ఏ కోర్టులోను పెండింగ్‌లో లేదు.

Chairman :— Yes. We can have discussion.

Sri A. Dharma Rao :— Sir, only officials are found guilty. Some are not guilty and some were charge-sheeted which is now pending. The matter was enquired into and decision was given by some Officers as to whether it can be reopened or not. And this matter pertains to the period, 20 years before ie , before 1965. Then the enquiries were made and the matter was dropped.

Chairman :— Yes, the Minister categorically stated that there was no case against the Management.

Sri Nayam Narasimha Reddy :— And at the same time, there is no case against the Management and the matter was dropped at that time.

(Interruptions) (Bell)

(శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, 9-3-1985 నాడు నోటీసులోనే ఈ క్వశ్చన్ రావడం రిప్లయ్ గవర్నమెంట్ నుండి యివ్వడం జరిగింది. తమరు యీ రిప్లయ్ ఒక సారి చూస్తే అర్థం అవుతుంది. అప్పుడు సబ్‌జుడిస్ అనేది రాలేదు. డిస్కషన్‌కు రాలేదు. ఇది లాస్ట్‌లో వున్నందున రిప్లయ్ యివ్వకపోతే రిటన్ రిప్లయ్ మంత్రిగారు పంపించారు. ఇది డిస్కషన్‌కు రాలేదు. సబ్‌జుడిస్ అనే క్వశ్చన్ అరైజ్ కాలేదు.

It is said that the Medak District Marketing Society, Sangareddy, sustained losses of 12 lakhs due to non-delivery of fertilisers,

stocks by contractors of transport and Rs. 8.51 lakhs due to non-remittance of the sales proceeds. The District Co-operative Marketing Society has filed a suit in the Court of Additional Chief Justice, Hyderabad against the Transport Contractors for recovery and the Court has passed a decree for realisation of this amount on 23-4-1981. This was told by the Minister. మిగతా సివిల్ లయబిలిటీస్ కొరకు యీ 47 పొసైటీలలో The entire amount of Rs. 8 51 lakhs is recovered by the legal action.

Hearing was posted on 7-8-1985. So, for the Civil as well as Criminal cases are pending in the Court. సివిల్‌ది కూడా పెండింగులో వుంది. హియరింగ్ 7-8-1985కు పోస్ట్ చేయబడింది. సివిల్ మరియు క్రిమినల్ కేసెస్ రెండూ కూడా కోర్టులో పెండింగులో వున్నాయి. కానీ రూల్సు ప్రకారం మనం ఏదయినా డిస్క్-స్ చేస్తే ఎంత లాస్ వచ్చిందో అది రికవరీ అవుతున్నదని గవర్న్‌మెంట్ ఒప్పుకున్నది. అంటే రూ. 20 లక్షలు రికవర్ అవుతున్నది. అయితే దీనికి యిక్కడ ఏపయినా డిస్క్-షన్ అయితే ప్రొసీడింగ్సు ఏవయితే వున్నవో ఖచ్చితంగా ఎపెక్టు అవుతున్నవి. రూల్ 304ను వయొలేట్ చేసిన వారము అవుతాము. మొత్తం కేస్ దానికి సంబంధించినది. నిన్ననే స్పీకర్‌గారు క్లియర్‌గా రూలింగు యిచ్చారు. "ఏ కేస్ అయితే కోర్టులో పెండింగులో వుందో దాని విషయం మనం చర్చించకూడదు" అని. ఇది మేము చెప్పింది కాదు. ప్రభుత్వంవారు.....

Chairman :— I want one clarification. Now whether a case is pending before the Court against the officials or against the Management ?

శ్రీ యం. బాగారెడ్డి :— ఐ వాంట్ వన్ క్లారిఫికేషన్. మేనేజ్‌మెంట్ విషయానికి వస్తే యీ క్వశ్చన్ కేస్‌లోనే లేదు. నోటీసు యివ్వబడింది. దానిమీద హైకోర్టుకు వెళ్ళాము. హైకోర్టుకు పోతే గవర్న్‌మెంట్‌కు డైరెక్షన్ యివ్వబడింది "త్వరగా డిసైడ్ చేయండి" అని. ఆ తరువాత కలెక్టరు వేములుగారు వారి దగ్గర వున్న దాన్నిబట్టి జడ్జిమెంట్ ఇచ్చారు. తరువాత వచ్చిన కలెక్టరుగారు కూడా యాంటీ కరప్షన్ వాళ్ళ దగ్గర నుండి రికార్డు వచ్చిన తరువాత కలెక్టరు కూడా జడ్జిమెంట్ ఇచ్చారు. తరువాత గవర్న్‌మెంట్ కేసును డ్రాప్ చేసుకుంది.

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao :— Sir, you have already given a Ruling on this. Please allow me to speak as the Hon'ble Chairman has already given a ruling.

Sri Ch Rajeswara Rao :— Sir, now the issue is very clear. The issue is rather crystal clear. రెండు ఇస్యూస్ అయిపోయాయండీ. తరువాత సెక్షన్ 51 క్రింద ఎంక్వయిరీలో మేనేజ్‌మెంట్, క్లర్క్స్ మీద అంటూ ఎవిడాయిక్వల్ అనే ఒక రిపోర్టు వచ్చింది. ఆ రిపోర్టు కేసు నెగ్లెక్ట్ చేయబడింది. ఆఫీసర్స్ ఎంక్వయిరీ జరిగింది. సివిల్ లయాబిలిటీస్ ఫిక్స్ చేశారు క్రిమినల్ కేస్ పెండింగులో వుంది. మేనేజ్‌మెంట్ మీది ఎమీ లేదని ఎక్స్‌టర్నల్ రిపోర్టు వచ్చింది. కలెక్టరుగారేమో గవర్నమెంటు కూడా ఏమీ లేదని ఓర్డర్ చేయబోతుంది మేనేజ్‌మెంట్ నాట్ గిల్టీ, ఆఫీసర్స్ గిల్టీ అని ఎంక్వయిరీ అన్నారు మేనేజ్‌మెంట్ నాట్ గిల్టీ అని కలెక్టరు అన్నారు, గవర్నమెంటు అంది. ఇప్పుడు మినిస్టర్సు ఎంతా వున్నారు. నాట్ గిల్టీ అనే పార్ట్‌మీద అవసరం అనుకుంటే అగ్రీ కావచ్చు. లేకపోతే వారికి పైగ్రిమాఫీ డౌట్ వుంటే రి ఓపెన్ చేయవచ్చు. అందువల్ల యిది డిఫరెంట్ కేస్. Let my friends who are interested may pleaded not guilty.

Chairman :— When there is no case against the Management we can discuss the matter. Now Sri Ch Vittal Reddy will continue the discussion.

(Interruptions)

I have given a ruling. It is over. I have already given permission for further discussion.

Sri A. Dharma Rao :— Sir, just a minute. There is a clarification

Chairman :— I have given a ruling. There is no clarification Please sit down. Take your seat.

శ్రీ వి. సంజీవరావు :— సెక్షన్ 51 కోఆపరేటివ్ ఆక్టు క్రింద జరిగిన ఏక్ట్ ఎంక్వయిరీలో ప్రూవ్ అయినది. దాని ప్రకారం ఫస్ట్ సర్చార్జి నోటీసు కలెక్టరు ద్వారా యివ్వబడింది. తరువాత యీ మొత్తము ఫ్రాడ్ హైడ్ చేస్తూ 1981లో డ్రాప్ చేయబడింది కలెక్టరు చేత. జి.పి.ని కాకుండా పి.పి ని కన్సల్ట్‌చేసి పొలిటికల్ ఇన్‌ఫ్లూయన్స్‌కి లొంగి యీ కేసును డ్రాప్ చేయడం జరిగింది. ఈ కుంభకోణాన్ని బయటకు తీసుకు రావడం సముచితం. సభ మొత్తం ఒప్పుకోవాలి. ఈ ఎంక్వయిరీ ఏ పరిస్థితులలో రెండవ దఫా సర్చార్జి నోటీసు కలెక్టరు యివ్వవలసివచ్చింది? మేనేజింగ్ కమిటీ మెంబర్సు పేర్లు మంత్రిగారు తెలుపగలరా? ఏ పరిస్థితులలో యీ కేసును పూర్తిగా విరమించుకొన్నారు? అప్పటి కలెక్టరు ఏ కారణాలపైన పి.పి.ని కన్సల్ట్‌చేసి విరమించుకొన్నారు? జి.పి.కి ఎందుకు రిఫర్ చేయలేదు? ఆయనమీద తప్పు వుంటే చర్య తీసుకో

డానికి ప్రభుత్వం సిద్ధముగా వుందా? ఈ రాష్ట్రములో కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయబడినాయి, మార్కెటింగు సొసైటీలలో. ఈ సొసైటీలు అన్నింటిమీద ఎంక్వయిరీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— ఎవరు దోషులు, ఎవరు దోషులు కాదనేది విచారణ చేసే అధికారం ప్రభుత్వానికి వుంది. ఎక్కడైనా అవినీతి జరిగితే ఆ కేసును డ్రాప్ చేసినా రీఓపెన్ చేసే అధికారం ప్రభుత్వానికి వుంది అప్పుడున్న మేనేజ్‌మెంటు కూడ ఇందులో ఇన్‌వాల్వ్ అయి వుంది. సర్చార్జి నోటీసు ఇవ్వడానికి కలెక్టరు ఆవార్డు పాస్ చేశారు. కలెక్టరు గవర్నమెంటు ప్లీడరును విచారించాలి. సలహా యివ్వడానికి అధికారం వుంది. అట్లా కాకుండా పి.పి.ని కన్సల్ట్ చేశారు. ఆయనమీద ఇన్‌ఫ్లూయన్స్ చేయడంతో మేనేజిమెంటుకు సంబంధం లేదని ఆయన రిపోర్టు ఇవ్వగానే ఆర్‌బిట్రరీగా కేసును డ్రాప్ చేసి మేనేజిమెంట్‌వారు నిర్దోషులని తీర్పు చేయడం సరియైనది కాదు. ఇప్పటికయినా ప్రభుత్వం మేనేజిమెంటు దోషులని అనడం లేదు. ఎందుకంటే మేనేజిమెంటు మీద ప్రజలకు ఒక విధమైన అభిప్రాయం వుంది. మేనేజిమెంటు విషయం కూడా ప్రజల ముందుకు రావలసిన అవసరం వుంది. రీఓపెన్ చేసి విచారణ చేయడానికి ఒక హౌస్ కమిటీని వేయడానికయినా అంగీకరించాలి. న్యాయ విచారణకయినా అంగీకరించాలి. అనవసరంగా అవినీతి పని చేశారని అప్రతిష్టపాలు కాకుండా పూర్తిగా విచారణ చేసి ఎవరు దోషులు, ఎవరు కాదనేది తేల్చాలి. ఎవరి భాగం ఎంత వుందనేది తేల్చాలి. కాబట్టి హౌస్ కమిటీని వేసి విచారణ చేయించాలని కోరుచున్నాను.

Sri K. Vidyadhar Rao :— Speaker Sir, this is definitely a very old issue pertaining to the years 1965 to 1969. As my friend said it is unfortunate that we are discussing the issue which pertains to the years 1965 to 1969. The previous Government, because the people then in charge of the Society were politically powerful and important in the Government then, dropped the case in 1981—till the circumstances are favourable to them and then conveniently dropped. We are forced to discuss again which is fradulently dropped and unnecessarily innocent people are involved in it.

Sri M Baga Reddy :— I object.

Sri Shivrao Shetkar (Narayankhed) :— He has quoted innocent people have been involved. Here Sir, according to Section 280, if any matter arising from the same motion and which is pending in the court of law should not be discussed here and should not be referred. The same thing my friend is taking up and saying that innocent people are involved. The cases are pending in the civil court

and in the criminal court—it is the fact. I submit that taking up the case itself will prejudice the whole case in the criminal court as well as in the civil court.

Sri K. Vidyadhar Rao :— I withdraw the word 'innocent people'.

Sri Shivrao Shetkar :— Under Rule 280—you also know the rules and regulations and the procedure—"A member, while speaking, shall not refer to any matter of fact on which a judicial decision is pending". The fact is here. The Hon'ble Minister.....

Sri B. Sanjeeva Rao :— Ruling is given on that.

Sri Shivrao Shetkar :— Rs. 21 lakhs is involved in the Medak Marketing Society. It is a fact. When that being the fact, in answer to (a), (b) and (c) it is categorically mentioned that criminal cases are pending.

Chairman :— He has withdrawn that point. Now I have given the ruling.

Sri A. Dharma Rao :— For the entire amount due to the District Committee, civil action is pending; and for the criminal nature, a criminal case is pending.

Chairman :— No new point is there.

Sri A. Dharma Rao :— Let me clarify. I have not yet clarified.

Sri K. Vidyadhara Rao :— This is an issue pertaining to the order given by the Managing Committee for the transportation of fertilizers from various places to various societies in Medak. Tenders were called for the transportation of fertilizers from various places like Visakhapatnam and two other places to Medak to be distribute to the Medak District Co-operative Society. There were seven tenders for transporting all this. This District Marketing Society instead of giving the transport contract.....

Sri M. Baga Reddy :— All these facts will help the accused in the case.

Sri K. Vidyadhara Rao :— Is it the responsibility of the Opposition Leader to help to solve this Kumbhakonam?

Sri M. Baga Reddy :— I highly object to it.....

Sri K. Bapi Raju :— Please listen to me Sir.

(Interruptions)

Will you control them or not ?

Chairman :— Let him say what he wants to say.

శ్రీ కె. బాపిరాజు :— ఎంక్వయిరీ చేయమనండి. కలెక్టరు చేసినారు. హై కోర్టుకు పోయిన తరువాత ఆర్డ్యుమెంటు ఎందుకు?

శ్రీ ఎం. నర్సింహులు (ఆవేర్) :— మీరు రూలింగ్ యిచ్చారు. చర్చకు అలౌ చేశారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సభ్యులు మాట్లాడుతున్నపుడు మధ్యలో లేచి డిస్టర్బ్ చేయడమెందుకు. ఈ కుంభకోణం బయటకు రాకుండా చేయాలని ఉద్దేశ్యమా? సభ్యులు మాట్లాడేటప్పుడు వారు కూడ వినవలసిన అవసరం వుంది.

శ్రీ కె. బాపిరాజు :— వారి ఆవేదన వినగలము. ఇప్పుడు సోదరుడు విద్యా ధరరావుగారు మాట్లాడుతూ.... "మీరు మతాధిపతులు. కాబట్టి ఆవేశపడి వుంటారు. అందరి బ్రతుకులు మాకు తెలుసు. మిత్ర పక్షాలతో మాకు ఎందుకు"

శ్రీ ఎ. నరేంద్ర :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. రాజుగారు ఇంద్రసేనారెడ్డిని పట్టుకొని మా బ్రతుకులు వారికి తెలుసు అన్నారు. అలా అయితే వారి బ్రతుకులు ఏమిటో మేము చెప్పవలసివుంటుంది. కాబట్టి వారు అన్న మాటను రాజుగారు వాపసు తీసుకోవాలి. ఈ విధంగా నిందలు, ఆప నిందలు మోపాలంటే చాలా చేయవచ్చు.

శ్రీ కె. బాపిరాజు :— మా యిద్దరి మిత్రత్వానికి ఈర్ష్యపడవద్దు. I just do not want to joke before this Hon'ble Member. What I exactly want to say before the Hon'ble Speaker is that any further we just do not want to shield anybody here and we want to be sportive. We do nct want to, as I mentioned earlier, shield anybody. Shielding does not occur in the August Housc. మిత్రులు మాట్లాడుతూ వుంటే యాక్షన్ చేసి చూపిస్తున్నారు. వారు అదరిపడవలసిన అవసరం లేదు. మేనేజిమెంటు నాట్ గిల్టీ అని కలెక్టరు అన్నారు. 20 సంవత్సరాల తరువాత ఎంతో శ్రద్ధతో ఎన్నో సమస్యలతో వున్న వీరు మరల 20 సంవత్సరాల వెనకకు వెళ్ళి తిరుగదోడి ... కలెక్టరు స్పెసిఫిక్‌గా తీర్పు యిచ్చిన తరువాత ఏదో ఆరోపణలున్నట్లుగా భావించి తీసుకు రాదలచుకుంటే మేము వెల్‌కమ్ చేస్తాం. మేము దానిని ఛాలెంజిగా తీసుకొంటున్నాం. With the permission of the Leader, let it be taken by the Hon'ble Minister. We welcome him to investigate this matter and announce at the end of this Session.

శ్రీ వి. సంజీవరావు :— ఈ కేసు 1981 లో డ్రాప్ అయింది. 20 సంవత్సరాల క్రితం కాదు.

Chairman :— But do not go into individual matters.

శ్రీ ఎ. నరేంద్ర :— మనకున్న విలువైన సమయాన్ని వృధా చేయడం కాదు. ఏ ఎంక్వయిరీ పెట్టినా వారు సిద్ధముగా వున్నామన్నారు. ఎంక్వయిరీ పెట్టించండి. హౌస్ కమిటి వేస్తారా? హౌస్ కమిటీని వేయండి. క్వశ్చన్ లేదు. చర్చ ఇంక దేనికి కాన సాగాలి?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— పాయింట్ ఆఫ్ సచ్ జుడీస్. దీనిపైన చాల కాలం ఖర్చు చేశాం. ఈ పాయింటు మొదలే వస్తే బాగుండేది. నాట్ గిల్టీ అని గవర్న మెంటు చెప్పింది. ప్రైమా ఫేసీ కేసు వుంది అనుకొంటే విచారణ చేయించండి. ఎవరైనా సిద్ధంగా వుంటారు.

Chairman :—Now, Mr. Vidyadhara Rao, you complete within one minute.

(Interruptions)

Sri K. Vidyadhara Rao :— Sir, I should be given an opportunity.

(Interruptions)

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, వారికి మాట్లాడడానికి అవకాశం యిస్తే ఇటు పైపు అందరికి మాట్లాడే అవకాశం యివ్వండి. డాక్టరు రాజశేఖరరెడ్డిగారు చార్జెస్ పెట్టారు, దానికి ఒప్పుకున్నారా, మేము ఒప్పుకున్నాము.

చైర్మన్ :— అది కాదండి. I want him to complete his speech. Then I will ask the Minister.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇది బడ్జెటు కాదు - ఓపెనింగు క్లోజింగు అనేది వుండడానికి.

Sri K. Vidyadhara Rao :— Sir, it was very kind on the part of the Congress Chief Whip to accept for an enquiry to be conducted into the issue. If this was done earlier, it would have been better and much time could have been saved. Atlast he has agreed for an enquiry.....

శ్రీ కె. బాపిరాజు :— ఎట్లాస్ట్ ఏమిటీ?

Sri K. Vidyadhara Rao :— I very much demand that a House Committee be constituted to go into the issues as per the matters raised by the first enquiry report when the Collector held the enquiry on the representation of the employees. I also would like the Minister to tell us as to who were the Members of the Managing Committee between 1965-69?

(Interruptions)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఎందుకు?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్ష, గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు....

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్ష, రాజేశ్వరరావుగారు తమ అమూల్యమైనటువంటి అభిప్రాయాలను తెలిపారు. వారు కూడ విచారణ కొరకు అంగీకరించారు. విచారణకు అంగీకరించినప్పుడు యిప్పుడు దీర్ఘంగా చర్చలోకి గాని వివరాల్లోకి గాని పోవలసిన అవసరం లేదు. రెండవది, ఆ కేసును రీఓపెన్ చేసి హౌస్ కమిటీని వేసినట్లయితే దీర్ఘంగా ఆలోచించి ఎవరు దోషులు, ఎవరు కాదు అనేది ఆలోచించడానికి వుపయోగపడుతుంది. కాబట్టి మంత్రిగారు దానిని అంగీకరించి ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్ష, గౌరవనీయ సభ్యులందరు కోరిన ప్రకారము హౌస్ కమిటీ - ప్రత్యేకంగా మేనేజింగు కమిటీకి సంబంధించి నంతవరకు ఏ కోర్టులో ఏమీ లేదు గాబట్టి హౌస్‌కమిటీని - వేయడానికి ప్రభుత్వానికి ఏ విధమైన అభ్యంతరం లేదు.

ఒక గౌరవ సభ్యుడు :— వేస్తారో లేదో చెప్పండి. అభ్యంతరం లేదంటే - వేస్తామని చెప్పండి.

శ్రీ శివరావ్ పేట్కర్ :— అధ్యక్ష, మంత్రిగారు మాట్లాడుతూ, మేటర్ యీజ్ క్లోజ్డ్-యాక్షను యీజ్‌దిన్ డ్రాప్ట్ అన్న తరువాత మరి యిప్పుడు హౌస్ కమిటీకి ఒప్పుకోవానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పడం సమంజసము కాదు. అది న్యాయం కాదు. ఈ హౌస్ గౌరవానికి తగింది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :— నేను ఆల్‌రెడీ క్లియరు చేశాను. హౌస్ కమిటీ వేస్తున్నది మేనేజింగు కమిటీకి సంబంధించినంతవరకు. మేనేజింగు కమిటీకి సంబంధించినంతవరకు కోర్టులో ఏ విధమైనటువంటి కేసు పెండింగ్ లేదు. అది 1981వ సంవత్సరములో క్లోజ్ చేయడం జరిగింది. అందుచే హౌస్ కమిటీ వేసి చార్జి రీ ఓపెన్ చేయడానికి గౌరవ సభ్యులు అందరు అడిగారు గాబట్టి ప్రభుత్వం తప్పకుండా వేస్తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్ష, ఇప్పుడు హౌస్ కమిటీ అని చాలా ఉదారంగా ఒప్పుకున్నారు గాబట్టి సంతోషం. కాని ఒక క్లారిఫికేషను తమ ద్వారా అడిగేది ఏమంటే అసలు 20 సంవత్సరాలు వెనక్కు వెళ్ళి తిరిగి తోడే కేసుకు.....

(ఇంటరప్షన్స్)

ఈ హౌస్ కమిటీని వేసినందువల్ల రూలింగు పార్టీకి మెజారిటి వుండడం అనేది సహజంగా వుంటుంది గాబట్టి దయచేసి మీ యిష్టం వచ్చిన హైకోర్టు జడ్జిని గాని, సుప్రీం కోర్టు జడ్జినిగాని వేసి చేస్తే సంతోషం. ఇటువంటి రాజకీయ ఆపోహాలకు - రాజకీయ వేత్తలను పెట్టి హింసించే విధానానికి - స్వస్తి చెప్పాలని కోరుతున్నాను.

Chairman :— So, you have no faith on the members of the House....

శ్రీ యం. బాగారెడ్డి :— నిజంగా న్యాయం కలగాలంటే - ఇందులో ఎవరు భయపడేవారు లేరు - సుప్రీం కోర్టు జడ్జీని వేయండి, హైకోర్టు జడ్జీని వేయండి, మీ యిష్టం వచ్చిన జడ్జీని ఎపాయింటు చేయండి - న్యాయం కలగాలంటే - మొట్టమొదట మినిస్టరు గారు ఎంక్వయిరీ చేసి పైమాఫేసియా కేసు వుందో లేదో చెప్పాలి. ఆయన చెప్పిందేమంటే ఇది క్లోజ్ చేశామని. మరి క్లోజ్ చేసినప్పుడు పైమాఫేసియా కేసు వుందా లేదా అనేది విచారణ చేయడానికి సర్వాధికారాలు మంత్రిగారికి వున్నవి. పైమాఫేసియా కేసు వుందనుకుంటే హైకోర్టు జడ్జినో, సెషన్సు జడ్జీనో, సుప్రీం కోర్టు జడ్జీనో ప్రభుత్వం వారి యిష్టం వచ్చిన వారిని వేసి ఎంక్వయిరీ చేయమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:— అధ్యక్షా, పైమాఫేసియా కేసు వుందో లేదో విచారణ చేయుమని గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు అన్నారు. వారి చీఫ్ విప్, వారి పార్టీ సభ్యులు హౌస్ కమిటీ కావాలని అడిగిన తరువాత డిస్కషను ఆగిపోయింది. తరువాత హౌస్ కమిటీని వేయడం జరిగింది. ఇప్పుడు మళ్ళీ దానికి రెండవ ఆలోచన అడగడానికి అర్థం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— చీఫ్ విప్ గారు హౌస్ కమిటీని వేయమని అడుగ లేదు. అనవసరంగా అనడం ఎందుకు?

(Interruptions)

Chairman :— The House now stands adjourned to meet again at 8.30 a. m. on Monday.

(The House then adjourned at 7-50 p. m. till 8-30 a. m on Monday, the 16 th September, 1985).

— — —